

మీ కెయో-కార్పిన్ కేశాలతో ఈ స్టయిల్‌లో
మనోహరంగా కనిపించండి
మీ కేశాలతో ఈ స్టయిల్ ఎలా వేసుకోవాలో గమనించండి.
శిరోజాలను ఎడమవైపుచెవికి కొద్దిగా పైభాగంలో రెండుగా విడదీయండి.
శిరోజాలను చిక్కులేకుండా దువ్వి కుడివైపు భుజం మీదకు తీసుకరండి.
ఎడమవైపు పైభాగంలోని శిరోజాలను కూడా చిక్కు లేకుండా దువ్వి కుడివైపు భుజం మీదకు తీసుకరండి.
ఎడంవైపు ఆరు పువ్వులను అందంగా పిన్నులతో అలంకరించండి.
Keo-Karpin
A HAIR OIL OF DISTINCTION
DEY'S MEDICAL STORES LTD
జిడ్డులేని సున్నితమైన పరిమళముగల కెయో-కార్పిన్ హెయిర్ ఆయిల్‌ను ప్రతిరోజు ఉపయోగించి మీ శిరోజాలకు సంపూర్ణ రక్షణ నివ్వండి.
ఇది మీ కేశాలను ఆరోగ్యవంతంగా, వత్తుగా ఆకర్షణీయంగా వుంచుతుంది.
అప్పుడు మళ్ళీ మీరు కావాలనుకున్న హెయిర్ స్టయిల్ వేసుకొనే ప్రయత్నం చేయవచ్చు—అన్ని విధాలా మీరు మనోహరంగా కనిపిస్తారు!
కెయో-కార్పిన్
మైల్డ్‌లీ పెర్‌ఫ్యూమ్‌డ్
జిడ్డులేని హెయిర్ ఆయిల్
ఆరోగ్యవంతమైన కేశాలు.
అందమైన కేశాలు.
కెయో-కార్పిన్ కేశాలు.
Dey's®
డేస్ మెడికల్
నిర్భయంగా వాడుటకు వీలైనది

వీక్లీ పోస్ట్

బహుమతి పొందిన లేఖ

గర్వకారణం!

నేను చూచిన ఇటీవల భానుప్రియ ముఖ చిత్రంతో వెలువడిన మా (మీ) ఆంధ్ర సచిత్ర వార పత్రికలో కన్న కొడుకులకు కనువిప్పు కల్గిస్తూ, తల్లిదండ్రుల యెడ తమ కర్తవ్యాన్ని హెచ్చరిస్తూ వ్రాసిన "ఆణిముత్యం" లాంటి కథలతో, కోడలి పిల్లను కన్న కూతురిలా చూసుకోవాలనే బాంధవ్యాన్ని అత్త మామలకు గుర్తు చేసే బాంధవ్యం లాంటి కథలతో యువతను ఉత్తేజపరుస్తూ వారిలోని కవితా శక్తిని వెలికి తీసే యువతా కవితా! శీర్షికలే ఈ మా (మీ) ఆంధ్ర సచిత్ర వారపత్రికకు గర్వ కారణాలు. కావంటారా?

– అళ్ళ నాగేశ్వరరావు, చుండూరు

కార్తీ! కార్తీ!

సూపర్ రచయిత్రి "వింజమూరి విజయ శాంభవి" గారి కొత్త సీరియల్ "సూపర్ గర్ల్" రియల్లీ సూపర్బ్. 'కార్తి" సాహసం చూస్తుంటే- నేడు కార్తి లాంటి సాహస వనితలు నూటికి ఒక్కరున్నా చాలు. ప్రతీవారం సస్పెన్స్‌తో ముంచెత్తుతున్నది.

– కొత్తపల్లి వెంకట రమణ, పినపళ్ళ

మనలో మాట

ఏడుకొండలవాని మహిమలు, కథలు వగైరా ఎన్నెన్నో విని వుంటారు 'చూసి' వుంటారు కూడా కాని ఆ వేంకటేశ్వరస్వామిని అంత ఎత్తున నిలిపి మోస్తున్న ఏడుకొండలున్నాయి. ఒక్కొక్క కొండ కొక 'కథ'-- ఆ కథ లెంతమందికీ తెల్సు? ఆంధ్రసచిత్ర వారపత్రికలో రసవత్తరం అపురూపం అయిన యీ కథలను ధారావాహికంగా అందించాలనుకుంటున్నాం.

* * * *

ఛాయా చిత్రాలు, రంగుల ఛాయాచిత్రాలు ఆయా శీర్షికలకి పంపించేవారు – వాటి వివరం, తమ చిరునామా కూడా ఫొటో ల వెనుక రాసి పంపటం మంచిది. తగినన్ని తపాలా బిళ్ళలంటించి, సొంత చిరునామా రాసిన కవరున్న వాటిని మాత్రమే త్రిప్పి పంపించగలం! యువతా – కవితా శీర్షికకి పంపించే యువతీ యువకులు (వారు మాత్రమే యీ శీర్షికకి పంపాలి) తమ ఫొటో లు కూడా పంపవచ్చును.

* * * *

"పజిల్" ఒక్కరు ఎన్ని కూపన్‌లు అయినా పంపవచ్చును. కాని పత్రికలోని 'కూపన్‌ను కత్తిరించి పూర్తి చిరునామా రాసి పంపాలి. తెల్లకాగితం మీద రాసినవి చెల్లవు. గడువు తీరిన తరువాత అందిన కూపన్‌లు పరిగణనలోనికి తీసుకోడం సాధ్యంకాదని కూడా మనవి. — సం.

ఎడిటోరియల్

20-1-89 సంచికలో "వెండి తెర మీద ఘోర హింసలు" సంపాదకీయంలో నేటి చిత్రాల తీరు తెన్నులు గురించి చాలా బాగా వ్రాసారు. మన పత్రికలో ఎన్నో కొత్త శీర్షికలు మరెన్నో మార్పులు చోటు చేసుకున్నందుకు చాలా సంతోషంగా వుంది సినిమా.... సినిమా శీర్షికలో ఒక క్విజ్ పెడితే బాగుంటుంది. అలాగే కార్టూన్ల సంఖ్య పెంచండి జోక్సు అసలు ప్రచురించటం లేదు ఎందుకనో?

జోక్సు లేకుంటే ఉప్పులేని పప్పులా వుంటుంది యింతకు ముందు సంచికల కన్నా యీ వారం సంచిక చాలా సంతృప్తిగా కనుల విందుగా వుంది ఫోటో వ్యాఖ్య పోటీలో ప్రచురించే ఫోటోలు పాఠకుల

మెదడుకు పదును పెట్టేలా వుండేటట్లు చూడండి రాబోయే సంచికలలో యింతకన్నా ఎక్కువ శీర్షికలు వుంటాయని ఆశిస్తున్నాను. . ముఖ్యంగా ముఖచిత్రం విషయంలో మీరు తెచ్చిన మార్పు హర్షణీయం.

– కాకరపర్తి సుబ్రమణ్యం, తెనాలి

(73 వ పేజీ చూడండి)

విషయానుక్రమణిక

విడి ప్రతి వెలరు. 3.50



ముఖచిత్రం :

పూల బాసలు తెలుసు అంటున్న రాధ

'వెస్టయిండీస్' క్రికెట్ పర్యటనకి క్యాప్టన్ వెంగ్‌సర్కార్ నూటొక్కటిస్సుల స్టార్! జేజేలు.

మెల్లకన్నుమీద ప్రత్యేక వ్యాసం

వచ్చే సంచికలో

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ దర్మపథములకెల్లన్

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 25

10-2-1989

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారు

సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్(1938 - 1972)

శ్రీ విభవ నామ సం
పుష్య శు పంచమి

వెస్టిండీస్‌కి మన క్రికెట్ జట్టు

పాకిస్తాన్ భారతదేశాలు క్రికెట్ ఆడుతున్నప్పుడు మన 'బోర్డు' మన పాలకులు ఎట్లా అనుకున్నా – పాకిస్తాన్ మాత్రం యుద్ధ రంగంలో దిగినట్లే ఆడేవారు పాక్' నియంత" జియా ఉల్‌హక్ స్వయంగా వచ్చి తన దేశం జట్టు ఎట్లా ఆడుతున్నదో తిలకించేవారు ఇమ్రాన్ ఖాన్ ఎన్ని సార్లు తాను "యింక బంతి ముట్టుకోను" అన్నా, తన దేశావసరాల నిమిత్తం – క్రీడారంగంలో దేశ ప్రగతి కోసం – అతణ్ని పబ్లిక్‌గా ఆయన పిలిచి రంగంలోకి దింపే వారు! భారతదేశం పాకిస్తాన్ ఆడుతున్నప్పటి కన్నా 'వెస్టిండీస్' తో నే ఘరదాగా ఆడుతూ వుంటుంది! "హాల్' 'గిల్‌క్రిస్ట్' మొదలు నేటి మాల్కమ్ మార్షల్ దాకా అందరి బంతులు "తుపాకీ గుండ్లను ఎదుర్కొన్నట్లు యెదుర్కొన్న హేమా హేమిలు మన బ్యాట్స్‌మన్ కాని మనదేశంలో యీ దశాబ్దం అంతా వెదికినా కూడా "కపిల్ దేవ్' కి సమఉజ్జీ కాగల ఫాస్ట్ బౌలర్' రాలేదు– సునీల్ మనోహర్ గవాస్కర్ ప్రపంచంలో ని స్పీడెస్ట్ బంతులను ఎదుర్కొన దానికి ఎక్కడ ప్రాక్టీసు చేసే వాడూ అంటే విదేశీ ఫాస్ట్ బౌలర్‌లతో ఆడుతున్నప్పుడే నని అనుకోవాలి దేశవాళీ బౌలింగ్ అంతా 'మెళికల బంతుల' వ్యవహారంగానే వుంటున్నది యివాళ దాకా

ప్రపంచంలో మేటి బ్యాట్స్‌మాన్‌గా పరిగణింప బడుతున్న దులీప్ వెంగ్‌సర్కార్‌కి క్యాప్టన్‌గా సీనియర్‌ల చేదోడు వాదోడు చాలా అవసరమైన తరుణంలో అతను మొహిందర్ అమర్‌నాథ్, సయ్యద్ కిర్మాణీల లాంటి అనుభవం, ప్రజ్ఞగల సీనియర్‌లు లేకుండా; మొట్ట మొదటి సారి కరేబియన్ దీవులకి గాలివోడ ఎక్కి వెళుతున్నాడు!

ఈ నెల 26 నుంచి వివియన్ రిఛర్డ్స్ నాయకత్వంలో ఆడనున్న వెస్టిండీస్ క్రికెట్ పులులను మన జట్టు వారి "గడ్డ" మీదనే ఎదుర్కొన వలసి వున్నది మొహిందర్ అమర్‌నాథ్ కూడా చిన్నవాడేం కాదు! వయసు కూడా 40 దరిదాపులకి వచ్చేసింది కాని అతను ఎప్పటికప్పుడు "ఓపెనింగ్ పెయిర్ తరువాత నెం 1– జాగాలో ఒకపెట్టని గోడలా నిలబడి– టీమును ఆదుకుంటూ వస్తున్నాడు – అందుకే అతణ్ని యీటీములో వేసుకుంటారా? వేసుకోరా? అన్న అంశం యిటీవలి దాకా అందర్ని పీడిస్తూ వచ్చింది! ఇప్పుడు ఆ అనుమానం తీరిపోయింది– అతని తండ్రి లాలా అమర్‌నాథ్‌ని 1930లో యింగ్లాండు నుంచి అప్పటి మన టీము నాయకుడు "విజ్జీ యింటికి త్రిప్పి పంపేసినట్లు జిమ్మీ ని క్రికెట్ కంట్రోలు బోర్డు యిటీవల న్యూజిలాండు టెస్ట్ పోటీలకి తీసుకోకుండా వదిలి వేసింది! – నిజమే! ఆవేశంలో మోహిందర్ బోర్డు 'సెలక్టర్స్ ని జోకర్‌ల మురా' అని వుండొచ్చును అది తప్పు కూడా కావచ్చును కాని ఆవిషయం వేరు అతని ఆట ప్రజ్ఞాపాటవాల మీద, శక్తి సామర్థ్యాల మీద ఆదారపడి అతణ్ని దేశం తరఫున ఆడనివ్వడం వేరు క్రికెట్ కంట్రోలు బోర్డు – వారి నియమ నిబంధనావళి లో బోర్డు సభ్యులను కోపంలో నిరాశ పడ్డప్పుడు ఒక 'ప్లేయర్' బహిరంగంగా ఏదైనా మాట అంటే అతణ్ని టీములోకి సెలక్టు చేయకుండా తీసివడేసే అవకాశం, నిబంధనా వున్నదా?– దాన్ని వేరే విధంగా విచారించి 20 వేల రూపాయల జరిమానా విదించారుకదా? లోగడ వెంగ్‌సర్కార్ విషయంలో బోర్డు నియమావళికి అనుగుణంగా పోయినప్పుడు ఎవరేమన్నారు? అదే విధంగా చేసి– మోహిందర్‌ని కూడా టీములో వేసుకోవలసింది! రాజ్‌సింగ్ దుంగార్‌పుర్‌తో పాటు సెలక్టర్‌లలో కాకలు తీరిన క్రికెట్ యోధులున్నారు! బియస్ చంద్రశేఖర్, రమేష్ సక్సేనా, నరేన్ తమానే, చేతన్ చౌహాన్‌లు వుండీ కూడా మోహిందర్ మీద కత్తి పట్టడీ అంటే క్రికెట్ ఆటగాళ్ళల్లోను– అభిమానులలోను సంచలనం రావడం సహజమే కదా! – ఆటగాడి ప్రావీణ్యాన్ని సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలీ అనుకుంటే అటు "ఒకరోజు క్రికెట్ పోటీలలో గాని టెస్టు పోటీలలో గాని మొహిందర్ అమర్‌నాథ్‌కి వున్న 'రికార్డులు' మాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు చాలవా? బలవంతంగా అనిష్టంగా అతణ్ని రిటైర్ మెంట్‌లోకి' త్రోసివేయటం న్యాయం కాదుకదా? హత్య కేసులలో నిందితుడైన సిధ్ధూ ని బెయిల్' యిచ్చి మరీ మన వాళ్ళు 'వెస్ట్ యిండీజ్ కి పంపించాలనుకుంటున్నారే. అటువంటప్పుడు మొహిందర్ వ్యాఖ్యానాలను అతని ఆట గొప్పతనాన్ని విడి విడిగా ఎందుకు బోర్డు చూడలేక పోయింది? కొన్నాళ్ళకి ఆటగాండ్ర సెలక్షన్‌ని కంప్యూటర్‌లకు యిచ్చి – వాటి ద్వార ర్యాంకింగ్‌లు రేటింగులు తీసి ఆ ప్రకారం సెలక్షన్ చేయమన్న ఆందోళన చెలరేగకుండా వుండాలి అంటే బోర్డు సభ్యులు, ఎంపిక చేసే అధికారులు తమ పరువు తాము కాపాడు కొంటూ– సందేహాలకు తావు యివ్వని రీతి టీము ఎంపిక చేయవలసి వుంటుంది ●

ముఖ్య సంపాదకుడు: శివలెంక రాధాకృష్ణ

అడ్వయిజరీ సంపాదకుడు: వీరాజీ

ముద్రాపకుడు, ప్రచురణకర్త: శివలెంక నాగేశ్వరరావు

ఆంధ్రపత్రిక ప్రెస్; గాంధీనగరం, విజయవాడ 3. ఫోన్‌లు: 75667, 61247, 61248, 75569

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం





AMRUTANJAN
STRONG

రాజకీయాలు

లోగడ డి ఎమ్ కె ని గెలిపించటానికి ప్రచార రథమెక్కి ఎన్ టి ఆర్ వెళ్ళినప్పుడు నలుగురు మంత్రుల కమిటీని పెట్టి వెళ్ళే- వచ్చిన విమర్శలకు బాగా "రియాక్ట్' అయినట్లుంది తారక రాముడు' ఈసారి ముఖ్య మంత్రుల సమావేశానికి బయలు దేరుతూ మొత్తం మంత్రివర్గాన్ని 'హుష్ కాకీ' అనేసి- గవర్నర్‌చేత ఆ రాజీనామాలను అంగీకరింపజేసి మరీ- రాష్ట్రం వదిలి నాలుగు రోజులపాటు వెళ్లారు బజట్ రహస్యాల 'లీకు' ఒక 'సాకు' మాత్రమే. ఎన్ టి. ఆర్. దగ్గర 20 కొత్త మంత్రుల జాబితా సిద్ధంగా వుందని అందరూ నమ్ముతున్నారు- ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిలేని యీ నాలుగు రోజులూ ప్రత్యర్థి విమర్శకుల కొక "**ఆట** విడుపు"- ముఖ్యమంత్రి కూడా మంత్రుల తప్పులకి బాధ్యత వహించి రాజీనామా చేయాలని అరిచేవాళ్ళు ఎట్లాగా వుంటారు- **అయితే అపర విశ్వామిత్రుడు ఆపని** కూడా చేసి తిరిగి లెజిస్లేచర్ పార్టీ చేత ఏకగ్రీవ ముద్ర వేయించుకుని మళ్ళీ ముఖ్యమంత్రిగా- బహిరంగ ప్రమాణం చేసినా **ఆశ్చర్యం** లేదు!- మిగతా ముఖ్య మంత్రులకు లేని "అడ్వాన్‌టేజీ" ఒకటి ఎన్ టి ఆర్ కుంది. అది అతని మీద వేరే అధిష్ఠానవర్గం లాంటిది ఎక్కడా లేదు– తన పట్ల అసమ్మతి వర్గాలు తలఎత్తుతాయన్న భయమూ లేదు' ఏమైనా అంటే "ప్రజలే తీర్పు చెప్పాల"ంటా డాయన

ఆంధ్రప్రదేశ్‌లో వెనుకటి వెర్రిబాగుల ముఖ్యమంత్రి అంజయ్యగారికి మన విశ్వామిత్ర రాముడికి చాలా పోలిక లుంటాయి- వాళ్ళు చేసే వ్యవహారాల్లో!! **అయితే** తేడా ఎక్కడ అంటే అంజయ్య 'ఫెయిల్' అయిన దగ్గిరల్లా ఎన్. టి ఆర్ గారు 'సక్సెస్' ఖాయం చేసుకుంటాడు రేపు కార్పొరేషన్ చెయిర్మన్ పదవులూ **యింతే!** రాజీనామా లందజేసి బయటికి వస్తూ- చిరునవ్వులు చిందిస్తున్న మంత్రుల ముఖారవిందాల వెనుక నున్న రహస్య మేమిటో వీక్లీ మీ కందే వేళకి **తెలిసిపోతుంది** కనుక "నో కామెంట్"

విశ్వామిత్రుడి వరాలు

రాజనీతి వంశపారంపర్యంగా కాని, లేదా శిక్షణవలన కాని అబ్బుతుందనుకోనక్కరలేదు మన ఎన్ టి. ఆర్ కి యెటువంటి చిక్కు సమయాల్లోనైనా వాటి నుంచి బయటపడటం– జనాకర్షక పథకాలు, ప్రకటించటం తెల్సును' పార్టీని ప్రభుత్వాన్ని రెండు గుర్రాల రథం లాగ 'నడపటంలో గల యిబ్బందులు– తనది ప్రాంతీయ పార్టీ కనుక– ఎన్ టి ఆర్ కి లేవు అనుకొనేవాళ్ళు చాలామంది వుండవచ్చును గాని అవి యెప్పుడూ వుంటాయి' పేదలకు గృహనిర్మాణ పథకాలు ఎంతగా ఆకర్షిస్తాయో అంతగానే వర్తక జనం బోలెదు "రిలీఫ్ ఫీలవటానికి వీలుగా యీ వారంలో మన ముఖ్యమంత్రి వాణిజ్యరంగానికి 30 కోట్ల రూపాయల మేరకి ఎంట్రీటాక్సు, సేల్సుటాక్సు లాంటివాటిలో మినహాయింపులు, రాయితీలు యిచ్చారు' ఇది యీ నెలాఖరున బజెట్ ప్రతిపాదనలు పెట్టనున్న సమయంలో ప్రకటించటం (బహుశా యిది మీరు చదివే వేళకి మంత్రివర్గ నిర్ణయంకూడా అయిపోవచ్చును)

తారకరాముని సమయస్ఫూర్తి' "30 కోట్ల రూపాయలు పోయాయనుకోవటంలేదు బ్రదర్' వందకోట్ల ఆదాయం మన వణిక్ ప్రముఖులు ఎక్కువ బిజినెస్ చేసి యిస్తారనుకుంటున్నాం" అని ఎన్ టి ఆర్ అనడం కూడా– వర్తకులు **అంతా** వినేవుంటారు చిన్న చిన్న పాపలకి బాబులకి ఎన్. టి ఆర్ పెన్సిళ్ళు, బుక్స్ అవీ చవగ్గాయిచ్చేశారని కూడా పెద్దవాళ్ళు వాళ్ళకి యిప్పుడు చెప్పవచ్చును' విశ్వామిత్రుడి" మూడ్‌లో వున్న ఎన్ టి. రామారావు రానున్న రెండు మూడు మాసాలలో, ఆ చిత్రం షూటింగ్ అయ్యేలోగా అన్ని వర్గాలకి చెందిన మరిన్ని రాయితీలు అవీ ప్రకటిస్తారేమో వేచి చూడాలి' ఉద్యోగులతో ఆయన ఎలాగా రాజీ పడతాడు– వాళ్ళకి ఎల్ టి సీ"లు వగైరా మళ్ళీ యివ్వనూ యిస్తాడు లేకపోతే విశ్వామిత్ర షూటింగ్‌లో నిమగ్నమై పరిపాలనను నెగ్లెక్ట్

ఎన్ టి ఆర్ నివాసం నుంచి నవ్వుతూ బయటికి వస్తున్న "మాజీ" మంత్రులు





చేస్తున్నాడన్న ఆరోపణల్ని యింత త్వరగా ఎట్లా ఎదుర్కొగలడు? ఎన్ టీ ఆర్ యివాళ విశ్వామిత్రుడుకాని చాలా కాలం క్రితమే వెండితెర దశకంఠుడు – పది ఆలోచనలూ ఒక్కసారిగా చేయగల వాడికి, ఒక "షూటింగ్ మరో ముఖ్యమంత్రి పదవి– యింకో నేషనల్‌ఫ్రంట్ నాయకత్వం యివన్నీ భారంకావు కదా!

రాజస్థాన్‌లో రాజీవ్‌గాంధీ

ఏడు రాష్ట్రాలలో కాంగ్రెసు పాలన లేకపోయినా, పార్టీ నాయకత్వం విషయంలో నిశ్చింతగా వున్న యువ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ రాజస్థాన్ పర్యటనలో లక్షలాది జనం పాల్గొన్న సభలలో మాట్లాడుతూ వుంటే 282 టి వి. ట్రాన్స్‌మిటర్‌లూ కూడా అందులోని విశేషాలను బుల్లితెరకు ప్రత్యేకాలంకారాలుగా చూపిస్తూన్నాయి అన్నది ముచ్చటగాలేదూ?

నెహ్రూగారి మనుమడికి బహిరంగ సభలలో "నిరుద్యోగం మీద, బలహీన వర్గాల మీదా జాలిచూపిస్తూ హరిజన గిరిజనుల మీద దిక్కులు పిక్కటిల్లేటట్లు ఉపన్యాసాలు దంచడం బాగా అలవాటై పోయిందనిపిస్తుంది! అయితే జనంలో కలకలం కూడా టి వి యంత్రాలు రికార్డు చేయడం కొందరైనా గమనించి వుండాలి. శ్రీ రాజీవ్‌గాంధీని 40 సంవత్సరాల స్వతంత్రం తర్వాత యీ దేశంలో యింకా నిరక్షరాస్యత, నిరుపేదతనం, హరిజనుల వేర్పాటు వగైరాలెందుకు వున్నాయని అడగాలనిపిస్తుంది! దేశ ప్రధాన స్రవంతిలో అట్టడుగు వర్గాల వాళ్ళు నిరుపేదలు– ఆ రెండు

తాజాకాలమ్

లో పాలను వదిలించుకొని ఎందుకు కలసిపోలేదు?– పేదరికంఅనేది ఒక "గీత దాటి ఎందుకు తగ్గిపోలేదు! బహుశా దేశసేవ చేసే అవకాశం నాయకులందరికీ కలిగిద్దామనే అయ్యుంటుంది?!– శ్రీ రాజీవ్‌గాంధీ అనుకోకుండా ప్రధానమంత్రి బాధ్యతల్ని తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది– కాని అదే అవకాశం పార్టీ అధ్యక్షపదవి విషయంలో కూడా ఆయన తీసుకోవడం– యీ రెండు గుర్రాలస్వారీవల్ల– ప్రభుత్వం మాట ఎట్లా వున్నా రాష్ట్రాలలో "పార్టీ" చీలికలు పీలికలు అయిపోతూ వుండటం స్పష్టంగా కానవస్తున్నది.

ప్రధాన మంత్రి సింహాసనం మీద కూర్చొన్నాను కనుక పార్టీ హయాం కూడా చెలాయించగలను అనుకుంటే– అది 'యిందిరాగాంధీ'ని తక్కువ అంచనా వేసినట్లుగా మనం భావించాలి!– ఎందుకంటే అనేక డక్కా మొక్కీలు తిన్న ఆమెకే యీ రెండు గుర్రాల స్వారీ సాధ్యం కాలేదు కాంగ్రెసు పార్టీ నుంచి ఎన్నెన్ని పాయలు విడిపోయాయి? ఎన్ని అసంతృప్త వర్గాలు బయటికిపోయి, వేరుకుంపట్లు పెట్టుకున్నాయి?– యిది అంత సులువుగా లెక్కలు కట్టేదికాదు– అయినా యివాళ కాంగ్రెసు పార్టీ వున్న ప్రతి రాష్ట్రంలోను 'అసమ్మతి వర్గాలు"న్నాయి. బీహార్‌లో, గుజరాత్‌లో, మధ్యప్రదేశ్‌లో ఏ రాష్ట్రంలోనైనా సమ్మతి వర్గం అంటే రాజీవ్‌గాంధీ అనుకూల వర్గం– అసమ్మతి వర్గం అంటే, శ్రీ రాజీవ్‌గాంధీ, పార్టీ అధ్యక్షుని హోదాలోను, దేశ ప్రధానమంత్రి హోదాలోను– నిలబెట్టిన ముఖ్యమంత్రి జాగాలో వున్న పెద్దమనిషిని గద్దె దింపమని ప్రచారం చేసే వర్గం అన్నమాట?– ఉత్తర భారతదేశంలో కాంగ్రెసు పార్టీకి యివాళ అధికారం గల రాష్ట్రాలున్నాయి కాని ఆ పార్టీ ప్రతిష్టని యినుమడింప చేసే "కార్యకర్తలు లేరు?"– శ్రీ రాజీవ్ మధ్యంతర ఎన్నికలు పెడతాడని ఉవ్విళ్ళూరే అద్వానీ లాంటి నాయకులు– లాటరీ తగులుతుందని ఆశపడే బాపతు తప్ప– ఏమి చూసుకొని? తన పార్టీ కార్యకర్తల ఐకమత్యాన్నా? లేక దేశంలోని సుఖశాంతులనా? ఏమి చూసుకొని లోక్‌సభలో వున్న 397 సీట్లు వదులుకుని కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ తన పార్టీని ఎన్నికల గోదాలోకి దింపగలడు?!–

కాంగ్రెసు పార్టీ పటిష్టతను ప్రధాన మంత్రి అయినంత మాత్రాన శ్రీ రాజీవ్‌గాంధీ యినుమడింప జేయగలను అనుకోవడం మానివేస్తే తప్ప రాజస్థాన్‌లో నైనా, బీహార్‌లో నైనా లేదా గుజరాత్ యు పి.ల్లోనైనా ఆ పార్టీకి కేడర్ నిలబెట్టడం కష్టం! అయితే యీ దేశంలో 1947 నుంచి 1989 దాకా కూడా ఒకటే పరిస్థితి- జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ పార్టీ' ఒకటి ప్రతిన బట్టకట్టలేదు! ఒకే ఒక్క ప్రత్యర్థి పార్టీ జెండా కాంగ్రెసు జెండాకి పోటీగా పార్లమెంటు ఎన్నికల్లో పోటీకి రాగల అవకాశాలు లేని 'దుస్థితి యింకా కొనసాగుతూనే వున్నది. జనతాదళ్ రెండు రాష్ట్రాలలోను– తెలుగుదేశం, డి ఎం కె లు వారి వారి రాష్ట్రాలలోను 'పవర్'లో వున్నా మిగతా చోట్ల అలయెన్సులు ఫ్రంటులు గ్రూపులు వుండటంతో నేషనల్ ఫ్రంట్ వారు కలసి యుద్ధం చేస్తారేగాని ఆనక పరిపాలన మాత్రం కలిసి చేయగలరని అనుకోవడం కష్టం– అదే కాంగ్రెసు వారి ఆశ కూడా– (9-2-'89) ●

మీ పాపాయికి
అందించండి సెరిలాక్ లాభం



తొలిసారిగా ఘన పదార్థాలను ఇస్తూ

4 నెలల నుంచీ మీ పాపాయికి, పాలతో బాటు ఘన పదార్థాలు కావాలి. సెరిలాక్ లాభాన్ని అందించండి.

పోషకాహార లాభం : సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలూ అన్నీ వున్నాయి. అన్నీ సమ పాళల్లో వున్నాయి.

రుచి లాభం : పాపాయిలకు సెరిలాక్ రుచి ఇష్టం.

సమయం ఆదా లాభం : సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార వున్నాయి. దానిని వెచ్చటి నీటితో కలిపితే చాలు.

ఎంపిక లాభం : ఎంచుకునేందుకు మూడు రకాల సెరిలాక్ వుంది.

మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకూ తయారుచేయటంలో పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీది సూచనలను జాగ్రత్తగా పాటించండి.



6 మాసాలు నించి

4 మాసాలు నించి

6 మాసాలు నించి

ఉచితం
సెరిలాక్ బేబీ కేర్ బుక్
వ్రాయండి. సెరిలాక్
పోస్ట్ బాక్స్ నెం 3
న్యూ ఢిల్లీ 110008

Nestlé

సెరిలాక్ రక్షణ: పోషకాహారంతో పరిపూర్ణం-ఎంతో రుచికరం

మళ్లీ నెం1 అంటూ

మళ్లీ శిఖరాగ్రం చేరిన "ఇవాన్‌లెండెల్"ది టెర్రిబుల్!!

గెలుపు వోటమిల వైకుంఠపాళిలో యివాన్ ఎక్కిన నిచ్చెనల మీద "అలి అక్బర్" విశ్లేషణ– ప్రత్యేక పరిశీలన!!

యూరప్‌దేశాల్లో టెన్నిస్ ఆటకు చెకొస్లోవేకియా చాలా ప్రసిద్ధి గాంచినది.

జరొస్లావ్ (డ్రాబ్ని) జాన్ కొడెస్ మార్టినానవరత్‌లొవ మొదలగు టెన్నిస్ ఆటగాళ్ళు వింబుల్డన్ లాంటి ఇంకా ఎన్నో ప్రముఖ టెన్నిస్ టోర్నమెంట్లు నెగ్గారు

మొన్న ఆస్ట్రేలియన్ ఓపెన్ సింగిల్స్ నెగ్గిన ప్రపంచ నంబర్ వన్ టెన్నిస్ ఆటగాడు ఇవాన్ లెండెల్ కూడ చెకొస్లోవేకియాకు చెందిన వాడే చెకొస్లోవేకియాలో గనులకు ప్రసిద్ధి గాంచిన ఆస్ట్రావనగరంలో పుట్టిన ఇవాన్ లెండెల్ చిన్న వయస్సు నుండి క్రీడల్లో మంచి ఆసక్తి వున్న వాడు చెకొస్లోవేకియా శిక్షణ పద్ధతుల్లో బాగా అభ్యాసం చేసి జూనియర్ విభాగంలో మంచి టెన్నిస్ ఆటగాడుగా రాణించాడు 1978 లో వింబుల్డన్ జూనియర్ సింగిల్స్ పదవి గెల్చాడు– ఇక 1980 లో ప్రపంచంలోని మేటి టెన్నిస్ ఆటగాళ్లలో ఒకడుగా స్థిరపడ్డాడు 1980 లో చెకొస్లోవేకియా మొదటి సారిగా డేవిస్ కప్ నెగ్గడంలో తోడ్పడ్డాడు 1981 లో జరిగిన ఫ్రెంచి ఓపెన్ టెన్నిస్ చాంపియన్ షిప్పుల్లో ఫైనల్స్ కొచ్చి ఒక గట్టి సంఘర్షణ తర్వాత అయిదు సెట్లలో అప్పటి ప్రపంచ మేటి ఆటగాడైన బొర్గ్ మీద ఓడాడు 1983 లో ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నమెంటులో కూడ ఫైనల్స్‌లో విలాండర్ మీద ఓడాడు అమెరికన్ ఓపెన్ టోర్నమెంటులో కూడ రెండు సార్లు ఫైనల్స్ కొచ్చి ఓడిపోయాడు

ఎన్నో గ్రాండ్ ప్రీ టోర్నమెంట్లు నెగ్గుతున్న లెండెల్ ఒక గ్రాండ్ స్లామ్ టోర్నమెంటు కూడ నెగ్గకపోవడం బహుశ అతని క్రీడా స్వబావంలోని లోపం అని విమర్శకుల అంచనా 1984 లో అప్పటి ప్రపంచ మేటి ఆటగాడైన జాన్ మెక్రెనొను రెండు సెట్లు వెనుక వున్నా బాగా పుంజుకొని అయిదు సెట్లలో ఓడించాడు అది అతను నెగ్గిన మొదటి గ్రాండ్‌స్లామ్ పదవి

అమెరికన్ ఓపెన్‌లో 1982 83 84 లో ఫైనల్స్ కొచ్చాడు గాని నెగ్గలేదు 1985 న అమెరికన్ ఓపెన్ ఫైనల్స్‌లో జాన్ మెక్రెనొను వరుస సెట్లలో ఓడించి మొదటి సారిగా అమెరికన్ సింగిల్స్ టైటిల్ నెగ్గాడు– ఈ విజయంతో అతని ఆత్మవిశ్వాసం బాగా పెరిగింది ఆటలో మంచి పదును,తగిన దృఢత్వము పెరిగింది 1986 లో మొదటి సారిగా వింబుల్డన్ ఫైనల్స్ కొచ్చాడు అయితే బొరిస్ బెకర్ అద్భుతమైన ఆట మీద నిలువలేక పోయాడు మళ్లీ 1987 లో వింబుల్డన్ ఫైనల్స్ కొచ్చాడు ఈ సారి పాట్ కాష్ విజృంభించి ఆడడంతో మళ్లీ రెండవసారి వోటమి

ఇవాన్ బ్యాక్‌హ్యాండ్‌లు, సర్వీస్‌లు, టాప్ స్పిన్‌లు చాలా శక్తిమంతంగా వుంటాయి'




లెండెల్ గరల్ ఫ్రెండ్ ఎవరు?

తప్పలేదు 1986 87 లో లెండెల్ వింబుల్డన్‌లో ఓడిన ఫ్రెంచి మరియు అమెరికన్ చాంపియన్ షిప్పులు నెగ్గి ప్రపంచ నంబర్ వన్ ఆటగాడుగానే వున్నాడు బలిష్ఠమైన గ్రాండ్‌స్ట్రోక్స్ కొట్టగల లెండెల్ బంతి జారుగా వెళ్లే వింబుల్డన్ పచ్చిక కోర్టులో రాణించలేకపోతున్నాడు– పచ్చిక కోర్టులో నెగ్గాలంటే జోరైన సర్వీస్ మరియు వాలి చేయగలగాలి అందుకు తన పాత కోచ్ అయిన విబాక్‌కు స్వస్తి చెప్పి మాజీ ఆస్ట్రేలియా ఆటగాడు టొనిరొచ్‌ను కోచ్‌గా పెట్టుకున్నాడు టొనిరొచ్

శిక్షణలో లెండెల్ సర్వీస్ మరియు వ్యాలీల్లో మంచి అభివృద్ధి కనబడింది

1988 లో ఏవేవో బెణుకులు నొప్పుల వల్ల ఆ సంవత్సరం నిరాశగా ముగిసింది ఒక్క అమెరికన్ ఓపెన్ టోర్నమెంటులో ఫైనల్స్ కొచ్చాడు కాని ఒక గట్టి పోటీ తర్వాత అయిదు సెట్లలో విలాండర్ మీద ఓడాడు ఈ ఓటమితో అప్పటి వరకు 156 వారాలు వరల్డ్ నంబర్ వన్‌గా వున్న లెండెల్ రెండవ స్థానానికి జారాడు ఇంకో నాలుగు వారాలు అదే నంబర్ వన్ స్థానంలో వుంటే జిమ్మీకానర్స్ వున్న 160



లెండెల్ చేసే వ్యాయామా లేమిటి?

వారాల రికార్డును అధిగమించి యుండేవాడు

ఇక 1989 లో లెండెల్ తన టెన్నిస్ కార్యాలు శుభంగా ప్రారంభించాడని చెప్పొచ్చు మొన్న మెల్బోర్న్‌లో ముగిసిన ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్స్‌లో తోటి దేశస్థుడు మిలోస్లావ్ మెషిర్‌ను సునాయాసంగా ఓడించి మొదటి సారిగా ఆస్ట్రేలియన్ సింగిల్స్ టైటిల్‌ను గెల్చాడు మూడు సార్లు ఫ్రెంచి మూడు సార్లు అమెరికన్ ఒక ఆస్ట్రేలియన్ సింగిల్స్ టైటిల్స్ గెల్చిన లెండెల్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్లలో ఒక్క వింబుల్డన్ మాత్రమే నెగ్గాలి ఇంతకు ముందు లెండెల్ 5 సార్లు మాస్టర్స్ కూడ నెగ్గాడు ఆంట్వెర్ప్‌లో జరిగే యూరోపియన్, ఎకనామిక్ కమ్యూనిటీ టోర్నమెంటు మూడు సార్లు నెగ్గడంతో మిలియన్ డాలర్లకు పైగా విలువ చేసే రత్నాలతో నింపిన బంగారు బాట్‌ను కైవసం చేసుకున్నాడు ఇవిగాక లెండెల్ అనేక సభిస్కో ఇంకా ఇతర గ్రాండ్ ప్రీ టోర్నమెంట్లను నెగ్గాడు

లెండెల్ ఘనవిజయాలకు కారణాలు అతని బలమైన బ్యాక్‌హాండ్ ఫోర్‌హాండ్,టాప్ స్పిన్ డ్రైవ్‌లు అతని సర్వీస్ వ్యాలీలు కూడ చాలా పటిష్టంగా వుంటాయి

లెండెల్ శరీర దారుడ్యానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తాడు బరువు లె త్తడం ఎన్నో మైళ్ళు పరుగెట్టడం, గంటల తరబడి అభ్యాసం చెయడం



లెండెల్ ఆస్తిపాస్తు లెంతంత?

అతని దిన చర్యలు టెన్నిస్ ఆటకు అనుకూలంగా వుండడానికి న్యూయార్క్ లోని కంన్నెక్టి కట్‌లో నివాస మేర్పరుచుకున్నాడు అంతేకాదు అమెరికన్ పౌరసత్వానికి కూడ ప్రయత్నిస్తున్నాడు న్యూయార్క్‌లో న్యాయశాస్త్రం చదువుతున్న 22 ఏళ్ల అందకత్తె సామంత ఫ్రాంకిల్ లెండెల్ గరల్ ఫ్రెండ్ సామంత లెండెల్ ఆడే ప్రతి మాచికి హాజరవడమే గాకుండ ఎప్పుడు అతనితో నే వుంటది సామంత తనకు ఎంతో ప్రేరణ అని చెప్పుకుంటాడు లెండెల్ గోల్ఫ్ ఆట అంటే లెండెల్‌కు చాలా ఇష్టం బాగా ఆడగలడు కూడ అతనికి పెంపుడు కుక్కలంటే చాలా ఇష్టం 28 ఏళ్ల ఇవాన్ లెండెల్ నేడు టెన్నిస్ ఆటగాళ్లలో అత్యంత ధనశాలి మిలియన్ల డాలర్లు ప్రైజ్‌మని గంప నెగ్గాడు ఇక ఎండార్స్‌మెంట్స్ ద్వారా ఇంకా ఎన్నో మిలియన్లు సంపాదిస్తుంటాడు


అయితే వింబుల్డన్ సింగిల్స్ పదవి నెగ్గలేదని అతని తాపత్రయం పెద్ద అభిలాష అసలు గ్రాండ్‌స్లామ్ చేయలేకపోయిన నాలుగు మేజర్ టెన్నిస్ టోర్నమెంట్లు నెగ్గిన వాళ్ళు కూడ బహు తక్కువ టెన్నిస్ చరిత్రలో ఇంతవరకు పురుషుల్లో నలుగురే నాలుగు గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్లు నెగ్గారు ఫ్రెడ్‌పెర్రీ (ఇంగ్లాండ్) డాన్‌బడ్జ్ (అమెరికా) రాడ్ లెవర్ (ఆస్ట్రేలియా) రాయ్ ఎమర్సన్‌లు (ఆస్ట్రేలియా) మాత్రమే ఈ నాలుగు గ్రాండ్ స్లామ్ టోర్నమెంటు నెగ్గారు ఇక 1989 లో ఇవాన్ లెండెల్ కూడ వింబుల్డన్ సింగిల్స్ పదవి నెగ్గితే అతనికి కూడ టెన్నిస్ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం వుంటుంది ●

"మీరు మరీనండీ" అంది విశాలాక్షి మరేం అనలేక.

"ఊరుకో" అనేశాడు కోపంగా, జ్ఞానసాగరం.

గ్లాస్‌నోస్త్-పెరిస్త్రోయికా

'సంపూర్ణ'



విశాలాక్షి పై మాట ఎప్పుడు అన్నా ఆయనకు నషాళం అంటుతుంది. అనే మాటేదో సూటిగా అనక, కోపాన్నీ, అయిష్టాన్నీ, యింకా రకరకాల అభిప్రాయాల్ని దాచి పెట్టుకుని తిట్టుకన్నా గట్టిగా తగిలే ఆ మాట ఆయనలో కోపాన్ని రెట్టింపు చేస్తుంది.

అందుకే ఆయన, "నే చెప్పవల్సింది చెప్పాను. నీకు వంటింట్లోగానీ పని మిగిలి వుంటే వెళ్లి అది పూర్తి చేసుకో, లేదంటావా, లైటార్పి పడుకో" అనేశాడు.

విశాలాక్షి భర్త చెప్పిన మొదటి పనిచేయలేదు. రెండో పని చేసింది, అదీ సగం మాత్రమే! అంటే లైటార్పి పడుకోకుండా ఆ చీకట్లో అలానే కూర్చుంది.

"మరో సారి ఆలోచించండి..."

జ్ఞానసాగరం తలగడ సరిజేసుకుని, దుప్పటి మడతలు విప్పాడు...

"నేను మీకు గుర్తు చేయనవసరం లేదు. పెద్ద పిల్లలు భాస్కరం, రమణీ...."

"మధ్యలో వాళ్ల ఊసు దేనికి..."

"ఎందుకంటే" ఆవిడ చెప్పబోయింది.

"వాళ్ళు నా మాట ఎప్పుడయినా ఎదిరించి ఎరుగుదురా? ఏం వాళ్లకేమయిందని? వాళ్ళు సుఖంగా సంతోషంగా లేరా?...."

"సుఖం గురించి కాదండీ నేను మాట్లాడేది. మన వెనుక కోడలూ అల్లుడూ అప్పుడప్పుడు ఎలా మాట్లాడుకుంటారో మీకు తెలియదా? మీరు చండశాసనులనీ మిది వుడుం పట్టు అనీ వాళ్ళు చిరాకుపడ్డం. దానికి మనమేదో అనడం వీటి వల్ల మనం బావుకు పోయేదేం వుంది? పిల్లల్ని కని, పెంచి పెద్ద చేసి, ఓ దారి చూపించాం కదా అని ఎప్పుడు వాళ్ళని నీడలా అంటుకు తిరిగితే, శాసిస్తే ఏం బావుంటుంది?"

"యివన్నీ వాళ్ళు నీతో అన్నారా? లేకపోతే వాళ్ళు ఎవరితోనయినా అంటూంటే నువ్వుగాని విన్నావా?"

"యిలాంటి వాటికి సాక్ష్యాధారాలు వెదుకుతామా? మాట అఖ్ఖరలేదు. ప్రవర్తన ద్వారా మనసు చదవడం పెద్ద కష్టం అయిన పనంటారా?"

. జ్ఞానసాగరం భార్య వైపు చూశాడు. విశాలాక్షి కళ్లలో దైన్యం. బాధ మొత్తం మొహం మీద తిష్ట వేసుకొని కూర్చోవడం. ఆగి ఆగి మాట్లాడ్డం. అన్నీ చూసినా ఆయనలో పట్టుదల ఏమాత్రం సడలలేదు.

"చూడు, బొడ్డూడని వాళ్ల మాటలూ చేతలూ ఖాతరు చేసుకుంటూ పోతే దేనికీ అంతు వుండదు విశాలాక్షీ.... వాళ్ళు పిల్లలు.... పిల్లల మనస్తత్వం ఎలా వుంటుందంటే- వాళ్ళు తమకి జరిగిన మేలు యిట్టే మర్చిపోతారు. నష్టం వుంది చూశావూ- అది ఎంత చిన్నదయినా దానికి చిలవలూ పలవలూ అల్లుకుని అదే శాశ్వతం అనుకుంటారు. యిష్టం అయిన చదువూ, నచ్చిన అమ్మాయితో పెళ్లి, నచ్చిన ఉద్యోగం, ఆ తర్వాత, కొంచెం, కొంచెంగా స్వేచ్ఛ, మనసు ఎదగకుండానే ఎదిగిన వయసుని చూసి పెద్ద వాళ్ళమయి పోయామనే భ్రమ. యివన్నీ ఆవేశం మనిషికి నేర్పే విన్యాసాలు!! ఆగు నే చెప్పేది విను. చిన్నప్పుడు, అదే పాతికేళ్ల వయసులో నాకు మా అమ్మా నాన్నా, దైవసమానులుగా కాక అప్పుడప్పుడు శత్రువులుగా అన్పించేవారు. వాళ్ల అభిప్రాయాలు నా మీద రుద్దుతున్నారనీ, అవి ఛేదించుకుని బయటపడాలనీ ఏవేవో వూహలు పుట్టేవి. కాని ఇన్నేళ్ల తర్వాత ఆలోచిస్తే, వాళ్ళు అనుకున్నట్టుగా కాకుండా, నేను అన్నదానికే వాళ్ళు తలూపి వుంటే- మనం



ఈవేళ బాధ్యతారహితంగా మిగిలిపోయే వాళ్ళమేమో!! నలుగురు పిల్లల్నీ కనీ, పెద్ద చేసీ, వాళ్ళకి సరి అయిన దారి చూపించడంలో, వాళ్ళని క్రమశిక్షణ గల వాళ్ళుగా తయారు చేయడంలో ఏమాత్రం పట్టు సడలించినా మనిల్లో వాళ్ళూ కూడా మరో రకంగా వుండే వారు...."

"కానీ అప్పటికీ యిప్పటికీ రోజులు మారాయి కదండీ..."

"రోజులు మారడమంటే...."

"మన నలుగురి పిల్లలలోనే ఎంతో వైరుధ్యం వుంది... భాస్కర్‌కన్నా శ్రీకాంత్ నాలుగేళ్ళు చిన్న.... అలాగే త్రివర్ణకీ రమణికీ ఎంతో దూరం వుంది...."

"వుంటుంది.... అయితే...."

"శ్రీకాంత్ ఈ ఊళ్లో చేస్తూన్న ఉద్యోగం నచ్చక మంచి ఉద్యోగం కోసం బొంబాయి వెడతానంటేనూ... త్రివర్ణ...."

జ్ఞానసాగరం ఒక్క ఉదుటున మంచం మీద నుంచి లేచాడు .. ఆ తర్వాత లైటు వెలిగించాడు .. ఆపైన టేబిల్ మీద వున్న సిగరెట్ పెట్టె తీశాడు ... చప్పుడు చేస్తూ అగ్గిపుల్ల మండింది...

"చూడు మనది సమిష్టి కుటుంబం. యిది యిలాగే వుండాలి. . దీన్ని విచ్ఛిన్నం చేయడం మంచిదికాదు.... ఒక యింట్లో రిటైరయిన తండ్రి, తల్లీ యిద్దరు కొడుకులూ, కోడళ్ళూ, ఒక పెళ్ళి కాని కూతురూ కలిసి జీవించడం కష్టమా? ఒకవేళ కష్టమయితే అదేమిటో నాకు అర్థంకాదు- ఎవరికి వాళ్ళు విడివిడిగా బ్రతకడం కోసం అందుకుతగ్గ మార్గాలు వెదుక్కోవడం గొప్ప పనా?? రక్త సంబంధం కాదని స్వేచ్ఛకి ?.టు వేయటం అవివేకం.. కాదంటావా?"

విశాలాక్షి మాట్లాడలేదు.

"నాకు నిద్ర వస్తోంది...."

"పడుకోండి...."

జ్ఞానసాగరం మాటలు ఆపేశాడు. ఆ తర్వాత అయిదు నిముషాలుకాకుండానే నిద్రలో మునిగిపోయాడు... కానీ విశాలాక్షికి నిద్ర పట్టలేదు. ఆమెకు పదే పదే శ్రీకాంత్ త్రివర్ణ గుర్తుకు వస్తున్నారు... శ్రీకాంత్ బొంబాయి ఉద్యోగానికి వెడతానని పట్టుబట్టడం... త్రివర్ణ తనకు నచ్చిన వ్యక్తి గురించి చెప్పడం....

ఉమ్మడి కుటుంబం అన్న తర్వాత అభిప్రాయభేదాలు వస్తాయి... తప్పదేమో కూడా!! అయితే, అవి వచ్చినంత త్వరగా సమసి పోనప్పుడు ఏం చేయాలి?? నిప్పును ఆర్పడానికి నీళ్ళు వెదికే బదులు, నేతి పాత్రలతో పరిగెడితే ఫలితం మరోలా వుండవచ్చు.. ప్రతి మార్పు కాలానుగుణంగా వచ్చినా, కొన్ని మార్పులు చేదుల్ని రుచి చూపిస్తాయి... బొంబాయిలో దొరికిన వుద్యోగం గురించి శ్రీకాంత్ చెప్పే కారణాలు ఒక దృక్కోణంలో వివేకవంతంగా కన్పిస్తూనే మరో పెద అనర్థాలకు దారి తీసేవిగా వున్నాయి... రేపు పెద్ద కొడుకు భాస్కరం కూడా శ్రీకాంత్ లాగే వేరే చోటికి వెళ్ళి స్థిరపడతానంటే!

విశాలాక్షికి భర్తతో తను ఏం మాట్లాడాలనుకుందో, ఏ నిర్ణయం తీసుకుంటె బావుంటుందని నచ్చ చెప్పబోయిందో, ఆ ప్రయత్నంలో ఎంతవరకూ ముందడుగు వేసిందో అర్థంకాలేదు...

ఇక త్రివర్ణ విషయానికి వస్తే- త్రివర్ణ నిర్ణయం తను భర్తకు చెప్పనే లేకపోయింది.... అవును... ఆ విషయం ఎలా మొదలు పెట్టాలో కూడా తెలియ లేదు. త్రివర్ణకి పెళ్ళి కావల్సి వుంది . యిరవై ఏళ్ళు దాటాయి.. ఎన్నో సంబంధాలు చూసారు. వాటిలో నూటికీ తొంభై సంబంధాలు కట్నం కానుకల దగ్గరా, మిగతా పదీ యితర కారణాల వల్లా ఆగిపోతూ వచ్చాయి అవివాహితల జాబితాలో వున్న త్రివర్ణ అనేకానేక మంది పెళ్ళి కొడుకులని చూసింది .. వాళ్ళ తల్లిదండ్రుల్ని చూసింది... వాళ్ళ మాట తీరు వింది... మధ్యవర్తుల ద్వారా మగపెళ్ళి వారి అభిప్రాయాలు, రాగతాళ లయబద్ధం లేని పాటలా పేలవంగా ఎలా తేలిపోతూ వుంటాయో అర్థం చేసుకుంది. అందుకేనేమో, త్రివర్ణ వారం నాడు కొత్త మనిషిలా తల్లి ముందు తన నిర్ణయాన్ని అతి నెమ్మదిగా నమ్రతతో మేళవిస్తూ చెప్పింది. తన జీవిత

భాగస్వామిని తను ఎన్నుకున్నానంది.... కాదు... అతగాడే తనని ఎంచుకున్నాడంది- కాబోయే భార్యగా...!!

త్రివర్ణ ఎంత నమ్రతగా చెప్పినా ఆ మాట విశాలాక్షికి వెన్ను మీద చరిచినట్టే తగిలింది...

"ఇందులో తప్పేం వుంది అమ్మా నా మనసులో మాట నీతో చెప్పకపోతే మరెవరితో చెప్పాలి..."

"అది కాదే... నాన్నగారికి తెలిస్తే యింకేమన్నా వుందా..."


త్రివర్ణ నేర్పరి. పైగా గడసరి కూడా! అందుకే కూర్చున్న తల్లి వీపు మీద వాలినట్టే వాలి, రెండు చేతులూ వీపు మీదుగా గుండెల మీదికి జరిపి కౌగలించుకుని, ఆ పైన తల్లి బుగ్గ మీద చిన్న రకం ముద్దులాంటిది పెట్టింది..

"అమ్మా, నువ్వు యిప్పుడు మర్చిపోయి వుంటావే... చిన్నప్పుడు కొన్ని వేలసార్లు నన్ను నువ్వు ముద్దు అడిగి వుంటావు. నేను బుద్ధిగా యిచ్చి వుంటాను. అందుకే అడగుతున్నానమ్మా... ఈవేళ నా ముద్దు చెల్లించవా, చెప్పు" అంటూ తల్లి నుంచి జవాబు వినకుండానే సమ్మతి లభించినట్టు, సంతోషంలో లేగదూడలా వాకిట్లోంచి వసారాలోకీ, ఆపైన పెరట్లోకీ పరుగెట్టింది.....

విశాలాక్షికి అప్పటి నుంచే విషమ పరీక్ష ఎదురయింది. అందుకే అందరూ నిద్ర పోయిన తర్వాత భర్తతో శ్రీకాంత్, త్రివర్ణల గురించి చెబుదామని వచ్చింది... కానీ భర్తని చూస్తే విశాలాక్షికి ముచ్చెమటలు పోస్తాయి. అదీ యిలాంటి విషయాలు మాట్లాడాలంటే మరీనూ!! భర్త మాటకారే కాదు, ముక్కోపి.. పట్టుదల వున్నా ఫరవా లేదు, తాపట్టిన కుందేటికి మూడు కాళ్ళు తప్ప, ఎక్కువ వుండడానికి వీల్లేదని, ఎదటి వాళ్ళని ముక్కు పిండి మరీ ఒప్పించే రకం....

అయినా ఎందుకో విశాలాక్షికి జ్ఞానసాగరంలో కోపం అంటే చాలా యిష్టం.... దానికి ఒకటే కారణం కావచ్చు... క్షణాల మీద తన కోపానికి ముక్కుకి తాడేసి ఆపగల సత్తా, దానికి పగ్గాలు వేయగల నిబ్బరమే అవొచ్చు!! విశాలాక్షి చూసింది... మంచం మీద శేషపాన్పుపై పవళించిన శ్రీమన్నారాయణుడిలా భర్త కనిపించాడు... అవును.. మంచం పూర్తిగా ఆక్రమించడంలో ఆయన వుద్దేశం లక్ష్మిలా తను పాదాల చెంతే పవళించమని కాబోలు ననుకుని ఆయన పాదాల దగ్గర చోటు చేసుకుని కూర్చోబోయింది....

"నీకు బుద్ధి లేదు.... వాడంటే మాత్రం..."



విశాలాక్షికి భర్త పలవరింతలు బాగా అలవాటే.... అందుకే దడుసుకోకుండా. "యిదిగో మిమ్మల్నే పలవరింతలు ఆపి పక్కకు తిరిగి పడుకోండి.... వాకిట్లో పిల్లలకు వినిపించేటంత చేటు పలవరించాలా ఏమిటి గొప్ప..." అంది వేళాకోళంగా ..

జ్ఞానసాగరం "యింకా ఏం చేస్తున్నావ్, పడుకోకుండా నువ్వు" అన్నాడు మగతగా....

* * * * * *

"నీ స్వార్థం చూసుకుంటూ, వేరింటి కాపురం పెట్టడం కోసం, నువ్వు బొంబాయి వెడతానంటున్నావని నేనంటున్నానురా.... మన వూళ్లో రెండు వేలు సంపాదిస్తూ, మహానగరంలో మూడు వేల కోసం అర్రులు చాస్తున్నావంటే ఏమనుకోవాలి? నీకు వయసుడిగిన తల్లిదండ్రులున్నారు. ఏకాకులుగా ముందు జీవితాన్ని వాళ్ళు ఎలా వెళ్ళదీస్తారనుకున్నావ్? ఈవేళ నువ్వు, రేపు అన్నయ్యా, యిలా మీరిద్దరూ వెళ్ళిపోతే మేం ఈ వూళ్లో పడుండాలి?? ఆగు, నువ్వు చెప్పేదేమిటో నాకు తెలుసు.... అనాథాశ్రమానికి చందా యిచ్చినట్టు నెలకు యింతని మాకు పంపుతానంటావ్? ఆ డబ్బులు చూసుకుని మేం సంతోషపడాలి... నీ పిల్లల్ని చూడాలనీ, మిమ్మల్ని చూడాలనీ, యిత్యాది కోరికలు మాకు కలగకూడదు. కలిగినా వాటిని చంపుకోవాలి, అంతే కదురా..."

శ్రీకాంత్ తండ్రి మాటలకు నిశ్చేష్టుడయ్యాడు....

"నా ఉద్దేశం అది కాదు నాన్నగారూ... నన్ను సెలెక్ట్ చేసిన కంపెనీ చాలా పెద్దది. నేను వాళ్ళను యింప్రెస్ చేయగల్గితే నాకు ఫారిన్ చాన్స్ కూడా రావచ్చు.... యింత మంచి అవకాశం వచ్చిందనుకున్నానుగానీ- మీరిలా..."

"అవునురా, అదిసరే... మీ వెనక పెళ్ళికెదిగిన చెల్లెలుంది... ఇంటి మీద మీకోసం చేసిన అప్పులున్నాయి.నీ

ఆమెకి బిడ్డలు 2 వేలమంది!

అలనాడు ఫ్లారెన్స్ నైటింగేల్ రోగుల పాలిట దేవత అయింది. ఈ నాడు మదర్ ఆంటోనియా బ్రెనెర్ మెక్సికోలోని టిజియానా ప్రభుత్వ జైలులోని ఖైదీలకు తల్లి అయి ఎనలేని సేవలు చేస్తూ వారికి జీవన జ్యోతి, ప్రత్యక్షదైవం అయింది.

అమెరికా పౌరురాలైన మదర్ ఆంటోనియా బ్రెనెర్‌ని టిజియాన ప్రజలు "సజీవ అద్భుతం" "దేవత" "టిజియాన జ్యోతి" అని అంటారు. గత పదకొండు సంవత్సరాలుగా ఆమె ప్రభుత్వ జైలులోనే ఉంటూ సేవలు చేస్తోంది. మదర్ ఆంటోనియా జైలులోని 2,000 మంది ఖైదీలను తన స్వంత బిడ్డలుగా భావిస్తూ, స్వచ్ఛంద సేవలను అందిస్తున్నది. వారందరూ ఆమెని "అమ్మ" అనే పిలుస్తున్నారు.

మదర్ బ్రెనెర్ వారికి ఆధ్యాత్మిక చింతన కలగజేస్తూ న్యాయ పరమైన, సామాజిక పరమైన సేవలను అందిస్తున్నది. న్యాయబద్ధమైన అవసరాలు చూసే కుటుంబాలు లేని ఖైదీలకు సహాయం చేయడమే కాకుండా, ఖైదీల కుటుంబ



మదర్ ఆంటోనియా బ్రెనెర్

సభ్యులకు అవసరమైన తిండి, బట్ట, వైద్య సదుపాయాలను కూడ ఆమె సమకూరుస్తున్నది.

అంతేకాదు. సహాయం, సలహాలకై వచ్చిన వందలాది ప్రజలకు చిరునవ్వుతో స్వాగతం పలికి నిర్మలమైన మనసుతో వారికి కావలసిన సహాయ, సహకారాలను అందిస్తున్నది. ఆమె ఎందరికో బ్రతుకుపై ఆశను చిగురింప చేసింది. ఫెడరల్ జుడిషియల్ పోలీస్ స్టేషన్‌లోని గదులను సందర్శించడం ఆమె దైనందిన కార్యక్రమాలలో ప్రధాన మైనది. అనేక పోలీసు విభాగాలకు చెందిన ఏజెంట్లకు ఆమె పట్ల అమిత గౌరవ భావం ఉంది.

ప్రస్తుతం వేశ్యలకు, అనాధ బాలలకు ఒక సేవా సదన్ స్థాపించి తన సంరక్షణలో వారికి సంఘంలో ఒక గౌరవనీయమైన, బాధ్యతాయుత మైన స్థానం కల్పించాలని ఆమె యోచిస్తున్నది.

ఒక్కడి భవిష్యత్ కాదురా... యింటి గురించి ఆలోచించాలిరా!! దాని పెళ్ళి నేనెలా చెయ్యాలో, ఎలా చేయగలనో నీకు తెలుసా.. ఒక వేళ, నువ్వూ అన్నయ్యా కలిసి ఆపని చేయవల్సివస్తే అదెలా పూర్తి చేయాలో మీకు తెలుసా?? అన్నయ్యా, నువ్వూ ఉద్యోగాలు చేస్తున్నారు. యింటిని నెట్టుకు వస్తున్నారు.... కానీ అదే గొప్పపని అని మీరు మురిసి పోతే అది మీ భ్రాంతి అవుతుందిరా?! ఒరేయ్... మీ దయాదాక్షిణ్యాల మధ్య బ్రతకాలని కాదురా మేం కోరేది... మీ ప్రేమలు ఎలా వుంటాయో, కళ్ళ నిండుగా చూడాలని! నీ భార్య గానీ, వదినగానీ మాకు చేయవల్సింది సేవ కాదురా, వాళ్ళ కన్న వాళ్ళకి అందించిన ప్రేమలో కొంత మాకూ రుచి చూపించడం...." అంతలో పెద్ద కొడుకు భాస్కరం వచ్చాడు అక్కడికి...

"నాన్నగారూ, నా మాట వినండి.. మనస్ఫూర్తిగా చెబుతున్నాను. మిమ్మల్ని మా మీద ఆధారపడ్డ వాళ్ళుగా మేం ఎప్పుడూ అనుకోవడంలేదు... డబ్బుతో బాధ్యతలు తీరిపోతాయన్నది కూడా మా వుద్దేశంకాదు... పట్నంలో పుట్టి, పట్నంలో పెరిగి అక్కడే ఉద్యోగం చేసే మనిషి కొద్దిలో కొద్దిగా మెకానికల్‌గా తయారవుతాడు... తన ఉద్యోగంలోంచి, అందులో పుట్టే సమస్యల నుంచి అంత త్వరగా విముక్తుడు కాలేడు... మనసు ప్రేమని బహిర్గతం చేయలేక పోవడం కూడా అలవాటవుతుంది... మీ నాన్న గారికీ మీకూ మధ్య ఎడం తక్కువ.... పైగా ఆ రోజుల్లో తండ్రి ప్రొఫెషన్ కొడుకు తీసుకునేవాడు. దాంతో యిద్దరి మధ్యా స్నేహ భావానికి ఎక్కువ అవకాశం వుండేది... కానీ మీకూ మాకూ వున్న జనరేషన్ గేప్‌వల్ల, అభిరుచుల్లో తేడాలవల్ల మనం అలా ఫీలవడం సహజం..."

"వాళ్ళు కుర్ర సన్యాసులండీ... వాళ్ళకేం తెలుసు!.. వాడు మంచి ఉద్యోగం దొరికిందనే సంతోషంలో ."

"రెక్కలు వచ్చాయిగా ఎగురుతామంటున్నారు...."

"మీరు కాదంటే బలవంతంగా నేను బొంబాయి వెళ్ళేది లేదు నాన్నగారూ....."

జ్ఞానసాగరం, చిన్న కొడుకు అలా బాధ్యత తన మీద నెట్టడంతో కొంచెం తొట్రుపడ్డాడు.

"నువ్వేమంటావురా" అన్నాడు అందుకే భాస్కరాన్ని చూసి.

"మీ యిష్టం, వాడిష్టం నాన్నా....."

"అంటే నువ్వేం చెప్పనంటావ్...."

"ఇందులో నే చెప్పేది ఏం వుంటుందమ్మా" అన్నాడు బేలగా భాస్కరం తల్లివైపు చూస్తూ.

"నువ్వు చెప్పలేవనే విషయం, మీ అమ్మ నాకు చెప్పాలన్న మాట..... పిల్లికి ఎలక సాక్ష్యం అంటారు, దీన్నే....."

"మీకు కోపం ఎక్కువ నాన్నగారూ" అంటూ భాస్కరం తన గదిలోకి వెళ్ళిపోయాడు అతని వెనకే భార్య వెళ్ళింది. ఆ తర్వాత శ్రీకాంత్ మరో గదిలోకి నిష్క్రమిస్తూంటే అతని భార్య భర్త అడుగు జాడల్లో నడిచింది....

జ్ఞానసాగరం అంతా గమనిస్తూనే వున్నాడు. హాల్లో తనూ భార్యా మిగిలారు. యిక.. ఆయన భారంగా వూపిరి తీసి ఏదో అనాలనుకునే లోపున విశాలాక్షి వంటింటి వైపు వెళ్ళడం కన్పించింది...

"ఎక్కడికి వెడుతున్నావ్...."

"బావుందండీ ... యిక్కడ కూర్చుని కచేరీ పెడితే ఎలా? నాపన్లు నాకు" అని

"అదిగో త్రివర్ణ వచ్చింది .. దాంతో" మాట ఆపి, త్రివర్ణని చూసి

"నీ విషయం మీ నాన్నగారితో నువ్వే చెప్పుకో" అన్నట్లు సౌంజ్ఞ చేసింది. త్రివర్ణ, "ఉండమ్మా . నువ్వు కూడా" అని ప్రతి సౌంజ్ఞ చేసినా లాభం లేక పోయింది.

"ఏమిటీ" అన్నాడు మూకాభినయం చేస్తూన్నకూతుర్ని చూసి....

"ఏం లేదు నాన్నా "

జ్ఞానసాగరం అక్కడే వున్న కుర్చీలో కూర్చుని చేతిలోకి పేపరు తీసుకున్నాడు పైనా, క్రిందా చూశాడు వెనక్కి తిప్పాడు మధ్య పేజీల్లోకి వెళ్ళ బోతూంటే ఓ పేజీ క్రింద పడింది 'ఊ' అని విసుక్కుంటూ వంగ బోతూంటే, త్రివర్ణ ఆపేజీ తీసి తండ్రికి అందించి, "కోపం వచ్చిందా, నాన్నా" అంది

జ్ఞానసాగరం కూతురి వైపు చూసి, "నాకు కోపం వచ్చిందని ఎవరు చెప్పారు" అన్నాడు...

"నువ్వు అర్ధాంతరంగా సిగరెట్ మీద సిగరెట్ కాల్చినా, పేపరు చదవకుండా పేజీలు తిప్పినా దానర్ధం ఒకటే . "

"నోరు మూసుకో .." అన్నాడు జ్ఞానసాగరం... కట్టలు తెంచుకు వస్తూన్న నవ్వుని పెదాలగట్ల మధ్య ఆపి పెడుతూ ...!!

"మీతో ఏకాంతంగా మాట్లాడాలి నాన్నా.. ఎప్పాయింట్‌మెంట్ యివ్వండి.. ." జ్ఞానసాగరం కాసేపు ఆలోచించి .. "ఏవిషయంలో. ..." అని అడిగాడు. .

"పెర్సనల్ "

ఆయన సీరియస్‌గా త్రివర్ణ మొహం లోకి చూసి, "ఆడపిల్లలు స్వవిషయాలు తండ్రితో కాదు తల్లితో చర్చించాలి. ఆ మాత్రం తెలియదా. ." అన్నాడు. త్రివర్ణ నవ్వుతూ . "రష్యన్‌భాషలో 'గ్లాస్ నోస్త్' అనే ఓ మంచి మాట వుంది నాన్నా. . దానర్థం అందరూ కలిసి స్వేచ్ఛగా....."

యింతలో వీధి గుమ్మం దగ్గర ఆటో ఆగిన చప్పుడయింది అందులోంచి జ్ఞానసాగరం పెద్ద కూతురు రమణీ, అల్లుడు ప్రవీణ్ దిగారు.

తండ్రి కూతురూ సంభాషణ ఆపి వాళ్ళకు ఎదురు వెళ్ళారు

★ ★ ★ ★ ★

"ఇదీ నాన్నా జరిగిన విషయం ." అంది రమణి....

"బాగానే వుంది....." విశాలాక్షి నిట్టూర్చింది...

"మా బావగారు పదేళ్ళ బట్టీ కెనడాలో వుంటున్నారు. రెండు చేతులా గడిస్తున్నారు. కానీ మా విషయం వచ్చే సరికే మామగారు మమ్మల్ని స్టేట్స్ వెళ్ళద్దంటున్నారు. ఏం చేయాలో అర్థం కావడం లేదు ."

"ప్రభుత్వం పంపిస్తోంది .. ఐదేళ్ళు గిర్రున తిరుగుతాయి అంటే వినడంలా" ప్రవీణ్ అన్నాడు.

"ఆయన వుద్దేశం ఏమిటిట?"

"పిల్లలంతా యిలా చెట్టు కొకళ్ళూ, పుట్టకొకళ్ళూ పట్టుకుపోతే ఎలా అంటారు మీరు తిరిగిరారు. మమ్మల్ని ఏకాకులుగా చేసి పోవడానికి వీల్లేదని గొడవ." జ్ఞానసాగరం ఆలోచిస్తున్నాడు... ఆయనకు ఏం జవాబు చెప్పాలో తెలియలా!! కూతురు మొహం చూస్తే ఏళ్ళ తరబడి మంచం పట్టి ఆ రోజే పథ్యం తిన్న దానిలావుంది. . అల్లుడు సరేసరి, వ్యాపారంలో దివాళా తీసిన వాడిలా వున్నాడు. అప్పుడే అక్కడికి భాస్కరం, శ్రీకాంత్ వచ్చారు. .

"మీరు వెళ్ళిపోతే యింట్లో వుండే దెవరు?"

"అఫ్‌కోర్స్... అత్తయ్యా, మామయ్యా !! వాళ్ళు పెద్దవాళ్ళు , ఏం కావల్సి వచ్చినా కొంచెం యిబ్బందే'అందుకే మేం పిల్లల్ని వదిలి వెడతాం అన్నాం. వాళ్ళతో కాలక్షేపం అవుతుంది, తోడుగా కూడా వుంటారని దానికీ వప్పుకోకుండా 'మీరు దేశాలు పట్టి పోతే మేం పసివాళ్ళని సాకాలా, యిటు మమ్మల్నీ, అటు పిల్లల్నీ అనాధలు చేసి పోకపోతేనేం', అంటారు ...."

ప్రవీణ్ బాధగా అన్నాడు. "అదికాదు, భాస్కరం .. మా నాన్న గారు ప్రతి విషయాన్నీ కన్న ప్రేమతో ముడిపెట్టి మాట్లాడతారు... పదేళ్ళుగా మేం సంసారాలు చేస్తున్నా ఆయన దృష్టిలో మేం యింకా బొడ్డు వూడని వాళ్ళమే.

మూస ఉత్తరాలకి 'ఉద్వాసన'

★ ముఖచిత్రం బాగుంది. సీరియల్ కథలు అమోఘం అంటూ రాసే 'మూస' ఉత్తరాలు సంపాదకుడు, ప్రూఫ్ రీడరు మీరూ మాత్రం చదివే ఉత్తరాలకి ఉద్వాసన చెప్పండి!-

అందరూ చదువుకొనే మీ భావం మీ భాష మీ ఉద్దేశం పంచుకొనే ''లేఖ''లు పంపండి!

- ఒక చిన్న బహుమతి గెలవండి!

★ పద్డ ఉత్తరాల్లో ఒక దానికి

నాలుగు మాసాలపాటు వారపత్రిక బహుమతిగా అందుతుంది. అంటే రు. 60. లు అన్న మాట! త్వరపడండి! -సం.

ఫోటో వ్యాఖ్య - 6 పోటీకి ఫలితాలు!

బహుమతి పొందిన వ్యాఖ్య

"ష్! నవ్వకండి. ఇది మా మూడు తరాల ముచ్చట".

-గుబ్బల సత్యనారాయణ మూర్తి (పెదపాడు)

బహుమతిగా వీరికి రెండు మాసాలు ఆంధ్ర సచిత్ర వారపత్రిక పంపిస్తాము.

-సం.



"పాప వయస్సు మూడు మాసాలు
అమ్మ వయస్సు యిరవైయేళ్ళు
ష్! అమ్మమ్మ వయసు అడగరాదు!-"

-ఎస్. సునీత (మండపేట)

ఒకరికొకరం, మాకొకరు తోడు
ఆనందాల కేళిలో మాకెవరు సరిజోడు.

-యు. యు. యు. (ఎమ్మిగనూరు)

ముద్దులొలుకు పాపాయి అమ్మకి ఆనందం
పెరిగి పెద్ద పేరొస్తే దేశానికే ఓ అందం.

-సి. వి. నరసింహదాసు (విజయనగరం)

"ఒక్క పాపే ముద్దు
మరో మాట వద్దు"

-మంచెం నాగశైలి (సామర్లకోట)

లక్కీ పేర్లు :

వోడవరపు నాగేశ్వరరావు, సికిందరాబాదు, మాకాని తేజస్వి, మోపూరు, ఎ జయసుధ, ఆలూరు, కె కె భవాని, తణుకు, శరగడం నరసింగరావు, గవరకంచరపాలెం, సోమయాజుల సోదరులు, హైదరాబాద్, ఇమ్మనేని అహల్య, మచిలీపట్నం, కారంచేటి, హైదరాబాద్, కె ఎన్నార్‌నమ్మి, పెనుగొండ

యింతెందుకు- చదువుల మీద అప్పు అయింది. ఆడపిల్లల పెళ్ళిళ్ళతో అది రెట్టింపయ్యింది. ఇవన్నీ తర్వాత ఆర్థికంగా మనం ఎదిగితే తప్ప, యివన్నీ సాధ్య పడతాయా? పైగా పిల్లల్ని చదివించాలి... బోల్డు ఖర్చులున్నాయి... యివేం అర్థం చేసుకోరు...."

"పిల్లలు మాతో వస్తామని పేచీ పెడితే వాళ్ళకి నచ్చ జెప్పి వప్పిస్తే ..." రమణి తనుగా నవ్వుకుని, 'మమ్మల్ని నౌకర్ల స్థాయికి 'దిగ జారుస్తున్నారని అత్తయ్య కొత్త అర్థాలు తీస్తున్నారు. ఎలా చెప్పాలో మాకర్థం కాక యిలా వచ్చేశాం ..." అంది

"పోనీ వాళ్ళని ఈ ఊళ్ళో వుండమంటే" విశాలాక్షి అంది.

"నీ మొహంలా వుంది. మా వియ్యం కుడు గూడు పుఠాణీ చేసి, నా కొడుకు మనసు విరిచేశాడని ఆయన అను కుంటే..." జ్ఞానసాగరం అడ్డుకున్నాడు.

"ఈ సమస్య తేలేదెలా ....."

"నాన్నగారూ ... మీరు వెళ్ళి ఆయనతో మాట్లాడితే బావుంటుంది.. ." భాస్కరం అన్నాడు

"నేనా.... "

"అవును నాన్నగారూ... మీరు ఏమీ అనుకోవద్దు. . అక్కయ్య చెప్పిందంతా విన్నారు. బావకూడా మనసు విప్పి చెబుతున్నాడు. .."

జ్ఞానసాగరం ఏమీ మాట్లాడలేదు. ఆయనకు విశాలాక్షి గతరాత్రి చెప్పిన మాటలు గుర్తుకు వస్తున్నాయి అప్పటి సంఘటనలో తనూ శ్రీకాంత్ కేంద్ర బిందువులయితే - ఈ క్షణంలో కూతురూ, అల్లుడూ వియ్యంకుడూ ఆస్థానాన్ని ఆక్రమించారు. తను ఆర్థిక పరిస్థితులకన్నా ప్రేమాభిమానాలకూ, ఆప్యాయతలకూ ప్రథమ స్థానం ఇస్తే, అదేపని అక్కడ వియ్యంకుడు కూడా చేస్తున్నాడు. శ్రీకాంత్ తన భవిష్యత్ గురించి ఏవిధంగా ఆలోచించాడో, యింటి పరిస్థితులకు ఏ ప్రాధాన్యం యిచ్చాడో, తనముందు నిలబడి కూతురూ అల్లుడూ ఆ విలువలకే ఓటు వేస్తున్నారు.

తన ఆలోచనా విధానం తనకి ఎంతో గొప్పది'అలాగే తన వియ్యంకుడికి కూడా'' కానీ తను- ఈ ఆలోచనా విధానంలో ప్రేమకు పెద్ద పీట వేసి, గత కాలపు విలువలకు పట్టం కట్టాలనే తాపత్రయంలో మనసు పొరల్లోంచి పెల్లుబికే అహాన్నీ, స్వార్థాన్నీ గుర్తించ లేకపోయాడు!' తనకు తన కన్న బిడ్డల మీద వుండే ప్రేమ వయసుతోపాటు అవధులు దాటి, ఆకాశమంత ఎత్తు ఎదుగుతూ వుంటే - అది తెచ్చే తొట్రుపాటులో తన హద్దుల్నే తను మర్చిపోయాడు. వయసునీ, అను భవాన్ని, జోడెద్దులుగా చేసి భవిష్యత్ లోకి ప్రయాణం చేయాలనుకున్న చిన్న

ఫాలాక్షుని ఫై

ఎన్నికల్లో అరాచకం కోర్టులో రిట్!

ఎన్నికలలోనూ తదనంతరం వోట్ల లెక్కింపులోనూ లెక్కలేనంత అరాచకం జరిగిందని శ్రీలంకలో శ్రీమతి బండారు నాయకే అంటూ యీ విషయాన్ని సుప్రీంకోర్టుకు రిట్ వేశారట- భూప్రపంచంలో ప్రతి వారికీ దేశ సేవ చేయాలన్న తపన రాన్రానూ ఎక్కువవుతోంది

నడిరోడ్డులో చోరీ!

తిరుపతి రామకృష్ణా థియేటర్‌కు, శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజీకి మధ్య రోడ్డుపై నడచి వెళుతున్న శాంతి అనే ఆమె వెనుకగా బుల్లెట్ మోటారు సైకిలు మీద రివ్వున వెళ్తూ వో వ్యక్తి ఆమె మెడలోని మంగళసూత్రాల గొలుసు తెంపుకుని పోయాడట 57 గ్రాములు బరువు కల ఆ గొలుసు సుమారు 16 వేల రూపాయలయినా వుంటుందట

యువతి మానభంగం!

గుంటూరులో వున్న తన అన్నా వదినలను చూడాలని ఒకామె గుంటూరు వెళ్ళిందట. ఇంట్లో ఆమె అన్నా వదినా లేని సమయం చూసిన ఎదురింటి రామనాధం (అతని పేరది కాదు) ఆ యింటికి వెళ్ళి తలుపు తట్టి, లోపలకు వెళ్ళి తీరుబడిగా ఆమె మీద బడి, మానభంగం చేసి తన కోర్కె తీర్చుకుని పరారై పోయాడట

ధూమపాన ప్రియులకు మరణ దండన!

1623-1640 కాలంలో పాలన చేసిన టర్కీ సుల్తాన్ మురద్ అనే రాజు రాత్రి పూట మారువేషంలో నగరంలో తిరిగి పొగ త్రాగే వారిని కనిపెట్టి పొద్దుటే వారికి మరణ దండన విధించేవాడట 1633 లో కాన్‌స్టాంట్ నోపుల్ తగులబడి పోయినపుడు దాని కారణం పొగ త్రాగేవారేనని కొన్ని వేల మందిని వురి తీయించారట రష్యాలో పొగాకు వుపయోగించే వారి ముక్కులు కోసేసేవారట 1697 లో పీటర్ ది గ్రేట్ రాజ్య పాలనలోనే పొగ త్రాగడం ఓ గౌరవంగా రూపొందిందట

గ్రామాలలో పిల్లల దైన్యస్థితి!

భారతదేశంలోని పిల్లల జనాభాలో 80 శాతం గ్రామాలలోనే వున్నారట వీరిలో 40 శాతం మంది పిల్లలు బ్రతుక వీలు లేని చెడు- కలుషితమైన వాతావరణంలోనే బ్రతుకుతున్నారట

అతిపెద్ద టెలిస్కోప్!

ఆసియాలో కల్లా అతిపెద్ద టెలిస్కోప్ తమిళనాడు వానియంబాడికి చెందిన కావలూరులో వున్నదట దీని వ్యాసము 2.34 మీటర్లట బరువు 120 టన్నులట ఈ టెలిస్కోపులో మామూలు కన్నుతో చూసిన వస్తువు ఆ సైజు కన్నా ఇరవై రెట్లు పెద్దదిగా కనుపిస్తుందట చుట్టూ తిరిగే వో పెద్ద డోముకు యిది అమర్చబడి వున్నదట దీని వ్యాసము 21 మీటర్లు, బరువు 250 టన్నులునట కొడైకెనాలులో వున్న టెలిస్కోప్ కన్నా యిది చాలా పెద్దదట.

బ్యాంకు ముందు హత్య

తిరుచ్చి కోట సమీపంలో గల రాణి పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న 31 ఏళ్ళ శక్తివేల్ అనే అతను 27వ తేదీన వసూలైన 80,745 రూపాయలును బ్యాంకులో వేయడానికి 12-45 గంటలకు బ్యాంకుకు వెళ్ళాడట మేడమీద వున్న ఆ బ్యాంకు మెట్లెక్కి బ్యాంకు గుమ్మం వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి ఎవరో అతన్ని తుపాకితో కాల్చి అతని చేతిలో సంచి లాక్కుని మెరుపు వేగంతో పారిపోయారట తల వెనుక భాగంలో గుండు తగిలిన ఆ శక్తివేల్ అక్కడే మెట్ల మీదపడి గిలగిలా కొట్టుకు చనిపోయాడట ●

గ్లాస్‌నోస్త్-పెరిస్త్రోయికా

వాళ్ళని, బాధ్యతల్ని విస్మరించి, అనుబంధాల పంజరంలో బంధించాలనే తన తపనలో, తాపత్రయంలో తప్పిదం లేదా?? వాళ్ళని- వాళ్ళ జీవితాన్నీ, వాళ్ళ పిల్లల్నీ ప్రేమించుకుందుకు అవకాశం యివ్వకుండా, కలకాలం తన ఒడిలో వుండి, ఓనమాలు దిద్దుకుంటూ కూర్చో మనడంలో తారాస్థాయికి చేరిన పితృ హృదయపు ఆర్ద్రత వుంటే వుండవచ్చు గానీ, అది మెచ్చుకో దగ్గ పరిణామం కాదే...!!

జ్ఞానసాగరం కుర్చీలోంచి లేచి, "నేను ఈ వేళే వెళ్ళి మీ నాన్నగారితో మాట్లాడతాను, ప్రవీణ్.... ఆయన్ని ఒప్పించడానికి ప్రయత్నిస్తాను...." అనేసి తన గది దాకా వెళ్ళి, అక్కడే ఆగి, "శ్రీకాంత్ నువ్వు కూడా నీ ప్రయాణ ఏర్పాట్లు చేసుకో... మీరు బాగుపడతా మంటే, ఆర్థికంగా ఒక్కొక్క మెట్టు ఎక్కి ఉన్నత స్థాయికి చేరతామంటే మంచిదే,... " అనేసి లోపలికి వెళ్ళాడు, జ్ఞానసాగరం. గదంతా నిశ్శబ్దం .. పైగా బావురుమంటోంది.... ఒంటరి తనం కళ్ళ ముందు నిలువెత్తు ఎదుగుతోంది!! ఎందుకో ఆయన చటుక్కున తన భుజాన వున్న తువ్వాలు తీసి కళ్ళు వత్తు కున్నాడు... ఆతర్వాత తనేంచేస్తున్నదీ గుర్తువచ్చి అటూ యిటూ చూశాడు.



అప్పుడే టేబిల్ దగ్గర నుంచుని చిన్నగా నవ్వుతూ త్రివర్ణ కన్పించింది.

"ఇక్కడేం చేస్తున్నావ్....."

"తండ్రి ప్రేమ అంటే ఎలా వుంటుందో చూస్తున్నాను....." అంది తలవంచు కుని.

"సరేలే...." అనేశాడు ఆయన ఎక్కువ మాట్లాడ్డానికి ఓపిక లేని మనిషిలా...

"శ్రీకాంత్ అన్నయ్య వెళ్ళిపోతాడనేనా యీ దిగులు నాన్నా...." జ్ఞానసాగరం కూతుర్ని చూస్తున్నాడు గానీ, శరీరం లోపల ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు లేపే అలజడులకు తట్టుకోలేక వూగుతున్నాడు...

"వాడు వెళ్ళి పోయినా నేను వుంటానుగా నాన్నా యింట్లో...."

ఆయన మాట్లాడలేదు....

"నేను ఉద్యోగం చేస్తున్నాను..... మిమ్మల్ని పోషిస్తాను.... దూరంగా వున్నా వాడూ అప్పుడప్పుడు వస్తూం

టాడు... పెద్దన్నయ్యా వదినా వుంటారు... తప్పదు నాన్నా ఈ నాటి యువత ఆకాశాన్ని తమ హద్దుగా చూసుకోవాల్సిందే!!"

"లేదమ్మా.... నిజమే చెప్పావ్

త్రివర్ణ మాట మార్చి నే వెళ్లి నీకు వేడి వేడి కాఫీ తెస్తాను తర్వాత మాట్లాడుకుందాం ." అంటూ వెళ్లబోయింది...

"ఆగు...."

"ఏమిటి నాన్నా.

"సుందరం నన్ను కలిశాడు

త్రివర్ణ ఆశ్చర్య పోయింది ఆపైన భయంగా తలవంచుకుంది

"సుందరం నా కంతా చెప్పాడు. నీ గురించి చాలా చాలా పొగిడాడు. నీకు అతను యిష్టం అయినప్పుడు..... నీ యిష్టమే నా యిష్టం... సరేనా...."

"నాన్నా...."

త్రివర్ణ అంది.... "అతనికి మనింటి పరిస్థితులన్నీ చెప్పాను. యిప్పుడు పెళ్ళిళ్ళు వ్యాపార ధోరణిలో జరుగుతున్నాయి. అలా మన పెళ్లి జరగకూడదని చెప్పాను. పెళ్లి కొడుకూ, పెళ్లి కూతురూ అగ్ని హోత్రం చుట్టూ కాకుండా డబ్బు చుట్టూ ప్రదక్షిణాలు చేయడం తప్పని యిద్దరం అనుకున్నాం.... ఆడపిల్ల పెళ్లి చేసి అత్తింటికి పంపి, కన్న వాళ్ళు అప్పుల్లో మునిగి ఆ యిళ్ళు ఆర్థికంగా. చితికి పోవడం, అన్యాయం అనీ అనుకున్నాం... ఒక సంఘం గానీ, ఒక వ్యవస్థగానీ నిటారుగా నిలబడాలంటే చదువుకున్నవాళ్ళు సమాజాన్ని చితికి పోకుండా కాపాడాలి.... దీన్ని కూడా రష్యన్ భాషలో అందంగా పెరిస్త్రోయికా అంటారు నాన్నా.... మన సమాజానికి యిది ఓ బలవత్తరమైన టానిక్. అనుకో....." త్రివర్ణ చెప్పుకు పోతోంది....

జ్ఞానసాగరానికి త్రివర్ణ మాటల్లో తీలగా దేశపటం ఆపైన అందంగా ఎగిరే త్రివర్ణ పతాకం కన్పిస్తున్నాయి ●

"ఆదివారాలు తప్ప నిజమైన నిద్ర ఎరుగని నేను ఎప్పుడూ పనిలో తలమునకలవుతూనే వుంటాను. అసలు పగలు పన్నెండు గంటలన్న దెవరో ! కలవురోజుల్లో ఎప్పుడూ ఏదో ఒకటి నములుతూ

పగటికి కేవలం పన్నెండు గంటలన్న దెవరో!

—వీడియో తార సీతా



స్నేహితులతో ఫోనులో గంటల తరబడి బాతాఖానీ కొట్టే నేను స్వయంపాకం చేయడం అరుదే. నేనుండే అపార్టుమెంటును అందంగా వుంచుకోవాలనుకుంటాను కనుక రోజూ కాకపోయినా అప్పుడప్పుడు ఇంటి పని చేస్తుంటాను" అంటుంది వీడియో తార సీతాపురి.



ఆమె ఒంటరి స్వేచ్ఛాజీవి. తిరగటం అంటే ఇష్టం. అవసరమయితే తన కారు తానే నడుపుతుంది. రాత్రి పడుకునే టైమ్‌ను బట్టి ఉదయం నిద్ర లేస్తుందట. ఉదయం షిఫ్ట్ లేకపోతే శరీర వ్యాయామం, డాన్స్ ప్రాక్టీసు చేస్తుంది కూడా.


సుఖ దుఃఖాలలో తోడుగా నిలిచేవారే నిజమైన స్నేహితులు. తొలి ప్రేమ మధురమైనది. తొలి ప్రియుడ్ని న్యూయార్కులో కలవడం నా జీవితంలో ఓ మరుపురాని ఘటన. జీవితంలో మొదట ప్రేమ, తర్వాత శృంగారం, ఆ తర్వాతే పెళ్లి" అంటోంది ఈ వయ్యారి భామ.

పాశ్చాత్య డ్రెస్‌లనే ఎక్కువ ఇష్టపడే ఈ వలపుల రాణికి అభిమానులన్నా, బొద్దుగా వుండే పిల్లులన్నా, రామచిలుకలన్నా ఇష్టమట. వంటకాలలో లసాగ్నియా అనే ఇటాలియన్ వంటకం అన్నా, రచయితల్లో అగాథాక్రిస్టీ అన్నా ఆమెకు ప్రీతి.

టి. వి. కార్యక్రమం అంటే ఏమిటి? అంటోంది తొమ్మిది వీడియో చిత్రాలలో, దాదాపు పదిహేను చలన చిత్రాలలో అద్భుతంగా నటించిన అందాల తార సీతాపురి. త్వరలోనే వీడియో కాంట్రాక్టు బంధం నుంచి బయటపడి-టి. వి. మీద దాడి చేస్తుంది ఆమెకి అప్నాదేశ్ పరాయా లోగ్ మంచి పేరు తెచ్చింది

సీరియల్

సూపర్ గర్ల్



వింజమూరి విజయ శాంభవి

కానీ, ఆ యిద్దరికీ తెలీదు తమ యిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఒక్క అక్షరం పొల్లుబోకుండా రికార్డ్ చెయ్యబడిందన్న విషయం!

మరో అరగంట తరువాత రెడ్‌సూట్ వ్యక్తి సంగమేశ్వర్రావు దగ్గర సెలవుతీసుకుని వెళ్ళిపొయ్యాడు! సంగమేశ్వర్రావు బాత్‌రూమ్‌లోకి నడిచాడు ఈలపాట పాడుకుంటూ!

మరుక్షణం ఆ రూమ్ నుండి బయటపడింది యిందాకటి శాల్తీ! ఆ శాల్తీ చేతుల్లో వారి సంభాషణని రికార్డుచేసిన టేప్‌రికార్డర్ తాలూకూ క్యాసెట్ వుంది!

* * *

'యూ జస్ట్ వెయిట్ హియర్ డ్రైవర్! ఇప్పుడే వచ్చేస్తాను! మళ్ళీ నన్ను బస్‌స్టాపులో వదలాలి" డ్రైవర్‌కి చెప్పి స్టేషన్ లో పలికి వెళ్ళింది కార్తి!

ఆమె వెళుతూ తన సూట్‌కేస్ తీసుకెళ్ళటం మర్చిపోలేదు!

ఆమె అలా కనుమరుగుకాగానే ఆ డ్రైవర్ ఒక్క ఉదుటన తన ఆటోని స్టార్టుచేసుకుని వెళ్ళిపొయ్యాడు.

మరో పది నిముషాల తరువాత ఆ స్టేషన్‌లో నుండి బయటికి వచ్చింది కార్తి సి. ఐ చందూర్‌తో పదినిముషాలపాటు కబుర్లుచెప్పి వచ్చింది కార్తి! తల్లీ తండ్రికి చెప్పినట్లు కనీసం ఆ సూట్‌కేస్

(గత సంచిక తరువాయి)

సంగతైనా అతనిముందు ఎత్తలేదామె!

'అంకుల్ మీరు ఈ వూరు ట్రాన్స్ఫర్ అయి వచ్చారని తెలిసింది! చూసిపోదామని వచ్చాను" అని మాత్రం చెప్పింది!

చందూర్ ఆనంద్‌కి క్లాస్‌మేటు! ఆనంద్ వైజాగ్‌లో వుండేరోజుల్లో కార్తి ఐదేళ్ళపిల్ల! అప్పట్లో అతడు ఆమెని బాగా 'దగ్గరికితీసి ముద్దుచేసేవాడు! ఆమె అతడికెంతో అభిమానం! పైగా అతడికి ఆడపిల్లలు లేరు! ఆ తరువాత ఆనంద్ తన బిజినెస్‌ని హైదరాబాదుకి మార్చుకుని కాపురం వచ్చేసినా చందూర్ ఉద్యోగరీత్యా వూళ్ళు తిరుగుతున్నా కార్తిని మర్చిపోలేదు ఆమె ప్రతీ బర్త్‌డేకి కొత్తదుస్తులు, బొమ్మలు పంపేవాడు!

కార్తి కాస్త పెద్దదయి ఆమె అభిరుచుల్లో మార్పువచ్చాక ఆమెకి ఇష్టమైన ఆయిల్ పెయింటింగ్స్ రకరకాల బుక్స్ పంపుతూండేవాడు అప్పుడప్పుడూ తనేవచ్చి కార్తిని చూసి వెళుతూండేవాడు కార్తికి అతడిదగ్గర మంచిచనువు ఇప్పుడు అతను సరాసరి తనకోసం స్టేషన్‌కేవచ్చిన కార్తిని చూసి సంతోషపడిపోయ్యాడు ఆమెకి ఇష్టమైన ఆరంజ్ జ్యూస్ తెప్పించి ఇచ్చాడు.

"చంద్రం అంకుల్! చిన్నప్పటి నా యిష్టాయిష్టాలు మీకు ఇంకా గుర్తున్నాయా?" అంటూ కార్తి నవ్వితే

'ఎలా మర్చిపోగలనురా..' అప్యాయంగా అన్నాడు చందూర్

ఆమెని సి ఐ గారు అంత ముద్దు చెయ్యడం చూసి అక్కడి పోలీసుసిబ్బంది ఆశ్చర్యపోయారు. అతనితో కబుర్లుచెప్పి బయటికి వచ్చిన కార్తి అక్కడ తను వచ్చిన ఆటో లేకపోవడంచూసి ఆశ్చర్యపోయింది

ఏమయింది ఆ ఆటో? చార్జీ అయినా తీసుకోకుండా ఎందుకు వెళ్ళిపోయాడు ఆ డ్రైవర్? ఇలా ఆలోచిస్తూ బస్టాప్‌వైపు నడవసాగింది కార్తి

ఆలోచిస్తూ తల దించుకుని నడుస్తున్న కార్తి వేగరీగా తనవైపు దూసుకొస్తున్న ఆగంతకుడ్ని ఆఖరి క్షణంలో గమనించింది కానీ, అప్పటికే అతను ఆమె దగ్గరికి వచ్చేసి ఒక్క ఉదుటున ఆమె చేతిలోని ఆ సూట్‌కేస్‌ని లాక్కోబోయాడు!

హఠాత్తుగా ఉలిక్కిపడి సర్దుకుంది కార్తి! ఉడుంపట్టులా సూట్ కేస్‌ని బిగించిపట్టుకున్న ఆమె రివ్వున సూట్‌కేస్‌ని పైకియెత్తి దెబ్బమీద దెబ్బగా ఎడాపెడా అతని మొహాన్ని బాదేసింది! ఉక్కిరి బిక్కిరి అయిపోయాడతను ఈ అనుకోని ప్రతిఘటనకి అప్పటికే ఆ దారంటవెళ్ళే జనాలు ఆగి ఆశ్చర్యంగా వింతగా ఆ దృశ్యాన్ని చూడసాగారు

ఇక ఒక్కక్షణం తను అక్కడవుంటే పరువు దక్కదని, చుట్టూచేరిన జనాలు గోలచేస్తే దగ్గర్లోవున్న పోలీసుస్టేషన్‌లో నుండి పోలీసులు బయటికివస్తారని గ్రహించేశాడువాడు వెంటనే వెనుదిరిగి కాలికి బుద్ధిచెప్పాడు ఆయాసంగా ఊపిరిపీలుస్తూ ఒక్కక్షణం నిలబడిపోయింది కార్తి! కోపంతో ఆవేశంతో ఆమె ముక్కుపుటాలు అదరసాగాయి!

ఎవరువాడు? రాణి శత్రువులమనిషా? తనని గుర్తించి....ఈ సూట్‌కేస్ రాణిదిగా భావించి కొట్టుకుపోవడానికి చూశాడా?

లేక అతి మామూలు వీధి దొంగా? ఒంటరి ఆడపిల్ల అన్న అలుసుతో సూట్‌కేస్‌ని తన్నుకుపోవాలని ప్రయత్నించాడా?

తీవ్రంగా ఆలోచించసాగిందామె

ఒక్కక్షణం. తిరిగి స్టేషన్‌లోకి వెళ్ళి సి ఐ. అంకుల్‌తో జరిగినదంతా చెబుదామా? అనిపించింది ఆమెకి!

కానీ, అంతలోనే ఆ ఆలోచనని విరమించుకుంది కార్తి. ఆమెకి రోషం వచ్చింది. ఇంత చిన్న విషయం పోలీసులకిచెప్పి వారి సాయం కోరాల్నా తను? వీళ్ళకి చెబితే లేనిపోని రాద్ధాంతం! తల్లిదండ్రుల చేత తనకి చీవాట్లు. రాణి తనకి అప్పగించిన ఈ బాధ్యతని నెరవేర్చుకోగలదా? అన్నది సందేహమే! కామ్‌గా ఏమీ జరగనట్టుగా ఇప్పుడు వినాయకం వూరు వెళ్ళిపోవడం బెటర్!

ఇలా ఆలోచించి బస్టాప్‌వైపు నడవసాగింది కార్తి

పదినిముషాల్లో బస్టాప్ చేరుకుందామె. మరో ఆలోచన లేకుండా ఎక్కేసింది కార్తి బయలు

జరిగిన కథ 5 :కార్తి అప్పగించిన పని నెరవేర్చలేకపోతుంది రజియా. రమేష్ ఇంటిలోని వంటవాడు సూట్‌కేస్‌తో పారిపోతాడు. తమ ఇంట్లో దొరికిన సూట్‌కేస్‌లో వంటవాడి అడ్రస్ దొరుకుతుంది. అంకుల్ చైతన్య ఏం పని చేస్తాడో కార్తికి తెలీదు. తండ్రి ఆనంద్‌ని వప్పించి సూట్‌కేస్ పోలీస్ స్టేషనులో తను అప్పగిస్తానంటుంది ఆమె. కార్తిని కిడ్నాప్ చేసే పనిని రెడ్ సూట్ వాలాకి అప్పగిస్తాడు సంగమేశ్వరరావు.

దేరబోతున్న బస్సుని.

సరిగ్గా అంతకుపది నిముషాల ముందు....

పోలీసుస్టేషన్ దగ్గర కార్తీని దించి పారిపోయిన ఆటో డ్రైవర్... అతడిపేరు జాఫర్! ముస్లిమ్. అతడు డ్రైవర్ కాకముందు పిక్‌పాకెటింగ్ చేసేవాడు. చిన్నచిన్న దొంగతనాలు చేసేవాడు. రెండుసార్లు రెడ్ హేండెడ్‌గా పట్టుబడి జైలుకి కూడా వెళ్ళి వచ్చాడు. ఆ వృత్తిలో అంత ప్రావీణ్యం సంపాదించలేక పోలీసుల లాఠీ దెబ్బలకి భయపడి ఆ వృత్తిని వదిలేసి డ్రైవింగ్ నేర్చుకుని లైసెన్స్ సంపాదించి అద్దె ఆటోతో పొట్ట పోసుకుంటున్నాడు. అయితే ఎంత నీతిగా బ్రతకాలనుకున్నా అతడి సహజగుణం అప్పుడప్పుడూ బయట పడుతూంటుంది అవకాశం వచ్చినప్పుడు తనచేతి వాటాన్ని ప్రదర్శించడం అనే అలవాటుని అతడు మర్చిపోలేక పోతున్నాడు అయితే కార్తీ వూహించినట్టు అతడు రాజ్ శత్రువుల మనిషి ఎంత మాత్రం కాదు

క్రితం రోజు జాఫర్ తన అలవాటు ప్రకారం బస్టాప్‌లో ఓ ప్రయాణీకుడి జేబు కొట్టేశాడు తరువాత ఆ వ్యక్తి తన పర్స్ మాయమైన విషయం గ్రహించి పోలీసుస్టేషన్‌లో రిపోర్టు చేశాడు పోలీసులకి జాఫర్‌మీద అనుమానం అయితే రాలేదుగాని.... గుమ్మడికాయల దొంగ బుజాలు తడుముకున్న సామెతగా పోలీసుల్ని చూస్తేనే ఉలికులికి పడుతున్న జాఫర్, బస్టాప్ దగ్గరికంటూ బయలుదేరిన కార్తీ మధ్యలో పోలీసుస్టేషన్ దగ్గర ఆపమనేసరికి అతడు హడలిపోయాడు. ఆ స్టేషన్‌లోని ఓ ఎస్. ఐ. రాక్షసుడి లాంటివాడు. పాత నేరస్థుల లిస్టులో తనపేరు వుందన్న విషయం జాఫర్‌కి బాగా తెలుసు! పైగా నిన్నటి నేరం తాలూకు భయంతో అతడి గుండెలు పీచుపీచుమంటూనే వున్నాయి. అలాంటిది ఆ స్టేషన్ దగ్గర కార్తీ వెయిట్ చెయ్యమనడంతో జాఫర్ గుండె ఆగినంత పనయింది. ఆమె లోపలికి వెళ్ళగానే ఒక్క క్షణం ఆగకుండా పారిపొయ్యి వచ్చాడతను తన ఛార్జీనైనా సైతం వదులుకుని.

అలా పారిపోయి వచ్చిన జాఫర్‌ని అడిగాడు అతనితోటి డ్రైవర్ ఒకడు యదాలాపంగా

"అరే జాఫర్ భాయ్! ఎర్రని సూట్‌కేస్‌తో ఎవరైనా పిల్ల నీ ఆటో గాని ఎక్కిందా?"

తృళ్ళిపడ్డాడు జాఫర్! అతడి కళ్ళు పెద్దవయ్యాయి!

"ఏందిబే అలా చూస్తావ్? చూశావా ఏమిటి అలాంటిపిల్లని ఎక్కడైనా?' అనుమానంగా అడిగాడు అతడు


"ఎందుకు భాయ్ అలా అడుగుతున్నవ్? జాఫర్ అడిగాడు

"ఏం లేదులే! చెప్పు . కనిపించిందా అలాంటి పిల్ల?'

"ఇప్పుడేభాయ్... పోలీసుస్టేషన్‌కాడ దింపి వస్తున్నా" అన్నాడు జాఫర్.

ఉలిక్కిపడ్డాడు అతను "పోలీసు స్టేషన్ దగ్గరా? ఏ పోలీసుస్టేషన్ దగ్గర?" అంటూనే జాఫర్ దగ్గర వివరాలు రాబట్టి హడావిడిగా పరుగెత్తాడు అక్కడినుండి ఆ డ్రైవర్.

ఓ పబ్లిక్ టెలిఫోన్‌బూత్‌లోకి వెళ్ళి ఓ నంబర్ డయల్‌చేసి అవతలివ్యక్తులకి ఈ విషయం వివరించాడు ఆ డ్రైవర్.



ఆ డ్రైవర్ సోపియాగాంగ్‌కి చెందినవాడు


మరో అయిదు నిముషాల తరువాత ఇందాకటి పోలీసుస్టేషన్ దగ్గరికివచ్చి ఆగింది ఓ జీపు'సంజయ్, జాకబ్ మరో ఇద్దరు వ్యక్తులు వున్నారు అందులో వారినిచూసి టీ కోసం బయటికివచ్చిన ఓ కానిస్టేబుల్ పరుగెత్తుకు వచ్చి నమస్కారం చేశాడు సంజయ్ ప్రశ్నలకి సమాదానంగా

తెలీదుసార్' సి ఐ గార్కి బాగా కావాల్సిన పిల్లలాగుంది చాలా చనువుగా కబుర్లు చెప్పారు" అని చెప్పాడు

"ఎంతసేపయింది ఆ పిల్ల వెళ్ళి?" టైమ్ చూసుకుంటూ అడిగాడు

పావుగంటవుతోంది సార్"'

వెంటనే బస్‌స్టాపువైపు దూసుకుపోయింది సంజయ్ బృందం వున్న ఆ జీప్



పదినిముషాల క్రితం మల్లెలూరు వెళ్ళే బస్‌లో రెడ్‌సూట్‌కేస్‌తో పరికిణీ, ఓణీ ధరించిన ఓ పడచు అమ్మాయి ఎక్కినట్టు సమాచారం అందింది సంజయ్‌కి

తొలిసారిగా సంజయ్ కనుబొమలు ముడివడ్డాయి

టీనేజ్‌పిల్లా? తమని ఇంతగా వేధిస్తున్నది పరికిణీ ఓణీ పిల్లా? కొంపదీసి చైతన్య ఇంటికి రోజూ వచ్చివెళ్ళేపిల్ల కాదుగదా? ఈ అనుమానం రావడంతో వెంటనే జాకబ్‌ని దింపేశాడు సంజయ్.

'జాకబ్' నువ్వు వెనక్కి వెళ్ళిపో చైతన్య ఇంటికి రోజూ వచ్చివెళ్ళే పిల్ల వివరాలూ అవీ తీసుకొని ప్రస్తుతం ఆ పిల్ల ఎక్కడున్నదీ... రాత్రి ఆ సమయంలో ఎక్కడవున్నదీ... వగైరా వగైరా ఇన్ఫర్మేషన్ అంతా-సంపాదించు. కమాన్ గో... క్విక్ అంటూనే జీపుని మల్లెలూరు వెళ్ళే దారి పట్టించాడు.

ముంచుకువస్తున్న ప్రమాదాన్ని గుర్తించని కార్తి మాత్రం నిశ్చింతగా బస్‌లో మల్లెలూరివైపు ప్రయాణిస్తోంది.

* * *

నాయర్ తెచ్చి ఇచ్చిన ఆ హాండ్‌బ్యాగ్‌ని ఓపెన్‌చేసి చూశాడు చైతన్య అది రాత్రి అతన్ని మోసంచేసిన కిలాడీ యువతిది లేత నీలం రంగులో చాలా షోగావుంది చైతన్యకి ఆ అమ్మాయిని తలచుకున్నకొద్దీ కోపం వస్తోంది, నవ్వు కూడా వస్తోంది.

అయినా యింత తెలివైన తను. ఆఫ్ట్రాల్ ఒక ఆడపిల్ల చేతిలో అంత తేలిగ్గా ఎలా మోసపోగలిగాడు? తనకి కార్తి పేరుచెప్పి బాగా బోల్తా కొట్టించింది ఆ నెరజాణ! ఎవరామె? తన శత్రువుల మనిషా? ఏవరా శత్రువులు? తనకి శత్రువులు అసలున్నారా? వుంటే ఎందరుంటారు? ప్రస్తుతపు తన శత్రువులు ఎవరు?

ఇలా ఆలోచించిన చైతన్యకి గట్టిగా నవ్వాలనిపించింది అతను. తన లైబ్రరీ రూమ్‌లో నుండి ఎర్రని బౌండ్‌బుక్ మాయమైన విషయం ఎప్పుడో గుర్తించాడు. అయితే అతను ఖంగారు పడలేదు మరోసారి నవ్వుకున్నాడు.

"పాపం.... పూర్ గర్ల్" అనుకున్నాడు ఆ నెరజాణని తలచుకుని. 'పాపం... అతనికి తెలీదు ఆమె తను అనుకున్నంత అమాయకురాలేం కాదని. ముందుముందు ఆమె మూలంగా తనకి ఎన్నో కష్టాలుగాని సమస్యలు సంప్రాప్తించ బోతున్నాయని.

అతను ఆమె బ్యాగ్‌లోని సరంజామాని తీసి చూశాడు. ఆమెకి సంబంధించిన 'క్లూ' ఏదైనా దొరుకుతుందేమోనన్న ఆశతో. అందులో చిన్న పర్స్ కనిపించింది. దాంట్లో డబ్బుంది. దాన్ని ప్రక్కన పెట్టేశాడు. బ్యాగ్ అరల్లో చిన్న అద్దం .. దువ్వెన మిగతా టాయ్‌లెట్ సామగ్రివుంది.

ఎంత డేరింగ్ అండ్ డేషింగ్ నేచర్ వున్నా ఆడపిల్ల ఆడపిల్లే. ఈ అలంకరణమీద మోజు తగ్గదు గదా?

ఆ బ్యాగ్‌లో ఓ హాండ్ కర్చీఫ్... ఓ డైరీ దొరికాయి. వాటిని చూడగానే చైతన్య కళ్ళు మెరిశాయి.

ఖర్చీఫ్ మధ్యలో బి ఎం. అన్న ఇంగ్లీ అక్షరాలు అందంగా ఎంబ్రాయిడరీ చెయ్యబడిన జంటపక్షుల క్రిందవున్నాయి

బి. ఎం. అంటే?.... బిందుమాధవినా?... బిందు మాధురినా? బిందు మాలిని అనా?

అసలు రాత్రి ఆనెరజాణ చెప్పిన తన పేరు నిజమైనదేనా? చైతన్య ఆలోచిస్తూనే నీలంరంగులో మెత్తగా సువాసనల్ని వెదజల్లుతున్న ఆ సిల్కు కర్చీఫ్‌ని జాగ్రత్తగా మడతవేసి తన జేబులో పెట్టుకున్నాడు. తరువాత డైరీ తీసి చూశాడతను. అది కొత్త డైరీ. ఖాళీగావుంది. అయినా చైతన్య శ్రద్ధగా పేజీలను తిప్పసాగాడు. సరిగ్గా డైరీ మధ్యలో ముత్యాల్లాంటి అక్షరాలతో

"నన్ను ఇందిరా పార్కులో కలుసుకో నేస్తం ఈ సాయంత్రం."

అన్న వాక్యం వ్రాయబడివుంది.

చైతన్యకి దాన్ని చూసి ఆశ్చర్యం అనిపించింది. అంతలోనే ఆలోచనలో పడ్డాడతను. ఆ వాక్యం అతని కెంతో అరవంతంగా అనిపించింది. దాంతో అతనికి అనుమానంకలిగింది. అసలు చైతన్యకి అనుమానించడం మొదటిలక్షణం. అతని కనుబొమలు ముడివడ్డాయి. ఎవరికీ సంకేతం? తనకా?...

అసలు ఈ డైరీ ఆమెదేనా? లేక ఇది ఎవరో ఆమెకి అందించిన సందేశమా?

అతను ఆ డైరీలోని తారీఖు, నెలా చూశాడు. సరిగ్గా ఇదే రోజు! హుషారుగా ఈల వేశాడు చెతన్య.

ఈ రోజే నన్నమాట?

చైతన్య పార్కుకి వెళ్ళడానికి నిశ్చయించుకున్నాడు.

అక్కడికి వెళితే ఆ నెరజాణ కనబడటమో... లేక ఆమెను గురించి తెలుసుకోవడానికి ఏదైనా 'క్లూ' అయినా దొరుకుతుందేమో? వెళ్ళి చూడాలి.

ఇంతలో అతని రూమ్‌లోని టెలిఫోన్ మ్రోగింది రిసీవర్ అందుకుని "హలో" అన్నాడతను

వెంటనే వినిపించింది ఓ హెచ్చరిక

"మిస్టర్ చైతన్యా.... ముంచుకువస్తున్న ప్రమాదం అంగుళం... అంగుళం చొప్పున ముందుకి జరుగుతూ మీ ఇంట్లో జొరబడబోతోంది. దాని బారి నుండి ఎలా తప్పుకుంటారో.... బీ కేర్‌ఫుల్!"

అది నాజూకయిన కంఠమే కాని వెంటనే ఫోన్ పెట్టేసిన చప్పుడు వినపడ్డది

ఒక్కక్షణం మాత్రం తెల్లబొయ్యాడు చైతన్య ఆమాటలకి అర్థాన్ని మెదడు గ్రహించింది మరుక్షణం' ఆ మరుక్షణంలోనే 'సిద్ధం'అయిపొయ్యాడు చైతన్య

టేబుల్ సొరుగు సర్రునలాగి రివాల్వర్ బయటకి తీశాడతను

కిటికీ దగ్గరకి పరుగెత్తి చూశాడు సరిగ్గా అప్పుడు కనిపించా రతనికి బయట మెయిన్‌గేటు ముందు నిలబడి ఇటుకేసే చూస్తూ గుసగుసలాడు కుంటున్న రాక్షసుల్లాంటి ఆ యిద్దరువ్యక్తులు

వాళ్ళ చేతుల్లో నల్లగా నిగనిగలాడుతున్న బంతుల్లాంటి ఆ వస్తువుల్ని కూడా గమనించా డతను వెంటనే అవి ఏమిటో పసిగట్టేసింది అతని మస్తిష్కం' అతని శరీరం జలదరించిపోయింది చైతన్య క్రిందకి పరుగెత్తడానికి అడుగు ముందుకె వెయ్యబొయ్యాడు

సరిగ్గా ఇదే సమయంలో మళ్ళీ మ్రోగింది టెలిఫోన్

ఆగిపొయ్యాడు చైతన్య తనలోని టెన్షన్ అణుచుకుంటూ ఓరగంట ఆ వ్యక్తుల్ని గమనిస్తూనే రిసీవర్ అందుకున్నాడతను కార్తి నుండి ఆ ఫోన్ కాల్

ఫ్రెండ్ ఇస్తున్న పార్టీకి అటెండ్ కావాల్సివచ్చింది కాబట్టి అతని ఇంటికి లంచ్‌కి రాలేనని చెప్పిందామె

ఆ క్షణం ఆ మాట అతనికెంతో ఆనందాన్ని కలుగ జేసింది అప్రయత్నంగా అన్నాడతను థాంక్స్ బేబీ' నువ్వు ఇప్పుడు ఇక్కడికి రాకపోవడమె మంచిది అంటూనే రిసీవర్ పడేశాడు

కార్తితో తను అలా అనకపోయివుంటె బాగుండేదనిపించింది

ఎందుకంటెచైతన్యకి తెలుసు కార్తి చాలా తెలివైన అమ్మాయి తను ఇలా అనటం ఆమెకి ఎంతో ఆశ్చర్యం కలిగించి వుంటుంది ఏమాత్రం అనుమానంగా తోచినా వెంటనే ఇక్కడికి పరుగెత్తుకు రాగలదు ఒక్కక్షణం ఖంగారు అనిపించింది అతనికి మళ్ళీ ఆమెకి ఫోన్ చేసి తను ఇంట్లో వుండనని చెబుదామనుకున్నాడతను కాని టైమ్‌లేదు ప్రమాదం ముంచుకువస్తోంది

8

పాఠకులకో సవాల్! టిట్ ఫర్ టాట్

ఏమిటా... ఎగబడ్డం ముందు వెనుక చూడకుండా.

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్ట వచ్చినట్లుండరాదు... కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం.ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం సంచిక విడుదలైన వారంలోగా పంపాలి.మర్చిపోకండి –సం.

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేకపోయాం. లాటరి తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం' ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహం పడక మళ్ళీ ప్రయత్నించండి'

"నోట్లు... వోట్లు... లేదా పోట్లు – ఇంతేగా ప్రజాస్వామ్యం!"

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"అదేంటి బ్రదర్! రిగ్గింగ్ మర్చిపోయావ్!!"

–కె సన్నీ (అనకాపల్లి)

★ రు. 15 బహుమతి పొందిన రిపార్టీ :

"అంతేకాదు చేసేది చెప్పకపోవటం, చెప్పింది చేయకపోవటం కూడా ప్రజాస్వామ్యమే!"

–ఇ అహల్య (మచిలీపట్నం)

మరికొన్ని వాగ్బాణాలు

"అంతేనా... పదవులు... ముడుపులు... కుంభకోణాలు... లేదా వెన్నుపోట్లు... కూడాను!! –కె. ఎస్. మాచన్న (తాళ్ళపూడి)

"అందుకేగా ప్రజలకీ పాట్లు" –ఎస్. శ్రీనివాసమూర్తి (నెల్లూరు)

"ఇంకా సీట్ల కోసం పాట్లు, ఆ పైన పర్మిట్ల కోసం సిగపట్లు"

–బి. సాయిబాబా (ఒంగోలు)

లక్కీ పేర్లు

ఎ నిర్మల (వనస్థలిపురం), జి. ఎల్ కిరణ్మయి (ప్రసాదంపాడు), వి రామారావు (అనపర్తి), పద్మజ (కొత్తపల్లి), సహెచ్ సత్యనారాయణ (పాలకొల్లు), కె. రవికుమార్ (తెనాలి), జి ఎస్ రాజు (గుడ్లవల్లేరు), ఎం గోవిందరావు (విజయనగరం), కె మహ్మద్ రఫీ (కాశీబుగ్గ), బి మధుసూచనరావు (సత్తుపల్లి), బి ఏ రావు (చినఓగిరాల)



'కార్తి' సాహసం

మీరు కూడా యువతిగా వున్నప్పుడు - లేదా యిప్పుడు యువతిగా వుండి ఏదైనా సాహసం చేశారా? అది ఫలించిందా? అటువంటిదివుంటే మీ ప్యాస్‌పోర్టు సైజు ఫొటోతో 15, 20 లైన్లలో రాసి పంపండి! –ప్రచురణ యోగ్యమైతే వేస్తాం. –సంపాదకుడు

చైతన్యకి తెలీదు-ప్రస్తుతం కార్తి తన మాటల్ని గురించి ఆలోచించే స్థితిలో లేదని. లేడి కూనలాంటి చిన్నారి కార్తి తామెవరు ఊహించలేనంత భయంకరమైన విషవలయంలో చిక్కుకుపోయిందని

చైతన్య రివాల్వర్‌తో క్రిందకి పరుగెత్తుకు వచ్చాడు హఠాత్తుగా అతన్ని గమనించారు బయట నిలబడివున్న రాక్షసుల్లాంటి ఆ ఇద్దరు వ్యక్తులు కసిగా అతనివైపు చూస్తున్న వాళ్ళ చేతులు మరుక్షణం వేగంగా పైకి లేచాయి వాళ్ళ చేతుల్లోవున్న ఆ గ్రెనేడ్స్ వచ్చిపడటం అంటూ జరిగితే మరి కొద్దిక్షణాల్లో తన "చాప్టర్ క్లోజ్" అవుతుందన్న సత్యం చైతన్యకి తెలుసు తను ప్రక్కకి తప్పుకున్నా తన ఇంటినే పేల్చివేయడానికి సిద్ధపడి వచ్చారు ఆ రాక్షసులు?!

చైతన్య ఒళ్ళంతా చెమటలు పట్టేశాయి!

తనకీ వారికీ మధ్య నున్న దూరాన్ని అంచనా వేసిన అతనికి తన రివాల్వర్ తనకి ఆ సమయంలో ఉపయోగపడదని అర్థమయి పోయిందతనికి

ఏం చెయ్యాలో పాలుబోనట్టుగా కొయ్యబారి నిలబడి పొయ్యాడు చైతన్య

* * * * * *

"హలో ' అంది సుమిత్ర రిసీవర్ అందుకుని!

'మిత్రా నేను భర్త కంఠం వినిపించింది అవతల్నుండి

'మీరా? ఏమిటండీ?" అంది గాభరాగా గంట క్రితం హోటల్ నుండి ఫోన్ చేసిన భర్త మళ్ళీ అంతలోనే ఫోన్ చెయ్యటంలో ఏదో వుందనిపించింది సుమిత్రకి కంగారుపడ్డది అందుకే

"ఏమిటోయ్! పాత రోజులు మన పెళ్ళయిన తొలి రోజులు గుర్తు వస్తున్నాయా?" హుషారుగా కొంటెగా అన్నాడు ఆనంద్!

సుమిత్ర తాపీపడి సర్దుకుంది కాని వెంటనే సుమిత్ర మొహం ఎర్రబడి పోయింది!

'చీ ఏమిటా మాటలు? ఇంకా కుర్రాడిలా'

"ముప్పై తొమ్మిదేళ్ళకే ముసలాడినై పోయానంటావు? ప్చ్ ఏదో ముంచుకు పోయినట్టు మన గడుగ్గాయి పుట్టుకొచ్చింది గాని నా ఫ్రెండ్స్‌కి ఇంకా పెళ్లే కాలేదు ' అన్నాడు ఆనంద్ విచారం నటిస్తూ!

అవును పాపం! ఇంకేం అయితే? ఇంకో పెళ్ళి చేసుకోండి "

'నాకంత ఖర్మేం పట్టిందోయ్? నువ్వీ మధ్య మరీ ముసలమ్మలా కబుర్లు చెబుతున్నావు గానీ లేకపోతే ప్రతీ రాత్రీ వసంతరాత్రే కదూ?"

'ఏం తక్కువైందో '

నిజంగానే అంటున్నావా? ఇంటికి రానా ఇప్పుడు?" ఆనంద్‌కి తమ పెళ్ళయిన మొదటి రోజులు గుర్తు వస్తున్నాయి!

ఆఫీసుకి వెళ్ళినా సొంత వ్యాపారం కావటంతో భార్య మీద ఏ క్షణంలో గాలి మళ్ళితే ఆ క్షణం ఇంటికి పరుగెత్తుకు వచ్చేవాడు! పెదవులు ముడుచుకుని కళ్ళతో స్వాగతం చెప్పేది సుమిత్ర!

'సిగ్గులేదూ? అల్లుడు కూడా రాబోతున్నాడు' కోపం నటిస్తూ అంది సుమిత్ర!

"ఆ విషయం గుర్తు చెయ్యకు మిత్రా! దిగులేస్తుంది "

"ఎందుకూ?'

సూపర్ గర్ల్

తొందరగా తాతనైపోతానని '

ఫక్కున నవ్వింది సుమిత్ర ఫోన్‌లో అవతలకది వినపడ్డది"

సరే మన స్వీట్ హార్ట్ ఏం చేస్తోంది? అడిగాడు ఆనంద్!

'ఇప్పుడే ఆ సూట్‌కేస్ తీసుకుని స్టేషన్‌కి వెళ్ళింది! అయినా దొరగారేమిటివాళ చాలా హుషారుగా వున్నారు " అడిగింది సుమిత్ర!

అదేనోయ్. చెప్పడానికే ఫోన్ చేశాను బొంబేలోని మోడ్రన్ టెక్స్‌టైల్ మిల్స్‌లో షేర్స్ చాలా ఈజీగా దొరకబోతున్నాయి మనకి ఇట్నించిటే బొంబే వెళుతున్నాను రెండు రోజులు పడుతుందేమో నేను తిరిగి రావడానికి! బేబీని జాగ్రత్తగా చూసుకో అన్నాడతను!

అలాగే! నేను అనుకున్నాను లెండి మీ కూతుర్ని మిమ్మల్ని సాధించటం కంటే నాకేం పనిలేదు అంటారు మీరు అదేమో మరీ గారాలపట్టి అయిపోయింది "

'నా కూతురికేం? వుత్త గారాల పట్టిగాదు మగరాయుడు కూడాను' అన్నాడతను

అందుకే నండీ నాకు భయం!" దిగులుగా అంది సుమిత్ర!

"నీ మొహం! ఒట్టి పిరికి దానివి! మన కార్తి పది మంది మగపిల్లలకి సమానం ! చూస్తూండు దానివల్ల మన వంశాని కెంతటి పేరు ప్రఖ్యాతులు వస్తాయో! అప్పుడు ఈ విషయాన్ని నువ్వే ఒప్పుకుంటావు! ఓ కె! ఇక పెట్టేస్తాను బై" అంటూ ఫోన్ పెట్టేశాడు ఆనంద్!

'నా కూతురే నా కొడుకు' అంటాడు ఆనంద్!

'కార్తి మగపిల్లాడైతే ఎంత బాగుండేది" అనుకుంది సుమిత్ర అప్పుడు కూడా!

ఆ తరువాత ఆమె లేచి జడ వేసుకుని చీర మార్చుకుని ఫ్రెండ్ ఇంటికి బయలు దేరింది ఇంట్లో ఏమీ తోచక! అప్పటికి వంటావిడ కూడా వెళ్ళి పోయింది!

సుమిత్ర అలా వెళ్ళగానే ముగ్గురు వ్యక్తులు ఆ ఇంటి ఆవరణలోకి ప్రవేశించారు! నిముషంలో ఆ ఇంటి తాళాలు తెరిచి ఇద్దరు వ్యక్తులు మాత్రం లోపలికి జొరబడ్డారు! మూడోవాడు బయటి వరండాలో నిలబడ్డాడు, జాగ్రత్తగా పరిసరాల్ని గమనిస్తూ

అంతకు పదిహేను నిముషాల క్రితం పోలీసుస్టేషన్ దగ్గర కార్తి చేతిలోని సూట్‌కేస్‌ని తన్నుకు పోవడానికి ప్రయత్నించబోయి ఆమె చేతిలో చావు దెబ్బలు తిన్నవాడే ఆ మూడో వ్యక్తి

ఇదంతా ఏమీ తెలీని సుమిత్ర తన కూతుర్ని గురించి ఆలోచిస్తూ తన ఫ్రెండ్ ఇంటి కేసి సాగిపోతోంది. టాక్సీలో!

(ఇంకాఉంది)

ఆరోగ్యానికి సప్తగుళికలు

○○○○○○○

డాక్టర్ బి.జి.వి. నరసింహారావు

ఏడవ గుళిక

ఆహారం కాని వాటిని దూరంగా ఉంచటం!

ఆధునికుడు వైజ్ఞానికంగా ఎంత అభివృద్ధిని సాధించినా తనలో బలహీనతను దూరం చేసుకోలేక పోతున్నాడు దురలవాట్లు తన జీవిత స్థితిపై ఆర్థికంగా, మానసికంగా ఎన్నో దుష్ఫలితాలను కలుగజేస్తున్నా తెలుసుకోలేక పోతున్నాడు. మద్యపానం, ధూమపానం, మాదక ద్రవ్యాల వలయములో చిక్కుకొని ఊపిరాడక సతమతమవుతున్నాడు

సరదాకనో, మిత్రుల ప్రోత్సాహం వలననో తనకున్న సమస్యలకు పరిష్కార మార్గమనుకొనో– యివి ఏ విధంగా, ఎటువంటి పరిస్థితులలో అలవాటైనప్పటికి– వీటి విషపు కోరల నుంచి తప్పించుకోవటానికి వీలు పడదు రెండు మూడు వారాలకే అతడు వాటికి బానిసవుతాడు ఈ మందులు అతనిని ఊహాలోకంలోనికి తీసుకు పోయి వొక్కసారి అధఃపాతాళంలోనికి నెట్టి వేస్తాయి

ముందు మానవుడు మద్యాన్ని సేవిస్తే తరువాత మద్యం మద్యాన్ని సేవిస్తుంది ఆ తర్వాత ఆ మద్యం మానవుణ్ని సేవిస్తుందన్న జపాను లోకోక్తి అక్షరాలా నిజం మద్యపానం ఏ విదంగా అలవాటైనను నిషా తగ్గగానే ఆత్మవిశ్వాసం పూర్తిగా లోపించి, అందరి దగ్గర సాంఘికంగా వెలి వేయబడతారు. విచక్షణా జ్ఞానము, శారీరక బలం, ముఖ్యంగా వ్యక్తిత్వం పూర్తిగా దిగజారి పోతుంది

మద్యపాన ప్రియులలో కనిపించే మద్యం వలన వచ్చే వ్యాధులు డిలీరియం ట్రిమెన్స్, ఆల్కహాలిక్ సిరి బెలమ్ డిజనరేషన్, ఆల్కహాలిక్ పోలీ న్యూరోపతీ, కోర్సా కోప్స్ సైకోసిస్, రమ్ ఫిట్స్ చాలా మంది దృష్టిలో త్రాగుడు మనోదారుఢ్యాన్ని కల్గిస్తుందని నమ్మకం ఈ నమ్మకం చాలా ప్రమాదకరమైన అపోహ మాత్రమే ఈ వ్యసనం వలన ఎక్కువగా నష్టపోయేది కుటుంబంలోని చిన్న పిల్లలు మాత్రమే ఆ ఇంటిలో యిక సుఖ సంతోషాలు అన్నీ హరింపబడతాయి


'పొగ త్రాగని వాడు దున్నపోతై పుట్టున్' అన్న గిరీశం వాక్కుపట్ల ప్రజానీకానికి విపరీతమైన గౌరవం పెరిగిందేమో పొగ త్రాగేవారి సంఖ్య రానురాను అనూహ్యంగా పెరిగి పోతోంది.

అందంగా, ఆకర్షణీయంగా, బరువు తగ్గి మానసికానందంతో వయసులో చిన్నవారిలా కనిపించాలన్న తలంపుతో వయసు మీరిన స్త్రీలు ధూమ పానానికి అలవాటు పడి మరీ ముసలి వారిలా ముఖం మీద ముడతలతో అందవిహీనంగా తయారవుతున్నారు.

కాలిఫోర్నియాలో రీసెర్చి చేస్తున్న డా. హెచ్ డబ్ల్యు. డేనియల్ ముఖం మీద ముడతలకూ, పొగ త్రాగడానికి దగ్గర సంబంధముందని, కాల్చే సిగరెట్ల సంఖ్యకు ముఖం మీది ముడతలకు ప్రత్యక్ష సంబంధముందని తెలిపాడు. నోటిలో ఉన్నప్పుడే నికోటిన్ శోషింపబడటం– యిది సూక్ష్మరక్త నాళాలను కుంచించుకు పోయేట్టు చేయటం వలన క్రమేపీ చర్మపు టిస్యూలు దెబ్బతిని క్షీణించి పోతాయి దీంతో ముఖంపై ముడతలు ఏర్పడటం జరుగుతుంది

ముడతలు మరి హెచ్చుగా ఉన్న వారిలో గుండె పోటు రావటం కనిపించింది ముఖంపై ముడతలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటే అవి గుండెపోటుక సంకేతాలని తెలుసుకోవాలి

దూమ పానం అలవాటున్న స్త్రీలలో గర్భస్రావాలు ఎక్కువ ఒకవేళ ప్రసవించినా చనిపోయే పసకందుల సంఖ్య అధికం తల్లి రక్తంలో కార్బన్ మోనాక్సైడు అధిక గాఢతలో ఉండటం వలన అలవాటు ప్రకారం కొంత వరకూ ఆ మట్టానికి తట్టుకొనే శక్తిని పొందుతారు ఇదే



సమయంలో గర్భస్థ శిశువుపై కార్బన్ మోనాక్సైడు ప్రభావ ముంటుంది బ్రిటిష్ ఫిజీషియన్ డా జార్జి నికల్‌సన్‌ను బట్టి కొంత మంది పిల్లలు తల్లి గర్భంలో ఉన్నప్పుడే తల్లి కాల్చే సిగరెట్, చుట్టల వలన వచ్చే నికోటిన్‌కు రాను రాను అలవాటు పడతారు శిశువు పుట్టిన వెంటనే నికోటిన్‌కు అలవాటు పడ్డ శిశువు వొక్కసారి నికోటిన్ లేకపోయే సరికి ఎన్నో చెడు ప్రభావాలకు లోనవుతుంది.

యునైటెడ్ స్టేట్స్‌లో జరిగిన విస్తృత పరిశోధనల వలన తేలిందేమిటంటే– ధూమపాన ప్రియులకు పుట్టిన పిల్లలలో శ్వాసకోశ సంబంధమైన రుగ్మతలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది మర్చిపోకండి పొగాకు తనను తగలబెట్టిన నేరానికి ప్రతీకారంగా ఆ వ్యక్తిని ఆయువు తీరకుండానే చితిలో తగలబడేలా చేస్తుంది

మానవాళికి ఈ శతాబ్దపు శాపం మాదక ద్రవ్య సమస్య ఈ సమస్య ప్రపంచమంతటా ఎంతో కలవరాన్ని కల్గిస్తుంది భావి తరానికి వారసులైన యువత ఈ మాదక ద్రవ్యాలకు బానిసలు కావడం విచారకరం వీరిలో 75 శాతం మంది 30 సంవత్సరాల లోపు వారు కావటం బాధాకరం

శారిరక మానసిక అతిప్రయాసలకు తట్టుకోలేక నిద్రలేమి తనానికి గురై వ్యాకులతగాను, విరామం లేక కలత చెందిన వారిని శాంతింప చేయడానికి, నిద్రలేమి నుంచి రక్షించడానికి సిడెటివ్‌లు, ట్రాన్ క్విలైజర్లు ప్రవేశ పెట్టబడ్డాయి అయితే ఈ మందులను ఎక్కువగా వాడుతున్న వారు విద్యార్థులు, ఉద్యోగం చేస్తున్న స్త్రీలు, డాక్టర్లు అని సర్వేలలో తేలింది ముఖ్యంగా యువత ఈ మాదక ద్రవ్యాల కోరలలో చిక్కుకొని, దిక్కుతోచక, మత్తు మందులు అత్యవసరమవటంతో– డబ్బులేక– చేసేది లేక నేరాలకు తెగిస్తున్నట్లు సర్వేలలో తేలింది

భగ్నప్రేమలు, ఉద్రేకం, కోపతాపాలు ముఖ్యంగా మత్తు మందుల వైపు ఆకర్షింపబడటానికి ముఖ్య కారణాలుగా మానసిక వైద్యుల అభిప్రాయం ఈ మందులకు అలవాటు పడ్డ వారు– అలవాటును మానుకోలేక, ఆర్థికంగా తట్టుకోలేక చివరకు విషాదాంతంగా జీవితాలను ముగించుకొంటున్నారు– వీటిని– ఈ చెడు పరిణామాల కారణంగా– ఆహారం కాని వాటిని దూరంగా ఉంచటం తప్పని సరి

ఈ సప్త గుళికలను ఆచరించి సేవించిన నాడు ఎంతో ఆరోగ్యంగా ఉంటూ ఆనందమయ జీవితాన్ని సాగిస్తారనటం అతిశయోక్తి కాదు ప్రయత్నిస్తే ఫలితం మీకే కనిపిస్తుంది

●



పగలంతా లోకానికి వెలుగులు పంచి అలసిపోయిన సూర్యదీపం, పడమటి దిశకు తిరిగి రెపరెపలాడుతోంది

కాంతమ్మగారు పడి వున్న మంచానికి ఆనుకునేలా చెక్క కుర్చీ వేసుకుని కూర్చుంటూ, నాయనమ్మా మెల్లిగా పిలిచింది గీత కాంతమ్మ గారు శూన్య దృక్కులతో మనవరాలి పంక చూశారు

చేతిలో వున్న భగవద్గీతను వొడిలోకి సర్దుకొని, కుర్చీలోనే పద్మాసనం వేసుకుంటూ నెమ్మదిగా చెప్పింది గీత 'నాయనమ్మా, ఈ వేళ నీ ఆరోగ్య పరిస్థితి మెరుగయిందని డాక్టరు చెప్పారు నిజానికి నాన్న కోసం, నా కోసం బెంగ పెట్టుకొని ఆ దిగులుతోనే యిలా అయిపోయావు నువ్వు ఇక మేం వచ్చేశాంగా, నీకేం ఫరవాలేదు నాన్న తిరిగి అమెరికా వెళ్ళిపోయినా నేను మాత్రం నీ దగ్గరే వుండిపోతాను నాయనమ్మా! మునుపటి లానే రోజూ నీకు భగవద్గీత చదివి వినిపిస్తూంటాను, ఏం!" చిన్న పిల్లలా అమాయకంగా చెబుతున్న పదహారేళ్ళ మనవరాలి కంఠంలో 'నాయనమ్మ యింకా కొన్నాళ్ళ పాటు బ్రతకాలి' అనే కోరిక ధ్వనించి, క్షణం పాటు కాంతమ్మగారి తనువు, మనసు పులకించాయి

సమాధానంగా అమె నోరు తెరిచి ఏదో చెప్పాలనే వ్యర్థ ప్రయత్నంలో భాగంగా ఆ ఎండిన పెదాల మీద శుష్కించిన చిరునవ్వు వొకటి కదిలింది

ఆ నవ్వుకి అర్థం గీతకు స్పష్టంగా తెలుసు

'–పిచ్చి తల్లీ! కాలాన్ని ఆపడం ఎవరి తరమూ కాదురా! నాకు టయిమొచ్చేసింది అంతులేని మనోవేదనతో కొట్టు మిట్టాడుతూ నిన్నటి దాకా చూరుపట్టుకు వేలాడిన యీ ప్రాణం, యీ సారి ఆనందంగా, తృప్తిగా యీ కట్టెను విడిచి మీ తాతయ్యను చేరుకుంటుందిరా ' నాయనమ్మ మాట్లాడుతున్నట్లే అనిపించింది గీతకు


అవును, నాయనమ్మ చూపుల్లోనూ, నవ్వులోనూ, ఆమె మనోభావాల్ని చదవగలదు గీత, ఆమెతో గీతకున్న అనుబంధం అట్లాంటిది

కాంతమ్మగారి పెద్ద కొడుక్కి కలిగిన ఏకైక సంతానం గీత చిన్న కొడుకు పిల్లలకి, చుట్టపు చూపుగా వచ్చిపోయే కూతురు బిడ్డలకి నాయనమ్మ దగ్గర గీతకున్నంత చనువు లేదు ఆమెకు కూడా యీ మనవరాలంటే పంచప్రాణాలు అందుక్కారణం– ఆ పిల్ల భూమ్మీద పడిన మరుక్షణం తల్లిని పోగొట్టుకున్న దురదృష్టవంతు రాలవడం వల్లనూ, అప్పట్నుంచీ ఏడాది క్రితం వరకూ తన సంరక్షణలోనే పెరగడం వల్లనూ మాత్రమే కాదు, గీతకు అన్నీ తన భర్త నరసింహారావు పోలికలే వచ్చాయని కాంతమ్మ గారికి గట్టి నమ్మకం 'ఆ పట్టుదల, పెంకితనం, ఆశయాలు– అన్నీ మీ తాతయ్య లక్షణాలే వచ్చాయిరా తల్లీ నీకు!" -అంటూ అప్పుడప్పుడూ మనవరాలిని దగ్గరకు తీసుకొని మురుసుకునేదామె

'పెద్దయ్యాక గంపెడు పిల్లల్ని కని సంతాన లక్ష్మిలా వర్ధిల్లమని కాంతమ్మగారు దీవిస్తుంటే.. నేను అస్సలు పిల్లల్ని కననుగా!' అని గీత గారాలు పోతూ మారాం చేస్తుంటే చూసి, అమె ఆశ్చర్యపోయేది– 'ఆయన కూడా ఇట్లాగే అనేవారు' అని స్వగతం అనుకొని పైకి మాత్రం తప్పు తల్లీ, అట్లా అనుకూడదు 'అమ్మా' అనిపించుకోడంలోనే వుంది ఆడజన్మకు సార్థకత మాతృత్వంలోని మాధుర్యానికి నోచుకోని ఆడబ్రతుకు వ్యర్థం. !" అంటూ చుట్టూ వున్న వాళ్ళకి వినిపించేలా చెప్పేవారు కాంతమ్మగారు

గీతకు ఆరేళ్ళ వయసప్పుడు నాయనమ్మ దగ్గర విడిచిపెట్టి అమెరికా వెళ్ళిపోయాడు గీత తండ్రి

కన్నకూతురు ఎలాగూ కళ్ళ ముందు లేదు. ఉన్న కొడుకు లిద్దరిలోనూ వొకడు దేశంకాని దేశం వెళ్ళిపోతానంటే భరించలేకపోయారు కాంతమ్మ గారు అమెరికాలో, చికాగోలో అసిస్టెంటు ఇంజనీరుగా హోదా అయిన వుద్యోగంలో స్థిరపడ్డం



అతని అదృష్టంగా అంతా భావిస్తుంటే.....

"ఇంత చదువూ చదివించింది, నిన్ను అంత దూరం పంపించడానికా నాయనా!.... కన్న పేగును చివర దశలో కలవర పెట్టకురా! భర్తను పోగొట్టుకున్న దౌర్భాగ్యురాల్ని, బిడ్డ కూడా దూరమై బ్రతక లేనురా... నా మాట విను నాయనా!" అంటూ గొల్లు మన్నారు కాంతమ్మగారు.

ఆమె ఎంత మొత్తుకున్నా అతను పట్టించుకో లేదు. ఆఖరికి...., కావాలంటే మనవరాలిని దగ్గర అట్టే పెట్టుకొమ్మని చెప్పి గీతను ఆమె వద్ద విడిచి పెట్టి విమానం ఎక్కేశాడు

నాటి నుంచీ గీతలోనే పెద్ద కొడుకుని కూడా చూసుకోడానికి అలవాటు పడ్డారు కాంతమ్మగారు అయినా అప్పుడప్పుడూ హృదయంలో తన్నుకులాడే మమకారాన్ని అణచలేక యే నడిరాత్రి వేళో ఎవరూ చూడకుండా దిండులో ముఖం దాచుకొని కరువు తీరా యేడ్చి, తాత్కాలిక వుపశమనం పొందేవారామె.

భర్త మిగిల్చిన పది ఎకరాల మాగాణి భూమిని ఎండిస్తూ ఇంటి బాధ్యతలు స్వీకరించిన చిన్నకొడుకు ఎదురుగానే వున్నా ఆమె మనసు తృప్తి పొందలేకపోయింది పైగా అతనితో కలిసి వుంటే— ఎక్కడ ఆ తల్లి లేని పిల్ల మనసు గాయపడే పరిస్థితి ఎదురవుతుందో అనే భయంతో, ఆ ఇంట్లోనే వేరేగా వుంటూ గీతను కడుపులో పెట్టుకొని సాకింది ఆమె

ఏడాది క్రితం ఓకనాడు పెద్దకొడుకు వచ్చి, అమ్మాయి యీ వయసులో కూడా యిక్కడే వుంటే భవిష్యత్తు దెబ్బ తింటుంది అని చెప్పి వెంట బెట్టుకు పోయాడు ఆ తరవాతే కాంతమ్మగారి పరిస్థితి మరీ అధ్వాన్నమైపోయింది సముద్రాల కావ ల వున్న కొడుక్కీ, మనవరాలికీ ఆఖరి చూపు దక్కకుండా ఏ క్షణంలో తను గుటుక్కు మంటుందోననే మరణ భయం ఎక్కువైంది ఏడుపు కంటే అనంతమైన దిగులు ఆమెను ఆవరించింది, ఆ దిగులే ఆఖరికి ఆమెను మంచంలో పడేసింది, గొంతు పడిపోయినా చూపు మాత్రం మందగించలేదు. ఆలోచనాశక్తి వినికిడి శక్తి అలాగే వున్నాయి

ఆ ముందు రోజు అమెరికా నుంచి పెద్దకొడుకు, మనవరాలు దిగే సమయానికి, గూటిలోంచి చిలక ఎగిరిపోలేక కొట్టుమిట్టాడుతోంది ఎక్కిళ్ళు కూడా ప్రారంభమయితే అంతా అయిపోయిందనే అనుకున్నారు కాని, శక్తినంతా కూడదీసుకొని అతి కష్టమ్మీద తెరుచుకున్న ఆమె కళ్ళ ముందు కన్నకొడుకు రూపం స్పష్టమవ్వగానే ఆమెలో ఏదో దివ్యతేజస్సు ప్రవేశించినట్టయి చూస్తుండగానే మనిషిలో మార్పొచ్చింది

తాము వచ్చిన తరవాత నాయనమ్మ కళ్ళల్లో చిగురించిన కొత్త కాంతిని చూడగానే గీత హృదయం అనిర్వచనీయమైన తృప్తితో నిండిపోయింది అప్పటి వరకూ మరణ భయంతో కొట్టుకులాడిన నాయనమ్మ యిప్పుడు ఆనందంగా చావుని ఆహ్వానిస్తున్నట్టు కనబడింది— కాని తిరిగి జీవకళ పరుచుకున్న నాయనమ్మ ముఖంలో వుండి వుండి యేదో అస్పష్టపు విషాదరేఖ కదులుతూండడం, ఆ సమయంలో వెన్నెల దొనెల్లా ఆమె కళ్ళు కన్నీటితో నిండిపోతూండడం, గీతను కలవరపెట్టింది!

తన గుండెను పిండుతూన్న 'ఆ విషయమే నాయనమ్మ మనస్తాపాని క్కూడా కారణమై వుంటుంది— అనుకుంది గీత

ఆ విషయం గురించి తను వెళ్ళి 'నాయనమ్మను బయట ఎందుకు పడుకోబెట్టారు?' అని పిన్నిని అడిగితే,

'నట్టింట్లో ప్రాణం పోతే ఇంటికి అరిష్టంట. అసలే ప్రస్తుతం పుణ్యదినాలు నడుస్తున్నాయట పంతులుగారు చెప్పారు అయినా, వసారాలో నేగా మంచం వేసింది—' నయం, వీధి వాకిట్లో వెయ్యనందుకు సంతోషించు అన్నట్టుగా చెప్పిందామె పక్కనే వున్న మేనత్త కూడా పిన్ని మాటల్ని బలపరచడం గీతకు ఆశ్చర్యాన్ని కలగజేసింది

నిజానికి అది వసారా కాదు ఉత్తరం వైపు రేకులతో చూరు దింపిన పంచ ఆ పంచలో పాతకాలం నాటి నులక మంచం ఆ మంచంలో ఎండిన కొమ్మలా కాంతమ్మగారు

ఆమెను అలా చూస్తుంటే గీతకు కడుపులో దేవినట్టయింది

కాంతమ్మగారి కళ్ళ నుంచి చెంపల వరకూ పాకిన ఎండిన కన్నీటి చారికలు చూసిన గీతకు గుండె రెప రెపలాడింది.

ఆమె దృష్టి మరల్చి, మనసును ప్రశాంత పరచాలనే ప్రయత్నంగా, ముందుకు వంగి భగవద్గీతను తెరుస్తూ అడిగింది "శ్లోకాలు చదివి వినిపించమంటావా, నాయనమ్మా!'

శూన్యంలో చిక్కుబడిన చూపుల్ని విప్పకుండానే తల అడ్డంగా కదిలించారు కాంతమ్మగారు.

—భగవద్గీతను చదివి వినిపిస్తానంటే నాయనమ్మ ఎప్పుడూ అడ్డు చెప్పదు, ఒక్క తాతయ్య ఆమె తలపుల్లో కదులుతున్నప్పుడు తప్ప— అని గీతకు తెలుసు. అంటే నాయనమ్మ గతాన్ని నెమరు వేసుకుంటోందన్నమాట!... ఆ విశేషాలన్నీ తనకు, పూర్వం నాయనమ్మ ఎన్నిసార్లు చెప్పి వుంటుందో

వంధ్యత్వానికి కారణం కాఫీయా?



గర్భం ధరించనున్న స్త్రీలకు చెయ్యవలసిన, చెయ్యగూడని పనుల జాబితా ఎప్పుడూ పెరిగిపోతూ ఉంటుంది. సన్నగా ఉంటే కాస్త లావెక్కండి అని, లావుగా ఉంటే కాస్త సన్నబడండి అని, ఎక్కువగా వ్యాయామం చెయ్యకండి అని, పొగ తాగకండి అనీ, మాదకద్రవ్యాలు సేవించకండి అనీ— ఇలా ఎన్నో విధి నిషేధాలుంటాయి. ఇప్పుడు కొత్త సూచన : కాఫీ, కోలా, చాకలెట్ తగ్గించండి. కెఫైన్‌ను ఒక మోతాదులో సేవించడం గర్భం ధరించే అవకాశాలను సగానికి సగం తగ్గించిందని ఈ మధ్యనే 104 మంది స్త్రీలపై జరిపిన పరిశోధనలో తేలింది. వంధ్యత్వంపై కెఫైన్ ప్రభావం గురించి జరిపిన మొట్టమొదటి పరిశోధనలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (యు ఎస్ ఎ)కు చెందిన పరిశోధకులు, రోజుకు ఒక కప్పుకన్న ఎక్కువ కాఫీ సేవించిన మహిళలు గర్భం ధరించే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ప్రకటించారు. ఈ పరిశోధన పరిమిత స్థాయిలో, పరిధిలో జరిగిందని, అందువల్ల ఈ ఫలితాన్ని నిర్ధారించి చెప్పలేమని నిపుణులు అంటున్నారు. ఈ ఫలితాల్ని "జాగ్రత్తగా వ్యాఖ్యానించాలని" పరిశోధకులు అన్నారు. కాని ఏ మహిళ అయినా ఏదో తెలియని కారణం వల్ల వంధ్యురాలుగా ఉంటే, కాఫీ తగ్గించడం మంచిదని నిపుణులు చెపుతున్నారు.

లెక్కలేదు

గీత మనసు పొరల్లో మెదులుతున్న సంఘటనలన్నీ సంఘటితమై దృశ్యాలుగా రూపుదిద్దుకొని, కాంతమ్మగారి కన్నుల్లో ప్రతిబింబించి ప్రతిఫలిస్తున్నాయి

-కాంతమ్మగారి భర్త నరసింహారావు గారు సింహం లాగే బ్రతికాడు వున్నన్నాళ్ళూ ఆయన మాటకు ఎదురు చెప్పే శక్తి ఎవరికీ వుండేది కాదు. అనుకున్నది చేసేవాడు. వొకరి మాటకు విలువనిచ్చే వాడు కాదు- గతాన్ని తల్చుకొని మథనపడ్డం, భవిష్యత్తును వూహించుకొని కలవరపడ్డం, ఆయనకు యిష్టం వుండేది కాదు. ఉన్న ఆస్తిపాస్తులు అనుభవిస్తూ సమస్యలకి దూరంగా నాలుగు రోజులు బ్రతికితే చాలనేవాడాయన

ఆయన ఎక్కడ వున్నా ఎప్పుడూ వెంట పది మంది స్నేహితులు వందిమాగదుల్లా అంటి పెట్టుకుని వుండే వారు ఆయనకి నాటకాల పిచ్చి వుండేది పది మందినీ పోగు చేసి తన సొంత డబ్బు ఖర్చు పెట్టి నాటకాలు ఆడిస్తూండే వారు- తరచూ ఎవరెవరో నాటకాల వాళ్ళు వచ్చి తన ఇంట్లోనే మకాం వేసేవారు అంత మందికీ కాఫీలు, భోజనాలు ఆ ఇంట్లోనే . ఎప్పుడూ వచ్చేపోయే బంధువర్గానికి అంతే లేదు కాంతమ్మగారే స్వయంగా వండి వార్చి వడ్డించే వారు అందరికీ నిత్య సంతర్పణలా వుండేది ఆ ఇంట్లో ఖరీదైన సత్రవులా నిత్యం జనంతో కళకళలాడుతూండేది. ఆ పెద్ద మండువా లోగిలి

ఏ నాడూ పది మందికీ పెట్టడమే గాని ఆ మహారాజు తన సొంతానికి ఎప్పుడూ ఏమీ చేసుకోలేదు

భర్త ఇష్టాలను, అభిరుచులను గౌరవించిందే తప్ప, అడ్డు చెప్పడం గాని, ఎదిరించి మాట్లాడ్డం గాని ఎప్పుడూ చెయ్యలేదు కాంతమ్మగారు- ఆడదానికి ఇల్లూ, భర్తే సర్వస్వమైతే- మగాడికి లోకం, పేరు, ప్రతిష్ఠ, ఆశయాలు- యింకా ఎన్నో వుంటాయని పెద్దలు, పెడబొబ్బలు చెప్పిపోదుపులు, ఆయుధాలుగా వుపయోగించే భార్యలు సంసారాన్ని నరకప్రాయం చెయగలరేగాని భర్తను ఎప్పుడూ సన్మార్గానికి మళ్ళించలేరన్నది అక్షరసత్యమనీ అతన్ని పీడించడం మొదలు పెడితే విసిగిపోయి మరింత విచ్చలవిడిగా ప్రవర్తించగలడని- అనుభవం వల్ల గ్రహించిన కాంతమ్మగారు భర్త ప్రవర్తనను ఎప్పుడూ వేలెత్తి చూపించలేదు కాని, నలభై ఎకరాల మాగాణి పదెకరాలకు తరిగిపోతున్నప్పుడు కూడా భర్తను ఆపడానికి ప్రయత్నించని ఆమె, జీవితంలో రెండే రెండు సార్లు ఆయనకి అడ్డు నిలిచి ఎదిరించారు

మొదటిసారిగా, అది పిల్లల విషయంలో జరిగింది తను పిల్లల్ని కనడానికి ఆయన ఇష్టపడే వారు కాదు పిల్లలుంటే మనం కోరి తెచ్చుకున్న సమస్యలే అని ఆయన అభిప్రాయం

మాతృత్వంలోని మాధుర్యాన్ని చవిచూడాలని కాంతమ్మగారు వువ్విళ్ళూరినప్పుడు, ఆయన నవ్వి కాంతం! మన కెందుకే ఆ యుందూటం! నాకు నువ్వు, నీకు నేను వుండగా వేరే పిల్లలెందుకే కోరికోరి సమస్యల్ని నెత్తికెక్కించు కుంటానంటావేఁవిటే పిచ్చిదానా!' అతి మామూలుగా అనేవాడాయన

'అమ్మ' అనిపించుకోడంలోనే ఆడజన్మకు సార్థకత వున్నదని, మాతృత్వాన్ని పొందగలిగిన స్త్రీ ప్రపంచాన్నే జయించిన తృప్తిని పొందుతుందని, కన్నబిడ్డ తన వొడిలో కేరింతలు కొడుతుంటే- అంతవరకూ జీవితంలో ఎదురైన కష్టాలనీ, కన్నీళ్ళనీ క్షణంలో మర్చిపోగలదనీ, రొమ్మును బిడ్డ నోటికి అందించి పాలు కుడుపుతున్నప్పుడు- ఆకాశం తన ముందు తల వంచినట్టూ, పర్వతం తన పాదాల చెంత మోకరిల్లినట్టూ, సముద్రం తన నుదుట స్వేదబిందువై నిలిచినట్టూ ఆ తల్లికి అనిపిస్తుందని వూహల్లోనే అనుభవించి పలవరించి కలవరించే కాంతమ్మగారు మొదటి సారిగా ఆ విషయంలో భర్తని ఎదిరించి వాదించి, పెళ్ళయిన ఆరేళ్ళ తర్వాత మాతృత్వాన్ని సాధించుకోగలిగారు

ఆ తరువాత చాలా కాలానికి పిల్లలు ఎదిగివచ్చే సమయంలో ఇల్లు అమ్మకానికి పెడుతున్నప్పుడు రెండవసారి భర్తకు అడ్డు నిలిచారు ఆమె ఆ సందర్భంలో జరిగిన సంఘటన యిప్పటికీ ఆమె కళ్ళముందు కదలాడుతూనే వుంటుంది

బిడ్డల్ని గూడులేని పక్షులుగా మాత్రం చెయ్యవద్దని మొత్తుకుంటూ క్షణక్షణం పోరుపెడుతున్న కాంతమ్మగారు వొ రోజు పెరటి వైపు అంట్లుతోముతూ ఆ విషయమే గొణుగుతూ వుంటే.. వెనక నిలబడి వింటున్న భర్త, ఆ పక్కనే వున్న రుబ్బురోలు పొత్రం పైకెత్తి గురిచూసి విసిరేశాడు. "అమ్మా!" అన్న కూతురి అరుపుకి తుళ్ళిపడి వెనుదిరిగిన కాంతమ్మగారు, రెప్పపాటులో పక్కకు తప్పుకున్నారు. తల వెంట్రుక వాసిలో తప్పి

పోయింది గాని, లేకపోతే తల రెండు ముక్కలయ్యేది..... పాత్రం విసిరిన చోట నాపరాయి ముక్కలుగా పగిలింది. ఆనాటి నుంచి యీనాటి దాకా ఆ పగులు అలాగే వుండిపోయింది. కొత్తరాయి వేయించడానికి కొడుకులు సిద్ధపడినా, ఎందుకో తనే యిష్టపడలేదు కాంతమ్మగారు.

అదేకాదు, యింకా అలాంటి గుర్తులెన్నో ఆ యింటి ప్రతి అణువులోనూ దాగివున్నాయి.... అవి వట్టి గోడలు, స్తంభాలు, చెక్కతలుపులూ మాత్రమే కాదు. వాటి వెనక తరతరాల ఆత్మీయత, అనురాగం పెనవేసుకుని వున్నాయి.

తను ఎవరికోసమైతే అంతకష్టపడి ఆ ఇంటిని నిలబెట్టిందో వాళ్ళే యీ రోజు తనని బ్రతికుండగానే ఇంట్లోంచి బయటపడేశారు – అనే విషయం తలుచుకుంటుంటే కాంతమ్మ గారి గుండెలో ముల్లు గుచ్చి కెలికినట్టుగా వుంది.

ఆమె కళ్ళు మళ్ళీ నీటితో నిండిపోయాయ్.

నాయనమ్మ మనసులో సుళ్ళు తిరుగుతున్న బాధను ఏవిధంగా తగ్గించి, ఎలా వోదార్చాలో తోచక నలిగిపోయింది గీత.

'గీతా మకరందమే' దానికి సరైన ఔషధం అని నిశ్చయించుకుంది. భగవద్గీతను తెరిచింది.

ఆమె కూడా అదే నిర్ణయానికి వచ్చినట్టుగా, కాంతమ్మ గారు చూపును గీతవంక సారించారు

అదే సమయంలో ఇంట్లోంచి స్పష్టంగా వినిపిస్తున్న సంభాషణకు ఇరువురూ ఆగి, చూస్తే

అన్నయ్యా, నువ్వెన్ని చెప్పినా – అమ్మ బ్రతికుండగా ఆస్తి పంపకాలు చెయ్యడం కుదరదు" చిన్న కొడుకు అభిప్రాయం

"చూడండి బావగారూ! మీకు చెప్పేటంతటి దాన్ని కాదుగాని, మీరు చీటికీ మాటికీ అంత దూరం నుంచి ఎలాగూ రాలేరని చెప్పి ఈ విషయాన్ని ప్రస్తుతానికి దాటవేస్తున్నామనీ, ఆ తరువాత అంతా మేమే సొంతం చేసుకోవాలని చూస్తున్నామనీ మీరనుకోవద్దు" చిన్న కోడలు భుజాలు తడుముకోడం.

'అవునురా అన్నయ్యా' తమ్ముడు చెప్పినట్టు చేస్తేనే మంచిది. తల్లికి తలకొరివి పెట్టకముందే ఆ కార్యక్రమం తలపెడితే నలుగురు ఏమనుకుంటారు చెప్పు!" కన్న కూతురి లౌక్యం.

"అదికాదురా తమ్ముడూ! నా పరిస్థితిని మీరంతా అర్థం చేసుకోవడం లేదు. ఒకసారి నేను వచ్చి వెళ్ళాలంటే ఎన్నివేలు వృధాఖర్చు! గీత పోరు పడలేక, తల్లికి ఆఖరి చూపు దక్కనివ్వలేదనే నిందను మోయలేక, తప్పక బయలుదేరానేగాని, నిజానికి యిప్పుడు నేను రావడం వల్ల, అక్కడ నాకు ఎంత మనీ లాస్ అయిందో మీకు తెలీదు! పోన్లే యిదే ఆఖరు సారి అనుకున్నాను....



'రినీ' వివాహం

ఢిల్లీ దూరదర్శన్ కేంద్రంలో న్యూస్ రీడర్‌గా పనిచేస్తున్న పాప్యులర్ అమ్మాయి రినీ సైమన్-దీపక్‌ఖన్నాలకు యిటీవల వివాహం జరిగింది. ఖన్నా కువైట్ ఎయిర్‌వేస్‌లో పనిచేస్తున్నారు. అంచేత యిప్పుడు రినీ సైమన్‌కు విమానాల మీద ఇంకా ఎక్కువ తిరిగే అవకాశాలు వచ్చాయన్న మాట. ఆమె సాధారణంగా యింట్లో గౌనులే ధరిస్తుందిట. మరి 'ఖన్నా' కుటుంబం ఏమంటారో? దీనికి. ఇది కేరళ పంజాబీల సమ్మేళనం.

పొలంగాని. ఇల్లుగాని నాకొచ్చేదెంతో వెంటనే తేల్చుకుని తెగ్గొట్టి అమ్మిపారేసి, సొమ్ముతో తిరిగి వెళ్ళాలనుకున్నాను. తీరా చూస్తే అమ్మ తిరిగి కోలుకుంటోంది. కొన్నాళ్ళపాటు బ్రతకొచ్చుని డాక్టరు చెబుతున్నాడు అందుకే అంటున్నాను. గుట్టు చప్పుడు కాకుండా నా వాటాకి ఏవేమొస్తాయో లెక్కగట్టి రేటుగట్టి నువ్వే ఆ సొమ్ము నా చేతిలో పెడితే సమస్య వుండదు. ఆ తరువాత నువ్వు వాటిని వుంచుకుంటావో, మంచిరేటుకి అమ్ముకుంటావో . నా కనవసరం ...!" పెద్ద కొడుకు మాటల్లో అతను నేర్చిన గణిత శాస్త్ర సారం

వాళ్ళ సంభాషణ యింకా కొనసాగుతూనే వుంది.

తండ్రి మాటలకి గీత నిశ్చేష్టురాలయింది. క్షణం తర్వాత వణుకుతున్న గుండెను నొక్కి పట్టుకుని భయం భయంగా నాయనమ్మ ముఖంలోకి చూసింది.

కాంతమ్మ గారి పెదాల మీద చిత్రమైన చిరునవ్వు కదిలి, ముఖమంతా పరుచుకుని కళ్ళల్లోకి పాకి, అక్కడ స్థిరపడింది. ఆమె కళ్ళు ఏదో వింత కాంతితో వెలుగుతున్నాయి

ఏదో దైవశక్తి ప్రేరేపించినట్టుగా ఆమె వొక్కసారి కదిలి, గీత వొడిలోంచి మంచమ్మీదికి జారి పడిన భగవద్గీతను, వణుకుతున్న చేతో తెరిచి, మధ్యలో వొక శ్లోకం దగ్గర చూపుడు వేలుతో సూచిస్తూ చదివి వినిపించ మన్నట్టుగా సైగ చేసింది

దిగ్భ్రాంతి నుంచి తేరుకొని చదవడం మొదలు పెట్టింది గీత

"జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచి తమర్హసి'

–పుట్టిన వానికి చావు తప్పదు. చచ్చిన వానికి పుట్టుక తప్పదు. తప్పనిసరియగు ఆ విషయమున నీవిక శోకించుట యుక్తము కాదు.

శ్లోకానికి అర్థం చదువుతుండగా, నాయనమ్మ ఆ శ్లోకమే ఎందుకు చదవమన్నదో స్ఫురించి, వులిక్కిపడింది గీత.

చదవడం పూర్తి చేసి ముఖం పైకెత్తి చూసిన గీతకు ఎదురుగా మంచంలో చలనం ఆగిపోయినట్టుగా అనిపించి చటుక్కున లేచి నిలబడింది... ముందుకు వంగి నాయనమ్మ వంటి మీద చేయివేసి చూసి గొల్లుమంది

ఇంట్లో వాళ్ళంతా గబగబా బయటికి వచ్చి మంచం చుట్టూ చేరి బావురుమన్నారు.

మలిసంధ్య వెలుతురు మంచమ్మీద చిక్కగా పరుచుకుంది.

కాంతమ్మ గారి 'కంటికొలుకులో నిలిచిన వొక కన్నీటి బిందువు, నీరెండలో నిప్పుకణంలా మెరిసి ఆవిరైంది.

పడమటి ఆకాశంలో సూర్యదీపం కొండెక్కింది.

కాని, ఆమె తెరిచి వున్న కళ్ళు తనతో ఏదో మాట్లాడుతున్నట్టూ, నిర్జీవమైన ఆ చూపులు తనకేదో బోధిస్తున్నట్టూ యింకా అనిపిస్తూనే వుంది గీతకు

సినిమా... సినిమా...

—జి.వి.జి.

కొట్టగడ్డ ప్రసాద్ 3వ చిత్రంలో సుమన్, విజయశాంతి

"ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు జరిగే నాలుగు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది. పాటలను కాశ్మీర్‌లో పిక్చరైజ్ చేస్తాం. 'పండంటి కాపురానికి పన్నెండు సూత్రాలు, నేటిభారతం' అనంతరం సుమన్, విజయశాంతి నటించే చిత్రమిది," అన్నారు కొట్టగడ్డ ప్రసాద్. ఈయన సమర్పణలో టి. ఆర్. తులసి నిర్మించే తృతీయ చిత్రంలో కె. ఆర్. విజయ, నూతన్‌ప్రసాద్, కోట శ్రీనివాసరావు, చలపతిరావు ఆదిగా గలవారు ఇతర పాత్రలు పోషిస్తారు. ఓంకార్ కథ, మాటలు రాశారు. వేటూరి గీతాలను రాజ్ కోటి స్వర పరిచారు. కబీర్‌లాల్ ఛాయ, దోనేపూడి ప్రసాద్ ప్రొడక్షన్. మురళీ రామయ్య కూర్పుతో బి. ఎల్. వి. ప్రసాద్ దర్శకుడు.

"రావణ బంటు"

"ఫిబ్రవరి నుంచి ఔట్‌డోర్‌లో పూర్తిగా గ్రామీణ వాతావరణంలో తయారవుతుంది. నాది యాంటీ హీరో పాత్ర," అన్నారు మోహన్‌బాబు. ఈయన శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ బేనర్‌లో నిర్మించే "రావణబంటు" చిత్రానికి రచన, దర్శకత్వం : దాసరి నారాయణరావు.

దాసరి, సుమన్‌ల కాంబినేషన్

"ఉగాదినాడు ప్రారంభోత్సవం. జూన్ నుంచి ఆగస్టు వరకు షెడ్యూల్స్," అన్నారు జి. జగదీశ్ చంద్రప్రసాద్. ఈయన శ్రీ లలితా మూవీస్ బేనర్‌లో నిర్మించే చిత్రంలో దాసరి దర్శకత్వంలో సుమన్ తొలిసారిగా నటిస్తున్నారు.

శ్రీనాధ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్‌లో ముగ్గురు హీరోలు

"ఫిబ్రవరి 10న పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం. మన రాష్ట్రంలో ఫిబ్రవరి 16 నుంచి ఒకే షెడ్యూల్లో పూర్తిగా ఔట్‌డోర్‌లోనే షూటింగ్. ముగ్గురు హీరోలుంటారు. ఇద్దరు కొత్త తారలకు హీరోయిన్లుగా అవకాశమిస్తాం," అన్నారు ఎన్. పి. శివలింగేశ్వరరావు. ఈయన నిర్మాణ నిర్వహణలో "పరవైగళ్ పలువిధమ్" (పక్షులు పలురకాలు) అనే తమిళ చిత్రం ఆధారంగా శ్రీనాధ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రానికి తనికెళ్ల భరణి మాటలు, చక్రవర్తి సంగీతం, దశరథరామ్ ఛాయ, పేకేటి రంగా శిల్పం, యోగి సంయుక్త దర్శకత్వం, వి. చంద్రమోహన్- నాగభూషణం ప్రొడక్షన్, గౌతంరాజు కూర్పుతో జె. మురళీమోహన్ నిర్మాత. ఆలపాటి రంగారావు సమర్పణ. ముత్యాల సుబ్బయ్య దర్శకుడు.

విదేశాల్లో "సుప్రీం మృత్యుంజయుడు"

"జనవరి 15 నుండి 20 వరకు కౌలాలంపూర్‌లో, 20 నుంచి 31 వరకు సింగపూర్‌లో షూటింగ్ జరిపాం" అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కల్యాణ వెంకటేశ్వర ఫిలిమ్స్ అధినేత బి. వరహాలరాజు నిర్మించే "సుప్రీం మృత్యుంజయుడు" చిత్రంలో చిరంజీవి, విజయశాంతి, రాధ, రావు గోపాలరావు, నూతన్ ప్రసాద్, సత్యనారాయణ, రంగనాధ్, రఘువరన్, వేలు, బ్రహ్మానందం, అరుణ్ కుమార్, నర్రా, మమత, పుష్పకుమారి, వరలక్ష్మి వగైరా తారా సందోహం. యండమూరి వీరేంద్రనాధ్ కథకు సత్యానంద్ సంభాషణల కర్త. వేటూరి గీతాలు, కె. ఎస్. ప్రకాష్ ఛాయ, వి. ఎస్. రెడ్డి సంయుక్త దర్శకత్వం. విజయన్ సాహసాలు, తార నృత్యాలు, కె. వెంకటేశ్వరరావు కూర్పుతో రామరాజు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. జి హెచ్ అజయ్‌కుమార్ సమర్పణ





"మమతల కోవెల"లో సుహాసిని, డా. రాజశేఖర్

యువచిత్ర ఆర్ట్స్‌లో బాలకృష్ణ సరసన సీత, శాంతిప్రియ

ఇది మా తొమ్మిదవ చిత్రం అన్నారు కె మురారి ఈయన ఏ కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మించే యువచిత్ర ఆర్ట్స్ చిత్రంలో బాలకృష్ణ సీత శాంతిప్రియ శారద అంజలీదేవి రమాప్రభ వై విజయ సత్యనారాయణ గొల్లపూడి మారుతీరావు అల్లు రామలింగయ్య నారాయణరావు సుధాకర్ వేలు, బ్రహ్మానందం వగైరా తారాగణం కె వి మహదేవన్ సంగీతం నందమూరి మోహనకృష్ణ ఛాయ రాజు శిల్పం యోగానంద్ ప్రొడక్షన్ గౌతంరాజు కూర్పుతో కె నరసింహంనాయుడు సమర్పణ

"సార్వభౌముడు" కృష్ణ

జనవరి 21 నుండి ఫిబ్రవరి 10 వరకు హైదరాబాద్‌లో తొలి షెడ్యూల్ జరిగింది మార్చి 15 నుండి ఏప్రిల్ 5 వరకు జరిగే షెడ్యూలుతో షూటింగ్ పూర్తవుతుంది అన్నారు పద్మాలయా స్టూడియోస్ సమర్పించే సాంబశివ ఆర్ట్స్ సార్వభౌముడు చిత్రానికి స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించే ఎస్ ఎస్ రవిచంద్ర కృష్ణ రాధ సత్యనారాయణ గొల్లపూడి మారుతీరావు కోట శ్రీనివాసరావు బ్రహ్మానందం వినోద్ చక్రపాణి, నిర్మల శ్రీలక్ష్మి, తార పాత్రధారులు గొల్లపూడి కథకు ఎం వి ఎస్ హరనాథరావు సంభాషణలకర్త వేటూరి గీతాలు చక్రవర్తి సంగీతం పుష్పాల గోపీకృష్ణ ఛాయ, కె ఎల్ ధర్ శిల్పం బి నాగేశ్వరరావు సంయుక్త దర్శకత్వం మోహన్–శ్రీను సహకార దర్శకత్వం, షణ్ముగం – సారిక రామచంద్రరావు - కె వి కృష్ణారావు ప్రొడక్షన్, సాహుల్ సాహసాలతో డి ఎస్ ప్రసాద్ ఎస్ మల్లికార్జునరావు ఎం జగన్మోహన్ నిర్మాతలు

సుమన్‌తో పి ఎన్ ఆర్. మూవీస్ 9వ చిత్రం

సోషలైజ్డ్ ఫాంటసీ అన్నారు విసికెట్టి రవిరాజా ఈయన కథ స్క్రీన్‌ప్లే సమకూర్చి దర్శకత్వం వహించే పి ఎన్ ఆర్ మూవీస్ 9వ చిత్రంలో సుమన్ రజని, కన్నడ ప్రభాకర్ ఆదిగాగలవారు పాత్రధారులు సత్యానంద్ మాటలు, రాజ్– కోటి సంగీతం లోక్‌సింగ్ ఛాయ చంటి శిల్పం రాజు సాహసాలు కేశవప్రసాద్ సంయుక్త దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మించే పింజల నాగేశ్వరరావు ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు షూటింగ్ అన్నారు

"యమధర్మరాజు"

యమధర్మరాజుగా జర్నలిస్టుగా కృష్ణంరాజు రెండు పాత్రలు పోషిస్తున్నారు బి సరోజాదేవిది పోలీస్ ఆఫీసర్ పాత్ర ఈమె భర్త లాయర్‌గా జగ్గయ్య నటిస్తున్నారు అన్నారు రేలంగి నరసింహారావు ఈయన దర్శకత్వంలో కృష్ణంరాజు సమర్పించే గోపీకృష్ణా కంబైన్స్ యమధర్మరాజు" చిత్రంలో రాధ మోహన్‌బాబు సత్యనారాయణ, కోట శ్రీనివాసరావు అల్లు రామలింగయ్య, త్యాగరాజు శ్రీరాజు ఆదిగాగలవారు పాల్గొంటున్నారు ఓంకార్ కథ మాటలు రాశారు వేటూరి గీతాలు రాజ్ కోటి సంగీతం వి సుందరం ఛాయ, బి చలం శిల్పం రఘు నృత్యాలు జి మాధవరావు - కె నరేష్ ప్రొడక్షన్, డి వెంకటరత్నం కూర్పుతో జ్యోతి ప్రసాద్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ యు వి. సూర్యనారాయణరాజు నిర్మాణ సారథ్యంలో తయారయ్యే ఈ చిత్రానికి యు శివకుమారి నిర్మాత.

శ్రీ విజయకృష్ణామూవీస్ 16వ చిత్రం
"కంచే చేను మేస్తే ...?"



దేశ సమైక్యతకు భంగం కలిగించడానికి విదేశీ శక్తులు పొంచి వుండగా, దేశంలో స్వార్థపర శక్తులు విదేశీయులతో చేతులు కలుపుతూ, దేశ రహస్యాలను అమ్ముకునే నీచ స్థాయికి దిగజారి పోతున్నాయి. ఈ దుష్ట శక్తుల అంతు తేల్చడానికి ప్రత్యేకంగా నియమించబడిన పోలీస్ ఆఫీసర్ కృష్ణ గారు. విధి నిర్వహణలో ఎవ్వరికీ తల వంచని, ఎవరినైనా ఎదిరించగల డాక్టర్‌గా నేను నటిస్తున్నాను. సమాజంలోని ధనిక శక్తులు తన జీవితాన్ని దెబ్బతీస్తే అభిమన్యుడిలా విక్రమించి బీదసాదల పాలిటి ఆపద్బాంధవుడిలా పోలీస్ ఆఫీసర్‌కు పరిచయమై, ఆయన బోధనలతో చట్టానికి తలవంచి, దుష్ట శిక్షణలో ఆయనకు తోడ్పడే క్లిష్టమైన పాత్ర నరేష్‌ది. ప్రస్తుత రాజకీయ నేపథ్యంలో కుటుంబ కథాచిత్రం. సమాజంలోని మంచి చెడుల పోరాటానికి ప్రతిబింబం" అన్నారు విజయ నిర్మల. ఈమె స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కృష్ణ సమర్పించే "కంచే చేను మేస్తే" చిత్రంలో వాణీ విశ్వనాథ్, గుమ్మడి, సత్యనారాయణ, గిరిబాబు, కోట శ్రీనివాసరావు, త్యాగరాజు, రాజేష్, రంగనాథ్, విజయచందర్, ప్రదీప్‌శక్తి, మాడా, రజిత, సత్యప్రియ, శ్రీలక్ష్మి, పండరీబాయి, నిర్మల, బేబీ ప్రవీణ, బేబీ కాంచన, ప్రత్యేక పాత్రల్లో అమ్రేష్‌పురి, చరణ్‌రాజ్ నటిస్తున్నారు. పి. చంద్రశేఖరరెడ్డి కథ, మహారథి మాటలు, వేటూరి పాటలు, రాజ్–కోటి సంగీతం, శ్రీను నృత్యాలు, ఎస్. రవికుమార్ నిర్వహణ, ఆదుర్తి హరనాథ్ కూర్పుతో ఎస్. రఘునాథ్ సహ నిర్మాత. "ఫిబ్రవరిలో షూటింగ్ ముగుస్తుంది" అన్నారు నిర్మాత ఎస్. రమానంద్.

షూటింగ్ సంబోధనలు!

షూటింగ్ సమయంలో తన భర్త డైరెక్టర్ శివచంద్రన్‌ను "సార్!" అని లక్ష్మి పిలిస్తే, ఆమెను "అమ్మా" అని ఆయన సంబోధిస్తుంటాడట.


నాగార్జున, అమల "ప్రేమయుద్ధం"

"జనవరి 25 నుంచి ఫిబ్రవరి 5 వరకు జరిగే షెడ్యూలులో రెండు పాటలను ఢిల్లీ, కాశ్మీర్, సోనామార్గ్, తాజ్‌మహల్‌వద్ద పిక్చరైజ్ చేస్తాం. చివరి షెడ్యూల్ మార్చి 20 నుంచి 31 వరకు. దేవరాజ్ అనే కొత్త విలన్‌ను పరిచయం చేస్తున్నాం. ఏప్రిల్ విడుదల" అన్నారు పి. సాంబశివరావు. ఈయన ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా విజయకుమారి నిర్మిస్తున్న అనుపమ ఆర్ట్స్ పై చిత్రంలో నాగార్జున, అమల, వాణీ విశ్వనాథ్, మోహన్‌బాబు, గిరిబాబు, బ్రహ్మానందం, దేవరాజ్, భారతి, వై. విజయ వగైరా నటవర్గం. సాయినాథ్ మాటలు, వేటూరి పాటలు, హంసలేఖ సంగీతం, పి. ఎస్. ప్రకాష్ ఛాయ, బి. చలం శిల్పం, పప్పు వర్మ సాహసాలు, గౌతంరాజు కూర్పుతో రాజేందర్‌సింగ్ బాబు కథకుడు, దర్శకుడు. ఈ చిత్రంతో అంజాద్ ఖాన్, రణధావా కూడా రెండు ప్రత్యేక పాత్రలలో కనిపిస్తారు.



"శోభన రాత్రులు" లో సాగరిక, మధు

సినిమా



పంపిణీదార్లుగా నటులు

రజనీకాంత్ నిర్మించే చిత్రానికి కొన్ని ఏరియాలకు టి. రాజేందర్‌పంపిణీదారుడు. మరికొన్ని ఏరియాలను మరో తమిళనటుడు విజయకాంత్ తీసుకున్నారు

కృష్ణ 'గూఢచారి 117'

గూఢచారి 116 తర్వాత చాలా కాలానికి కృష్ణ సంచలనం సృష్టించే గూఢచారి 117 పాత్ర ఒక పాత్రకు కాంటాక్టు లెన్స్‌తో జానుప్రియ రెండు విరుద్ధమైన పాత్రల్లో కనిపిస్తుంది మహేష్ బ్రేక్ డాన్స్ అదనపు ఆకర్షణ అన్నారు కోడి రామకృష్ణ ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో విజయ కళ్యాణీ మూవీస్ అధినేతలు డి మురళి సి హెచ్ గాంధి నిర్మించే పై చిత్రంలో మురళీమోహన్, గొల్లపూడి మారుతీరావు గిరిబాబు చలసాని కృష్ణారావు సి ఎస్ రావు చక్రపాణి గోపి రామచంద్రసింగ్ ఆహుతి ప్రసాద్ శైలజ బేబీ విజయ నట సందోహం సత్యానంద్ మాటలు సి నారాయణరెడ్డి పాటలు చక్రవర్తి సంగీతం కె ఎస్ హరి ఛాయ రాంచంద్ర సింగ్ శిల్పం సాహుల్ సాహసాలు పట్టాభి-నాగేశ్వరరావు ప్రొడక్షన్ శివ సుబ్రహ్మణ్యం నృత్యాలు వద్దే రామానుజం సహ దర్శకత్వం దేవీ ప్రసాద్- రాధాకృష్ణ సహకార దర్శకత్వం తాతా సురేష్ కూర్పు ఎం నరసింహారావు నిర్మాణ సారథ్యం వహించారు మార్చి విడుదల



"అర్చన" ఆర్ట్స్.....

కృష్ణంరాజు "భగవాన్"

"మరానా మనుషులు చూపే ఎరలకు అతీతంగా విధి నిర్వహణలో ముందుకు సాగే పోలీసాఫీసర్ కృష్ణంరాజు అనునిత్యం నిత్య సత్యాలను వెలుగులోకి తెచ్చి సత్య శీలతకు హారతి పట్టే జర్నలిస్టు జానుప్రియ హృదయంలో అంతటి ఔన్నత్యం గల వ్యక్తిత్వం - అవధులు లేని అనురాగాన్ని నింపుతుంది ఎన్నో మలుపులు గల కథ అన్నారు సత్యారెడ్డి ఈయన కథ స్క్రీన్‌ప్లే దర్శకత్వంతో డి ప్రభాకర్ నిర్మిస్తున్న ప్రియ ఆర్ట్ ప్రొడక్షన్స్ భగవాన్ చిత్రంలో సత్యనారాయణ కోట శ్రీనివాసరావు నర్రా జయప్రకాష్ విద్యా సాగర్ ప్రసన్నకుమార్ అశోక్ కుమార్ ఇతర నటవర్గం గణేష్ పాత్రో మాటలు ఆత్రేయ పాటలు రాజ్-కోటి సంగీతం, దివాకర్ ఛాయ రంగారావు శిల్పం, ప్రకాష్ నృత్యాలు రమేష్ యాదవ్ సహకార దర్శకత్వం పాండు సత్యం ప్రొడక్షన్ బెనర్జీ కూర్పు పి రత్తయ్య నిర్వహణతో ఎం భూమయ్య సమర్పణ •

శ్రీకృష్ణ కళ్యాణామృతం

ప్రయాగ రామకృష్ణ

సత్యభామ శ్రీకృష్ణుడి భార్య అవటానికి గల పూర్వ గాథ

సత్యభామ ఎంత అందంగా వుంటుందో!

ఒక రోజున సంపెంగ తోటలోనించి మెలిదిరిగి ప్రవహించే వాగు ఒడ్డున నల్లనయ్య ఆమె ముందు మోకరిల్లి "నువ్వు నిజంగా పువ్వులాగ, పున్నమిలాగ, ఈ వాగులాగ.... ఏమో! నువ్వు దేనిలాగ వున్నావో, దేనిలాగ లేవో చెప్పలేక పోతున్నాను. ఈ ప్రపంచంలో, వున్న చక్కదనమంతా నీలోనే కనిపిస్తోంది" అన్నాడు.

కృష్ణుడు అలా అనేసరికి ఆవిడ చెక్కిళ్ళలోకి రక్తం పొంగి వచ్చింది. ఠీవి, దర్పం కళ్ళల్లో కదిలాయి. రెండు కత్తుల్లాగ, బొరగిల త్రిప్పిన రెండు చంద్ర వంకల్లాగ వున్న కనుబొమ్మలను సుతారంగా పైకి ఎగరేసింది జడలోంచి విడి ముందుకు పడిన పాయలను నిర్లక్ష్యంగా వెనక్కి వేసుకుంది. కృష్ణుడు తన ముందు అలా మోకరిల్లే సరికి ఆమె పరవశమయి పోయింది. సీతాకోక చిలుకలా రివ్వున వెళ్ళి మురళీధరుణ్ణి చుట్టేసుకుంది. ఆ శృంగార రస చక్రవర్తికి మాటల్ను నేర్పాలా?

ఇలా పొగిడి

మెచ్చుకోలు మాటలు చెప్పి.

ఆమెను నవ్వించి, ఆడించి, కీర్తించి, లాలించి, బుజ్జగించి, ఆ అందాన్ని సప్త స్వరాలలో పూరించి, పాటగా 'పాడి, బ్రతిమాలి, బామాలి, ఎన్ని సార్లు.... ఆమెను గెలుచుకున్నాడో!...

సత్యభామకు ఆభిజాత్యం ఎక్కువ.

అభిమానం కూడా ఎక్కువే.

అందరికంటె తను భిన్నంగా వుండాలను కుంటుంది.

అంతఃపురంలోని అంగన లందరి కన్నా కృష్ణయ్య తనను ఎక్కువగా ప్రేమించాలంటుంది. తతిమ్మా రాణులు వేరు, తను వేరు.

గోపాలకృష్ణుడికి తనకన్నా ప్రియమైన వాళ్ళు మరెవరూ వుండటానికి వీల్లేదు

ఏ ప్రొద్దయినా కృష్ణయ్య కనిపించక పోతే పగలు కూడా కటిక చీకటే ఆమెకి.

సత్యభామ సొగసంతా, వెలుగంతా, బ్రతుకంతా కృష్ణుడే.

కృష్ణుణ్ణి భర్తగా పొందాలన్న కోరిక సత్యభామకి ఈ జన్మది కాదు.

పూర్వ జన్మలో ఈమె దేవశర్మ అనే బ్రాహ్మణుడి కూతురు దేవశర్మ అత్రి కులానికి చెందిన వాడు. సదాచార సంపన్నుడు. నిష్ఠా గరిష్ఠ. ఇతని కూతురు పేరు గుణవతి. కూతుర్ని తన శిష్యుడైన చంద్రశర్మ కిచ్చి పెళ్ళి చేశాడు.

ఒకసారి దేవశర్మ, చంద్రశర్మ అగ్ని హోత్రానికి కావల్సిన దర్భలూ, సమిధలూ తెచ్చేందుకు అడవికి వెళ్ళారు. అక్కడ ఒక భయంకరమైన రాక్షసుడు వాళ్ళిద్దర్నీ పొట్టన పెట్టుకున్నాడు. గుణవతికి ఈ సంగతి తెలిసి గుండెలు పగిలేలా ఏడ్చింది.

అప్పటి నుంచి ఆ అమ్మాయి పుణ్య వ్రతాలూ, పూజలూ, దాన ధర్మాలూ చేస్తుండేది. కార్తీక స్నానాలు చేసేది.

కళ్యాణమే వైభోగమే

ఏకాదశి ఉపవాసాలు వుండేది. వీటన్నిటితో గుణవతికి అకాల వార్ధక్యం వచ్చింది. ఒక రోజు ఉదయం గంగానదికి స్నానానికి వెళ్ళి చలి భరించలేక ప్రాణాలు వదిలింది. విష్ణుదూతలు వచ్చి ఆమెను దివ్య విమానంలో వైకుంఠానికి తీసుకు వెళ్ళారు. ఆ తరువాత దుష్ట శిక్షణకు, శిష్ట రక్షణకు శ్రీ మహావిష్ణువు శ్రీ కృష్ణుడై భువి నుంచి దివికి దిగివచ్చాడు. వైకుంఠంలో వున్న వాళ్ళందరూ ద్వారకా వాసులయ్యారు. గుణవతి తండ్రి దేవశర్మ సత్రాజిత్తుగా జన్మించాడు. చంద్రశర్మ అక్రూరుడుగా అవతరించాడు. గుణవతి సత్యభామైంది. కార్తీక వ్రతాలు చేసి శ్రీ మహావిష్ణువును తులసి దళాలతో పూజించటం వలన ఆమె శ్రీ హరికి ప్రీతి పాత్రురాలైంది. కార్తీక దీపాలు వెలిగించటం వలన శ్రీ మహాలక్ష్మి ఆమె యింట శాశ్వతంగా కొలువు దీరింది. శ్రీ హరే పతి కావాలని కోరుకుంటూ నిండు మనస్సుతో పూజలు చేసింది కనుక ఆమె శ్రీ కృష్ణుడికి ముద్దుల భార్య అయింది. తులసీ దళాలతో స్వామిని అర్చించింది గనుక పారిజాత వృక్షం ఆమె ముంగిట నిలిచింది.

వాసుదేవుడు జాంబవతినీ, శమంతక మణినీ వెంట బెట్టుకొచ్చాక మరునాడు సత్రాజిత్తును రాజసభకు రప్పించి జరిగిన సంగతంతా చెప్పి ఆయన మణిని ఆయనకు ఇచ్చేశాడు. శమంతక మణిని దొంగిలించాడని అకారణంగా కృష్ణుడిపై అపనింద వేసినందుకు బాధపడి సత్రాజిత్తు తన కుమార్తె సత్యభామనూ, శమంతక మణినీ కృష్ణుడికి ఇచ్చాడు. కృష్ణుడు సత్యభామను తీసుకుని మణిని

సత్రాజిత్తుకే ఇచ్చేశాడు. సత్రాజిత్తు తన కూతుర్ని శతధన్వుడనే వానికి ఇస్తానని లోగడ మాట యిచ్చాడు. మాట చెల్లించ నందుకు కోపగించి శతధన్వుడు సత్రాజిత్తుని ఒక రాత్రి వేళ హతమార్చి, మణిని ఎత్తుకు పోయాడు. సత్యభామ తండ్రి మరణానికి అమితంగా దుఃఖ పడింది సమయానికి కృష్ణుడు ఆమె దగ్గర లేడు. హస్తినాపురంలో పాండవుల దగ్గర వున్నాడు. హుటా హుటిన వెళ్లి జరిగిన ఘోరం కృష్ణుడికి చెప్పింది.

కృష్ణుడు సత్యను ఓదార్చి ద్వారకకు

భామనే సత్యభామనే...

తిరుగు ప్రయాణ మయ్యాడు. కృష్ణుడు వస్తున్నాడని తెలిసి శతధన్వుడు భయపడిపోయి తన స్నేహితుడైన అక్రూరిడి సహాయం అర్థించాడు. అక్రూరుడుకి కృష్ణుడి సంగతి తెలుసు. "ఆయనతో శతృత్వం నా వల్లకాదు" అని శతధన్వుడికి చెప్పాడు.

శతధన్వుడు మణిని అక్రూరిడి దగ్గర వదిలి పారి పోయాడు.

కృష్ణుడు అతన్ని తరుముకుంటూ తరుముకుంటూ వెళ్లి అతని ప్రాణాలు తీశాడు. శతధన్వుడు చనిపోయాడని





ఏడుకొండలవాడికి గొడవలే కాదు ఇవి!... ఏడుకొండలకి గొడవలే

నిరుపమాన శీర్షిక

వివరాలు పై సంచికలో....



సోవియట్ భారతీయ ఉత్సవాలను, బారతీయ సోవియట్ ఉత్సవాలను పురస్కరించుకొని, సుప్రసిద్ధ సోవియట్ కంపెనీ ప్లాస్టికా, 'కృష్ణ ప్లాస్టిక్ నాటకాన్ని రూపొందించడంతో మహా భారతానికి ఒక కొత్త జీవితం కలుగ జేసారు ప్లాస్టికా సంస్థ అధినేత గీ్రయాయిస్ యొక్క వీషియస్ లూనాచర్స్కీ నాటక కళల సంస్థలో వున్న ఒక బారతీయ విద్యార్థిని అనామికా హక్సర్ ఈ నాటకానికి దర్శకత్వం వహించారు. ఈ నాటకంలో నటీ నట వర్గం అమిత ఉత్సాహంతో నటించారు

కృష్ణ నా మొదటి రూప కల్పన బారతీయ శాస్త్రీయ విన్యాసాలకు తోడు అధునాతన మైన నాట్యాలు కూడా ఉన్నాయని అనామికా అన్నారు

నాడు నేడు ఎల్లప్పుడూ నిత్యనూతన మైనది మహా బారతం అందులోని పాత్రలు యుగ యుగాలుగా భారతీయుల స్మృతి పథంలో వుంటున్నాయి

కళ్యాణమే వైభోగమే

తెలియగానే అక్రూరుడు ద్వారక వదిలేసి పోయాడు అక్రూరుడు మహా తపస్వి అతను వెళ్ళి పోవడంతో వానలు లేవు దుర్భిక్షం తాండవించింది సస్యాలు దెబ్బ తిన్నాయి ప్రజల తాపం ఎక్కువైంది ఇక లాభం లేదనుకుని వెంటనే కృష్ణుడు దూతల్ని పంపించి సౌమ్య వచనాలతో అక్రూరుణ్ణి మళ్లీ నగరానికి రప్పించాడు ఇతని దగ్గర వున్న శమంతక మణిని సత్యకూ, ఇతర బంధుకోటికీ చూపించి తిరిగి ఆ మణిని అక్రూరిడికే కానుకగా ఇప్పించాడు

ఇదీ శమంతక కథ.


సత్యభామకు ఇష్టమైన విధంగా నడుచుకోవడం కృష్ణుడికి ఇష్టం తనకు తప్ప అన్యులెవ్వరికీ కృష్ణ ప్రేమ దొరక కూడదు అది సత్య అబిమతం

సత్యబామకు వయ్యారం ఎక్కువ
గడుసుతనం ఎక్కువ
కృష్ణుడి మీద అనురాగం ఎక్కువ

ఆయనకు నచ్చిన విధంగా అందంగా అలంకరించుకుని నిత్య యవ్వనవతిగా వుండేది ఆమె ప్రాసాదంలో సరిగమల గలగలలు వినిపించేవి చిలుకలు, గోరువంకలు, నెమళ్ళు ఇంటి చుట్టూరా వుండేవి సత్య శయ్యా మందిరానికి చేరువలోనే శృంగార వనం వుండేది అందులో రక రకాల పూల మొక్కలు అందంగా హాయిగా నవ్వేవి చల్లగాలి రివ్వున వచ్చి ఈ పువ్వుతో కాసేపు, ఆ పువ్వుతో కాసేపు ఆడుకునేది ప్రణయ శీల సత్యబామకు అనుక్షణం ఆ పూవులంత పచ్చగా వుండాల నుండేది ఆ పూవులతో ఆడుకుంటూ, చంద్రకాంత శిలల మీద పరుగులు తీస్తూ, కృష్ణుణ్ణి తన వెంట తిప్పుకుంటూ, చెంగల్వ పుష్పాళ్ళతో రంగవల్లులు దిద్దుతూ ఏమి వైభవం ఎంత అదృష్టం!

(పైవారం కాళిందీ కళ్యాణ వైభవం)

షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు



—ఎస్. రామ్‌జీ, న్యూఢిల్లీ

ఎ. సి. సి. మొత్తం రైట్ ఇష్యూ 26.81 కోట్ల రూపాయలది ఏమాత్రం సబ్‌స్క్రైబ్ అవ్వటానికి అవకాశం లేని సమయంలో హఠాత్తుగా వుత్పన్నమైన పెట్టుబడి దారుల పోటీ వలన 43.1 కోట్ల రూపాయ లు వసూలు చేయగలిగింది

రోడా మిస్త్రీ యొక్క అప్లికేషన్స్‌ను బ్యాంకింగ్ అవర్స్ అయిపోయి సాధారణంగా ఆఫీసు వేళలు అయిన 5 గం లకు కూడా కాకుండా సా 5.45కు ఎ సి సి కార్యాలయం వారు స్వీకరించటం చాలా వివాదాస్పద మైనది ఏమైనప్పటికి ఈ చర్య కోర్టులో వుంది కాబట్టి పాల్కీవాలా ఏమని సమర్థిస్తున్నారో చూద్దాం

సాధారణంగా లెటర్ ఆఫ్ ఎలాట్‌మెంట్స్‌లో, అప్లికేషన్స్‌ను బ్యాంకులో జమ చేయమని సూచిస్తారు అలాగని వీటిని ఆయా కంపెనీలు స్వీకరించటం కనీస బాధ్యత అంతేకాక మేము ఓపెనింగ్ డేట్ మరియు క్లోజింగ్ డేట్‌లు ఇచ్చాము కాని టైమ్‌ను మెన్షన్ చేయలేదు కదా అని పాల్కీవాలా సమర్థిస్తున్నారు ఇక్కడ ఆయన ఇంకొక తెలివయిన పని చేశారు ఆ రోజున వచ్చిన లేట్ అప్లికేషన్స్‌ను కూడా స్వీకరించారు అందు మూలంగా కొంత వరకు తన వాదనకు బలం చేకూర్చుకున్నాడు

ఇక్కడ ఇంకొక విషయం పరిశీలించండి! మే 6వ తేదీన ఎ సి సి. వారు బోర్డు మీటింగ్ పెట్టి దానిలో పలోంజిమిస్త్రీ, నస్లీవాడియా మరియు టాటా వారి యొక్క అప్లికేషన్స్ మొత్తం కలిపి 24.5 కోట్ల రూపాయల విలువ కలవి బినామి అప్లికేషన్స్ అని నిరాకరించదలిచారు దాని మూలంగా ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది అనుకున్న అది కేవలం 18.6 కోట్ల రూపాయలకు మాత్రమే సబ్‌స్క్రైబ్ అయ్యి, ఇంకా 5.9 కోట్ల రూపాయలకు లోటుగా మిగిలిపోయింది. వారు అప్పటికే ఓవర్ సబ్‌స్క్రిప్షన్‌లో 25 శాతం వుంచుకునేందుకు కంట్రోలర్ ఆఫ్ కాపిటల్ ఇష్యూస్ నుంచి పొంది కూడా. అనుకోకుండా స్వరూప్ దీనిలో 5 కోట్ల రూపాయల రైట్స్‌ను పొందగలిగాడు. ఈ నిర్ణయంతో రెండు వివాదస్పద విషయాలున్నాయి.

నిమేష్‌కంపానీ





నస్లీవాడియా

మొదటిది ఎ సి సి వారు టాటా,నస్లీవాడియాలను బినామి దారులుగా చిత్రీకరించటం రెండవది సుమారు 33.54 కోట్ల రూపాయలకు రైట్ ఇష్యూలు ఇవ్వగలిగి వుండి కూడా 18.6 కోట్ల రూపాయలను మాత్రం స్వీకరించటం ఈ విషయంలో నస్లీవాడియా, టాటాలకు ఏమాత్రం రుచించలేదు ఇంతవరకు ఎ సి సి వారి మేనేజిమెంట్‌కు చాలా చక్కని పేరు వుంది అటువంటి సంస్థలో టాటాలు కూడా బోర్డులో వున్నారు ఈ బోర్డు మెంబర్‌ను కూడా బినామి అని చెప్పి వారి సంస్థకు వారే నల్లని మచ్చ ఏర్పరుచుకున్నారు అంతేకాక రతన్ టాటాకు నస్లీవాడియాకు చాల సన్నిహిత సంబంధాలు వున్నాయి ఎవరూ వూహించని విధంగా నస్లీవాడియా ఈ విషయాన్ని కోర్టులో వేసి ఎలాట్‌మెంట్‌ను ఆపమని కోరగా, దానికి నిరాకరించిన కోర్టు వారు (ఎందుకంటే చిన్న చిన్న ఇన్వెస్టర్‌లకు జాప్యం జరుగుతుంది కనుక నస్లీవాడియా వాదాన్ని వినటానికి మాత్రం సమ్మతించారు ఎంతో కాలంగా సన్నిహితంగా వుంటున్న టాటాలు పాల్కీవాలా యొక్క సంబంధాలు సవ్యంగా వుంటూ వచ్చి, నేడు అవి విడిపి కొట్టిన సూచనలు అగుపిస్తున్నాయి ఎందుకంటే పాల్కీవాలాను టాటా వారి టెల్కో నుంచి డిప్యూటీ ఛైర్మన్ పదవి నుంచి తప్పించటం జరిగింది

నేను ఇంతకుముందే నా రిజిగ్నేషన్ ఇచ్చాను అది ఇప్పుడు వెలుగులోకి వచ్చింది అంటాడు పాల్కీవాలా ఇతను ఏ విధంగా సమర్థించినప్పటికి వారి సంబంధాలు ఇది వరకు వున్నంత సజావుగా ఇకముందు వుండవు ఎ సి సి ఒక డైరెక్టర్‌గా వున్న పలోంజి మిస్త్రీకి నస్లీవాడియాకు గతంలో వున్న పాత కక్షలే కారణం నస్లీవాడియా తండ్రిగారు నెలిలివాడియా తన సంస్థను ఒకదానిని అమ్ముదామని అనుకుంటే దానిలో 40 శాతం వాటాలు కల్గిన పలోంజి మిస్త్రీ పడనివ్వలేదు అంతేకాక జె ఆర్ డి టాటా నస్లీవాడియాను ఎ సి సి బోర్డులో డైరెక్టర్‌గా తీసుకురావటానికి ప్రయత్నిస్తే మిస్త్రీ సంది కొట్టారట ఎ సి సి ఏముందిలే అని చెప్పి 130 నుండి 160 పెరిగేటప్పటికి చాలా భారీగా బేర్ ఆపరేషన్ (షేర్లు లేకుండా అమ్మివేయటం) చేసిన స్పెక్యులేటర్ల కొంపలు కూల్చింది కూడా నాకు తెలిసినంత వరకు మన ఆంధ్రా స్పెక్యులేటర్స్ 20–40 లక్షల వరకు పోగొట్టుకొని వుండవచ్చు నష్టపోయిన వారిని వదిలేస్తే నిజంగా లాభపడింది స్వరూప్ ఇతనికి ఎలాట్‌మెంట్ చేస్తున్నప్పుడు (5 లక్షల డిబెంచర్స్) పాల్కీవాలా ఫోన్‌లో మాట్లాడి కొన్ని హామీలు తీసుకొన్నాడట ఏమంటే అతను ఈ షేర్లను అమ్మదలిస్తే తనకు ముందుగా తెలియపరచాలి అని ఇప్పుడు మహేంద్ర స్వరూప్ చెట్టెక్కి కూర్చున్నాడు ఎప్పుడు ఎక్కువ రేటు ఇస్తారా అని

●

నానిపాల్కీవాలా




MAYA
FABRICS


ప్రతి మగువ మనసు పలికే ప్రతి శృతి మాయా
SHANKAR/MF/88

యువతా కవితా!

ఎటు?

దేశం ఎటు పయనిస్తోంది?
మహాత్ముని సందేశం ఏమై పోయింది?
మానవుని నరనరాన.....
పెరుగుతోన్న ధనదాహం!
వ్యక్తి అణువణువులో ...
అణగిన న్యాయం ధర్మం!
కులమతాల కుట్ర కుతంత్రాల
కుళ్ళిన విషకోరల రాక్షస
రాజకీయాలు...
స్వార్థమే నీతి– హింసే రీతిగా
మసలుతోన్న ఓ మనిషీ!
మానవతకు 'మాయని మచ్చ' కాబోకు!
'సమిధ'గా
హోమంలో
మారణ
మారబోకు!!

(అ)

–గోలి గురుప్రసాదరావు

కాలుష్యం

మందారమెందుకో
మాట్లాడదీ పూట–
ప్రకృత నిండా హాలాహలం
ప్రవహిస్తున్నందుకేమో!
చందమామెందుకో
చంద్రికలు వెదజల్లదీ పూట–
స్వచ్ఛమైన ఎదలలో
కుత్సితం మాటు వేసినందుకేమో...!
పూల బాలలెందుకో
తావులు విరజిమ్మవీ పూట–
కలుషితంతో గాలి గుండె
ఘనీభవించినందుకేమో...!
కోకిలమ్మ ఎందుకో
గొంతెత్తి పాడదీ పూట–
స్వరంలోని పరమార్థం
నరులు ఎరుగనందుకేమో...!
నెమలి కన్య లెందుకో
నర్తించవీ పూట–
అడుగడుగున నయవంచన
అలముకున్నందుకేమో...!!

–సి. కామేశ్వరరావు

రూపాయి విలువ


వినియోగదారుని చేతిలో నిల్చి
నా విలువ మారుస్తైన లంటుంది
నిబ్బరంగా నాణెం!
అమ్మకందారుని చేతిలో నిల్చి
నా విలువ పదహారు పైస లంటుంది
నిట్టూర్పుతో నాణెం'

– అడిగోపుల వెంకటరత్నమ్

పోటీ!

ఈ జనాలకు ఎన్నో రకాల
ఆటల పోటీలు పెడితే చేతకాక
అందరూ ఓడిపోయారు
పాపం అనుకుని
అందరికీ తెలిసిన ఆట
'కులాల కుమ్ములాట' పెట్టాను
శభాష్!
అందరికీ గోల్డు మెడల్సే!

–డి. సుధ



'మథనం'

హత్యా రాజకీయాలలో
గూండాల స్వైర విహారాలు!
పదవులకై ప్రాకులాటలో
దహనాలు... దోపిడీలు! దారుణా లు!!
కళ్ళున్న అంధులకే
ఇక్కడ సుఖ జీవనం!
కాళ్ళున్నా వెనక్కి నడిచేస్తే నే
ఇక్కడ 'పురోగమనం'!

–చిలకమర్రి సత్యనారాయణ.

కవితలలో

'కవితలలో' ఉందెంత?
కవి 'తలలో' ఉన్నంత! మరి...
'కవి' 'తలలో' ఉందెంత?
'కవి' చైతం మూదనంత!
'వేధ' సల్పు సృష్టంత!
సువిశాల జగమంత!
ఈ అనంత ప్రకృతంత!
అజ్ఞానపు తమస్సున్నే
ఛేదించే వెలుగులాగ,
'కవి' 'తలలో' ఉదయించిన
'కవి తలలో' ఉన్నదెంత?!
భూమాత హృదయమంత!!

-చిట్రగుంట సాయిబాబా

తత్వం

తలి జడిసి
ధిలోకి నడిచేవాడు
ఉరికి భయపడి
గాలికి ఉరికేవాడు
కలిదాన్న అంతా నాదేనంటాడు
కాటికి 'నాది' గ్రాత' దాచ్చుంటాడు

– కస్తల వెంకటవిజయబాబు

బొమ్మల కథలు వేసేవారికీ, రాసేవారికీ

ఆంధ్రపత్రిక అపురూప ప్రచురణ


నవచిత్ర కథ

మనవి!

- ★ తొలి తెలుగు కామిక్స్ రంగుల మాస పత్రిక "నవచిత్ర కథ"లో ప్రచురణ నిమిత్తం బొమ్మల కథలను పంపవలసిందిగా రచయిత(త్రు)లను కోరుతున్నాము.
- ★ మన ఇతిహాసాలు, పురాణాలు, చరిత్ర, విజ్ఞాన శాస్త్రాలు, మహనీయుల జీవిత గాథలు– ఇలాంటి వాటికి సంబంధించిన అంశాలపై రూపొందించిన బొమ్మల కథలను పంపవచ్చు.
- ★ ఉత్కంఠ, వైవిధ్యంతో కూడుకున్న కాల్పనిక ఇతివృత్తాల ఆధారంగా వేసిన బొమ్మల కథల నైనా పంపవచ్చు. సాహసంతో కూడుకున్న పరిశోధనల కథలు, మంత్రతంత్రాలతో నిండుకున్న జానపద కథలు,నీతిని బోధించే కథలు, విజ్ఞానాన్ని అందించే కథలు – వంటివి.
- ★ బొమ్మల కథల నిడివి ఆంధ్రపత్రిక వారపత్రిక పేజీలలో 2 నుంచి 4 వరకు ఉండాలి. సీరియల్‌గా వెయ్యడానికైతే 24 పేజీలైనా ఉండాలి. రాత కాని, బొమ్మలు కాని స్పష్టంగా ఉండాలి. ఇండియన్ ఇంక్ వాడవచ్చు.
- ★ బొమ్మల కథలను వేసి పంపేటప్పుడు రంగులను కూడా సూచిస్తే మంచిది. పోతే ప్రచురణకు స్వీకరించని బొమ్మల కథలు తిప్పి పంపబడాలంటే తగిన తిరుగు టపా జత చేయబడిన కవరు అవసరం. పోస్టులో పోతే మా బాధ్యత లేదు.
- ★ బొమ్మల కథలను పరిశీలించి మా నిర్ణయం తెలపడానికి కనీసం రెండు, మూడు నెలల వ్యవధి పడుతుంది. ఈ లోగా ఉత్తరాలు రాస్తే ప్రయోజనం ఉండదు.
- ★ ప్రచురణకు ఎంపిక కాబడ్డ బొమ్మల కథల విషయం మేమే తెలియ జేస్తాము. వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.
- ★ ప్రచురించబడ్డ ప్రతి రచనకూ తగిన పారితోషికం ఉంటుంది. బొమ్మల కథ పడ్డ సంచికను ఉచితంగా పంపడం కూడా జరుగుతుంది.
- ★ విచిత్రమైన విషయాలు, వింత గొలిపే సంఘటనలు, క్విజ్‌లు, ఫజిల్స్ వంటివి కూడా ప్రచురణ నిమిత్తం పంపవచ్చు. వీటినిడివి 1–2 పేజీల కంటే (ఆంధ్ర పత్రిక వారపత్రిక సైజులో) ఎక్కువగా ఉండ కూడదు.
- ★ బొమ్మల కథలను, క్విజ్‌లు పజిల్స్ వంటి రచనలను – సంపాదకుడు, నవచిత్ర కథ, తెలుగు కామిక్స్ మాస పత్రిక, ఆంధ్ర పత్రిక కార్యాలయం, గాంధీనగర్, విజయవాడ – 520003 చిరునామాకు పంపాలి.
- ★ ప్రచురణ విషయంలో తుది నిర్ణయం సంపాదకుడిదే. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదని గమనించ గోరుతాము.
- ★ ఈ అవకాశాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని బొమ్మల కథలు వేసేవారూ, రాసే వారూ తమ పూర్తి సహాయ సహకారాలను అందిస్తారని ఆశిస్తున్నాము.

–సంపాదకుడు

కాయగూరల్లోకి పండ్లలోకి ఇంకి పోతున్న క్రిమిసంహారక విషపదార్థాలు : క్యాన్సర్ ప్రమాదం!



"కళ్ల వ్యాధులు రాకుండా వుంటాయి క్యారెట్‌లు తిను బాబూ" అంటాం పిల్లల్ని. ఒక్కో భీముడున్నాడంటే కిలో పచ్చి క్యారెట్‌లు కరకరా నమిలేస్తాడు.

"రోజుకో యాపిల్ చెబుతుంది డాక్టర్‌కి టాటా" అంటాం పిల్లలతో వాళ్లు రెండు యాపిల్స్ లాగించేస్తారు.

"తొక్కలతో తింటేనే బాగా జీర్ణమవుతాయి" - అంటున్నారు మెడికల్ ఎక్స్‌పర్ట్‌లు.

కాని ఈ పద్ధతుల వల్ల పిల్లల్లో క్యాన్సర్ వచ్చే ప్రమాదం వుందని పెద్ద ఉద్యమం లేవదీస్తున్నారు అమెరికాలో. పై విధంగా కందమూలాదులు తిన్న అలనాటి సీతారామలక్ష్మణులకి "యిస్మంటి బెయం" లేదా? అని అడిగే వాళ్లకైనా మనం జవాబు చెప్పాలి కదా? అలనాడు లేదు. కాని యిప్పుడు పంటలకి పట్టే చీడల మీదా, పురుగుల మీదా మనవాళ్లు రేడియోలో విని, టి. వి. లో చూసి - ఎప్పుడేనా వోసారి, పత్రికల్లో చదివి - మొత్తం మీద క్రిమిసంహారక ఔషధాలు కాయగూరల మీద, ఫల వృక్షాల మీదా తెగ జల్లేస్తుంటారు. అవి పురుగులను చంపుతాయో లేదో తెలియదు గాని, కాయగూరలలోకి, ఫల పుష్పాదులలోకి కూడా యింకి పోయి లోపల దాక్కుంటాయి. (ట!) - అట్లా వుండి పోయిన క్రిమి సంహారక ఔషధాలను- (అంటే పెస్టిసైడ్స్‌ని) మన పిల్లలు మనం కూడా భుజిస్తున్నామని- అమెరికాలో యీ పరిస్థితులమీద, రెండు సంవత్సరాలు సర్వే చేస్తున్న పరిశోధనలు కొనసాగిస్తున్న- ఎన్. ఆర్. డి. సి. అనే సంస్థ గట్టిగా బల్ల గుద్ది మరీ వాదిస్తున్నది. పిల్లలికి పండ్లూ వగైరాలు ఎక్కువగా తినేశక్తి-, యిష్టం వుంటాయి. పైగా కడుక్కోకుండా, తొక్క తీయకుండా తినేసే అలవాటూ వుంటాయి. దాని వల్ల వారికి క్యాన్సర్ రాగల ప్రమాదం వుంది. పెద్దలకీ వుంది కాని - పిల్లలకి చాలా కాలం జీవించ వలసిన ఆయుర్దాయం వుంది కదా- అంచేత జాగ్రత్త జాగ్రత్త! అంటున్నది యీ సంస్థ.

అక్కడ వాడే క్రిమిసంహారక విషాలేమిటో -మన దేశంలో వాడుతున్న క్రిమి సంహారక పదార్థాలేమిటో మనకి నిపుణులు, తత్సంబంధిత అధికారులూ చెప్పాలి!- అక్కడ టమోటోలు తినే వారిలో 10 లక్షల మందిలో 875 మందికి క్యాన్సర్ రాగల అవకాశాలున్నాయి.

బంగాళాదుంపలు తినేవారిలో 521 మందికి (10 లక్షల మందిలో) యీ ప్రమాదం వుంది! వీటిని తొక్కలు తీసి తింటే మంచిదిట! యాపిల్ పండ్లనైతే - తొక్క తీసినా, యీ విషపదార్థాల ప్రమాదం పోదట! క్యారట్‌లనైతే బాగా కడిగి తొక్కతీసి, వొండి వార్చాలి లేదా 10 లక్షల మందిలో 122 మందికి క్యాన్సర్ రాగల అవకాశాలున్నాయిట.

అందుచేత విషపదార్థాలతో చేసిన క్రిమిసంహారక ఔషధాలను వాడమని అదేపనిగా అడ్వర్‌టైజమెంటు చేసే వారు గవర్నమెంటూ, రైతులూకూడా మన దేశంలో కూడా యిలాంటి సర్వే ఒకటి చేయించాలి. నిజా నిజాలను ప్రజలకి వెల్లడి చేయాలి. ఏమంటారు?

—హనాన్‌మా

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి. ఎస్. కె. హైదరాబాద్

★ మనం రోజూ ఎన్నో దారుణాలు చూస్తాం అయినా మనకెందుకులే అన్న ధోరణి, వస్తూంది- కారణం?

● ఒంటరి మనిషి స్పందించి ప్రయోజనం వుండదు- బాధ పడ్డం తప్పించి అదే పదిమంది కలిస్తే దారుణాలని అరికట్టవచ్చు-

★ రచన అనేది పుట్టుకతో వస్తుందా?

● రాదు రాయగా రాయగా వస్తుంది!

జి. ఎన్. కొమరపూడి

★ ప్రేమలో ఎటువంటి ప్రేమ గొప్పది? భక్తిలో ఎటువంటి భక్తి గొప్పది?

● రెండింటిలోనూ 'నా' అన్న స్వార్థంకి తావు లేకుంటే- గొప్పలే

ఏ. డి. ఖైరతాబాద్

సెన్సారు బోర్డు సభ్యులే అర్ధ నగ్న దృశ్యాలున్న అసభ్యమైన సినిమాలు తీస్తుంటే ఇక మామూలు వాళ్ల గతేమిటి?

● సినిమా నిర్మాత అయ్యేసరికి ఖర్చు/ రాబడి తప్ప మిగిలినవేం ముఖ్యం అనిపించవు కాస్త అధికారం కూడా వుంటే దబాయించి మరీ- బయటపడతారు

సి. 'ఆర్. కె. కొత్తగూడెం

★ కట్నం తీసుకోమని ఆదర్శాలు వల్లించే వాళ్ళు నిజంగా పాటిస్తారా?

● అసలు కట్నం తీసుకోమని చెప్పవలసిన అవసరం ఏమిటి?- ఆ వూహ కూడా తప్పని నా నమ్మకం?- పెళ్లి అనేసరికి- కట్నం జ్ఞాపకం రావడమేమిటి? అసహ్యంగా●



అన్వేషి

చెక్కిలం విజయలక్ష్మి

(గత సంచిక తరువాయి)

అతి బలవంతంగా నాలోని ఉలికిపాటును, తత్తరపాటును కప్పి పుచ్చుకుని గంభీరంగా అన్నాను- "యూ సిల్లీ మాస్టారు నన్ను ప్రేమించటమేమిటి?

"ఏం? నిన్ను ప్రేమించకూడదని రూలేమైనా వుందా?'

నిజమే ప్రతిపలం ఆశించనంత వరకు మనిషి కెవరినైనా ప్రేమించే హక్కు వుందని ఇంతకుముందే నేనే కదా చెప్పింది!

ఊహూ కానీ మాస్టారు నన్ను ప్రేమిస్తున్నారని నీ వెందు కనుకుంటున్నావ్?'

"అనుకోవడానికి ఒక్కటి కాదు, సవాలక్ష కారణాలున్నాయి' భుజా లెగుర వేసింది మైనా

అతి కష్టంగా గొంతు పెకలించుకుని 'ఏదీ, ఒక్కటి చెప్పు అన్నాను వ్యంగ్యాన్ని నటిస్తూ

"నీవు జ్వరంలో వుండగా మాస్టారు చాలా సార్లు వచ్చి నిన్ను చూసి వెళ్ళారు అంది

'తన నభిమానించే విద్యార్థిపట్ల గురువుకున్న అనుబంధం అది అందులో విపరీతార్థం తీయవలసిందేమీ లేదు అన్నాను బింకంగా

"ఓ కే ఇది చెప్పు ఓ సారి నేను బయట నుండి వచ్చాను సరిగ్గా నేను కిటికీ దగ్గరకు వచ్చినప్పుడు ఎప్పుడు వచ్చి వున్నారో మాస్టారు, నీవు అపస్మారకంగా పడుకుని వున్నావు నీ చేయి మంచం పట్టి మీదుగా వేళ్ళాడుతోంది మాస్టారు క్రింద మోకాళ్ళ మీద కూర్చుని, నీ చేతివేళ్ళ కొసలను తన పెదాలతో తాకీ, తాకనట్టుగా ' మళ్ళీ కసుక్కున నవ్వింది మైనా

నేను గట్టిగా కళ్ళు మూసుకున్నాను ఒకటి, రెండు, మూడు అంటూ అంకెలు లెక్క పెట్ట సాగాను అమ్మను, నాన్నను, అక్కల్ని, అత్తయ్యను కళ్ళ ముందుకు తెచ్చుకున్నాను నాకీరోజు ఎంత టెంపరేచర్ వుండిందో మైనా చెప్పినది గుర్తుకు తెచ్చుకున్నాను ఆ మధ్య లారీ క్రింద పడి చనిపోయిన కుక్క పిల్ల మీద జాలి పడ్డాను జ్వరం వల్ల మిస్ అయిన పాఠాల గురించి దిగులు పడ్డాను కానీ ఇవన్నీ చేస్తున్నా, మైనా మాటల వల్ల కలిగిన ఏ అనుభూతినైతే నా మనసు పొందకూడదని అనుకుంటున్నానో అదే మనసును ఓ వైపు సమ్మోహనాస్త్రంలా ఆవరిస్తూనే వుంది కూడదనుకుంటూన్నందుకే ఆ వైపు కాన్‌సన్‌ట్రేషన్ మరీ పెరిగిపోతోంది

నిస్సహాయ స్థితిలో ఇక నా వ్యర్థ ప్రయత్నాలను పక్కన పెట్టి కామ్‌గా వుండి పోయాను అప్పుడు ..

నా చేతివేళ్ళ కొసల్లోంచి విద్యుత్తు పుట్టి రక్త నాళాల గుండా గుండెను చేరుకుంటోంది

నాకు తెలీకుండానే నా చేతివేళ్ళ కొసల మీద చింది ఘనీభవించిన అమృత బిందువులు ఇప్పుడే కరిగి నా తనువులోని అణువణువునా పాకుతూ ఏదో దివ్యత్వాన్ని కలిగిస్తున్నట్టుగా వుంది.

నా కేదో విద్యుద్ఘాతం తగిలినట్టుగా వుంది. వివశత్వం కలిగినట్టుగా వుంది కలలాంటి గాలిలో, గాలిలాంటి కలలో భార రహితంగా తేలిపోతున్నాను

మైనా నన్ను తడుతోంది

అమూల్యా, అమూల్యా" అంటోంది

"ఒట్టి మెటీరియలిస్ట్ వ్వ్' లాభం లేదు దీనినుంచి ఏ ప్రేమికుడికీ రెస్పాన్స్ రాదు ఓ వైపు నేను చెబుతోంటే నిద్ర పోతోంది మొద్దు" అని విసుక్కుంది.

* * * * *

మరునాడు నీరసంగా వున్నా కాలేజీకి వెళ్ళకుండా వుండలేక పోయాను మాస్టారి కోసం నా చూపులు అనుక్షణం వెదుకుతూనే వున్నాయి అయితే నా ఆతృత, ఆరాటమూ కేవలం హాస్యాస్పదంగా తేలిపోయాయి మాస్టారు మా క్లాసులోకి వచ్చినా ఆయన చూపుల్లో ఇదివరకటి భావాలూ, గాంభీర్యమూ తప్ప అదనంగా, నా చేతి వేళ్ళను ఆ తర్వాతి అనుభూతులు పొందిన ఆనవాలు కానరాలేదు!

మైనా చెప్పినది అబద్ధమా? నేను విన్నది అబద్ధమా? ఏది అబద్ధమో నిజాన్ని ఏదీ దాచ లేదుగా? మాస్టారు ఎప్పటి మాస్టారే అది నిజం

* * * * *

కొన్ని విషయాలలో మనం తీసుకున్న నిర్ణయాలకు, ఆచరణకు హస్తిమ శకాంతరం వుంటుంది. వీలైనంత క్లుప్తంగా, పొదుపుగా ఈ మూడేళ్ళూ గడుపుకుని పోవాలన్నది నా నిర్ణయం ఆచరణ మాత్రం సంతృప్తి కరంగా లేదు. నాకు తెలుసు నా ఇంటి పరిస్థితి పూర్తి అధ్వాన్నదశలో వుంది పేదరికం కంటే మిధ్యా ఆడంబరాల ముసుగు చాటునున్న పేదరికం మరీ భయంకరమైంది నా ఈ చదువు నాన్నకు అదనపు తలనొప్పి కాకూడదని నా కోరిక నేను ఏ విషయంలో పొదుపు చేయాలని ప్రశ్న వేసుకుంటే 'అన్ని విషయాలలోనూ' అనే సమాధానం చెప్పుకోవలసి వుంది

ఇంటి వెనుక – అంటే–మా గది ముందు కూరల మొక్కలు వేసింది శృతి పట్టణాల్లో పనివాళ్ళు వారానికి ఒకరు మారిపోతూ వుంటారు మధ్య మధ్యలో పని మనిషి లేకుండా వారాలు గడిచి పోవడం కూడా కద్దు అందువల్ల శృతికి ఇంటి పనుల్తో వూపిరి సలపదు పైగా రచనా వ్యాసంగం కూరల మొక్కల గురించి అంతగా పట్టించుకోదు కొన్ని ఎండిపోయి, కొన్ని గిడసబారి అధ్వాన్నంగా వుంది పెరటివైపు తోట.

"శృతీ, నీ కిచెన్ గార్డెన్‌కు నన్ను గార్డియన్‌గా వుండనివ్వు నాకు కొద్దిగా కూరగాయలు చాలు' అన్నాను

విరగబడి నవ్వింది శృతి

'గార్డియన్ నంటూ గాడిద చాకిరీ చెయ్యకపోతే కూరలు తీసుకోవద్దన్నానా? అంది నవ్వుతూనే.

నేను ఇబ్బందిగా నవ్వుతూ 'నీవు ఒద్దంటావని కాదు నేను తీసుకోకూడదనీ కాదు తోటపని చేయాలని బుద్ధి పుట్టింది" అన్నాను

'అబద్ధాలాడకు పనిష్మెంట్ వుంటుంది అంది, బెదిరింపుగా తర్జని చూపిస్తూ

చిరంజీవిగారిని శిక్షిస్తూ శృతి వూరికి వెళ్ళిపోయినప్పటి విషయం గుర్తు వచ్చింది

* * * * *

భర్తను, పిల్లల్ని పలకరించవద్దని ఆర్డర్ చేసి వెళ్ళింది శృతి అయినా అలా వాళ్ళను అనాథ పక్షుల్లా వదిలి వేయలేక శృతి వచ్చేదాకా వీలైనంత వరకు ఆ పిల్లల ఆలనా పాలనా చూసి, తండ్రీ బిడ్డలకు టిఫిన్, భోజనం లాంటివి సర్వ్ చేశాను. చిరంజీవి గారు గునుస్తూనే వున్నారు "మీ కెందుకండీ శ్రమ? పైగా శృతి తప్పక మెర్సిలెస్‌గా మీ ఈ హెల్ప్‌కు పనిష్మెంట్ ఇస్తుంది" అని

నవ్వుతూ అన్నాను "ఇవ్వనీ లెండి నేరం చేశాక శిక్ష

జరిగిన కథ– 7 :అమూల్యకు బెనర్జీ నుంచి ప్రేమలేఖ వస్తుంది. సెలవలకు ఇంటికి వచ్చిన అమూల్యతో కుసుమ భర్త మోహన్ విచిత్రంగా ప్రవర్తిస్తాడు. విడి గదిలో చేరిన అమూల్యకు శృతి పరిచయమవుతుంది. మైనా మళ్ళీ అమూల్య గదిలో చేరింది. శృతి విచిత్రమైన వ్యక్తి. పెళ్ళికాని మైనా ఒక చిన్నారి పాపకు తల్లని తెలుసుకుని విస్తుపోయింది అమూల్య. అమూల్య మేనత్తకు వైధవ్యం ప్రాప్తించింది. తెలుగు లెక్చరర్ అమూల్యను ప్రేమిస్తున్నట్టు తన కనుమానంగా ఉందని అమూల్యతో అంటుంది మైనా.

తప్పౌతుందా?"

"తెలిసీ నేరం చేయటం ఎందుకు చెప్పండి?" అన్నారు.

"కొన్ని నేరాలు తెలిసీ చేయకుండా వుండలేం గనుక".

"శృతిలో అన్నీ మంచి గుణాలు వున్నాయి **అమూల్య** గారూ. ఇదొక్కటే అప్పుడప్పుడూ చికాకు కలిగిస్తూ వుంటుంది".

"పోనీ మాన్పించే ప్రయత్నం చేయలేక పోయారా?"

"ఆ ప్రయత్నం చేసినందుకు మరేదైనా పెద్ద శిక్ష విధిస్తుందేమోనని భయం"

ఇద్దరం నవ్వుకున్నాము.

తర్వాత పది రోజులకు శృతి వచ్చింది

నేను లైబ్రరీ నుంచి ఇంటికి రాగానే జాకెట్టు, లోపలి పావడాతో మంచం మీద బోర్లా పడుకుని కాళ్ళూపుతూ నవల చదువుకుంటూన్న మైనా "నీ హౌస్ ఓనర్ వచ్చిందోయ్" అంది

"ఏం? నీ హౌస్ ఓనర్ మాత్రం కాదా?" అన్నాను

"ఊహూ. నేను నీ టినెంట్‌ని మాత్రమే

నవ్వుతూ "సరేలే ఇంతకూ శృతి వాళ్ళాయనతో పిల్లలతో మాట్లాడిందా?' అని అడిగాను.

"ఆహా శిక్ష అనుభవించి పునీతులయ్యారుగా '

"హమ్మయ్య! అయితే నేను వెళ్ళి శృతిని పలకరించి వస్తాను"

'మంచిది అయితే వెళ్ళేముందు ఆ టేబుల్ మీదున్న స్లిప్ ఓసారి చూసుకుని వెళ్ళు" అంది పుస్తకంలోంచి తల ఎత్తకుండానే

టేబుల్ మీద వెయిట్ క్రింద వున్న చిన్న కాగితం తీసుకుని చూశాను

"డియర్ అమూల్యా,

నీవు చేసిన సహాయానికి చాలా కృతజ్ఞురాలిని. నా పతి దేవుడు, నా పిల్లలు హోటల్ సర్వర్ అనే యముడి పాల పడకుండా రక్షించావ్. అయితే నీవు చేసిన నేరానికి శిక్షగా ఓ వారం రోజులు నేను నీతో మాట్లాడ దలచుకోలేదు. శృతి వచ్చిందనగా నే పరిగెత్తుకుని రాకు.

నీ శృతి'' అనివుంది.

తల ఎత్తి చూశాను తదేకంగా నా ముఖంలోకే చూస్తోంది మైనా నేను చిరునవ్వు నవ్వాను


హమ్మయ్య' నవ్వావా' ఏడుస్తావనుకున్నాను" అంది తనూ నవ్వుతూ

"ఏడుపెందుకు? శిక్ష వుంటుందని తెలుసు ఇంత చిన్న శిక్షతో పోనిచ్చినందుకు సంతోషిస్తున్నాను" అన్నాను

'అందుకే ఆ తలతిక్క రచయిత్రితో నే నంతగా సంబంధం పెట్టుకోను" అంది మైనా

'శృతి తల తిక్క రచయిత్రి కాదు ప్రిన్సిపుల్డ్ ఉమన్ పసిపాపలాంటి నిష్కల్మష హృదయ" అన్నాను

"నీకు నేను తప్ప అందరూ మంచి వాళ్ళుగానే



కనిపిస్తారు" బుంగ మూతి పెట్టింది మైనా

"నీవు కైకలా, రావణాసురుడిలా చెడ్డగా కనిపించే మంచిదానివి అందుకని అందరికంటే నీవే గొప్ప" అనేసి బాత్ రూం వైపు వెళ్ళిపోయాను.

మైనా టేప్ ఆన్ చేసి రాకెన్‌రోల్ చేస్తున్న చప్పుళ్ళు బాత్‌రూం దాకా వచ్చాయి.

★ ★ ★ ★ ★

"మౌనంగా వుండిపోయావేం?' అన్న శృతి మాటలకు ఉలికిపాటు నుండి తేరుకుంటూ "ఏమీ లేదు అబద్ధాలాడితే నీవేం శిక్ష విధిస్తావా అని ఆలోచిస్తున్నాను' అన్నాను

నెల రోజులు నా గెస్ట్‌గా వుంచుకుని రోడ్డు రోలరులా తయారు చేసి వదులుతాను" పక్కున నవ్వింది శృతి

అమ్మ బాబోయ్!" అంటూ పరిగెత్తుకొచ్చి నా గదిలో పడ్డాను

★ ★ ★ ★ ★

సాయంకాలం గదికి వచ్చేసరికి బయట గేటు దగ్గరే ఎదురు పడింది మైనా ట్రిమ్‌గా తయారై ఎక్కడికో బయలు దేరినట్లుంది. నన్ను చూడగానే తీయగా నవ్వుతూ 'అమూ డియర్, నీకో స్ట్రేంజ్ అండ్ బ్యూటిఫుల్ గెస్ట్ వచ్చిందోయ్ ఆ విలక్షణతలో కూడా గ్లామర్ వుందనిపించింది ఆవిడ్ని చూస్తుంటే మోస్ట్ ఎట్రాక్టివ్ అనుకో అన్నట్లు నాకు మంచి టిఫిన్ కూడా చేసి పెట్టింది ఎంత తీయగా నవ్వుతుందో తెలుసా?" అని, స్వరం తగ్గించి మనలో మన మాట ఆవిడ్ని చూసినప్పట్నించీ నేనూ అలా నవ్వడానికి 'ట్రై' చేస్తున్నాను అంటూ మళ్ళీ నవ్వింది నవ్వి "ఏదీ, నా నవ్వు తీయగా వుందా?" అంది అంటూనే వెళ్ళిపోయింది

ఆ పిల్ల మాటలకు తెల్లబోయిన నేను తేరుకుని ఆత్రంగా గదిలోకి వచ్చాను

అందంగా, శుభ్రంగా తీర్చి దిద్దిన గదిలో మైనా వదలి వెళ్ళిన చీరె మడత పెడ్తూ జానకి అత్తయ్య!

తెల్లని చీరె గోచీ పోసి కట్టుకుంది! జుట్టులేని తల మీద చెరుగు! చేతులు, మెడ, నుదురు బోసిగా వున్నాయి జాకెట్టు లేని పైటలోంచి నిండైన రొమ్ములు అస్పష్టంగా కనిపిస్తున్నాయి

నిశ్చేష్టురాలై నిలబడి పోయాను.

అత్తయ్య గొల్లున ఏడుస్తుందనీ, పరుగున వచ్చి నన్ను వాటేసుకుని బోరుమంటుందనీ, రాగాలు తీసి రోదిస్తుందనీ ఆ క్షణంలో అనిపించింది. కానీ అత్తయ్య విచ్చుకుంటూన్న గులాబీలా పెదిమల్ని కొద్దిగా కదిల్చి చిరునవ్వు నవ్వింది ఆత్మీయత నిండిన చూపుల్తో నన్ను క్రింద నుంచి పైవరకు తడిమి చూసింది

చెంగలువల్లాంటి ఆ కళ్ళలో ఆత్మ సంయమనం కనిపించింది గానీ ఆత్మబలి కనిపించలేదు

'అమూ' అత్తయ్యను చూడాలనిపించలేదా?" అంది మృదువుగా

నేను దుఃఖాన్ని ఆపుకోలేక పోయాను '

అందంగా వంపులు తిరిగిన కొమ్ముల్ని పీకివేసిన లేడిలా, సుందరమైన పింఛపు ఈకల్ని లాగి వేసిన నెమలిలా, స్వరపేటికను కత్తిరించిన గండు కోయిలలా అత్తయ్య '

"అత్తయ్యా ఒక్క అంగలో అత్తయ్య గుండెల్లో వాలిపోయాను

అత్తయ్య నన్ను ఓదార్చింది సముదాయించింది.

అమూ, కష్టాల్ని అనుభవించే వారికంటే ఆ అనుభవిస్తున్న వారి ఆత్మీయులకే ఆ కష్టం తాలూకు అనుభూతి మిక్కుటంగా వుంటుంది. ఇది గ్రహిస్తే నీవు వూహిస్తున్నంత దుఃఖం నన్ను వూపి వేయటం లేదని తెలుసుకుంటావు" అంది.

అత్తయ్య ఆత్మ నిగ్రహం నన్నే ఆశ్చర్య పరచింది అత్తయ్య ఆ మాటలన్నా కూడా అత్తయ్యను మామయ్య ఎడబాటు దుఃఖం కలిగించటం లేదని నేను అనుకోను కానీ అంతటి దుఃఖాన్నీ ఒక్క నిర్లిప్తమైన నిట్టూర్పుతో అణచివేసుకో గల చిత్తస్థైర్యం, ఆత్మ సంయమనం అత్తయ్య కుంది తను



"రెడ్‌లైట్" ప్రాంతం

కొత్త నవలలు రాయడానికి మన నవలా రచయితలు ఆంగ్ల నవలలను అనుకరిస్తున్నారు కాగా చాలమంది ఆంగ్ల నవలా రచయితలు మాత్రం కథా వస్తువు సేకరించుట కొరకు తరచుగా భారత దేశాన్ని సందర్శిస్తున్నారు సుప్రసిద్ధ ఆంగ్ల నవలా రచయిత శ్రీ వి ఎస్ నైపాల్ ఇండియాపై కొత్త పుస్తకం రాయడం కోసం ఇటీవల బొంబాయి వచ్చారు అక్కడి దళిత పాంథర్స్ నాయకులు "తిరస్కృతి నారీ సంఘ్ సహకారంతో ఆయన బొంబాయి కామాట్‌పురాలో వేశ్యలు నివసించే "రెడ్‌లైట్ ఏరియా"ను సందర్శించినప్పటి చిత్రం ఇది

(ఎస్ భూమారెడ్డి)

ధైర్యంగా వున్నాననే నమ్మకాన్ని నాకు కలిగించాలని అత్తయ్య చేసే ప్రయత్నానికి నా గుండె తరుక్కు పోయింది

చాలా సేపటికి నేను తేరుకున్నాను.

'నిన్ను చూసే ధైర్యం నాకు లేకపోయింది. అందుకే నీవు వస్తున్నావని తెలిసి కూడా పారిపోయి వచ్చాను" అన్నాను

"గ్రహించాను. కానీ మనిషికి అంత అధైర్యం పనికి రాదు మనిషి జీవితంలో మరణం ఎంతో సహజమైన పరిణామం దీన్నే ఎదుర్కోలేని నీవు భవిష్యత్తులో ఎదురు కాబోయే ఎన్నో అసహజాలను ఎలా తట్టుకోగలవు?"

"అత్తయ్యా! ఆత్మీయుల మరణం కంటే మనిషిని అధైర్య పరచేది ఇంకేముంది? అప్పుడు కూడా మనిషిలో కదలిక లేక పోతే మనిషి కున్న మనసుకూ, దాని సున్నితత్వానికీ అర్థమేముంది?

'మనసూ, దానికి సున్నితత్వమూ వున్నాయి గనుకే ఆ మనసుకు దారుఢ్యాన్ని అలవరచుకోవడం చాలా అవసరం మరణాన్ని మించిన మహా దుఃఖం మరోటి లేదు కాబట్టే దాన్ని నిర్లిప్తంగా తీసుకోవాలి లేకపోతే మనసుకున్న సున్నితత్వమూ, మరణంలోని మితిలేని వేదనా కలిసి మనసు యొక్క అస్తిత్వానికే ముప్పు తెస్తాయి'

నేను నిర్ఘాంత పోయాను

చాలా సేపు ఇద్దరం మౌనంగా వుండిపోయాము

"అత్తయ్యా, చావు పుట్టుకల అంతరార్థం నీకేమైనా అర్థమైందా?" అని అడిగాను

అది అర్థమైతే పుట్టుకా వుండదూ చావూ వుండదూ అయితే ఒకటి మాత్రం నిజం దేనిలో అయితే శైథిల్యం వుంటుందో దానిలో అందం, ఆకర్షణ ఎక్కువ జీవుల శరీరానికి, ఆయుష్షుకు శిథిలత్వం తప్పదు అందుకే ఆయుష్షు పట్ల, దాని పునాదుల మీద ఆధారపడి నడుస్తున్న జీవితం పట్ల మన కింత ఆకర్షణ సృష్టిలోని అందానికీ, ఆకర్షణకూ శాశ్వతత్వం కల్పించాలనే, దేవుడు ఈ చావు, పుట్టుకలను సృజించాడేమో' అంది అత్తయ్య

కొద్ది సేపు ఈ విషయం మీద తర్క వితర్కాలు జరిగాయి.

'మామయ్యను నీ వెంతగానో ప్రేమించావు ఆయనలో దైవాన్ని చూశావు నీ వెంత ఆత్మ నిగ్రహాన్ని సాధించినా ఆయన నిష్క్రమణ నీకు బలమైన దెబ్బే కాదంటావా అత్తయ్యా?"

'నిజమే. ఆయన నెంతగానో ప్రేమించాను మరెంతగానో ఆరాధించాను అయితే నీ వన్నట్లు నేను ఆయనలో దైవాన్ని చూడగలిగాను కాబట్టే నాలోని ప్రేమ తీవ్రత నన్ను పిచ్చిదాన్ని చేయకుండా నిలదొక్కుకో గలిగాను

దైవాన్ని మనం నిరాకారుడుగా, జ్యోతి స్వరూపుడుగా మనసున నిలుపుకుంటాము


ఆంధ్రపత్రికలో......
మల్లెపూల తోటలో మిన్నాగువంటిది
పురుష దురహంకారం
దోసెడు తేనెలో విషపు బొట్టు వంటిది
వరకట్న దురాచారం
ఆనంద శిఖరాలందుకోవలసిన అందమైన యవ్వనాన్ని
స్త్రీ పురుషుల మధ్య పెనవేసుకోవలసిన
మధురాను బంధాన్ని
పైశాచికంగా కాలరాస్తున్న
సాంఘిక దురాచారంపై
శాతవాహన
కలం
అక్షరాస్త్ర విన్యాసం
అతివలను కాల్చుకుతింటున్న
అమానుషంపై హరీంద్రగర్జనం
అడుగడుగునా ఆలోచింపజేసే
అసాధారణ డైలీ సీరియల్
కాలుతున్న పూలతోట
తప్పక చదవండి


నిరాకారుడు కాబట్టి మన మనసులోని ఆ ఆకారమేదో చెరిగి పోయే సమస్య లేదు జ్యోతిర్మయుడు కాబట్టి మన ఆత్మను సదా కాంతి మయంగా వుంచుతాడు

ఇక బాహ్యానికి వస్తే దైవానికి ప్రతీకగా మనం ఒక పటాన్ని తెచ్చి పెట్టుకుని పూజిస్తాము ఆ పటంలోని మూర్తి మన మనో ఫలకంపై ముద్ర వేసుకుంటుంది కాలక్రమేణా పటం మసకబారినా, మకిలి బట్టినా, శిధిలమైనా మౌలిక మూర్తి తాలూకు దివ్య మంగళ రూపం మన మనసులోంచి చెరగిపోదు పటం వయసు పెంచుకునే కొలదీ, శిదిలమయ్యే కొలదీ విలువ నాపాదించుకుంటూనే వుంటుంది మీ మామయ్యా అంతే నిరాకార జ్యోతి స్వరూపుడుగా ఆయన నా మనసులో సదా సజీవుడే బాహ్య మూర్తి కనుమరుగైనా ఆ మూర్తి తాలూకు మనసున పడిన ముద్ర నా మనో నేత్రం ముందు సదా నర్తిస్తూనే వుంది నేను ఆయన వల్ల పొందిన ఆత్మానందం ముందు బాహ్య సుఖం అణువంత కూడా కాదు అందువల్ల ఆయన బాహ్యంగా అంతర్ధానమైనా శైథిల్య రహితమైన ఆయన ఆత్మ స్వరూపం నా ఆత్మలో లయమయే వుంది ఆయన మరణం వల్ల నేను కోల్పోయింది చాలా స్వల్పమే అమ్మాలూ"

ఈ "వేమన" పద్యాలు

వాగుడు కాయ

నిండు నదులు పారు నిలచి గంభీరమై
వెర్రివాగు పారు పొర్లి పొర్లి
అల్పుడాడు రీతి నధికుండు నాడునా
విశ్వదాభి రామ వినురవేమ



ఈ కొత్తరకం సిద్ధాంతం నాకు కొంచెం తికమకగానే అనిపించినా గొప్ప దిగ్భ్రాంతికి లోను చేసింది అత్తయ్య మాటలు చాలా వరకు ఆమె మనస్తత్వ పరంగా సత్యాలే అయినా చాలా వరకు బాహ్య తత్వపు సూత్రాల పైన ఆధారపడిన మనుగడకు ఒక ఆత్మీయుడి మరణం స్వల్పమైన నష్టమేనంటే ఎవరూ అంగీకరించరు ఏది ఏమైనా విద్య వల్లే విజ్ఞాన సాధన సాధ్యం అనుకునే ఈ రోజుల్లో అంతగా విద్యా గంధం లేని అత్తయ్య సాధించిన మనో పరిపక్వత నాకు చాలా ఆశ్చర్యాన్నీ, ఆనందాన్నీ కూడా కలిగించింది ఆమె నుండి నేను నేర్చుకోవలసింది ఎంతో వుందనిపించింది

★ ★ ★ ★ ★

అత్తయ్య నా దగ్గర రెండు రోజులుంది అదృష్ట వశాత్తూ ఆ రెండ్రోజుల్లో ఒక రోజు ఆదివారం, మరో రోజేదో శలవు దినం కావడంతో నేను కాలేజీకి శలవు పెట్ట నవసరం లేకుండానే అత్తయ్యతో గడిపే అవకాశం కలిసి వచ్చింది. ఈ రెండు రోజులూ అత్తయ్యే వంట చేసింది మైనా, శృతి, చిరంజీవిగారు, వాళ్ల పిల్లలు కూడా అత్తయ్యకు గెస్టులయ్యారు

ఉలవచారు, నువ్వు పిండి కలిపిన పులగం, అరిసెలు, దిబ్బరొట్టెలు, గోంగూరపచ్చడి, మెంతికూర ముద్దపప్పు

ఉలవలు, నువ్వులు, పెసరపప్పు, తీయని దంపుడుబియ్యం, ఘుమఘుమలాడే నెయ్యి, కూరగాయలు – అత్తయ్యే వూరి నుండి తెచ్చింది.

"ఆంటీ ఒప్పుకుంటే ఫైవ్‌స్టార్ హోటల్లో మనం ఒకసెక్షనే ఓపెన్ చెయ్యవచ్చు" అంది మైనా

"పల్లెటూరి భోజనం అమృతోపమానమని విన్నానుగానీ మరీ ఇంత అని అనుకోలేదు" అంది శృతి

"మీరు మరోలా అనుకోకపోతే మిమ్మల్ని మా యింట్లో, ఓ నెల రోజులు వుంచుకోవాలనిపిస్తోంది" అన్నారు చిరంజీవిగారు.

ఆ కాంప్లిమెంట్సన్నీ చిరునవ్వుతో మౌనంగా స్వీకరించింది అత్తయ్య.

'ఈరకం వంటకాలు ఇక్కడ ఫ్యాన్ గాలిలో రేడియో వింటూ తింటే అంతగా రుచించవు. అక్కడ, అంటే ఆ పల్లెటూరి సహజ వాతావరణంలో తినాలి. ఒకసారి నేను వెళ్లి నాలుగు రోజులుంది, మా నాన్నగారు గుమ్మాలు మార్పించాల్సి వస్తుందేమోనని భయపడి పారిపోయి వచ్చాను" అన్నాను

అందరూ గొల్లున నవ్వారు

అత్తయ్య అందర్నీ ఒకసారి వాళ్ల వూరు రమ్మని ఆహ్వానించింది ఉత్సాహంగా తలలూపారు.

(ఇంకా ఉంది)

pedda katha heading



పెద్ద కథ ప్రారంభం!

పార్వతీ కళ్యాణం

చిత్రపు హనుమంతరావ్

"పిల్ల పెళ్లి కుదిరింది వదినగారూ....."

మీనాక్షి ముఖం ఇంత చేసుకుని సుగుణమ్మతో అంది.

"ఎంతటి శుభవార్త చెప్పేవమ్మా మీనా.... అబ్బాయి ఏం చదువుకున్నాడు?... ఎందులో పని...."


'మద్రాసు ఐ ఐ టి లో 'బి టెక్ పాసయ్యేడు వదినగారూ ఈ వూళ్లోనే 'జూనియర్' ఇంజనీరు మరో రెండు మూడేళ్లలో 'డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు' అవుతాట్ట '

'ఎందు కవదమ్మా ఇంజనీరింగు పాసయ్యేడంటివి.. అందులోనూ ఐ ఐ టి కట్నం ఏపాటి ఇస్తున్నారేవిటి? '

'వాళ్లు కట్నం మాటెత్తలేదు వదినగారూ వాళ్లకి పిల్ల నచ్చింది కుర్రాడికి యాభైవేలూ అరవై వేలూ ఇస్తామంటూ పస్తున్నారట మరీ పిల్లనీ కొబ్బరి బొండాన్నీ ఇస్తామంటే ఏం బావుంటుంది చెప్పండి మధ్యవర్తి పాతిక వేలిస్తే బావుంటుందన్నాడు మరి వెనకాడలేదు బంగారం లాంటి సంబంధం . కుర్రాడి నెత్తిన బాధ్యతలు లేవు అక్కకి అయిదారేళ్ల క్రితమే పెళ్ళయింది ఆ పిల్ల మొగుడికి జైపూర్‌లో ఉద్యోగం .. తమ్ముడు తల్లీ తండ్రీ దగ్గరే వుండి ఇంటర్ చదువుతున్నాడు తల్లితండ్రీ తణుకులోనే ఉంటారు ఆ వూళ్లో ఇల్లుంది పొలమూ పుట్రా ఉన్నాయి '

'బావుందమ్మా బావుంది అదృష్టమంటే పిల్లదే అత్తా, మామా తణుకులో ఉంటారంటివి ఆడబడుచు ఎక్కడో జైపూర్‌లో ఉంటుందంటివి అత్త పోరూ ఉండదు ఆడబడుచు పోరూ ఉండదు







'అందుకే కదండీ వదినగారూ. పాతిక వేలైనా వెనుకాడలేదు.. పిల్లకి ఏ పోరూ ఉండదు... అప్పో సప్పో చేసి శుభకార్యం అయిందన్పిస్తే పిల్ల గురించి ఏ చింతా ఉండదు ..'

'పిల్లాడికి ఏ వూర్లో ఉద్యోగం ...'

'ఈవూళ్ళోనే వదినగారూ. . ఛీఫ్ ఇంజనీరు ఆఫీసులో పని '

'బావుందమ్మా... బావుంది .. పిల్ల మరో వూరు వెళ్ళి పోతుందన్న బెంగా లేదు పిల్ల కళ్ళెదుటే ఉంటుంది .'

'దాన్ని చూడాలన్పిస్తే – బస్సెక్కే నంటే పావుగంటలో దాని దగ్గర ఉంటాను అన్నివిధాలా బావుందనేకద పాతిక వేలన్నా వెనుకాడలేదు '

'పిల్ల అదృష్ట వంతురాలమ్మా మీనా '

'పిల్లడు బుద్ధిమంతుడు వదినగారూ... తాగుడూ పేకాటా గుర్రప్పందేలూ లేవు ఎప్పుడేనా ఓ సిగరెట్టు ముక్క తగలేస్తాడట

"ఈ రోజుల్లో సిగరెట్టు ముక్క తగలెయ్యని వాడెవడమ్మా అదీ ఎప్పుడేనా అంటివి . తాగుడు వుందంటే ఇల్లూ వళ్ళూ గుల్ల గుర్రప్పందాలూ పేకాటా వుంటే ఇల్లు గుల్ల . "

ఆ సిగరెట్టు కూడా పొద్దున్న భోజనం చేసేక ఒకటీ, రాత్రి బోజనం చేసేక ఒకటీ కాలుస్తాడట ..."

'మరింకేం అయినా ఆడది తల్చుకోవాలే గాని మగాడి చేత ఏ పనైనా చేయించ గలదు మన పిల్ల తెలివి తక్కువదా? అది తల్చుకుంటే ఆ రెండు సిగరెట్లూ కూడా మానిపించదూ?

మీనాక్షి ముప్పయ్ రెండు పళ్ళూ కన్పించేట్టు నవ్వింది

'మీరు చెప్పింది నిజం వదిన గారూ అంతెందుకు మీ తమ్ముడు పెళ్ళి నాటికి రోజుకి నాలుగైదు ప్యాకెట్ల సిగరెట్లు తగలేసేవారు నేను కాపురానికి వచ్చేక నెల తిరిగిందో లేదో ఆయన చేత సిగరెట్లకి స్వస్తి చెప్పించేను

"పిల్ల అదృష్టవంతురాలు దాన్ని చూసినప్పుడల్లా నాకు అన్పించేది– మొగలిపూవు లాంటి మొగుడొస్తాడని అయినా పిల్ల కేం తక్కువ చదువు సంధ్యలున్నాయి గుణవంతురాలు. ఇక అందం– చిదిమి దీపం పెట్టుకోవచ్చు

అంతా మి పెద్దల ఆశీర్వచనం వదినగారూ '

'మాదేముందమ్మా అంతా బ్రహ్మరాత దాని నుదుటమంచి మొగుడ్ని రాసేడు పెళ్ళి కాస్త ఆలస్యమైతేనేం మంచి సంబంధం కుదిరింది ..'

"అదేమిటి వదినగారూ దాని పెళ్ళి ఆలస్య మంటారేమిటి? మీ రోజుల్లో ఏడేళ్ళకే పెళ్ళి చేసేవారు మా రోజులొచ్చే సరికి పిల్ల పెద్దమనిషైతే చాలు పెళ్ళి చేసేసేవారు నాకు పన్నెండేళ్ళకి పెళ్ళయింది పదమూడేళ్ళకి రవిగాడు పుట్టేసేడు. మరో ఏడాదికి కృష్ణగాడు పుట్టేసేడు పదహారు నిండేసరికి పిల్లది పుట్టేసింది .. నాకు ఇరవై రెండేళ్ళ కొడుకున్నాడంటే ఎవరైనా నమ్ముతారా? ముగ్గురు పిల్లల తల్లినంటే నమ్ముతారా?"

సుగుణమ్మ తెల్లముఖం వేసి మీనాక్షి వైపు చూసింది. 'మీరు నాకన్నా ఏడాది పెద్ద అక్కయ్యగారూ" అంటాడు రామచంద్రమూర్తి

తనవయసు నలభైయ్యారేళ్ళు ఆ లెఖ్ఖన మూర్తి వయసునలభై అయిదు. మీనాక్షి వయసు ఎంతయి వుండాలి? "రెండో పెళ్ళి వాడికిచ్చేరు నిన్ను?" అందామనుకుంది "ఎందుకులే" అని వూరుకుని, అంది'

"అవునమ్మా నువ్వు ముగ్గురు పిల్లల తల్లిలా ఉండవు... పాతికేళ్ళ పడుచు పిల్లలా ఉంటావు...."

"అంచేత వదినగారూ... ఈ రోజుల్లో అది చిన్న పిల్ల కిందే లెఖ్ఖ... దానికి మొన్ననేగా పందొమ్మిద నిండేయి ."

సుగుణమ్మ తెల్లబోయి.

"ఇంతకీ పెళ్ళెవరికి?..." అంది.

"భలే వారే వదినగారూ నా కెంతమంది కూతుళ్ళున్నారు.... సుధ ఒక్కర్తేగా...."

సుగుణమ్మ గాఢంగా నిట్టూర్చింది.

"అలాగామ్మా .. నేనింకా పార్వతి పెళ్ళనుకున్నాను.. ఇంట్లో ముప్పయ్యేళ్ళొస్తున్న పిల్ల పెళ్ళి కుండగా, పంధొమ్మిదేళ్ళ సుధ పెళ్ళని ఎలా అనుకుంటాను చెప్పు? ఆడపిల్లకి పెళ్ళి కాకుండా తల్లీ తండ్రీ పోవడమంత దురదృష్టం మరోటి ఉండదు.... పాపం పార్వతి దురదృష్ట వంతురాలు... తల్లీ తండ్రీ లేకపోయిరి .. ఆడపిల్ల పెళ్ళి విషయంలో తల్లి తండ్రుల కుండే శ్రద్ధ అన్నా వదినల కెందుకుంటుంది చెప్పు?. ఇంట్లో చాకిరీకి, డబ్బు సంపాదనకీ పనికొస్తుంది "

సుగుణమ్మ లోపలొకటుంచుకుని పైకొకటి మాట్లాడే మనిషికాదు మనసులో వున్నది నిర్మొహమాటంగా కుండ బద్దలు కొట్టినట్టు మొహం మీద అనేస్తుంది' ఎదుటివాళ్ళు ఏమైనా అనుకుంటారేమోనని ఆలోచించదు సుగుణమ్మ మాటలు మీనాక్షికి ఈటెల్లా తగిలేయి

సుగుణమ్మని దెబ్బ తీయాలనుకుంది

వదినగారూ పక్క వీధిలో రెండు గదుల వాటా ఆరొందల కిచ్చేరట ఆ గదులు రెండూ కలిపితే మీ ముందు గదంత ఉండవు "

సుగుణమ్మ మాటలకి తడుముకోలేదు

"నువ్వు ఆ పక్క వీదిలో వాటా గురించి చెప్పేవు ఈ పక్క వీధిలో మూడు గదుల వాటా ఖాళీ అయిందట అద్దె మూడొందలేనట పైగా బోరింగు వుందిట నీళ్ళ కోసం పడిగాపులు పడే అవస్థ ఉండదు మీరు మావల్ల వచ్చే రెండొందలు పోగొట్టుకోవడ మెందుకు?

మీ అన్నయ్య గారికి చెబుతాను ఆ మూడుగదుల వాటా మాట్లాడమని.. మకూ వంద కలిసొస్తుంది, పైగా మరో గదీ వస్తుంది.. .'

మీనాక్షి అవాక్కయి పోయింది కొద్ది నిముషాలు నోటంట మాటలేదు చివరకు సంబాళించుకుని అంది

"అంత మాటనకండి వదినగారూ తల్లీ తోడూ లాంటివారు మిమ్మల్నెప్పుడూ అద్దెకుంటున్న వాళ్ళలా అనుకోలేదు సుధకీ పార్వతికీ మీరంటే ప్రాణం ఆ పక్క వీధివాళ్ళ అత్యాశ గురించి చెప్పేనంతే ..

"ఎవరో తరుముకొస్తున్నట్టు' మీనాక్షి లోపలికి వెళ్ళిపోయింది

సుగుణమ్మ నీళ్ళు పట్టుకుంటూ పార్వతిని



"చెప్పగలరా?"

వందలాదిమంది ఈ దృశ్యం ఎప్పటిదో? ఏ సందర్భంలోనిదో చెప్పటానికి ప్రయత్నిస్తూ జవాబులు వ్రాసారు. కొందరు "తాతమ్మకల" చిత్రం అవార్డు పొందిన శుభ సమయంలో నిదంటూ, మరికొందరు ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా షీల్డు అందిస్తున్నప్పటి దృశ్య మంటూ పలు రకాలుగ్వ్రాశారు. కాని సరైన సమాధానం ఎవ్వరు యివ్వలేకపోయారు.

సరైన జవాబు

రాష్ట్ర అవార్డు పొందిన ఎన్. టి. ఆర్. చిత్రం "కోడలు దిద్దిన కాపురం". అవార్డునందిస్తున్నది అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు. అందు కుంటున్నది అప్పటి హీరో, నిర్మాత శ్రీ నందమూరి తారక రామారావు (1974).

సం.

తలుచుకుని జాలి పడింది పాపం వెర్రిపిల్ల– ఈ మీనాక్షి ఎంతగా కాల్చుకు తింటున్నా నోరు మెదపదు ఇంటెడు చాకిరీ చేస్తుంది. ఉద్యోగం చేసి జీతం తెచ్చి వాళ్ల చేతుల్లో పోస్తుంది. ఈ, మీనాక్షి ఆ పిల్లకి పెళ్లి కానివ్వదు ఆ పిల్ల పెళ్లయితే రెండు విదాల నష్టం–

జీతం బత్తెం లేని పని మనిషుండదు, జీతం తెచ్చి ఇచ్చే మనిషుండదు' మీనాక్షి దృష్టిలో తన యింట్లో అద్దెకుంటున్న వాళ్లు తనకి అణిగిమణిగి ఉండాలి మాటకి మాట చెప్పడం నచ్చదు చాలాసార్లు వాళ్ల చేత ఇల్లు ఖాళీ చేయిద్దామనుకుంది రామచంద్రమూర్తి ఒప్పుకున్నాడు కాదు రంగనాధంగారూ, సుగుణమ్మా మర్యాదస్తులు హైదరాబాదులో నీటి ఎద్దడి తెలీంది కాదు ఇల్లు అద్దెకిస్తూ రంగనాధంగారితో అన్నాడు 'నీళ్లు ఓ గంట మాత్రమే వస్తాయి చెరో అరగంటా పట్టుకుంటే ఏ సమస్యా ఉండదు' అని అయితే ఆ నీళ్లు ఏ మధ్యాహ్నమో వస్తాయి ఆ సమయాన మగాళిద్దరూ ఇంట్లో ఉండరు ఆ వాటాలో సుగుణమ్మా ఈ వాటాలో మీనాక్షి, సుధా సుధ ఇలాంటి విషయాలు పట్టించుకోదు ఏ నవలో చదువుకుంటూ కూర్చుంటుంది అదిగాక మీనాక్షి సుధని పంపు దగ్గరకి రానివ్వదు అదయితే 'మీరు ముందు పట్టుకోండి అత్తయ్యగారూ' అంటుందేమోనని భయం! మరో అరగంటకి నీళ్లు వస్తాయనగా మీనాక్షి పంపు కింద బిందె పెడుతుంది ముప్పావు గంట సేపు నీళ్లు పడుతూనే ఉంటుంది మరో పావు గంట నీళ్లు పోతాయనగా 'మీరు పట్టుకోండి వదినగారూ ' అంటుంది సుగుణమ్మ ఘర్షణకి దిగదు ఇద్దరు మనుషులకి ఎన్ని నీళ్లు కావాలి? ఆవిడ పట్టుకుంటూంటే ఎంతో మేలు చేస్తున్నట్లు ముఖం పెడుతుంది!

మీనాక్షి వాలుకుర్చీలో వాలిందన్న మాటేగాని.. సుగుణమ్మ మాటలు మాటి మాటికీ గుర్తొస్తున్నాయి పార్వతి విషయం తనకెందుకు? పార్వతి ఇంటి చాకిరీ చేస్తే తనకెందుకు? జీతం తమకిస్తే తనకెందుకు? పార్వతి మీద తనకంత ప్రేమ ఒలికిపోతూంటే సంబంధం చూసి పెళ్లి చెయ్యచ్చుగా? అదంతా పార్వతి మీద ప్రేమ కాదు! సుధకి మంచి సంబంధం కుదిరిందన్న అసూయ! సూటిగా చెప్పక, తనేదో పార్వతిని చిన్నచూపు చూస్తున్నట్లు మాట్లాడింది సుధ తనకేం పట్టనట్లు ఓ నవల పట్టుక్కూర్చుంది

సాయంత్రం పార్వతి వస్తూనే వదినగారి ముఖాన్ని చూసి–

'అదేవిటొదినా అలా వున్నావు? ముఖం పీక్కుపోయింది తలనొప్పిగాని రాలేదు కదా? ' అంది

'అవునే పార్వతీ మధ్యాహ్నం నుండీ ఒకటే తలనొప్పి ' అంది పార్వతి కాఫీ కలిపింది ఓ కప్పుతో వదినగారికి ఇచ్చింది అన్నయ్యకి ఫ్లాస్కులో పోసింది తనూ తీసుకుని అంది.

'వదినా మంచి సినిమా ఉంది . మన ముగ్గురికీ టిక్కెట్లు తెచ్చేను ' సుధ పెళ్లయ్యేక ఇక్కడుంటుందా దానికసలే సినిమా పిచ్చి వెడదామా వదినా? '

మేనత్త మాటలు చెవిన పడ్డమే తరువాయి, సుధ తయారు కావడాని కుపక్రమించింది

'మీ అన్నయ్య ఇంకా రాలేదు నేనెలా రాగలను? అయినా తలనొప్పిగా వుంది నా కోసం మీరిద్దరూ సినిమా మానుకోడమెందుకు? దానికసలే సినిమా పిచ్చి మీరిద్దరూ వెళ్లిరండి '

'కళ్లు మూసుకుని పడుకో వదినా తలనొప్పి అదే తగ్గిపోతుంది మేం తొమ్మిదికల్లా వచ్చేస్తాం వంట నేనొచ్చి చేస్తాను ' సుధ తయారై వచ్చింది

'పదత్తా ఇప్పటికే ఆలస్యమైంది సినిమా మొదలు పెట్టేస్తారు ' పార్వతి ఆదరాబాదరాగా తయారైంది వాళ్లిద్దరూ వెళ్లిపోయారు

రామచంద్రమూర్తి ఇంటికి రాగానే సుగుణమ్మ మాటలకి చిలువలూ పలువలూ అల్లి మరీ చెప్పింది మీనాక్షి బార్య చెప్పిందంతా ఓపిగ్గా విని రామచంద్రమూర్తి అన్నాడు

'సుగుణక్కయ్య అన్నదాంట్లో తప్పేమీ కన్పించడం లేదు మీనా . చనువు కొబట్టి ఉన్న మాటే అంది పార్వతికి పెళ్లి చెయ్యకుండా సుధకి చెయ్యడం తప్పే . మనం స్వార్థాన్నే చూసుకున్నాం. దాని పెళ్లి విషయం మనం ఎప్పుడూ పట్టించుకోలేదు ..'

'బావుంది మీరు చెప్పేది పార్వతికి ఎన్ని సంబంధాలు చూసేం . కుదిరేయి కాదు మరి. దాని పెళ్లి కోసం ఆగేమంటే సుధకీ ముప్ఫయ్యేళ్లొస్తాయి '

'సుధకింకా పంథొమ్మిదేళ్లు దాని పెళ్లికి తొందరపడి పోయాం పార్వతి పెళ్లి విషయం ఆలోచించ నే లేదు పెళ్లి చేసి పంపాలన్న ఉద్దేశ్యం మనకి వుంటే దాని పెళ్లి ఎప్పుడో అయ్యేది దానికేం తక్కువ? ఇప్పుడంటే ముప్ఫయ్యేళ్లొస్తున్నాయి గాని అది బ్యాంకి ఉద్యోగంలో చేరే నాటికి దాని వయసు ఇర్వయ్యేగా? ఈ పదేళ్లలో దానికి మనం చూసిన సంబంధాలు మూడంటే మూడు వాళ్లు ఒప్పుకున్నా నువ్వు పడనిచ్చేవుకాదు ఒకడు కట్నం అడిగేడన్నావు మరొకడు మనిషి బావుండడన్నావు . ఇంకొకడికి నలుగురు చెల్లెళ్లున్నారన్నావు '

'అవును అన్నాను ఎందుకన్నాను పార్వతి చదువుకుంది ఉద్యోగం చేసి సంపాదిస్తోంది ఇంకా కట్నం అడగడం ఎంత అన్యాయం? .. కుర్రాడు నల్లగా మద్ది మానులా ఉన్నాడు పార్వతి చక్కనిది ఆ కుర్రాడి కిస్తే పార్వతి కాకి ముక్కుకి దొండపండులా ఉండదా? దానికి ఈడూ జోడైన వాడితో పెళ్లి జరగాలనుకోవడం కూడా తప్పేనా? కుర్రాడికి నలుగురు చెల్లెళ్లున్నారని వద్దన్నాను.. ఒక ఆడబడుచు పోరే చాలు అలాంటిది న లుగురా డబడుచులా? ఆ నలుగురూ దాన్ని సుఖపడనిస్తారా? అది సుఖంగా వుండాలనుకోవడం కూడా తప్పేనా? ఎంతయినా నేను మరో అయ్య బిడ్డని '

మీనాక్షి కళ్లు తుడుచుకుంది రామచంద్రమూర్తి మరి నోరెత్తలేదు!

* * *

కూతురికి పెళ్లి కుదిరిందని మీనాక్షికి ఓ పక్క సంతోషం మరో పక్క ఇరుగు పొరుగుల ఎత్తిపొడుపుల్ని భరించలేకపోతోంది వాళ్లు సూటిగానే అనేస్తున్నారు 'పార్వతికి పెళ్లి చేసే ఉద్దేశ్యం లేదా?' అని

రామచంద్రమూర్తి ప్రాణ స్నేహితుడు గోపాలరావు అతని మొహం మీదే దులిపేసేడు

'ఏరా చెల్లెలి పెళ్లి చెయ్యాల్సింది పోయి కూతురి పెళ్లి చేస్తున్నావు? అయినా సుధ పెళ్లికి తొందరేమొచ్చింది? దానికింకా పంథొమ్మిదేళ్లేగా? ముందు పార్వతి పెళ్లి చేసి, ఆ తర్వాత సుధ పెళ్లి



బాపు ''రే!''

ప్రఖ్యాత చలనచిత్ర దర్శకుడు, నిర్మాత శ్రీ సత్యజిత్‌రేకు ఫ్రాన్సులో అత్యున్నత గౌరవ పురస్కారంగా భావించే "లీజియన్ డి ఆనర్" అవార్డు లభించింది ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ మిట్టరాండ్ ఫిబ్రవరి 2వ తారీఖున కలకత్తాలో ఈఅవార్డును శ్రీ రేకు స్వయంగా అందజేసి వేనోళ్ల కొనియాడారు

పై సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవానికి నగరంలోని ప్రముఖులు హాజరయ్యారు

ఈ అవార్డు గెలుచుకున్న వారిలో సత్యజిత్‌రే మూడవవారు. గతంలో "కూరో సవా", "ఆర్సన్‌వెల్స్"లు ఈ గౌరవ సత్కారం పొందారు

చెయ్యచ్చుగా? అవునా కూతురి పెళ్ళి మీద వున్న ఆదుర్దా చెల్లెలి పెళ్ళి మీదెందుకుంటుందిరా? పైగా పార్వతి ఉద్యోగం చేస్తోంది... ఆ పిల్లకి పెళ్ళయిపోతే నీ కు ఇబ్బంది కూడా...'

రామచంద్రమూర్తి నీళ్ళు నములుతూ అన్నాడు.

పార్వతికి సంబంధాలు చూస్తూనే వున్నానురా. ఏదీ కుదరటంలేదు కుదరగానే చేసేస్తాను. ఇంక సుధ పెళ్ళి విషయం . దానికి నేను సంబంధాలు చూడలేదు. వాళ్ళే వచ్చి అడిగారు. కుర్రాడు ఇంజనీరు, బుద్ధిమంతుడు. పార్వతి పెళ్ళయేంతవరకూ వాళ్ళని ఆగమన్నాను ససేమిరా వీల్లేదన్నారు

గోపాలావు నవ్వి. .

'కట్టుకథలు చెప్పటం నీ కు చేతగాదురా మూర్తీ. . నువ్వూ తణుకు వెళ్ళటం, వాళ్ళు వచ్చి పిల్లని చూసుకోవడం నాకు తెలీదనుకోకు. పార్వతి పెళ్ళి ఏదో కఠిన సమస్యలా మాట్లాడుతున్నావు. ఆ పిల్లకి ఏం తక్కువ? నువ్వు ఇస్తాననాలే గాని కళ్ళకద్దుకుని చేసుకుంటారు ఇది నీ కుటుంబ విషయమేననుకో. అయినా ప్రాణ స్నేహితుడివి. కాబట్టి ఓ మాట చెప్పకుండా వుండలేను. ఇంటి ఆడబడుచుని ఉసురు పెట్టటం మంచిది కాదు తొందరలో పార్వతిపెళ్ళి చెయ్యి...' అన్నాడు

* * *

పెళ్ళికొడుకు తండ్రి పరంజ్యోతిగారు ఆయన సంతానమల్లా ఇద్దరు కొడుకులు, ఓ కూతురు. అందరిలోకీ పెద్దది శిరీష ఆ పిల్లకి అయిదారేళ్ళ క్రితమే పెళ్ళయింది భర్త ఉద్యోగ రీత్యా జైపూర్‌లో వుంటోంది ఆ తర్వాత పెళ్ళికొడుకు సురేంద్ర ఆఖరివాడు కార్తీక్ ఇంటర్ చదువుతున్నాడు

పరంజ్యోతి గార్కి ఆరుగురు తమ్ముళ్ళు, ముగ్గురు చెల్లెళ్ళు పెద్ద లిచ్చిన ఉమ్మడి ఆస్తి వుంది తణుకులో ఇల్లుంది ఆయన బి ఏ పాసయినా అందరిలోకి పెద్దవాడవటం వల్ల ఆస్తి బాధ్యత తానే తీసుకుని తణుకులోనే వుండిపోయారు ఆయన భార్య పద్మావతి అన్నగారన్నా, వదినగారన్నా తమ్ముళ్ళకీ చెల్లెళ్ళకీ ఎంతో గౌరవం ప్రతీ వేసవిలోనూ వాళ్ళందరూ తణుకు వస్తారు భూముల మీద వచ్చింది సరిసమానంగా పంచుతారు ఆయనిచ్చింది తీసుకోవడమే గాని తమ్ముళ్ళు మారు మాట్లాడరు చెల్లెళ్ళు ముగ్గురికీ ముద్దూ, ముచ్చటా తీరుస్తారు

పరంజ్యోతి గారి ఆఖరి తమ్ముడు రాజశేఖరం. అతను హైదరాబాదులోనే వుంటున్నాడు బ్యాంకిలో ఆఫీసరు మెహిదీపట్నంలో సొంత యిల్లు కట్టుకున్నాడు సురేంద్ర అతనింట్లోనే వుంటున్నాడు


* * *

సుధ పెళ్ళి నాలుగు రోజుల్లోకి వచ్చేసింది పార్వతి సలహా ననుసరించి రామచంద్రమూర్తి 'కమ్యూనిటీ' హాల్ బుక్ చేశారు. భోజన ఫలహారాలకి 'కేటరింగ్' వాళ్ళకి అర్డరిచ్చేశారు. చెల్లెల్నీ, భార్యనీ, కూతుర్నీ తీసుకొని బజార్లకి వెళ్ళి పట్టు చీరెలూ వగైరా కొన్నారు సుధకి మేనత్త చెప్పిందే వేదం. సుధ పట్టు చీరెలు పార్వతే ఎంచింది.

మీనాక్షి మేనమామ సుందరం గారు భార్యా పిల్లలతో వచ్చారు ఆయన సంతానం నలుగురు కూతుళ్ళు, ఇద్దరు కొడుకులు. కూతుళ్ళు నలుగురూ ఇరవై పైబడ్డవాళ్ళే కొడుకులిద్దరూ కాలేజీలో చదువుతున్నారు. మేనమామ భార్యాపిల్లలతో వచ్చినందుకు మీనాక్షి ఎంతగానో సంతోషించింది

సుందరం గారి పెద్దకూతురు సువర్చల 'ఇంటర్' పాసవలేక చదువు మానేసింది మరో రెండు నెలల్లో ముప్ఫై నిండుతాయి. సుంధరం గారు మేనకోడలుతో అన్నారు

"ఒసేవ్ మీనా... నేను కంటి నిండా నిద్రపోయి,



కడుపునిండా తిని ఎంతో కాలమైందే అయినా తిండెలా సయిస్తుంది? నిద్రెలా పడుతుంది?'

'పంట్లో బావుండటం లేదా మావయ్యా. .?'

ఆరోగ్యానికేమే, బాగానే వుంది బెంగే తల్లీ బెంగ'

' బెంగెందుకు మావయ్యా ?'

'గుండెలమీద నాలుగు కుంపట్లున్నాయి తల్లీ నువ్వూ, మీ ఆయనా నన్ను గట్టెక్కించాలే ఈ వూళ్ళో చాలా సంబంధాలున్నాయని రాసేవు. అందుకే నాలుగు రోజులు ముందుగానే వచ్చేశాం పెద్దదాని పెళ్ళి అయిందంటే సగం బరువు దిగినట్లే '

మీనాక్షి ఉత్తరాల ద్వారా మేనమామకి ఎలాంటి అభిప్రాయం కలుగజేసిందంటే – హైదరాబాదులో ముప్ఫై దాటిన పెళ్ళి కొడుకులు చాలామంది . ఉన్నారు అందులో చిక్కడపల్లిలోనైతే మరీనూ . చీమల పుట్టలో వెర్రిబాగుల వాళ్ళలా పేవ్‌మెంట్ల మీద తిరుగుతున్నారు. హోటల్ గడ్డి తిని తిని విసిగెత్తిపోయారు. ఎవరైనా పుణ్యాత్ముడు పిల్లనివ్వకపోతాడా అని ఎదురు చూస్తున్నారు సువర్చలకి వరుడు దొరుకుతాడన్న ఆశతో వచ్చారు సుందరంగారు. సువర్చలకి వరుడు దొరకటం పెద్ద సమస్య కాదన్నట్లు మీనాక్షి అంది.

'సువర్చలకేం మావయ్యా . లక్షణమైన పిల్ల దాని పెళ్ళి కోసం బెంగెందుకు? కళ్ళ కద్దుకుని చేసుకుంటారు ఈ వూళ్ళో బోల్డన్ని సంబంధాలున్నాయి. ఏదో ఒకటి కుదిర్చేద్దాం. '

సుంతరంగారి బెంగ ' చేత్తో తీసేసినట్లు పోయింది.

'దాని పెళ్ళి కుదిర్చేవంటే చచ్చి నీ కడుపున పుడతానే. .'

ఆ సాయంత్రానికి రామచంద్రమూర్తి పినతండ్రి శ్రీపతిగారూ ఆయన భార్యా వచ్చేశారు.

మీనాక్షి సువర్చల కోసం నాలుగు సంబంధాలు చెప్పింది. ఆ మరునాడే సుందరంగారూ, రామచంద్రమూర్తీ వెళ్ళి వాళ్ళను కలిసేరు పిల్లని చూసుకోవడానికి రమ్మన్నారు మొదట వచ్చి చూసిన అబ్బాయి ముప్ఫయిరెండేళ్ళవాడు ఏదో కంపెనీలో మంచి ఉద్యోగంలో ఉన్నాడు ఇంట్లో చురుగ్గా తిరుగుతున్న పార్వతి అతని కళ్ళబడింది సువర్చలని చూడటం మానేసి పార్వతిని గమనిస్తూ కూర్చుండిపోయాడు ఆ మరునాడు అతని అభిప్రాయం తెలుసుకోడానికి సుందరంగారూ మీనాక్షి వెళ్ళారు అతను పార్వతి గురించి వివరాలు అడిగేడు పార్వతినైతే చేసుకుంటానన్నాడు మీనాక్షి ముఖం వెలవెలబోయింది

'ఆ పిల్లకి మరో రెండేళ్ళ వరకూ పెళ్ళిచేసే ఉద్దేశం లేదు':

అతను నిరుత్సాహపడలేదు 'రెండేళ్ళు ఆగమంటే ఆగుతాను'

మీనాక్షికి అరికాలి మంట నెత్తికెక్కింది

'ఆ పిల్లకి దగ్గర సంబంధం వుంది అయినా నీకిస్తానన్నది మావయ్య కూతుర్ని . '

'నాకు పిల్ల నచ్చలేదు ' అతను నిర్మొహమాటంగా చెప్పాడు. రెండో అతను పిల్ల చదువు తక్కువన్నాడు. మూడో అతను పిల్లచాయ తక్కువన్నాడు నాలుగో అతను ఒప్పుకున్నాడు కానీ నలభై వేలు కట్నం అడిగాడు నలభై వేలు ఈ రోజుల్లో పెద్ద కట్నం కాదు. కుర్రాడు బావున్నాడు. మంచి వుద్యోగం ఏమంటావు మావయ్యా ' అంది మీనాక్షి

'దాని తర్వాత ముగ్గురు పెళ్ళికున్నారు దీనికే యాభైవేలిస్తే వాళ్ళ సంగతేమిటి? అంత కట్నం యిచ్చే స్థితిలో లేనే ' అన్నారు సుందరంగారు.

ఆ సంబంధమూ వదులుకోవాల్సి వచ్చింది

(ఇంకా వుంది)


న్యాయపీఠం

బి.బి.రావు. ఎమ్.ఏ. ఎల్ఎల్.బి.

మఠం భూములు వేలములో అమ్మాలి

తిరుపతిలో శ్రీ బుగ్గా మఠం వున్నది ఈ మఠంనకు 1943 నుంచి మహంత్ లేడు అందుచేత మఠం యొక్క కార్యకలాపాలు ఎండోమెంట్‌శాఖ యొక్క కార్యనిర్వహణాదికారి నిర్వహిస్తున్నాడు మఠంనకు 32 ఎకరాల మెట్ట భూములు వున్నాయి ఈ భూములు 1964లో మునుస్వామికి లీజుకు ఇచ్చారు అతను మరణించిన తర్వాత అతని వారసులు ఆ భూములను ఆక్రమించారు మరి కొందరు కూడా ఆ భూములను ఆక్రమించారు

అతని వారసుడు భూములను ఎవరికీ లీజు ఇవ్వకుండా తిరుపతిలో ని జిల్లా మున్సిఫ్ కోర్టులో 1976లో దావా వేసి డిక్రీ పొందాడు ఆ భూముల నుంచి వస్తున్న సంవత్సర ఆదాయం రు 1225లు మాత్రమె అందుచేత ఆ భూములు ఎకరాకు రు 60 000లకు ఇప్పుడున్న కౌలుదార్లకు అమ్మి వెయ్యడానికి నిర్ణయించారు ఆ ప్రకారంగా రూ 19,20,000 లుకు అమ్మ వచ్చును దానిమీద 10 శాతం వడ్డీతో సంవత్సరానికి రూ 1 19 000ల ఆదాయం వస్తుంది ప్రభుత్వం వారు ఎకరా రూ 62,500 నిర్ణయించి కౌలుదార్లకు 32 ఎకరాలు అమ్మి వేస్తూ 1982 సంవత్సరం ఫిబ్రవరి 12 తేదీన వుత్తర్వులు జారీ చేశారు ఈ వుత్తర్వులను సవాలు చేస్తూ చెంచు రామిరెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు రిట్ పిటిషన్ పెట్టుకున్నాడు హైకోర్టు వారు ప్రభుత్వ వుత్తర్వులు సక్రమంగా వున్నట్టు తీర్పు చెప్తూ 1984లో రిట్ పిటిషన్ కొట్టి వేశారు చెంచు రామిరెడ్డి సుప్రీమ్ కోర్టుకు అప్పీలు పెట్టుకున్నాడు పై భూములను వేలం వెయ్యకుండా ప్రభుత్వం 20 లక్షల రూపాయలకు అమ్మి వేస్తున్నదని కాని 80 లక్షల రూపాయలకు కొనడానికి సిద్ధంగా వున్నానని చెంచు రామిరెడ్డి సుప్రీమ్ కోర్టుకు అప్పీలు పెట్టుకున్నాడు సుప్రీమ్ కోర్టు వారు ముందుగా 20 లక్షల రూపాయలు డిపాజిట్ కట్టమన్నారు చెంచు రామిరెడ్డి 20 లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించాడు ఎండోమెంట్స్ కమీషనరు పంపిన రిపోర్టుల ప్రకారం వుత్తర్వులు ఇచ్చినట్టు ప్రభుత్వం తరఫున వాదించారు సుప్రీమ్ కోర్టు ఈ వాదనను అంగీకరించ లేదు సుప్రీమ్ కోర్టు తమ తీర్పులో ఆంధ్రప్రదేశ్ ఛారిటబుల్ మరియు హిందూమత సంస్థల ఎండోమెంట్స్ చట్టము (1966) లో ని 74 (1) (సి) సెక్షను ప్రకారం స్థిరాస్తి బహిరంగ వేలములో మాత్రం అమ్మాలి, అని పేర్కొన్నారు ఆ విధంగా వేలములో అమ్మకుండా మరొక విధంగా అమ్మినట్టు అయితే తగు కారణాలు వ్రాయాలి కనుక ప్రభుత్వం యొక్క వుత్తర్వులు కొట్టి వేస్తున్నట్టు తీర్పు ఇచ్చారు మత సంస్థలు దాని సంబంధమైన ఎండోమెంట్లు యొక్క ఆస్తులను జాగ్రత్తగా పరిరక్షించాలి వాటిని అమ్మేటప్పుడు మార్కెట్ ధర నిర్ణయించి బహిరంగ వేలములో అమ్మాలి పై భూములు విస్తారంగా ప్రచారం ఇచ్చి బహిరంగ వేలములో అమ్మాలి ఎకరాకు రెండున్నర లక్షలు రూపాయలు నిర్ణయించాలి 15 శాతం డిపాజిట్ తీసుకోవాలి అని సుప్రీమ్ కోర్టు వుత్తర్వులు జారీ చేశారు సుప్రీమ్ కోర్టు 1986లో అప్పీలు అనుమతించి హైకోర్టు తీర్పు కొట్టి వేశారు ●



కర్నూలు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ నాటక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన నాటక పోటీలలో ఉత్తమ కళాకారులుగా ఎంపికయిన వారిని సన్మానిస్తున్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ టి జి వెంకటేశ్

సీరియల్

మైథిలి

కుందుర్తి ఇందిరా దేవి



(గత సంచిక తరువాయి)

జరిగిన కథ –2 :కన్నకూతురు మున్నీ మాటలతో కుప్ప కూలిపోయిన మైథిలి కళ్ళ ముందు గతం కదలాడుతుంది. తన కాబోయే భర్త మోహన్ బంధువులమ్మాయితో సన్నిహితంగా వుండటం ఆమె సహించలేకపోతుంది. భర్త చేష్టలు అసహ్యం కలిగించినా తల్లి హిత బోధతో మనసు రాయి చేసుకొని అత్తవారింట అడుగు పెడుతుంది మైథిలి. శారదాంబ కొడుకు రజనీకాంత్ మైథిలి వివాహం అయిందని తెలిసి అవాక్కవుతాడు.

ఆ వేసవి వడగాడ్పుల మద్యే మైథిలి పుట్టిన రోజు

ఉదయం తొమ్మిది గంటలకి మురళి వచ్చి బర్త్‌డే విషస్ చెప్పి రవ్వకేసరి, పళ్ళు, పూలు ఇచ్చి వెళ్ళాడు

అదేమిటే అమ్మాయి నాకు మాట మాత్రంగానైనా చెప్పలేదు సుగుణ నిష్ఠూరంగా అంది

"ఇంకా చిన్నపిల్లనా ఏమిటి మైథిలి కొట్టిపారేసింది

భోజనానికి వస్తున్న మోహన్ హాయ్ బర్త్‌డే పాపాయి ఎంత సేపయింది పుట్టి పుడుతున్నానని మాట మాత్రమైనా అనలేదేం? అమ్మా హేపీబర్త్‌డే అని పాడనా అన్నాడు

మైథిలి వాళ్ళ కంచాల్లో రవ్వకేసరి వడ్డిస్తూ సమాధానం కూడా చెప్పలేదు కానీ పెదవులమీద సన్నటి హాసం కదిలింది

"ఏమిటోయ్ ఆ మౌనం అరేపుట్టినపాప చిరునవ్వు నవ్వదోయ్ కేర్‌కేర్‌మని ఏడుస్తుంది ఇంతకీ నీకు పదహారేళ్ళు వెళ్ళి పదిహేడొచ్చాయా లేక పదహారెళ్ళి పదిహేను వచ్చాయా అన్నాడు స్వీట్ తింటూ

"ఊరుకోరా నీ హాస్యాలు' అని సుగుణ అంటుంటే మైథిలి వెళ్ళిబూట్లు తుడవసాగింది

ఆ మాట అన్నదే కానీ సుగుణకి మనసులో బాధగానే ఉంది కొడుకు అసలే హుషారైనవాడు అతను ఎంత జోక్స్ కట్‌చేసినా, ఎన్ని కబుర్లు చెప్పినా మైథిలి ఉత్సాహం చూపించదు సరికదా విననట్టే వెళ్ళి పోతుంది

మోహన్ అసలు పట్టించుకోడు తను అనుకున్నవి అనేస్తాడు చెయ్యాలనుకున్నవి చేసేస్తాడు తప్ప రెస్పాన్స్ ఆశించడు అదే మైథిలిని అనుక్షణం కాపాడుతోంది ఎప్పుడో మూడ్‌లో ఉంటే కాసేపు చిర్రుబుర్రులాడతాడు

అతను వెళ్ళేముందు తనెప్పుడో మైథిలికి దాచిపెట్టమని ఇచ్చిన రెండు వందలు తీసుకుని వెళ్ళాడు

మద్యాహ్నం శారదాంబ, విమల వచ్చారు

'నీ పుట్టిన రోజు మిఠాయిలు తినడానికి వచ్చానమ్మా అంది శారదాంబ దగ్గరకు తీసుకుని నుదుట ముద్దుపెట్టుకుంటూ

మైథిలికి ఆవిడని అలాగే హత్తుకు పోవాలనిపించింది అదృష్టం లేదత్తయ్యా అదే బాగుంటే నేను నీ ఇంటి కోడలినై స్వయంగా వండి పెట్టేదాన్ని అనుకుంది మనసులో

సుగుణ ఇక తప్పదన్నట్టు లేచి పకోడీలు వేసింది విమల సాయం చేస్తుంటే మైసూర్‌పాక్ చేసింది

నీ పుట్టిన రోజు క్రొత్తబట్టలు కట్టుకోవే నీకో బహుమతి ఇస్తాను అంది శారదాంబ

మైథిలి ఏదో అనేలోగానే 'ఈ రోజు దాని పుట్టిన రోజని మీ మురళి వచ్చేదాకా తెలీదు దానికి ప్రతీదీగుట్టే అంది సుగుణ

"పెళ్ళికి ముందు మీకు జాతకాలు ఇచ్చామే" అంది శారదాంబ

సుగుణ ముఖం ఎర్రబడింది

అదింకా చిన్నపిల్లలే వదినగారు మంచీ చెడూ తెలీదు మీరే ఎలాగో దాన్ని పట్టుకొస్తున్నారు విమల సర్దేసింది

నాకూ తెలీదమ్మాయి గుర్తులేదసలు రజనీ చెప్పేదాకా

మైథిలి చివ్వున తలెత్తి 'రజనీ వచ్చాడా అంది

రాలేదే మధ్యాహ్నం వాడిదగ్గర్నుండి గ్రీటింగ్స్ వచ్చాయిట మీ అమ్మవచ్చి చెప్పగానే యిక ఆగలేక మీ అమ్మను కూడా లాక్కువచ్చాను ' శారదాంబ వైరుబాగ్‌లోంచి కవరు తీసిచ్చింది

సంభ్రమంగా గ్రీటింగ్స్ చూస్తున్న కూతురి ముఖంలో హటాత్తుగా వచ్చిన మార్పుని విమల పసిగట్టేసింది

ఎండుటాకుల క్రింద పాము కదలికలా మనసులో తలెత్తిన చిన్న అనుమానం

నెమ్మదిగా తిరుగుతూ టిఫిన్ ప్లేట్లు అందించి కాఫీగ్లాసులు తెచ్చి, ఖాళీ అయిన ప్లేట్లు తీసుకు వెడుతున్న మైథిలిని చూస్తే శారదాంబకి ముచ్చటేసింది

నిశ్శబ్దంగా ఉన్నా ఆ అమ్మాయి అలా తిరుగుతుంటే ఆ యింటికే నిండుతనం వచ్చినట్టుంది

లేడిపిల్లలా గంతులేసే మైథిలి ఎంత బుద్ధిమంతురాలైంది" అని బుగ్గలు నొక్కుకుంది

తలంటుకున్న మైథిలి తల చిక్కుతీస్తూ విమల అనుకుందీ– కొండల మీద నుండి హోరున శబ్దం చేస్తూ దూకే జలపాతం పరవళ్ళు త్రొక్కుతూ వచ్చి మైదానం చేరగానే గంభీరమైన జీవనది అవుతుంది

సాయంత్రం మోహన్ ఇంటికి వస్తూనే మైథిలిని కేకేశాడు కొంగుకి చేతులు తుడుచుకుంటూ వచ్చిన మైథిలిని అతను విరాగ్గా చూస్తూ ఎప్పుడూ ఏదో పని చేస్తూ లేకపోతే అలా చేతులు తుడుచుకుంటూనో కనిపిస్తావెందుకు అన్నాడు

ఏం సమాధానం చెప్పాలో తోచని మైథిలి 'కాఫీ తెస్తాను' అని వెళ్ళబోయింది

అతను ఒక్క అంగలో ఆమెని పట్టుకుని "కాఫీ తర్వాత నీ కోసం ఏం తెచ్చానో చెప్పుకో" అన్నాడు

మంచం మీద పాకెట్‌లో ఉన్నది చీర అని తెలుస్తూనే ఉంది అయినా ఉత్సాహం తెచ్చుకుని ఏమో అన్నట్టు చూసింది

అలా ముఖంపెట్టకపోతే తెలీదని నోటితో చెప్పలేవూ అని వెళ్ళి పాకెట్‌విప్పి చీర చూపించాడు

రెండు వందలు పెట్టి అలాటి చీర తెచ్చావేం" అంతలో నే అక్కడికి వచ్చిన తల్లి అన్నది

"రెండు వందలు కాదులేవే రాజ్‌కమల్‌చీరట ఎండాకాలం నీ కోడలికి బావుంటుందని తీసుకున్నాను అన్నాడు

మోహన్ ఆజ్ఞమీద స్నానం చేసి క్రొత్త చీర కట్టుకుని తలనిండా పూలు పెట్టుకుని తయారై అత్తగారికి నమస్కరించింది

సాయంత్రాలు చిదంబరం పేకాటఆడికాని కొంప చేరడు.

కాఫీ తాగుతున్న మోహన్ వెలిగిపోతున్న ముఖంతో 'గుడ్' గుడ్' ఎక్సలెంట్‌గా ఉంది చీర యు లుక్ వెరీ బ్యూటీఫుల్ నౌ అన్నాడు

అతనికి స్నానానికి నీళ్ళుపెట్టి పిలవడానికొచ్చింది అతని చేతిలో రజనీ పంపిన గ్రీటింగ్‌కార్డ్ ఉంది కనుబొమలు ముడిచి 'ఎవరీ రజని అన్నాడు

మైథిలి తప్పుచేసిన దానిలా తలవంచుకుని 'మా యింటి పక్కవాళ్ళబ్బాయి" అంది

అమ్మాయికాదా" అసహనంగా అడిగాడు

మైదిలి కాదన్నట్టు తలూపి రజనీకాంత్ అంది

రజనీకాంతుడా ఓహో ఏం చదువుతున్నాడు "

"ఇంజనీరింగ్"

"ఐసీ'

"మధ్యాహ్నం శారదత్తయ్య, మా అమ్మొచ్చారు అప్పుడు యిచ్చి వెళ్లారు"

"శారదత్తయ్యా! ఆవిడెవరు? అతను ఆశ్చర్యంగా చూశాడు

'రజనీ అదే రజనీకాంత్ వాళ్లమ్మ' తడబడింది

అలాగా" అతను స్నానానికి వెళ్లిపోయాడు

మైథిలి గుండెలనిండా ఊపిరి పీల్చుకుంది ఆ కవర్‌తీసి సూట్‌కేస్‌లో దాచేసింది

టిఫెన్ ప్లేట్, కాఫీ గ్లాసులు కడుక్కొస్తుంటే వెనక నుండి బాత్‌రూంలో నుండి వస్తున్న మోహన్ పిలిచాడు

"పిక్చర్ కెడదాం తొందరగా కానివ్వు క్విక్

పక్కలో బాంబు పడ్డట్టు అదిరి పడింది "పిక్చరా

ఆవును ఏం" అతను దగ్గరకొచ్చేశాడు

అసహ్యం, కంపరం పుట్టుకొచ్చింది మైదిలికి సినిమా పేరెత్తగానే ఏదో అనబోయింది

నువ్వీ చీరలో ఎలా ఉన్నావంటే

మెరుపులా కదిలింది ఆ దృశ్యం కళ్ళ ముందు కరకుగా ఈ తులసికోట దగ్గరున్న ఈ నందివర్ధనం చెట్టుదగ్గరే సత్యనారాయణ వ్రతంనాడు అతని శ్రీకృష్ణ లీలలు చూసింది

చుట్టేసిన అతని చేతులు విదిలించుకుని ఒక్క ఉదుటున అక్కడి నుండి పారిపోయింది.

ఇంతలో ప్రక్కసందులో నుండి తల్ల ం-ఎదంతో అతను నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు

డ్రెస్ చేసుకుని వంటగది గుమ్మంలోకి వచ్చి తెల్లబోయాడు మైదిలి అల్మరా నానుకుని నిలబడి గుండెల మీద చెయ్యి వేసుకుని ఆయాస పడుతోంది

మోహన్ కనుబొమలు ముడివడినయి

వాట్ హేపెండ్ అలా ఉన్నావేం

మైదిలి ఉలిక్కి పడింది 'వాట్ హేపెండ్' ఎంత బాగా అడుగుతున్నాడు ఇన్ని క్వాలిఫికేషన్స్ ఉన్న బర్తకి నీతినియమాల పట్ల కాస్తంత శ్రద్ధ ఉంటే ఎంత బావుండు

అతను టైం చూసుకుంటూ టైమ్దైరు టైమెంది" అన్నాడు


నేనురాను చిన్నగా అయినా స్ఫుటంగా అంది

"ఏమైంది నీకసలు అతనికి కోపం వస్తున్నట్టుంది

'ఏం కాలేదు కాబట్టే రానంటున్నాను

అమాయకంగా ఉన్న ఆ ముఖం చూస్తుంటే అతని కోపం చటాలున దిగిపోయింది

పెళ్ళిచూపుల్లో మొదటి సారిగా నిన్నుకిటికీలో చూచినప్పుడు ఏమనుకున్నానో తెలుసా అబ్బ! ఈ





అమ్మాయి ఎంతముగ్ధ ఇంకా పసితనం కూడా పోలేదు అనుకున్నాను ఇంతలోకి నీలో ఎంతమార్పు " అతను ఆశ్చర్యంగా అన్నట్టు అన్నాడు

మైథిలి మాట్లాడలేదు చేతివ్రేళ్ళు పయిట చెంగుదారాలు లాగుతున్నాయి

"నిన్ను రెండో సారి ఒకరోజు బజార్లో చూశాను అప్పుడూ అలాగే ఉన్నావు పైగా హుషారుగా కనిపిస్తున్నావని కట్నం లేకపోయినా ఒప్పుకున్నాను ."

చివరిమాట కొరడా దెబ్బలా తగిలింది మైథిలికి

"నేను మాత్రం విధిలేక ఒప్పుకున్నాను "

మనసు అట్టడుగు పొరల్లో అణిగిపోయిన కోపం బుస్సునలేచింది.

"అంత ఖర్మేం పట్టింది నన్ను పెళ్ళి చూపుల్లో చూశావు తర్వాత పెళ్ళి పీటల మీద చూశావు నేనేం ఊసర వెల్లిలా రంగులు మారానా ' అతను కోపంగా అడిగాడు

మైథిలి నెమ్మదిగా అంది 'పీటల మీద చూసింది మూడో సారి'

అతను కుతూహలంగా ముందుకువంగి "రెండో సారెప్పుడు చూశావు' అన్నాడు "దొంగ తనంగా చూశావా "

'గుళ్ళో పళ్ళిగ్గానే చూశాను

అతను చేదు తిన్నట్టుగా ముఖం పెట్టాడు

నాకసలు గుడికి వెళ్ళే అలవాటేలేదే వేనంత పాపం పనులు ఏం చేశానని "

"చెయ్యలేదు చెయ్యడానికేవచ్చారు...."

"నేను గుళ్ళోనా " అతను ఫకాల్న నవ్వాడు.

మైథిలి గుండెల్లో నుండి అసహ్యం వెల్లువలా వచ్చేసింది

"మన పెళ్ళికి వారం రోజుల ముందు. ఆంజనేయస్వామి గుళ్ళో. గన్నేరు చెట్టుక్రింద".

అతను పెదవి కొరుక్కుంటూ చూశాడు.

ఆవిషయం వదిలెయ్ ఈరోజు నా ప్రోగ్రామ్ కూడా కాన్సిల్ చేసుకుని నీ పుట్టినరోజుని పరిగెత్తుకొస్తే నువ్వు చేసే సన్మానం ఇదా

'నేను మీతో సినిమాకురాను' మైథిలి ఖచ్చితంగా చెప్పేసింది

"ఆరోజు థియేటర్లో మా కొలీగ్ కనబడితే మాట్లాడుతుండి పోయాను అంత మాత్రానికే నువ్వు చెప్పా చెయ్యకుండా ఇంటికి వచ్చేశావు నేను కాబట్టి సరిపోయింది అదే ఇంకోమగాడైతే చావగొట్టేవాడు అతను మండిపడుతూ అన్నాడు

కప్పుకున్న మేకతోలు జారిపోతున్నట్టుగా తోచింది ఆమెకి

మాట్లాడే వాళ్ళు చేతులు పట్టుకుని మాట్లాడరండి నిలబడే మర్యాదగా మాట్లాడచ్చు "

ఇకనీ దగ్గిర నేర్చుకుంటా హఠాత్తుగా చెప్పా చెయ్యకుండా వచ్చెయ్యటం మాత్రం పద్ధతి "

సినిమా మొదలు పెట్టిన అరగంటకి నేను ఇంటికి వచ్చాను ఎందుకు సమర్థించు కుంటారు ."

అతను తారాజువ్వలా లేచాడు "చీ! చీ! నిన్నేదో సంతోష పెడదామని పెందలాడే కొంపకి తగలడి వెధవనయ్యాను అయినా మొగాడిని నాయిష్టం ఎలాబడితే అలా తిరుగుతాను ఊరికే వ్రేలెత్తి చూపావంటే బావుండదు " గిర్రున తిరిగి వెళ్ళిపోయాడు

తొందర పడ్డానా! మైథిలి ఆత్మపరిశీలన చేసుకుంది ఎంత కంట్రోల్ చేసుకుందామన్నా అసహ్యం ఆగట్లేదు పాపం! అతను సరదాగా కోరినప్పుడు రాజీపడాల్సింది ఉప్పు, నిప్పు అయితే సంసారం నాశనం అయిపోతుంది

మైథిలి దిగులుగా అనుకుంది రాత్రి ప్రొద్దు పోయేవరకు అన్నం తినకుండా ఎదురు చూస్తూ కూర్చుంది పుస్తకం చదువుకుంటూ

రాత్రి పదకొండు అవుతూండగా వచ్చాడు గుప్పున కొడుతున్న ఆల్కహాల్ వాసనకి మైథిలి కడుపులో తిప్పింది

'ఏమిటి! చలం పుస్తకాలు చదువు తున్నావా? బాగు పడాలని లేదా" ముద్దగా వస్తున్నాయి మాటలు

త్రాగుబోతు వాళ్ళని అంత దగ్గరగా చూడని ఆ అమాయకురాలు భయపడి పోయింది

"భో జ నం చేస్తారా గొణిగింది

వద్దు నీకు చీర కొని పెట్టాను కదా ఇలారా

'ఊహూ" మైథిలి వణికి పోయింది

'ఏం! ఆ రజనీకాంత్ గాడి కంటే తీసి పోయానా అయినా ఆ బాస్టర్డ్ నా భార్యకి గ్రీటింగ్స్ పంపడ మేమిటి కనిపిస్తేనా షూట్ చేసి పారేస్తా''

త్రాగిన వాడి మాటలు ఎంత అసహ్యంగా అశ్లీలంగా ఉంటాయో మొదటిసారిగా వింటున్న మైథిలి అతని బారి నుండి తప్పించుకుని మెరుపులా బైటికి పారి పోయింది

శరీరం స్వేదంతో తడిసి పోతోంది వేటగాడి బారి నుండి తప్పించుకున్న లేడి పిల్ల లా సుగుణ మంచం మీద పడుకుని ఆవిడ మీద చెయ్యి వేసి పావురంలా ముడుచుకుపోతూ. "అత్తయ్యా" అని గొణిగింది

ఆవిడ మంచి నిద్రలో ఉన్న దానిలా పలక లేదు

ఐదు నిముషాల తర్వాత అతనే వచ్చాడక్కడికి బట్టలు మార్చుకుని చన్నీళ్ళతో ముఖం కడుక్కొని వచ్చాడులా ఉంది కాస్త నిషా దిగింది

'మైథిలీ మామూలుగా పిలుస్తూ .బ్యాలెన్స్‌డ్‌గా కనిపిస్తున్న అతనికి ఈ అలవాటు చాలా కాలం బట్టి ఉందని అర్థమైంది

అయినా గువ్వ పిట్టలా ఒదిగి పోతూ అసలు పలకలేదు గుండెలు అదిరిపోతున్నాయి కొంచెం దూరంలో చిదంబరం గురకవినబడుతోంది

రెండు క్షణాల తర్వాత మైథిలి గ్రహించే లోపలే అతను ఆమెను గాలిలోకి లేపేశాడు

'అత్తయ్యా ఈ సారి భయంగా గట్టిగా పిలిచింది

అత్తగారు పలకలేదు సరికదా కదలనైనా లేదు

మీ జి. కె. ఎంత? -(6)

(1) మహాత్మాగాంధీ ఏ సంవత్సరం భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించారు?

(2) అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎప్పుడు జరుపుకొంటారు?

(3) నోబెల్ శాంతి బహుమతి అత్యధికసార్లు ఎవరికి లభించింది?

(4) 'పెరల్ ఎస్. బక్' పేరు సాహిత్య ప్రియులందరికీ సుపరిచితమే! అయితే అందులో ఎస్. అంటే ఏమిటి?

(5) 20వ శతాబ్దపు తాజ్‌మహల్‌గా పిలవబడే "బహాయి" దేవాలయం (తామరపువ్వు ఆకారంలో ఉంటుంది) ఆర్కిటెక్ట్ ఎవరు?

(6) పరమవీరచక్ర పొందిన మొదటి వ్యక్తి ఎవరు?

(7) 'ఎలిజాడూలిటిల్' అనే పాత్ర ఒక అత్యంత ప్రాచుర్యం పొందిన నవలలోనిది. ఏ నవల? రచయిత ఎవరు?

(8) భారతదేశంలో మొట్ట మొదటి టి. వి. ప్రసారాలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి?

(9) ఐ బి ఆర్ డి విస్తరణ ఏమిటి?

(10) అత్యధిక సంఖ్యలో ఓటర్లు కలిగిన దేశం?

-జె. కె.

(జవాబులు ఈ సంచికలోనే....)

విదిలించుకున్నా వదలని భర్త చేతుల్లో నిస్సహాయంగా కొట్టుకుంటోంది మైథిలి

చల్లగా వీచేగాలి అగ్నికేలలా స్పృశిస్తోందామెని

'ఏమండీ ప్లీజ్ 'నాకుభయమేస్తోంది''

"ప్లీజ్ మైథిలీ - డోంటాక్ లైక్‌దట్ ఐ వాంట్‌యూ"

మైథిలి రోదన అరణ్య రోదనే అయింది

"అత్తయ్యా రక్షించమన్నట్టు గొణుగుతూనే ఉంది

చల్లగాలికి బైట పడుకున్న సుగుణ కళ్ళు కాల్వలై పారుతున్నాయి నిస్సహాయంగా విలపిస్తున్న కోడలి స్వరం ఈటిల్లా గుచ్చుతోంది. లెఖ్ఖచెయ్యని కొడుకు వైఖరి తెలిసింది కాబట్టే నిశ్శబ్దంగా ఉండిపోయింది ఓ స్త్రీ నీ కన్నీటికి విలువేలేదా? ఆవిడ మనసు ఘోషిస్తోంది

★ ★ ★ ★ ★

ఆషాఢ మాసం వచ్చింది విమల కూతుర్ని తీసి కెళ్ళడానికి వచ్చింది. మోహన్ ఒప్పుకోలేదు

అత్తగారు, కొత్త కోడలు ఒకగుమ్మం దాటగూడదు అని సుగుణ మొత్తుకుంది

'నాన్సెన్స్' ఇంకా కొత్త కోడలేమిటి? వచ్చి నాలుగు నెలలయితే' అన్నాడు

విమల కల్పించుకుంది "ఆచారం ఆచారమే బాబూ నెలరోజులేగా" అంది

అతను ఏదో అనబోయి ఆగిపోయాడు. మైథిలి సూట్‌కేస్ సర్దుకుని రెడీగా నిలబడింది

"ఏమిటి అప్పుడే పెట్టే, బేడా సర్దేశావు వెడదామనే' అన్నాడు ఆశ్చర్యంగా

మైథిలి అవునన్నట్టు తలూపింది

అంతకు ముందు"అబ్బబ్బా ఒకటే ఉక్క ఇంట్లో రెండో ఫ్యాన్‌లేదు ఈదోమలతో ఎలాచావటం" అని మోహన్ విసుక్కుంటున్నాడు.

ఇంకో ఫ్యాన్ కొంటే సరి' అన్నాడు చిదంబరం

"డబ్బో చికాగ్గా అన్నాడు మోహన్

"అదెందుకోయ్ ఎల్లుండి నుండి ఆషాఢం కదా "

"అయితే "

"మీ అత్తగారు నీకు ఆషాఢ పట్టీ యివ్వరూ "

"ఆషాఢ పట్టీ అంటే' అతనికి అర్థం కాలేదులా ఉంది

"అంటే! అదొక ఆచారం ఆషాఢ పట్టీ క్రింద అల్లుడికి ఏదో ఒక వస్తువుగానీ, డబ్బుగానీ యిస్తారు. నువ్వు శుభ్రంగా ఫ్యాన్ అడుగు".

వంటిల్లు కడుగుతున్న మైథిలి కర్రాటే అయింది

మామగారు తండ్రికి అప్తుడు. పేకాట స్నేహితుడు. నీరసంగా నవ్వుకుంది.

మురళి రిక్షా తీసుకొచ్చాడు. వాళ్ళ వెనకే వెళ్ళబోతున్న మైథిలిని ఆపేసి "నేననే వాణ్ణి ఉన్నానని గుర్తులేదా కనీసం చెప్పి వెళ్ళాలనే జ్ఞానం కూడా లేదా. ." అన్నాడు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయిత లందరికీ సూచనలు

★ రంగు ఛాయాచిత్రాలు, వ్యాసాలు, ఫీచర్‌లు పంపే వారు కాబినెట్ సైజుకి తక్కువ సైజు బొమ్మలు పంపకూడదు. ఫోటో వెనుక దాని వివరం– వారి పేరు కూడా వ్రాయడం మరిచిపోకూడదు.

★ నలుపు తెలుపు ఫోటోలలో 'వ్యాఖ్య'కు పనికొచ్చేవి వుంటే – వాటిని వ్యాఖ్య పోటీకి వాడుకుంటాం– తగినన్ని తపాలా బిళ్ళలంటించిన స్వంత చిరునామా గల కవరు జతచేయవలెనన్నది షరా మామూలే!



★ కథలు కార్ట్యూన్‌లు పేరుకు పోయి వున్నందు వల్ల– పరిశీలనలో కొంత జాగు సహజం.

★ నవలలు పంపించేవారు– ఆధునిక యితివృత్తం, ఉద్వేగ ఉత్కంఠ భరితమైన శైలి ఉండేలా చూడాలి!– పరిశీలనకు 3, 4 నెలలు పట్టవచ్చును.

★ కాంపోజిషన్‌లు కాని వ్యాసాలు, ఫీచర్‌లు, బొమ్మల కథలు, కొత్తరకం రచనలు వీటికి ప్రథమ తాంబూలం అయితే స్వంత చిరునామా గల స్టాంపులున్న కవరు షరా మర్చిపోతే అవి త్రిప్పి పంపలేము.

★ మారుతున్న ముస్తాబు వస్తున్న మార్పులు గమనించి మీరంతా వీక్లీకి సహకరించాలని– పాఠకుల అభిరుచిని ప్రమాణాన్ని తులనాత్మకంగా చూసుకొని రచయితలు మాతో సహకరిస్తారని ఆశ–

–సంపాదకుడు.

"వెళ్ళొస్తాను" చెప్పింది

"ఆ ముఖంలో చిరునవ్వు లేదు. మొగుడిని విడిచి వెడుతున్నాననే బాధలేదు పంజరం నుండి బయటపడే పక్షిలా గిజగిజ కొట్టుకుంటావెందుకు" నిలదీశాడు మోహన్

ఈసారి మైథిలి నిటారుగా నిలబడి సూటిగా చూసింది

'మీరు కోరుకునే వన్నీ నేనెప్పుడు ఆచరిస్తానో తెలుసా మీరు త్రాగటం మానేసి నప్పుడు పరాయి ఆడదాన్ని వెంటేసుకు తిరగటం మానేసినప్పుడు "

మోహన్ ముఖం ఎర్రబడింది

'అవి నా పర్సనల్ విషయాలు '

'మీకే కాదు పర్సనల్ విషయాలనేవి అందరికీ ఉంటాయి'

మైథిలి వచ్చేస్తుంటే ఓ కే నేను నీ పరిచయాలు పట్టించుకోను నువ్వూ నా పరిచయాలు గురించి అడక్కు" అన్నాడు

మైథిలి గిర్రున తిరిగి కాని స్నేహాలు, కాని పనులు నేనెన్నడూ చేయ్యలేదండి మీముందు తలవంచు కోడానికి ' అంది

అతను విస్మయంగా చూశాడు అతి నిశ్శబ్దంగా తిరిగే అమ్మాయేనా ఈమె ఇన్ని మాటలు మాట్లాడేది తన భార్యేనా.

అయినా తేరుకుని కర్తవ్యం గుర్తుకు వచ్చిన వాడిలా "ఆషాఢ పట్టీ గుర్తుంచుకో. ర్యాలీ ఫ్యాన్ " అన్నాడు.

రిక్షా కదిలాక "ర్యాలీ అంటాడేమిటి ..' అంది విమల అనుమానంగా

"ఆషాఢ పట్టీ క్రింద ర్యాలీ ఫ్యాన్ కావాలిట"

విమల గుండెల్లో రాయిపడింది.

రోజులు గడుస్తున్నాయి మైథిలి వచ్చేరోజు అంత వెంపర్లాడిన అల్లుడు ఊళ్ళో ఉండి కూడా ఒక్క సారైనా రాకుండా ఉన్నాడంటే విమలకి అనుమానంగానే ఉంది

మైథిలి విసుక్కుని "హాయిగా, ప్రాణానికి తెరిపిగా ఉంది ఆయన గారి ఊసెందుకు" అంది

ఒక రోజు శారదాంబ, విమల, మైథిలి సినిమాకు వెళ్లారు సినిమా ఇంకా మొదలవ లేదు దిక్కులు చూస్తున్న శారదాంబ ఉత్సాహంగా 'మైథిలీ మీ ఆయన కూడా సినిమాకి వచ్చారు" అంది

విమల ముఖం కుంచించుకుని చూస్తోంది

మైథిలి కూడా తిరిగి చూడకూడదనుకుంటూనే చూసింది

కనబడకూడని దృశ్యమే కనబడింది

మోహన్ ప్రక్కనే ఎవరో అమ్మాయి ఉంది. వాళ్ళు సీట్లు చూసుకుంటున్నారు.

"మీ ఆయన కాడల్లే ఉంది' అంది శారదాంబ కూర్చుంటూ

"కళ్ళజోడు తెచ్చుకోలేదా అత్తయ్యా...." అడుగుతున్న మైథిలిని ఇద్దరూ తెల్లబోయి చూశారు

కాదని బుకాయించాల్సిన అవసరం లేదక్కడ. కూతురు అతడి వ్యవహారమంతా భరిస్తోంది

సినిమా సరిగ్గా చూడలేక పోయారిద్దరూ. మైథిలి నిశ్చలంగా కూర్చుని సినిమా చూసింది. అది ఎంతవరకు అర్థమైందో ఆమెకే తెలుసు.

ఇంటికి వచ్చాక మైథిలి కళ్ళు మూసుకుని పడుకుంది. విమలవచ్చి ప్రక్కనే కూర్చుంది.

పసితనం పోని ముఖంలో ఆచ్ఛాదనగా అలుముకున్న గంభీరత చాటున తీలగా తొంగి చూస్తున్న విషాదం . .!

విమల మనసు కలుక్కుమంది హాయిగా ఆడుతూ పాడుతూ తిరిగే పిల్ల. తనే ఈస్థితికి కారణమా! .

,'మధూ "

ఏదో అనబోతున్న తల్లిని వారించింది. "వాదనలు అనవసరం. కానీ నాకు ఒకటే ఆనందం "

"ఏమిటి?" అంత ఆనందం కలిగించే విషయం ఏమిటో ఆవిడకు అర్థం కాలేదు.

"పెళ్ళికి ముందు అతని గురించి చెప్తే నువ్వు నమ్మలేదు అప్పుడేమని పించిందో తెలుసా అమ్మా ఎలాగైనా అతన్ని రెడ్ హాండెడ్‌గా పట్టుకుని నీకు చూపించాలని నేను పొరబడలేదని ఋజువు చెయ్యాలని చాలా ఆవేశం కలిగింది అది యిప్పటికి సాధ్య పడింది అంతా అయిపోయాక ..

విమల కళ్ళు తుడుచుకుంటూ వెళ్ళిపోయింది

లైటు కాంతి ఆమె చెంపమీద పడి వెలవెల బోతోంది

ముఖం మీద చెదరిన వెంట్రుకలు గాలికి కదులు తున్నాయి

ముక్కున మెరిసే ముక్కుపుడక ఎర్రగా కాంతులీనుతోంది

గ్రీష్మతాపానికి వాడిపోయిన గులాబీలా నిస్త్రాణగా పడుకుని ఉంది

ఆ నిస్త్రాణతకి కారణం దారి తప్పిన భర్త కాదు.

మానసికంగా హింసిస్తున్న భర్త కూడా కాదు

తాళి కట్టిన భర్తకి తన సర్వస్వం ధార పోసినందుకు తనలో రూపు దిద్దు కుంటున్న క్షణికావేశానికి ఫలితం

సృష్టిలో పశుపక్ష్యాది, ప్రాణికోటి సైతం ఆ అనుభూతికి, ఆనందానికి, పులకరించి పరవశించే అపురూప మైన వరం–

అదే మాతృత్వం!

(ఇంకా ఉంది)

"మహాత్మ" రాజ్‌కుమార్?

"షెహన్ షా" తర్వాత ఆ చిత్ర నిర్మాత తన్వీర్ అహ్మద్ "మహాత్మ" చిత్ర నిర్మాణానికి సంబందించిన స్క్రిప్టు



తయారు చేసుకొనే పనిలో నిమగ్న మయ్యారట.

షెహన్‌షాలో హీరోగా నటించిన అమితాబ్ బచ్చన్ ఈ చిత్రంలో నటించేందుకు '90 వరకు ఖాళీ లేదని చెప్పటంతో నిర్మాత నిరుత్సాహ పడ్డారట

ఎంతో హిట్ అవుతుందనుకున్న గంగ– జమున– సరస్వతి చిత్రం ఫ్లాప్ కావటంతో తొందరపడి బచ్చన్‌ను బుక్ చేయక పోవటం అదృష్టంగా భావిస్తున్నారట తన్వీర్ మరి తన కొత్త చిత్రంలో ఎవరిని బుక్ చేయాలా అని అనుకుంటున్న నిర్మాత బుర్రలో గతంలో గొప్ప నటుడిగా పేరొందిన రాజ్‌కుమార్ తళుక్కున మెరిసాడట

అమితాబ్ బచ్చన్‌ను దృష్టిలో వుంచుకొని సన్నివేశాలను రూపొందించుకున్న తన్వీర్ యిప్పుడు ఆ సన్నివేశాలను తీసి వేసి రాజ్‌కుమార్‌కు తగిన విధంగా సన్నివేశాలను రూపొందించ వలసి వస్తోంది

మరి మునుపటి తన ప్రతిష్టను ఏ విధంగా రాజ్‌కుమార్ యినుమడింప జేసుకుంటారో, నిర్మాత ఆశలు ఏ మేరకు చిగురిస్తాయో వేచి చూడాలి!



మన శాస్త్రవేత్తలు

రేడియో సైన్స్‌కు శ్రీకారం చుట్టిన మిత్రా!

సుమారుగా వందసంవత్సరాల క్రితంనాటి మాట. కలకత్తా నగరం మైదానం జనంతో కిటకిటలాడిపోతోంది. గాలిగుమ్మటంతో సహా మనిషి ఆకాశంలోకి ఎగరటానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఈ ప్రయత్నానికి రామచంద్ర చటర్జీ అనే ఆయన సూచనలను, సలహాలను యిస్తున్నాడు. ఎలాగైతేనేం మొత్తానికి గాలిగుమ్మటం, అందులోని మనిషి ఆకాశంలోకి లేచారు. ఎంతోమందికి ఈ దృశ్యం అతిశయాన్ని, ఆనందాన్ని కలిగించింది. కాని తొమ్మిదేళ్ళ ఓ బాలునికి మాత్రం ఆశ్చర్యాన్ని, ఆలోచననీ కలిగించింది. ఆ బాలుడే ప్రపంచ విజ్ఞాన శాస్త్రజ్ఞులచేత ప్రశంసలు అందుకున్న శిశిర్‌కుమార్ మిత్రా అని ఇప్పుడు అందరికీ తెలుసుకాని, ఆ రోజు ఎవరికీ తెలియదు!

గాలిగుమ్మటం ఆకాశంలోకి ఎలా ఎగిరింది అని మిత్రా అడిగిన ప్రశ్నకు అన్న ఏదో సమాధానం ఇచ్చాడుకాని అది ఆయనను సంతృప్తిపరచలేదు. ఈ అసమాధానమే, ఈ అసంతృప్తే ఆ బాలుని నిత్యాన్వేషిగా, నిరంతర పరిశోధకుడిగా తీర్చిదిద్దాయి. విజ్ఞానశాస్త్ర పుస్తకాలను, పత్రికలను విపరీతంగా చదవడం ఆరంభించి సైంటిస్ట్ కావడానికి అవసరమైన సరంజామాను సాధించుకున్నాడు. ప్రొఫెసర్ జగదీశ్‌చంద్రబోస్ ప్రభావం ఈయనమీద ఎంతో ఉంది. ప్రఫుల్లచంద్రరే పరిశోధనలు కూడా ఈయనను బాగా ఆకట్టుకున్నాయి.

24 అక్టోబర్ 1890న కలకత్తాలో జన్మించిన మిత్రాకు చిన్నప్పటినుంచీ విజ్ఞానశాస్త్రాలపట్ల ఎక్కువ మక్కువ ఉండేది. రేడియో తరంగాలను ఉత్పత్తిచేయడానికి, నిర్ధారించడానికి ప్రొఫెసర్ జగదీశ్ చంద్రబోస్ రూపొందించిన పరికరం మిత్రామీద విపరీతమైన ప్రభావాన్ని చూపింది. దీనిఫలితంగా రేడియో సైన్స్‌మీద మిత్రా తన అభిరుచిని పెంచుకున్నాడు.

రేడియో సైన్స్ ప్రాముఖ్యాన్ని గుర్తించి సమాచారవ్యవస్థకు ఈ సైన్స్ గుండెకాయవంటిదని స్పష్టంచేసి ఈ విజ్ఞానశాస్త్రాన్ని దేశవ్యాప్తంగా అన్ని కళాశాలల్లోనూ బోధించేట్లు ఈయన కృషిచేసాడు. దీనిఫలితంగా అనే చెప్పాలి – దేశంలో రేడియో పరిశ్రమ కాలూని వ్రేళ్ళూని మహావృక్షమైపోయింది. ఈ పరిస్థితులలోనే కలకత్తా నగరంలో హరింఘట అయనోస్ఫియర్ ఫీల్డ్‌స్టేషన్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేడియో ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ రూపొందాయి కూడా!

శాస్త్రలోకంలో శిశిర్‌కుమార్ మిత్రా పేరు ఎక్కువగా అయనోస్ఫియర్ పరిశోధనలలో తటస్థపడుతుంది. పేరు సూచిస్తున్నట్లే అయనోస్ఫియర్ అంటే భూమి వాతావరణానికి పై భాగాన ఉన్న విద్యుదావేశపూరితమైన అయాన్‌ల లేదా విద్యుత్ శకలాల ఆవరణమని తెలుస్తుంది. ఈ ఆవరణం రేడియో తరంగాలను – అద్దం కాంతి కిరణాలను ఏవిధంగా అయితే పరావర్తింపజేస్తుందో – ఆ విధంగానే – పరావర్తింపజేస్తుంది. ఈ కారణంగానే మనం రేడియో వినగలుగుతాము. ఇప్పుడైతే టీ. వీ. చూడగలుగుతున్నాము కూడా. పరావర్తనం చెంది వెనకకు మరలిన రేడియో తరంగాలవల్ల ఇదంతా సాధ్యమవుతోంది. కాబట్టి రేడియో సమాచార వ్యవస్థకు కీలకంవంటిది అయనోస్ఫియరే అని ఎవరైనా సరే ఒప్పుకోక తప్పదు.


అయనోస్ఫియర్‌లో రకరకాల ఆచ్ఛాదనలు ఉంటాయి. వాటిని డి. ఇ. ఎఫ్.... ఇలాగ పిలుస్తారు. ఈ ఆచ్ఛాదనల ఎత్తు, జాతిక రసాయనిక సంఘటనల విభిన్నంగానే ఉంటుంది సూర్యుడినుంచి వెలువడే అతినీలలోహిత కాంతికిరణాల ప్రభావం వల్లనే (అల్ట్రా వయొలెట్ రేడియేషన్ కారణంగా) అయనోస్ఫియర్‌లోని "ఇ" పొర లేక ఆచ్ఛాదనం ఏర్పడినట్లు మిత్రా స్పష్టంచేసాడు. ఈ శాస్త్రీయసత్యం ప్రపంచ పరిశోధకులకు ఎంతగానో ఉపకరించి మరిన్ని పరిశోధనలకు దారిచూపింది.

మిత్రా రాత్రిపూట ఆకాశం పూర్తిగా నల్లగా ఉండక కొద్దిపాటి ధూళి మెరుపులతో కూడి ఉండడానికి కారణాన్ని కూడా సరిగ్గానే ఊహించాడు. అయనోస్ఫియర్‌లోని "ఎఫ్ ఆచ్ఛాదనంలోని అయాన్‌లవల్లే అలా జరుగుతోందని వెల్లడించాడు. ఈ అయాన్‌లు కొద్దిగా కాంతిని వెదజల్లుతాయి. ఇలా ధూళి మెరుపులతో ఉండే రాత్రి ప్రకాశాన్ని "నైట్ స్కై లుమినిసెన్స్" (నిశిరాత్రి ఆకాశ ఉద్దీపనం) అని పిలుస్తున్నారు.

1958లో మిత్రాను ఫెలో ఆఫ్ రాయల్‌సొసైటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈయనకు లభ్యమైన అవార్డ్‌లకు, మెడల్సకు లెక్కేలేదు. 1947న "ది అప్పర్ ఎట్మాస్ ఫియర్" అనే పరిశోధనా గ్రంథాన్ని వెలువరించాడు. ఈ గ్రంథం విశ్వవ్యాప్తంగా ఈయనకు ఎనలేని ఖ్యాతిని గడించిపెట్టింది.


ఆగస్ట్ 13, 1963తో ఈయన భౌతికంగా కనుమరుగైపోయినా శాస్త్రలోకంలో మాత్రం శాశ్వతంగా ఉండిపోయాడు. రాత్రి పూట ఆకాశఉద్దీపనాన్ని చూచినప్పుడు, అయనోస్ఫియర్‌ను తలచుకున్నప్పుడు, రేడియోను వింటున్నప్పుడు, ఇప్పుడు దూరదర్శన్‌ను చూస్తున్నప్పుడు – ఎవరికైనాసరే – మిత్రా గుర్తుకురాకుండా ఉండడు. ఆయన పరిశోధనలకు అంతశక్తి ఉందిమరి.

– డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు



కుందన్‌షా చిత్రానికి 'బ్రేక్'

కుందన్‌షా తీయదలచుకున్న చిత్ర నిర్మాణానికి బ్రేకు పడిందట. ప్రేమ యితివృత్తంగా గల ఈ చిత్రానికి ఎన్. ఎఫ్. డి. సి. ఆర్థిక సహాయం కూడా అందించట. కాని ఏం జరిగిందో ఏమో ఆ చిత్రాన్ని నిర్మాణ దశలోనే నిలిపి వేశారు కుందన్‌షా. బహుశా ఫ్లాప్ అవుతుందని భయపడ్డారేమోనని పరిశీలకులు అనుకుంటున్నారు.



తెల్ల తెల్లగా తెల్లవారుతోంటే, చిరంజీవి వెళ్ళి తండ్రిని కుదిపి లేపాడు "లె లె! నాన్నా! అప్పుడే అరు దాటిపోతున్నాది! నువ్వు తెమిలి వెళ్ళేసరికి కంట్రాక్టరుగారు ఇంట్లో వుంటారో? వుండరో?"

రెండు చేతుల్తో తట్టి కదిపాడాయన్ని

"చాల్లే నాన్నా నిద్ర ఇంకో రాత్రి పది గంటలకి పడుకున్నావు గద? ఎనిమిది గంటలు చాలదా? లేలే!"

గబ్బిగా మూలిగి, గభాల్మని లేచిపోయాడు శేషాద్రి

"ఎవిట్రా నీ గోలా?" అని నాలుగు ప్రక్కలకీ చూసి, వులిక్కిపడి "ఆఁ ఆఁ అన్నట్టూ నేనివాళ అక్కడికెళ్ళాల గదూ? అవునవును " అంటూ మంచం మీంచి లేచిపోయాడు

చిరంజీవి విడిచిపెట్టలేదు తన ధోరణిని

"తొరగా ముఖం కడుక్కునీ, స్నానం చెయ్యి! నీకు నిన్నంతా నేనేం చెప్పేన్నాన్నా? అప్పుడే మరిచిపోయేవా? నా ఖర్మం అంతా అసలు!" తండ్రి బ్రష్, నాలిక బద్దా, తువ్వాలూ పట్టుకుని ఆయనకందించాడు "అబ్బ! వెడతాన్లేరా! త్వరగానే వెడతాలే! అలా నా ప్రాణాన్ని వేపుకు తింటావేంటి? వెధవ తొందరా- నువ్వూను!"

శేషాద్రి బాత్రూంలోంచి వచ్చి పంచె, చొక్కా ధరించి, కళ్ళజోడు తీసుకొంటుంటే, పట్టు తప్పి కింద పడిందది "అయ్యయ్యో! ఎంత పనయిందీ?" అంటూంటే, చిరంజీవి తీసి చూసి "ఫర్వాలేదులే! విరగలేదులే! బీటేసిందంతే! ఇంద! ఇప్పుడది విరిగితే నాకు చావు! నీ ప్రయాణం కాస్తా ఆగిపోతుంది!" మూలిగాడు కళ్ళజోడిస్తూ

"ఒరే, నువ్వు నాతో రాకూడదురా! సాయంగా వుంటావు! నాకివాళేవిటో చేతులు ఒళ్ళూ కొంచెం ఒణుకుతున్నాయి" అన్నాడు శేషాద్రి చెప్పులేసుకుంటూ

"నాఖర్మ అంతా అసలు! నా పని మీదెళ్ళే వేళకే నీకు ఒణుకూ, నీర్సమూ అన్నీ రావాలా?"

"సర్లే! వెధవ మాటలూ నువ్వూనూ! ఇంట్లోనయినా వుండు! ఆ వంటా, అదీ చూడు! మీ అమ్మ నీ చిన్నప్పుడు పోవడం, నీకు ముందూ వెనకా ఎవరూ పుట్టక పోవడంతో, నీకు మరీ గారాబం చేసేన్నేను! నాలుగు తంతూ పెంచితే, ఇలా తయారవవు " చివరి మాటలు గొణుగుతూ వీధిలోకి నడిచాడు శేషాద్రి

నాలుగడుగులు నడిచి వెనక్కి వచ్చి సావిట్లో గోడ వార నుంచిన గొడుగు తీసి పట్టుకుని వెళ్ళాడు రిటైరయిం దగ్గర్నించీ ఈ గొడుగు బయటికెళ్తే, అటు ఎండా, వాననించి, ఇటు కుక్కల బార్నించీ పూతగానూ పనికి వస్తున్నాది!

స్టేట్ గవర్నమెంట్ వుద్యోగం, గుమాస్తాగా చేసి రిటైరయినపుడు ఈ గొడుగు, ఒక ఫ్లాస్కూ బహుమతులుగా ఇచ్చారు సహోద్యోగులు! ఫ్లాస్కు కాఫీ తాగడానికీ, ఇది బయటికీ!

పెన్షను తనకీ, కొడుక్కీ ప్రస్తుతానికి సరిపోతున్నది ఇల్లు సొంతానిది! తన తండ్రి కట్టించి పడేశాడు ఆయన ధర్మమా అని!

ఏదో ఆ వుద్యోగం కాస్తా చిరంజీవి అంది పుచ్చుకున్నాడా? ఇంక ఫర్వాలేదు తమకి. ఆ ఆశతో నే కంట్రాక్టరు దగ్గరికి పరిగెత్తుతున్నాడిపుడు చిరంజీవి బి కాం ఫస్టు క్లాసే గానీ, బొత్తిగా మాట తీరు తెలీదు!


కాలేజీలో కూడా ఇలాగే వాగి, వాడి స్నేహితుల దృష్టిలో చులకనయ్యాడు! రఘూ, డేవిడ్, గోపీ చిరంజీవిని వేళాకోళం చేస్తూ, ఆటపట్టిస్తూంటారెప్పుడూ! "ఒరే చిరంజీవీ! ఏదిరా నీ ఖర్మం?" అని ఒకరూ, "ఎక్కడుందో చూపించరా?" అని ఇంకోరూ!

నవ్వుకుంటూ, గొడుగు విప్పుదునా? వద్దా? అని చూశాడు శేషాద్రి 'ఎండ పెద్దగా లేదివాళ! అయితే కర్ర కింద పనికొస్తుందిలే" అని సిద్ధంగా పట్టుకున్నాడు తోవలో వీధి కుక్కలెక్కువ. ముసలాళ్ళంటే వాటిక్కూడా చులకన కాబోలనుకున్నాడు శేషాద్రి. ఒక కుక్క కాలికడ్డం పడితే, గొడుగు చివర్తో అదిలించాడు అది దూరంగా పోయింది

శేషాద్రి నడకవేగాన్ని పెంచాడు వెధవది! అరవయ్యోపడిలో పడితే చూపు మందగిస్తుంది! నడక మందగిస్తుంది! అవయవాలన్నీ ఎలా అభివృద్ధి పొందుతాయో? అలాగే క్షీణించిపోతాయి! పసివాడు మళ్ళా పసివాడుగానే మిగిలిపోతాడు!

అదిగదిగో! అమ్మయ్యా! కంట్రాక్టరిల్లొచ్చే సింధిరాబాబూ! అనుకుని అతను ఉత్సాహంగా వెళ్ళాడు గబగబా

పెద్ద మేడ! జేగురు రంగుది చుట్టూ విశాలమైన గోడ, పెద్ద ఇనప గేటు వాళ్ళకి కుక్క లేదు తనకి తెల్సినంతవరకూ తన కెప్పుడూ ఈ కుక్క భయం వుంది వెధవది కరి చిందంటే, పొట్టమీద బొలిడింజీషన్లు పుచ్చుకోవాలి రోజూ! యమబాధ!



కుక్క కరిచిన బాధా! ఇంజీపన్ను బాధానూ!

"ఎవరు కావాలి?" శేషాద్రి విసుక్కుంటూ అటుచూశాడు.

గేటుదగ్గర వాచ్‌మేన్ ఈమధ్య దిగేదేవిటి చెప్మా? ఆమధ్య తను వచ్చినపుడెవరూలేదే! అనుకున్నాడు.

"కంట్రాక్టరుగారు! సత్తిబాబుగారు కావాలి" చెప్పాడు చిరాగ్గా.

"ఉండండి! చెబుతాను! మీ పేరు చెప్పండి."

శీల జగన్నాథరావు

ఆమాటకి శేషాద్రికి మరింత కోపం వచ్చింది నిగ్రహించుకున్నాడు

విష్ణుమూర్తి అంతవాడికీ ద్వారపాలకుల్నించే అవతారాలు కూడా ఎత్తాల్సివచ్చింది!

తన పేరు చెప్పాడు ద్వారపాలకుడితో

అతగాడు లోపలికెళ్ళొచ్చి 'ఎళ్ళండి' అంటే శేషాద్రి గబగబా లోనికి నడిచాడు

ముందరి అయిదు మెట్లెక్కి, ఆ తర్వాతొచ్చే అరుగుదాటి, ఆ ఏమ్మట విశాలమైన హాలులో కడుగేసిన రికక్కడవున్న సత్తిబాబు గంభీరంగా "నువ్వా శేషాద్రి! రా! అలా కూచో కూచో! ఏవిటి విశేషాలు? అన్నాడు నవ్వి

'అమ్మయ్యా' అనుకున్నాడు శేషాద్రి

ఒక నాలుగేళ్ళక్రితం తనీ సత్తిబాబు దగ్గర పార్టుటైము జాబుకింద, రోజూ గంటన్నరసే పతని కంట్రాక్టు వ్యవహారాలు, ఆ లెక్కలవీ చూడడం, రోజూ సాయంత్రం ఆరున్నర నించి ఎనిమిద్దాకా

వాళాని క్కారోజులు చేసేడు!

' సత్తిబాబు తనకి పది సంవత్సరాల నించీ బాగా తెలుసును

అతని తండ్రీ తెలుసును! అతనూ ఇళ్ళ కంట్రాక్టరే! అందరికీ రకరకాలిళ్ళు కట్టించి, తనకీ మంచిరకం ఇల్లు ఒకటోరకం మేడ కట్టించుకున్నాడు! ఈ సత్తిబాబు తనకంటే ఏడేళ్ళ చిన్నవాడు.

సత్తిబాబు దగ్గర తను ఎన్నేళ్ళు పార్ట్‌టైమ్ జాబ్ చేసేడు చెప్మా! ఆలోచించాడు శేషాద్రి దగ్గరదగ్గర ఆరేళ్ళైనా చేసివుంటాడవునవును.

'ఏవిటి శేషాద్రి? మాట్లాడ్డంలేదు? ఏవిటాలో చన్లో వున్నావ్?" అన్నాడు సత్తిబాబు ఒరే చిన్నా పని కుర్రాణ్ణి కేకేశాడతను

టీలు రెండు తే!

"ఇప్పు డేందుకుసార్! ఏం వద్దు

'అదేంమాట? ఆ చెప్పు? ఏవిటి సంగతి? బావున్నావా? ఇంకచెయ్యలేనంటూ నాదగ్గర మానేసేవు పని! మళ్ళా చేసాన్నంటావేవిటి?"

అని నవ్వాడు సత్తిబాబు

శేషాద్రి తలాడించాడు 'అబ్బెబ్బే! నేనింక చెయ్యలేనండీ! నా వయసు పైబడ్తూంది! ఓపిక లేదింక! మావాడో డున్నాడుగదా? చిరంజీవి ఆనీ బి కాం ఫస్టుక్లాసులో పేసయ్యేడు. చాలా తెలివయిన కుర్రవాడు వాడికేదయినా ఉద్యోగం వేయించుతారనీ 'అని ఆగాడు

"ఏవిటి? నేనా?'

తమకి తెలీనివాళ్ళెవర్సార్? పెద్దపెద్దవాళ్ళంతా తమకి ఫోన్లమీదా, ఉత్తరాలమీదా పలుకుతారు!

టీలు వచ్చేయి శేషాద్రి టీ తీస్కుని తాగి ఖాళీ కప్పు కిందపెట్టాడు

సత్తిబాబు చిన్నాని కేకేసి, కప్పులు తీసుకు వెళ్ళమన్నాడు

'ఒరే! నా గెడ్డం సామానుతే!

తర్వాత అతను శేషాద్రిని మాట్లాడమని చెబుతూ, గెడ్డానికి సబ్బుపట్టించుకోసాగాడు తాపీగా

శేషాద్రికి విసుగేస్తోంది

ఇంకేవిటి తను మాట్లాడతాడు? మాట్లాడేదేదో ముందే మాట్లాడేశాడుగదా?'

వూ. చెప్పు శేషాద్రీ! ఏవిటి సంగతులు? ఎలావుంది వూరు మనది? నిద్రపోతోందా? మేలుకుందా? నవ్వాడతను రేజరుతో ఒక చెంపని గీస్తూ

శేషాద్రి ఎప్పుడూ వూరు సంగతి అంతగా ఆలోచించలేదు

ఎవరి తాపత్రయం వారిది! తడుముకుందా మనుకునేవాళ్ళే అందరూ అయితే, ఇంక వాళ్ళ గురించీ, వాళ్ళ దిగువనున్నవాళ్ళగురించీ! వూరు గురించీ చెప్పేదేవిటింక?

ఏదో ఈ సత్తిబాబు తనకి బాగా పరిచయస్తుడు గదా! తనకో మారవకాశం ఇచ్చాడుగదా, పనికి? అనీ తన కొడుక్కి అలాగే ఏదో మార్గం చూపిస్తాడనీ ఒచ్చాడతను"

"నువ్వు చెప్పడంలేదేమీ!' అన్నాడు సత్తిబాబు, తువాల చివర్తో గెడ్డాన్ని తుడుస్తూ

ఏవుందిలెండి చెప్పడానికి? అన్నాడు శేషాద్రి

గోడమీది గడియారం కొత్తగా, నిగనిగా మెరుస్తోంది! పెద్దముల్లు తాపీగా తిరగదు! చిన్నముల్లు నింపాదిగానే కాలాన్ని నెడ్తూంది! వాటిని చూస్తూ తనొచ్చి గంటసేపయిందా? అనుకున్నాడు శేషాద్రి ఆశ్చర్యంతో!

అంతలో ఎవరో ఇద్దరు పెద్దమనుషులొచ్చి సోఫామీద కూచున్నారు నవస్కారం సార్! మనం ఎడదామా? ఏవిటింకా మీరు తెవల్లేదా? బేగా



తెవి(లండి!" అన్నారు వాళ్ళు.

ఒరే చిన్నా! రెండు టీ లట్రారా బేగా రావాల!" అన్నాడు సత్తిబాబు చిన్నా రెండే నిమషాల్లో రెండు టీలు తీసుకువచ్చి వాళ్ళిద్దరికీ ఇచ్చాడు

' ఆఁ మరయితే నేను స్నానానికెళు్తన్నాను కూచుంటావా? నేను అరిజెంటి పనిమీదెళ్ళిపోతా నింకో పది నిమషాల్లో అవతలికి! మావోళ్ళు వచ్చేసేరుకూడా! అన్నాడు సత్తిబాబు శేషాద్రితో

శేషాద్రికి గొంతు తడారిపోతున్నాది

మా కుర్రాడి పనిమీద వచ్చేననీ తమకిందాకే చెప్పేను అన్నాడు

'ఏవిటి అయితే? బీకామా? క్లాసా?" నవ్వాడతను

ఎమ్మేలున్నాయి! క్లాసుల్లో! మేలిమి బంగారం లాంటి మెరిట్లతో!" అని మళ్ళీనవ్వాడు

తవ రో వుత్తరమ్ముక్కిస్తే " అని ఆగాడు శేషాద్రి

సత్తిబాబు ఆపాటికి స్నానానికెళ్ళిపోయాడా మాట వినిపించుకోకుండా విన్నాడా? వినలేదా? అనుకున్నాడు శేషాద్రి

తను వుండాలా? వెళ్ళిపోవాలా?

శేషాద్రి వెళ్ళలేదు వెళ్ళిపోతే ఎవరికి నష్టం? మరోమారు చెప్పచూడాలి!

గడియారాన్నీ, గదినీ చూస్తూ కూచున్నాడు

ఆ ఇద్దరు పెద్దలూ ఖరీదయిన వాసనేస్తున్నారు! జుత్తులు నల్లగా నిగనిగా గుమ్మంటున్నాయి, తెల్లటి పాల మీగడల్లాంటి టెరీకాటను బట్టలు సెంటు గుబాళిస్తున్నాయ్! వాళ్ళిద్దరూ బహుశా పెద్ద హోదా, అంతస్థూ గలవాళ్ళయ్యివుంటారను కుంటుంటే, శేషాద్రికి చప్పున ఒక ఆలోచన వచ్చింది వీళ్ళలో ఎవరికయినా, తన కొడుక్కి వుద్యోగం వేయించగలిగే స్థోమత వుందేమో?!!

అతనా ఆలోచనతో నిటారుగా కూచున్నాడు సోఫాలో

'నవ స్కారం" అన్నాడు వాళ్ళతో

ఇద్దరూ అదోలా చూస్తూ "అయ నవస్కారం" అని నవ్వారు

'నేను మా అబ్బాయి వుద్యోగం పనిమీదొచ్చేనండి! వుత్తరమ్ముక్క వుంటేగానీ ఈ కాలం వుద్యోగం రావడం మహాకష్టం సార్ " అన్నాడు శేషాద్రి.

నిజఁవే' అన్నాడాయన

"తవరేం చేస్తుంటారు?"

నేనా? నేను పుగాకు వర్తకం ఈయనేఁవో మా తమ్ముడు నాకు వర్తకంలోనే చేదోడుగా వుంటున్నాడు

ఆపైన శేషాద్రి ఇంక తన వుద్యోగపు వుత్సాహం మీద ఇన్ని నీళ్ళు చల్లేసుకున్నాడు

సత్తిబాబు రెడీ అయిపోయి వచ్చేశాడా గదిలోకి!

'ఉన్నావా శేషాద్రీ ' అన్నాడునవ్వుతూ

'మేము వెళు్తన్నాను బయటికి! అలా దోవలో నిన్ను దించేస్తాను! మాతో కారెక్కు" అని చెప్పి, "పదండి పదండి!" అని వాచీ చూసుకున్నాడతను

శేషాద్రి నీరసంతో సోఫాలోంచి లేచి నడిచాడు.

"లేదక్కర్లేదు! నే నెళ్ళిపోతా లెండి!' చెప్పాడు

"ఫర్వాలేదయ్యా! దో వేగదా? రా రా!

కారెక్కిందాకా సత్తిబాబు వూర్కోలేదు శేషాద్రి కార్లో సర్దుకుని కూచున్నాక కారు బయల్దేరింది

నాలుగు రోడ్లు దాటాక, కారాపాడు సత్తిబాబు వాళ్ళకి చెప్పి

"వుంటానయ్యా శేషాద్రి! నువ్వుండు!'

'మా వాడి సంగతి! తవరో వుత్తరమ్ముక్కిస్తే . .'

సత్తిబాబు కారు లోంచి, రోడ్డు మీది కటూ ఇటూ చూశాడు

అతని మొహంలో రంగుల్ని గమనించాడు శేషాద్రి

అయినా తనది అవసరం! తప్పదు!!

కారు రివ్వున సాగి పోయింది!

అదేవిటి? ఏమీ చెప్పకుండానే వెళ్ళి పోయాడేవిటి?

ఆ మౌనానికి అర్థం?? మళ్ళీ రమ్మనా? వద్దనా? ఇష్టం లేకపోతే ఆ మాట చెప్పేయడా? అవును చెపుతాడు!

అయినా అతని పనిమీ దతను చాలా అర్జెంటుగా వున్నపుడు తనొస్తే ఎలా? మరోసారి రావాలి!! ఈసారయినా అతను ప్రశాంతంగా, తీరుబడిగ

వుండాలి" అనుకున్నాడు శేషాద్రి

* * * * * *

చిరంజీవి తెయ్యిమని గెంతాడు. 'నే నను కొంటూనే వున్నా నివాళ పని అవదనీ" అంతా నా ఖర్మ! ఖర్మ!'

"వూర్కోరా! తెల్లారే నువ్వు మొద లెట్టావు! కంట్రాక్టరు వుండడంటూ పాట పాడేవు! ఎందుకా వెనక పాట? ఎప్పుడూ అలా వెనక పాట పాడకు" తెల్సిందా?'

ఇద్దరూ కాస్సేపు వాదించు కున్నారు శేషాద్రి తనే ఆవేశాన్ని అణచుకుని వెళ్ళి పడుకున్నాడు "ఎన్నాళ్ళు నీ పెన్షనుతో నన్ను తిన మంటావు? నేనేమో ఇద్దరి మంచి కోరీ చెప్తే, నాదే తప్పంటావ్! కాస్త ముందే వెళ్తే ఏం? నా కోసం ఆ మాత్రం కష్టపడ కూడదా? రేపు నేను సంపాదిస్తే, నీ క్కాక పోతే వూరి వాళ్ళకి పెడతా నేవిటి?' కొడుకు మాటల తడి చెవుల్లో జోరీగల్లా రొద రొద పెడ్తూనే వున్నయ్

నాలుగు రోజులు గడిచేక, ఆ రోజు పంచాంగం చూసి, వారం, తిథీ మంచివి ఎంచుకునీ, శేషాద్రి కంట్రాక్ట రింటికి మళ్ళా వెళ్ళాడు ఈ సారి మరో గంట ముందే, తెల్లవారుతోనే వెళ్ళాడతను ఆసరి కింకా సత్తిబాబు నిద్ర లేవలేదని చెప్పా రింటిలో హాలులో కూచున్నాడు శేషాద్రి

వుదయం గాలి చల్ల చల్లగా వస్తోంది తూర్పు దిశ నుంచీ, వాళ్ళ పెద్ద పెద్ద కిటికీల గుండా ఇంటిలోకి, లేత ఎండ కిరణాలు వెచ్చగా పడి తాకు తున్నయ్ పని మనిషి గదులు వూడుస్తూంటే, శేషాద్రి ఆ హాలు లోంచి బైట అరుగు మీది కెళ్ళాడు డ్రయివరు కారు శుభ్రంగా తుడుస్తున్నా డప్పుడే! వులిక్కి పడ్డాడు శేషాద్రి. అంటే ఈ రోజు కంట్రాక్టరు వేగిరమే బైటి కెళతా డన్నమాట!

పక్క గదిలోంచీ గురక పెద్దగా వినిపిస్తోంది! అది కంట్రాక్టరు గురకే! శేషాద్రికి తెలుసు ఆ గురక. అది భుక్తాయాసం గురక! సత్తిబాబు భోజన ప్రియుడు! శుభ్రంగా మూడు కూరలూ, రెండు పచ్చళ్ళూ, పులుసూ, స్వీట్లూ, పళ్ళూ అన్నీ పెట్టుకునీ భోజనం కానిస్తాడతను తను ఈ ఇంటిలో, అతడికి పార్టు టైం వర్కు చేసినపుడు, రెండు సార్లు తననీ భోజనం చేయమని వుంచేసాడు! ఆహా! అదీ నిండు భోజనం అంటే! కంట్రాక్టరుకీ, తనకీ ఒకటేనా? ఎన్నేళ్ళు, ఎన్ని సిమెంటు బస్తాలు, ఎన్ని నోట్ల కట్టలుకి అటువంటి అనుభవం లభ్యం అవుతుంది?"

శేషాద్రి నిట్టూర్చి, సోఫాలో ఇబ్బందిగా కదిలాడు సత్తిబాబు హాలులోకి ఆవులిస్తూ వచ్చి చూసి, "నువ్వా, శేషాద్రీ? బావున్నావా? ఏవిటి సంగతి? కూచో! వస్తాను' అంటూ లోపలి కెళ్ళాడు

మర్యాదా అతని నోట్లో వుంటుంది! మంచి నాలిక మీద నాట్యం ఆడుతుంది! మనసు మాత్రం మహా వ్యవహారికంగా వుంటుందదే ఇబ్బందతన్తో!

కాస్సేపయ్యేక, సత్తిబాబు వచ్చాడు

వులిక్కిపడ్డాడు శేషాద్రి అదేవి టప్పుడే ఇతను తయారయి పోయే దేవిటి? అనుకున్నాడు సత్తిబాబు పాంటూ, షర్టూ వేసుకుని, తల నీటుగా దువ్వు కున్నాడు!

శేషాద్రి ఇంక తాత్సారం చేయలేదు గబగబా, సార్! తవరు తలచుకుంటే ఏ వుపకారం అయినా నా కోసం చేయగలరు! నేను తవక్కొత్త ఏమీకాదు! నా కొడుక్కి మీరో కాయితం, రికమెండ్ చేస్తూ, మీ మాటగా, జాబ్ ఇప్పించమన్రాసిస్తే, వెంటనే వుద్యోగం వస్తుందా విషయం నాకు తెల్సును! కాదనకండి ప్లీజ్! రాసివ్వండి!" అని చెప్పాడు.

గదిలో కాస్సేపు నిశ్శబ్దం నిలబడింది

సత్తిబాబు ఆవులించి "వుత్తరమా? నా వుత్తరం అంటే మాటలనుకున్నావా శేషాద్రీ? నేను సాధారణంగా ఎవరికీ యిలా వుత్తర్రాలాసీ ఇవ్వనయ్యా!' అన్నాడు

ఆ మాటకి శేషాద్రి అవాక్కయిపోయాడు.

"డ్రయివర్!" కేకవేశాడు సత్తిబాబు.

"సార్! కారెడీసార్!" చెప్పాడు డ్రయివరువచ్చి.

అంటే... అంటే.... తను.... తను సాధారణమైన మనిషా? అతడి దృష్టిలో? శేషాద్రి ఆ నిజాన్ని మింగుకుందికి అవస్థపడ్డాడు

'నేనెప్పుడూ తమర్ని ఎలాంటి సహాయాన్నీ అడగ లేదు సార్!' నిజంగా ఈ వుపకారం తమరు నాకు చేస్తారన్న నమ్మకంతోనే రెండుమార్లు మీ యింటికి వచ్చాన్నేను" మీరేమో " ఆగాడు శేషాద్రి

"నిజవేనయ్యా! నీ పరిస్థితి నేను గ్రహించేను కాని నా పరిస్థితీ నువ్వు తెల్సుకోవాల! నేను ఒక పద్ధతి క్కట్టుబడిపోయేను! అది దాటిరాలేనది నావీకి నెస్సు! ఎంతో పెద్దమనిషి అవసరం అయితే తప్ప, నేను వుత్తరం ఇవ్వను' అని చెప్పి తొందరగా వెళ్ళి కార్లో కూచున్నాడు

వాళ్ళపనివాడు చిన్నా వచ్చాడు శేషాద్రి దగ్గరగా

"సార్! అయ్యగారి వుత్తరానికి శానా పెద్ద ఖరీదున్నాది సార్! ఆ ఇసయం నాకు తెలుసును! పదమూడేళ్ళకాడినించి ఈ ఇంట్లో పనిచేస్తున్నాను! అయన కాయితం ఇస్తే బదులుగా కట్టల్రాలాత్రయ్" లేదా ఖరీదైన బహుమానాలేనా రాలాత్రయ్! తవరి కా స్తోమతలేనపు డిబ్బంది పెట్టడం ఎందుకని కాబోలు, మీ మంచినికోరే వుత్తరం ఇవ్వలేనన్నేసరయ్యగారు "

శేషాద్రి విచారంతో నాకుమాత్రం ఆ సంగతి తెలీదేవిటయ్యా?" అన్నాడు

"తెల్సా? తెలిస్తే ఎందుకుసార్ మీ కీ తాపత్రయం

మింగుడు పడని శృంగార నవల


స్పెయిన్‌కు చెందిన థామస్ హవెడ్ అనే రచయిత ఒక పచ్చి శృంగార నవల రాశాడు ఆ నవలలోని 'పచ్చి'దనానికి ఒళ్ళుతెలిక స్పెయిన్ అధికారులు ఆ పుస్తకాన్ని నిషేధించారు కేసు కోర్టులో నడచింది కోర్టువారు రచయితకు ఓ వింత శిక్ష విధించారు అదేమిటంటే, అతను రాసిన నవల్లోని పేజీ ఒక్కొక్కదాన్ని ఒకేసారి నమిలి మింగాలి!

దీని కోసం నడి వీధిలో పెద్ద వేదిక తయారు చేశారు ఆ నగర మేయరు శృంగార నవల కాపీ ఒకటి తెచ్చి, పేజీలను విడదీసాడు ఒక్కొక్క పేజీని నీళ్ళతో తడిపి వుండచుట్టి ఆ రచయితకు అందించారు పాపం అతగాడు ఒక్కొక్కటీ అందుకుంటూ నమిలి మింగసాగాడు ఆ రోజుకి సగం పేజీలు మింగగలిగాడు మరునాటి రోజు అతను మింగటానికి చాలా అవస్థపడుతుంటే, కాస్త నిమ్మకాయ, జామ్ కలిపి తినడానికి అనుమతించారు మింగిన పేజీలన్నీ కడుపులో జీర్ణం అవటానికి డాక్టర్లు ప్రత్యేకమైన మాత్రలు ఇచ్చారు ఇట్లా మిగతా సగం పుస్తకం మింగటానికి రెండ్రోజులు పట్టింది

పాపం ఆ రచయిత మళ్ళీ నవల కాదు కదా ఒక్క మాట కూడా కాగితం మీద రాయలేదు అయితేనేం, అతను రాసిన ఆ శృంగార నవల రహస్యంగా ఎన్నో కాపీలు అమ్ముడుపోయింది ఆ డబ్బుతో అతను పొలాలు కొనుక్కొని, దానిమీద వచ్చిన ఆదాయంతో హాయిగా బ్రతికాడు

తమకి మింగుడు పడని నవలని రచయిత చేత మింగించడం ఎంతవరకు సమంజసం అన్నది ఎవరికి వారు ఆలోచించాల్సిందే

\- బాబు



సౌందర్యదీపం



చల్లా ఝాన్సీరాణి

కళ్ళు

మీ కనులకి మాటలొచ్చా....?

వస్తాయ్ . మీ కళ్ళకే కాదు ఎవరి కళ్ళకైనా మాటలొస్తాయ్ "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అనే సూక్తిని అందరూ ఒప్పుకుంటారు అలాగే ముఖానికి కళ్లే అందం అనే విషయం అందరికీ తెలుసు

ఎందుకంటే మనోభావాల్ని, హృదయానుభూతుల్ని స్పష్టంగా ప్రకటించగలిగే శక్తి మన శరీరంలో కేవలం ఒకే ఒక భాగానికుంది అవే- కళ్ళు

ఇలా శరీరావయవాలన్నిటిలోకి ఎంతో ప్రాముఖ్యతని సంతరించుకున్న-కళ్ళని గురించి ఆలోచించే వాళ్ళూ- జాగ్రత్త తీసుకొనేవాళ్ళూ చాలా తక్కువ

మీ కళ్ళు అందంగా - ఆకర్షణీయంగా, మెరుస్తున్నాయి అంటే మీరు శారీరకంగానూ-మానసికంగానూ ఆరోగ్యంగా ఉన్నారని అర్థం

కళ్ల మంటలు- మడతలు- కళ్ల చుట్టూ నల్లని వలయాలులాంటి సమస్యలు నిత్యం మనం ఎదుర్కొంటూనే ఉంటాం వీటికి కారణాలు అనేకం.

నిద్రలేకపోవడం

నిద్ర ఎక్కువయినా తక్కువయినా కళ్ళు తమ సహజమైన కాంతిని కోల్పోతాయి కనుక క్రమబద్ధమైన నిద్ర చాలా అవసరం. అలాగే వయస్సుని బట్టి కూడా నిద్రపోయే వ్యవధి మారుతూ ఉంటుంది

అసలు నిద్ర అనే దానికి నిర్దుష్టమైన నిర్వచనమంటూ ఏదీ లేదు. కానీ- మనస్సుకీ శరీరానికీ చేతనావస్థ ద్వారా విశ్రాంతి కలిగించడాన్నే 'నిద్ర' అని చెప్పుకోవచ్చు

చదవడం

అతి ఎక్కువ కాంతిలోనూ- అతి తక్కువ కాంతిలోనూ చదవడం కళ్ళకి ప్రమాదం.- అలాగే బస్సుల్లో, ఆటోల్లో ప్రయాణం చేస్తూ రోడ్డు మీద నడుస్తూ చదవడం కళ్ళకి హానికరం.

కార్లో- రైల్లో ప్రయాణం చేసేటప్పుడు కూడా సాధ్యమైనంత వరకూ చదవక పోవడం మంచిది. పుస్తకాన్ని కళ్ళకి మరీ దగ్గరగా వుంచుకుని చదవకూడదు కంటికీ పుస్తకానికీ మధ్య కనీసం పదంగుళాల దూరమైనా ఉండాలి

ఆహారలోపం

కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంలో ఎ. బి. సి విటమిన్లు పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి. కళ్ళు మిలమిల మెరవడానికీ- రేచీకటి వ్యాధి నివారించటానికీ 'ఎ' విటమిన్ ఎంతో అవసరం.

వెన్న, జున్ను, క్యారెట్, మామిడిపళ్ళు, బొప్పాయి, గుడ్లు, చేపలు, ఆకు కూర్లో 'ఎ' విటమిన్ సమృద్ధిగా ఉంటుంది

పప్పుధాన్యాలు, పాలు, మాంసం, సోయా బీన్స్, గోధుమ, డ్రై ఫ్రూట్స్ లాంటి వాటిలో ఉండే 'బి' విటమిన్ కళ్ల క్రింద ముడతలను పోగొట్టి కంటి చుట్టూ వుండే సున్నితమయిన కండరాలకి బలాన్నిస్తుంది

అలాగే 'సి' విటమిన్ ఎక్కువగా ఉండే క్యాబేజీ-క్యాలీఫ్లవర్, బీట్‌రూట్, నిమ్మ, బత్తాయి, కమలాలాంటి పుల్లటి పండ్లు కళ్ల అలసటని పోగొట్టి సరికొత్త తేజస్సునిస్తాయ్. ఈ మూడు విటమిన్లూ లోపం లేకుండా తీసుకుంటే కళ్ళు ఆరోగ్యంగా వుండి- మీ అందాన్ని ద్విగుణీకృతం చేస్తాయి

కాలుష్యం

సిటీల్లో ఉండేవాళ్లకి రోడ్డు మీద వాహనాల పొగ, దుమ్ము, ధూళి ప్రధాన శత్రువులు. అందుకే సిటీల్లో వుండేవాళ్ళు కళ్ల గురించి మరింత శ్రద్ధ తీసుకోవాలి ●

ఉత్తరం

ఇంకా? ఈ పెద్దవయసులో తెల్లారే బయలుదేరి వచ్చారూ?"

"ఏమోనయ్యా! నే నీయనకి బాగా తెల్సునుగదానీ, ఆ పరిచయంతో ఆమాత్రం ఒక వుత్తరం రాసివ్వరా అనుకున్నాను ..."

చిన్నా అదోలా నవ్వాడు 'సార్' అలాగయితే అయ్యగారూ నాకూ ఒక వుత్తరమ్ముక్క రాసివ్వాల

సార్! మీకంటే నాకే ఈ ఇంటితో ఎక్కువ సంబంధం వుంది! మా అన్నయ్య గురించి నేనూ 'ఎన్నిసార్లో చెప్పేన్సార్ అయ్యగారో! అన్నియ్య బియ్యే పేసయ్యేడు! పేసయ్యీ అయిదేళ్ళయింది. ఇప్పటికి ఎంప్లాయిమెంటునించీ కాలూలేదు, చెయ్యీలేదు "

శేషాద్రి మనసు కొంచెం వూరటపొందిందామాటకి.

"ఈమధ్య అన్నియ్య వున్న లొద్దూలొసుగూ అమ్మేసి, వాయిదాల పద్ధతిమీదా రెండు కుట్టు మిషన్లు తెచ్చి షాపు పెట్టేడ్సార్! మీ దయవల్ల షాపు బాగానే పోతోంది ఆ వుద్యోగం కంటే యిదే నయం సార్"

శేషాద్రి ఆ కబురు చిరంజీవితో చెప్పాడు. చిరంజీవి తమ ఇంటిలో వున్న కుట్టుమిషన్ మీద బట్టలన్నీ కుట్టడం నేర్చుకున్నాడు.

"కంట్రాక్టరు గారికి ఒక వుత్తరం ఇవ్వడానికి అంత గిరాకీయా?" అని చిరంజీవి కాస్సేపు తండ్రి చెప్పిన విషయం మరోటికూడా శ్రద్ధగా ఆలకించి ఆలోచిస్తూ ండిపోయాడలా.

* * *

రాఘవులు ఆ షాపు మెట్లెక్కబోతూ, బోర్డువేపు చూసాడు

చిరంజీవి, బి. కామ్, టైలరింగ్‌షాప్" అని వ్రాసి వున్నది!

రాఘవులు చిరంజీవి చదివిన కాలేజీలో ఆఫీసు అటెండరుగ పనిచేశాడు కొంతకాలం ఏవో మాట తేడావచ్చి, ఆ పని వూడిపోయింది రాఘవులు మళ్ళా ఎంతగా ప్రయత్నించినా, ఎక్కడా మరోపని దొర కడంలేదు. తను పౌరుషానికిపోయి వున్న ఆధరువుని పోగొట్టుకున్నాడని విచారించాడు.

చిరంజీవితో రాఘవులికి పరిచయం, చనువూ బాగా వున్నయ్. ఆ చనువుని పురస్కరించుకుని యిపుడతను వచ్చాడు చిరంజీవి వద్దకి

కాస్సేపు ఆమాటా, ఈమాటా అయినాక

'సార్' ఆదాయంలేక నేనూ, మా అమ్మా అవస్థపడుతున్నాం సార్! పొట్టలు నిండాలిగద సార్! మీ రేదో పనిప్పించాలిసార్! నా కీ కుట్టుపన్లో అనుభవం బాగానే వున్నదిసార్' అని చెప్పాడు రాఘవులు

"మా షాపులో చూస్తున్నావుగదా రాఘవులూ! నా కింద యిద్దరున్నారు ఇంతకంటే అవసరంలేదు మాకు చూడు! సెంటర్లో దివ్యా టైలరింగ్‌లో ఒక మనిషి అవసరం అని అతన్నాతో నిన్నే చెప్పాడు ఇదిగో ..."

అంటూ చిరంజీవి, చిన్న తెల్లకాయితం, బాల్‌పెన్ను తీసుకుని గబగబా నాలుగు మాటలు రాసి రాఘవులి కిచ్చాడు

'ఈ ఉత్తరం తీసుకునెళ్ళి దివ్యా టైలరింగ్ ఓనరు స్వామికివ్వు'' నీ కతను తప్పకుండా పనిస్తాడు.


రాఘవులు చిరంజీవిచ్చిన కాయితం తీస్కొని జేబులో పెట్టుకుని అతనికి నమస్కారంపెట్టి కదిలాడు ●

పైసంచికలో

భలే కవలలు!

వినూత్నశీర్షిక

అవీ-ఇవీ-అన్నీ



దేశ దేశాల ఎగురుతున్న మన మిమిక్రీ జెండా

ఇటీవల అబూదాబీలోని ఇండియన్ సోషల్ సెంటర్‌లో ఇంగ్లీషులో, ఉర్దూలో డా. నేరెళ్ళ వేణుమాధవ్ మిమిక్రీ ప్రదర్శించారు. కార్యక్రమానంతరం సభ్యుల మధ్య [illegible] చిత్రంలో చూడవచ్చు.



ఇటీవల పొన్నూరులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇరవయ్యవ వార్షికోత్సవం నెహ్రూ శత జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఫీషల్ నృత్యం బృందం తరఫున స్కూలు విద్యార్థిని శ్రీమతి వి సీతా నరసింహారావునుంచి బహుమతి నందుకుంటున్నదృశ్యం

నూతలపాటి సాహితీ సత్కారం

తిరుపతి– గంగాధరం సాహితీ కుటుంబం (రిజి) నూతలపాటి సాహితీ సత్కారం" పేరుతో కీ. శే. శ్రీ గంగాధరం వర్ధంతినాడు ప్రతి సంవత్సరం ప్రదానం చేసే రు. 1500/– అవార్డు కోసం రచనలు పంపదలచిన రచయిత (త్రు) లు క్రింది సూచనలు పాటించాలని కార్యదర్శి ఎస్. మునిసుందరం తెలియజేస్తున్నారు.

1. 1989 సంవత్సరం అవార్డు నవలకు యిస్తారు.
2. నవల ప్రథమ ముద్రణ జనవరి 1986 నుండి 1988 డిశంబరులోగా జరిగి వుండాలి. ప్రథమ ముద్రణ కాపీలే పంపాలి. ప్రచురణకర్తలు కూడా పుస్తకాలు పంపవచ్చు. రచయిత అడ్రసు వివరాలు పంపాలి. అవార్డు రచయితకే యివ్వబడుతుంది.
3. అనువాదాలు, వ్రాతప్రతులు పంపరాదు.
4. నేటి తెలుగుజాతి సామాజిక జీవనం నవలకు ప్రధాన ఇతివృత్తమై వుండాలి.
5 మా పరిశీలనకై నాలుగు ప్రతులు "కార్యదర్శి, గంగాధరం సాహితీ కుటుంబం (రిజి), 10/190A2, కోట కొమ్మలవీథి, తిరుపతి– 1 చిరునామాకు 15–3–89 లోగా పంపాలి ●

సీరియల్

ఆడపిల్లలు - అనుభవాలు

హరికిషన్

(గత సంచిక తరువాయి)

ఆ రోజు శ్రీవిద్య చాలా హడావుడిగా, చాలా సంతోషంగా వున్నది. హేమంత్ ఆ రోజున భోజనానికి వస్తున్నాడు. జగదాంబ ఈ చొరవకు కాస్త సందేహించినా శ్రీవిద్య అతన్నిగురించి చాలా గొప్పగా, మంచిగా చెప్పడంతో ఆవిడా సరేననక తప్పలేదు.

ఉదయం పదకొండు గంటలయింది. హేమంత్ వచ్చాడు ఆ పక్క గదిలోనే వంట, భోజనం, పడక - ఆ తల్లీ, కూతురుకు అలవాటయినా, ఆ రోజుకు రుక్మిణీ వాళ్ళ ఇంట్లో ఒక గదితీసుకొని అతనికి భోజనం ఏర్పాటు చేద్దామన్నది తల్లి వద్దన్నది శ్రీవిద్య.

"గుడ్‌మార్నింగ్ సర్, చెప్పినట్లే వచ్చేశారు చాలా సంతోషం కూర్చోండి' అన్నది శ్రీవిద్య గుమ్మందగ్గరే కుర్చీవేసింది. అక్కడే కూర్చున్నాడు

"వాసు, రుక్మిణీగారిల్లు మేం అద్దె యిస్తుంటే స్టయిలిష్‌గా ఇంటివాళ్ళని మరోగది అడగొచ్చు. అసలే ఫ్రీ ఆఫ్ రెంట్ అయినప్పుడు మా యింటికో వి. ఐ. పి. వచ్చారు, మరో గది కావాలి అని అడిగితే, ఏం మర్యాదగా వుంటుంది చెప్పండి. అంచేత రిస్కుతీసుకుని గది అడగలేదు" అన్నది శ్రీవిద్య. తల్లి చిన్నబుచ్చుకుని చీరకొంగు వేలికి చుట్టుకుంటూ నిల్చున్నది

"నమస్కారం అమ్మా నా పేరు చివరికి హేమంత్. శ్రీవిద్యతో పరిచయం ఏర్పడింది. అన్ని విషయాలూ నన్నుగురించి చేప్పే వుంటుంది. మీ ఆశీర్వచనంకోసం భోజనానికి వచ్చాను. కతికితే అతకదు అంటారు. నేను కతకను, పూర్తిగా నా పొట్టపట్టినంతవరకూ తినేస్తాను" అన్నాడు జగదాంబతో

"మంచిదేబాబూ. పెళ్ళి నూరేళ్ళపంట ఇద్దరూ కావాలనుకుంటే నా అభ్యంతరం ఏముంటుంది?'

భోజనాని క్కూర్చున్నాడు హేమంత్ శ్రీవిద్య వడ్డిస్తున్నది. ఆవిడ గోడవారన నిల్చుని చూస్తున్నది.

'మీకు బాగా సయించే పిండివంట ఏదో నాకు తెలీదు తెలిస్తే తయారుచేసి అదే ఎక్కువగా వడ్డించేదాన్ని" అన్నది శ్రీవిద్య నవ్వబోయి జగదాంబని చూసి మనస్సులోనే నవ్వుని మిగుల్చుకుని నెమ్మదిగా అన్నాడు.

"నాకు తీపి గుర్తులంటే యిష్టం. చేదుమాటలంటే అసహ్యం. కిస్‌మి, లవ్‌మి, కిల్‌మీ, లీవ్ మీ, బట్ నాట్ డిసీవ్‌మీ, ఈ పదార్థాలంటే నాకు చాలా యిష్టం" అన్నాడు. పొట్ట చెక్కలయ్యేట్లు నవ్వింది శ్రీవిద్య.

రుక్మిణీ, వాసూ కూడా వచ్చారు. గది ఇవతలే నిల్చుని చూసేరు జగదాంబ కూడా యివతలకు వచ్చింది.

"శ్రీవిద్యా, భోజనం అయాక మా యింటికి తీసుకురా. ఫ్రూట్‌సాలెడ్, మిఠాయికిళ్ళీ మా ఏర్పాటు, హేమంత్‌గారూ! బెస్ట్ సెలక్షన్" అన్నాడు వాసు అందరూ కాస్త నవ్వేశారు. రుక్మిణీ చెప్పటంతో జగదాంబ కూడా యివతలికి వచ్చేసింది

మరో పావు గంటలో హేమంత్ భోజనం పూర్తయింది. ఇద్దరూ ఇక్కడికి వచ్చారు ఇద్దరికీ ఫ్రూట్ సాలెడ్ ఇచ్చింది రుక్మిణీ. వాసు, తననూ, రుక్మిణీనీ పరిచయం చేసుకున్నాడు.

'మేమూ ప్రేమించి పెళ్ళి చేసుకున్నాం. అందువల్ల ప్రేమ కబుర్లు మా దంపతుల మనస్సుల్లో కోకొల్లలు ఇప్పుడు ప్రేమ అంటే మా దంపతుల విషయంలో చాలా రొటీన్ సబ్జెక్ట్. ఇకపోతే ఎంత ఘాటుగా ప్రేమించినా, పెళ్ళిపీటలమీద కన్యాదానంచేస్తూ, మీ కాళ్ళుకడగవలసింది మా దంపతులం పరిస్థితులు మీకు తెల్సు. కాస్త మెదడుకి మేత' అన్నాడు వాసు.

ఆశ్చర్యపోయింది శ్రీవిద్య. జగదాంబకూ అర్థంకాలేదు. ఆ ఇద్దర్నీ కళ్ళతో హెచ్చరించింది రుక్మిణీ

'చెప్పండి" అన్నాడు హేమంత్.

'తప్పులు చెయ్యడం మానవ సహజం కాని ఆ తప్పును తెల్సుకుని మళ్ళీ చెయ్యకుండా వుండటం నిజమైన మానత్వం. ప్రేమించడం కూడా ఒకరకంగా తప్పు కాని ద్వేషించడం రాక్షసత్వం మీ అభిప్రాయం?" అన్నాడు వాసు

ఎన్నడూ తనతో పరిచయంలేని ఈ కొత్తవ్యక్తి తనతో చర్చకు దిగాడు సూటిగానే సమాధానం చెప్పాలనుకున్నాడు. శ్రీవిద్యవైపు చూసేడు. ఆ అమ్మాయి రుక్మిణీవైపు చూసింది. రుక్మిణీ వాసువైపు చూసి లిప్తలో కళ్ళతో హెచ్చరించింది అతను మళ్ళీ హేమంత్‌వైపు చూసి కాస్త తలవంచుకున్నాడు

"తప్పులు రెండు రకాలు. పొరపాటు కొంచెం పవర్‌లెస్ డ్రగ్ ప్రేమించటం తప్పులేదు ~ఆ మనస్తత్వం లేనివారు తమ మనస్సులో రాక్షసత్వానికి చోటిస్తారు సాడిస్ట్ మెంటాలిటీకన్న మీ భాషలో ప్రేమించి పొరపాటు చెయ్యటం చాలా నయం ప్రేమవల్ల లాభంపొందేది ఒక్క శరీరం మాత్రమే అయితే ప్రేమించటం నేరం. ప్రేమవల్ల జీవితమే లాభంపొందితే, గర్భగుళ్ళో మూలవిరాట్టుని ముట్టుకుని దణ్ణంపెట్టుకున్నంత పుణ్యం" అన్నాడు హేమంత్.

నిల్చున్న శ్రీవిద్య, రుక్మిణీ కూడా బల్లమీద కూర్చున్నారు జగదాంబ గోడవారన కింద కూర్చున్నది

నాస్తికుడయితే, అతనికి దేవుడూ, పాప పుణ్యాలతో నిమిత్తం లేదుగా, గాడ్ ఫియర్ వున్నవాడు మోసం చెయ్యడు కాని మూలవిరాట్టుని ముట్టుకుని దణ్ణంపెట్టినవానిలో ఇగోయిజం బయల్దేరుతుంది ఈ దేవుడనేవాడు అనే అహంకారం మనస్సులో కలుగుతుంది దూరానవుండి విగ్రహానికి నమస్కరించిన వానిలోనే భక్తిభావం పవిత్రంగా వుంటుంది" అన్నాడు వాసు

"గాడ్ ఫియర్ అంటే?'

'భగవంతుడంటే భయపడేవాడు "

"భగవంతుడంటే భయం ఎందుకో?

"తెలిసి, తెలియక మానవుడు తప్పులు చేస్తూవుంటాడు కనక భగవంతుడంటే నమ్మకం వున్నవారికి. భగవంతుడంటే భయం అంటే దేవుని

జరిగిన కథ –39 :జగదీష్ స్థాపించిన పార్టీ వార్షికోత్సవంలో వరకట్న సమస్యపై శర్వాణీ, మనిషి శీలంపై జగదీష్ ఉపన్యసిస్తారు. పెద్ద కూతురు పెళ్లి కన్నా ముందు చిన్నకూతురు అసిరమ్మ పెళ్లి చేయాలనే నిర్ణయానికి వస్తారు సావిత్రి తల్లి దండ్రులు. విమలను సావిత్రికి పరిచయం చేసాడు అభిలాష్.

విషయంలో భయం రూపాంతరం చెంది భక్తి అవుతుంది" అన్నాడు వాసు.

ఆనంద్ ఏడుస్తుంటే వాడిని నిద్రపుచ్చటానికి లోపలికి తీసుకువెళ్ళింది రుక్మిణి. వెనకాలే వెళ్ళింది శ్రీవిద్య. ఇద్దరూ బెడ్‌రూంలోకి వెళ్ళేరు

"డిస్కషన్ తీవ్రస్థాయిలోకి వెళితే హేమంత్ బాధపడతాడేమో అన్నది శ్రీవిద్య నెమ్మదిగా

ఆనంద్‌ని పరుపుమీద పడుకోపెట్టి చిచ్చికొడుతున్నది రుక్మిణి గాద్రెజ్ బీరువాతీసి ఒక కవరు చూపించింది వాడునిద్రపోయాక ఆ కవరుని మళ్ళీ బీరువాలో వుంచి తాళంవేసింది


ఆ కవరు కధ తరవాత చెప్తాను పద అన్నది ఇద్దరూవచ్చి మళ్ళీ బల్లమీద కూర్చున్నారు

మీ రిద్దరూ వచ్చేవరకూ నేను కాస్త విశ్రాంతి తీసుకున్నాను. దేవుని విషయంలో భయం రూపాంతరంచెంది భక్తి అవుతుంది అన్నారు వాసు ఇక నా సమాధానం – భగవంతుడు యిష్టపడని ఏదో ఒకపనిని గురించో, స్వార్థాన్ని గురించో ఆశించి ఆ కోరిక నెరవేరుతుందో లేదోననే స్వార్థపూరితమైన భయంతో భక్తిని మనస్సుకు పూసుకొని, భగవంతుడంటే భయపడటం అనేది చాలా మోసంతో కూడిన మనస్తత్వం గాడ్ ఫియర్ మనస్తత్వంకన్న గాడ్ లవ్ మనస్తత్వం చాలా గొప్పది భగవంతుడని ప్రేమించటం మంచిదేకాని. భయపడటం ఎందుకు? అంటే భగవంతుడు హర్షించని స్వార్థం మనలో వున్నట్లేగా?" అన్నాడు హేమంత్ వాసు చిరునవ్వుతో శ్రీవిద్యవైపు చూసేడు శ్రీవిద్య శ్రోతగానే కూర్చున్నది

"మనతో మాట్లాడని భగవంతుని విషయంలోనే స్వార్థపూరితమైన కోరికతో మనిషి భగవంతుడని రాయిలోనో విగ్రహంలోనో చూసి, ప్రేమ భావంతో చూడకుండా భక్తి భావంతో భయపడుతున్నప్పుడు మనతో మాట్లాడుతూ మనసిచ్చిన మగువను ప్రేమ భావంతో కాకుండా కామ భావంతో చూసి, కోరిక తీర్చుకుని మోసం చెయ్యటం ఘోరమైన నేరం కదూ. ఆ మోసంకూడా తీవ్ర స్థాయిలో వుంటే ఆఖరి పరిణామం ఆత్మహత్య. మీ కామెంట్స్' అన్నాడు వాసు

హేమంత్ గోళ్ళు కొరుక్కుంటూ శ్రీవిద్య వైపు చూశాడు శ్రీవిద్యలో ఏ భావం లేదు అతని సమాధానం ఏమిటోనని అందరి ముఖాల్లో కాస్త ఆదుర్దా – రెండు నిమిషాలు నిశ్శబ్దం

"వాసుగారూ, మీ ప్రశ్న నాకు అర్థమైంది మనసిచ్చిన మగువ, ప్రేమభావం, కామ భావం, కోరిక తీర్చుకోవటం, ఆత్మహత్య, అంటే ఐదు రకాల పరిణామాలు మనస్సు ఇవ్వటం అనే మాటలో, భావంలో రెండు రకాల పరిణామాలు పెళ్ళికాని కన్నెపిల్ల మనస్సు యిచ్చిందంటే రావలసిన అన్నరు పెళ్ళి వివాహిత స్త్రీ మనసిచ్చిందంటే అసంతృప్తి నుంచి సంతృప్తిని ఆశించటం ప్లస్ డబ్బు ఆడదాని మనస్సు ఈ స్థితిలో వుంటే దాంట్లో ప్రేమ భావం ఉండదు కామ భావంతో కోరిక తీర్చుకోవటమే అవుతుంది అటువంటి స్త్రీ ప్రాస్టిట్యూట్ కాదుగాని, శారీరక, ఆర్థిక



ఆడపిల్లలు-అనుభవాలు

స్వార్థపరురాలు, ఆ స్థితిలో ఆడదాని తప్పు ఆరు పాళ్ళు, మగవాని తప్పు రెండు పాళ్ళు పర్యవసానం ఆత్మహత్య అన్నారంటే, అనూరాధ మీకూ తెలుసనుకుంటాను అన్నాడు హేమంత్ ముగ్గురూ ఆశ్చర్యపోతే, వాసు చిరునవ్వుతో చూసి అతని వీపు చరిచాడు

రుక్మిణీ కవరు అన్నాడు వాసు బీరువా తీసి కవరు తెచ్చి యిచ్చింది రుక్మిణి

ఆ కవర్లో అనూరాధ ఫొటో, ఒక ఫొటో స్టాట్ ఉత్తరం, ఆ రెండూ హేమంత్‌కు ఇచ్చాడు వాసు హేమంత్ కళ్లల్లో ఆర్ద్రత, మనస్సులో ముసిరిన భావాలు, ఫొటో మీద కన్నీటి బొట్లు పడ్డయ్యి

ఉత్తరం చదువుకున్నాడు

నామీద సానుభూతి చూపే వారిక,


నన్ను అసహ్యించుకునే వారిక,

నా శవానికి దహనకాండలు జరిపించే వారిక,

అందరికీ వందనాలు నేను భర్తృ పరిత్యక్తను కాని నా చావుకు కారణాలు ఆ పరిస్థితులు కానే కావు

అనుభవం కోసం నాలో వున్న ఆరాటం, చెలరేగిన వాంఛ, తీర్చుకోవాలనిపించిన కోరిక, పుష్కలంగా అనుభవించి తీర్చుకున్న తృప్తి, తాదాత్మ్యం పర్యవసానం గర్భం వివాహిత స్త్రీ మాతృత్వాన్ని కోరటం హర్షించే సంఘటన కాని నాబోటి భర్త పరిత్యక్త గర్భవతి గావటం సాంఘిక నేరం గర్భవిచ్ఛిత్తి కాలేదు కాబట్టి నేను చేసిన ఈ నేరానికి శిక్ష ప్రాణ త్యాగం కాని చట్టం అదీ నేరమనే అంటుంది కాని చట్టానికి భయపడవలసిన అవసరం నాకు లేదు కారణం బ్రతుకు మీద చేదు భావమే కాని తీపి లేదు కనుక

ఇక ఆడదాని కడుపుకు బాధ్యత మగవాడిది నా విషయంలో ఆ మగవాడి బాధ్యత ఎంతవరకు



శతాధిక వృద్ధుడు

బ్రిటిష్ వైమానిక సంస్థలో అర్ధ శతాబ్దంపాటు పనిచేసిన సర్ థామస్‌సాప్‌విత్ ఇంగ్లండ్ దక్షిణ ప్రాంతంలో తమ 101వ యేట యిటీవల కన్నుమూసారు అప్పటి తరం విమాన చోదకులలో ఈయన కడపటి వారు.

వుస్తవి అనేది ఆ మగవాడే ఆలోచించవలసిన సమస్య

సెక్స్ వాంఛ అనేది స్త్రీ పురుషులిద్దరికీ సంబంధించినది వ్యభిచారం, బ్రోతల్ యాక్టు, చట్టం, న్యాయం, ధర్మం, పాపం, పుణ్యం ఇవన్నీ ఒక పరిధిలో ఆలోచించేవి మరో పరిధిలో ఆలోచిస్తే

సెక్స్=స్త్రీ+పురుషుడు (వైవాహిక జీవితంలో)

సెక్స్+డబ్బు= స్త్రీ+పురుషుడు+ కామాభిలాష (వ్యభిచార పరంగా)

సెక్స్+స్త్రీ+డబ్బు= పురుషుడు అనుభవాన్ని కొనుక్కోవటం (గర్భం దాల్చే భయం స్త్రీదే కాని పురుషుడిది కాదు)

పర స్త్రీ- డబ్బు+పురుషుడు= మానభంగంతో సమానం (తప్పు పురుషుడిది)

స్త్రీ+డబ్బు+ కోరిక+పురుషుడు= స్త్రీ+కోరిక+ ఆర్థిక లాభం (నేరం స్త్రీదే కాని పురుషుడిది కాదు)

కాబట్టి నేరమూ, తప్పూ, బాధ్యతా నాదే కాని ఆ పురుషుడిది ఎంతమాత్రం కాదు అతని పేరు బయట పెట్టను ఈ నేరాన్ని అతనికి ఆపాదించను నా స్వంత బాధ్యత మీద నేను నేరస్తురాల్ని కనుక నా మానసిక న్యాయస్థానంలో నా నేరాన్ని ఒప్పుకుని నేనే సెషన్స్ జడ్జిగా బాధ్యతను స్వీకరించి నాకు మరణ శిక్షను నేనే విధించుకున్నాను

నేరం నా స్త్రీత్వానిదే కాని అతని పురుషత్వానిది కాదు గుడ్‌బై టు దిస్ వరల్డ్, అండ్ టు ఆల్ ది పర్సన్స్

చావబోతున్న,
- అనూరాధ

ఉత్తరం చదివి తలవంచుకుని కళ్ళు తుడ్చుకున్నాడు హేమంత్ నిశ్చేష్టురాలయింది శ్రీవిద్య

"అనూరాధ మీకెట్లా తెలుసు" అడిగింది

"మాకు దూరపు బంధువు, ఈ సంఘటనలు జరుగుతున్న రోజుల్లో నేను బొంబాయిలో ఉన్నాను అనూరాధ ఆత్మహత్య వివరాలన్నీ ఆ తర్వాత తెల్సుకున్నాను ఉత్తరాల ద్వారా, బ్యాంకు పాస్‌బుక్‌కు డబ్బు జమచెయ్యడం ద్వారా మీరు శ్రీవిద్యతో దాగుడుమూతలు ఆడుతున్న సంగతి నాకు తెలుసు శ్రీవిద్య మీ వల్ల మోసపోతే తగిన చర్య తీసుకోవాలనే నిర్ణయానికే వచ్చాను మోసం జరగలేదుగాని మీ మనుస్సులూ హృదయాలూ దగ్గరయినయ్యి విష్‌యూ బెస్ట్ ఆఫ్‌లక్, శ్రీవిద్యా, త్వరలోనే మీ దంపతులను ఆశీర్వదించే భాగ్యం కలిగించు" అన్నాడు వాసు

ఆనంద బాష్పాలతో ఉక్కిరిబిక్కిరి అయింది శ్రీవిద్య

"వాసుగారూ, నా ప్రశ్నాపత్రంలో ఇంకా సమాధానాలు రావలసిన విషయాలు చాలా ఉన్నయ్యి హేమంత్ ఇచ్చే సమాధానాలతో నేను తృప్తిపడితేనే మా పెళ్ళి, లేకపోతే నేను కన్యగానే ఉండిపోతాను" అన్నది శ్రీవిద్య జగదాంబ కాస్త ఊపిరి పీల్చుకున్నది


ఆ మర్నాడు రాత్రి ఆ ఇంటి డాబా మీద వెన్నెట్లో కూర్చున్నారు హేమంత్, శ్రీవిద్య, "వెన్నెల చాలా ఆహ్లాదంగా ఉన్నది కదా" అన్నది శ్రీవిద్య

'వెన్నెల కూడా కన్నె పిల్లలాంటిదే, మనస్సువిప్పి వెన్నెట్లో మనస్ఫూర్తిగా మాట్లాడుకుంటే మమతానురాగాలు మరీ మరీ పెరుగుతయ్యి, నీ ప్రశ్నా పత్రంలోని ప్రశ్నలు వినిపించు, సమాధానాలు ఇస్తాను" అన్నాడు హేమంత్

"ఎస్ ప్లీజ్, బీ రెడీ"

నలభీమపాకం

నలభీమపాకం



అరటిపండు బిస్కట్లు

అవి డిగ్రీ చదువుతున్న రోజులు. ఒక రోజు క్లాసులోని అబ్బాయిలు, అమ్మాయిలు అర్థాంతరంగా మా ఇంటికి వచ్చారు. ఆ రోజు సెలవు దినం గాబట్టి వారికి ఏదయినా వెరయిటీగా తినడానికి చేయాలని అరటిపండ్లతో బిస్కట్లు తయారు చేయడం మొదలెట్టాను.

అవసరమగు వస్తువులు

అరటిపండు ఒకటి, మైదా ఒక కప్పు, నెయ్యి 4 టేబుల్ స్పూన్లు, చక్కెర పొడి చేసినది 4 టేబు స్పూన్లు, కోడి గ్రుడ్లు ఒకటి, ఉప్పు రెండు చిటికెలు, బేకింగ్



పౌడర్ రెండు చిటికెలు.

తయారుచేయు పద్ధతి

మొదట జల్లించిన మైదాలో బేకింగ్ పౌడర్ కలుపుకోవాలి. అరటిపండును గుజ్జుగా చేసి పెట్టుకోవాలి. నెయ్యి, చక్కెర, అరటిపండు గుజ్జు, కోడి గ్రుడ్డు, పాలు, నీళ్లు, మైదాలో వేసి పిండిని బాగా పిసకాలి. 1/4 సెం. మీ మందంతో పిండిని రుద్ది బిస్కట్ కట్టర్‌తో కోయాలి. వీటిని 150 సి లో 15 నిమిషాలు బేక్ చేయాలి.

ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. ఒక్కొక్క బిస్కట్‌లో 60 కేలరీలు, 1 గ్రాము ప్రొటీనులు వుంటాయి.


-జనబిందు

నవరత్నకుర్మా

ఒకసారి నా శ్రీమతి, మా మరదలు షాపింగ్‌కని వెళుతూ వంట పని నా నెత్తిపై పెట్టారు. సరే అన్నాను. కిచెన్‌లోకి వెళ్లితే ఏ కూర చూచినా చాలీ-చాలనట్లున్నాయి. మార్కెట్టుకి వెళ్లి కూర తెచ్చే వోపిక లేక వున్న కూరలతో ఓ కూర చేసాను. దీనికి కావలసిన వస్తువులు:-

నలుగురికి సరిపడ కూరకి :- బంగాళాదుంప 1, ఉల్లిపాయ 1, బీటురూటు చిన్న దుంప ఒకటి (బీటురూటు ఇష్టంలేని వాళ్లు మానెయ్యవచ్చు) 2 కేరెట్లు, చిన్నది కాలిఫ్లవర్, 4 బీన్స్, 2 బుట్ట మిర్చి (సిమ్లా మిర్చి) 1/2 చెక్క బత్తాయి తొనలు, 1/2 చెక్క కమలాపండు, 10 ద్రాక్షపండ్లు (తెల్లవి కాని, లేక నల్లవి) 10 జీడి పలుకులు, టమోటాలు-2.

ముందుగా కాయగూరలన్నీ వేపుడు ముక్కకన్నా పెద్దవిగా కట్ చేసుకొని కొద్దిగా నీళ్లు పోసి వుడికించాలి. ముక్కలు ఉడికిన వెంటనే బత్తాయి-కమలాఫల పండు తొనలు రెండు ముక్కలుగా చేసి కూర ముక్కలకి చేర్చాలి. ద్రాక్షపండ్లు- టమోటా ముక్కలు, జీడి పలుకులు జేర్చి తగినంత ఉప్పు వేసి, కొద్దిగా పసుపు వేసి, 1/2 స్పూను కారం, 1 స్పూన్ గరం మషాలా లేక పలావ్ మషాలా జేర్చి 5-7



నిముషాలు వుడికించాలి. కొద్దిగా ఆవాలు- జీలకర్ర డాల్డాలో వేయించి దీనితో కలపాలి. ఈ కూర వేడిగా పూరీలలోకి- చపాతీలలోకి బాగుంటుంది. ఆరోగ్యానికి మంచిది కూడాను. దీనిని కొంచెం పలచగానే వుంచుకోవాలి.

- కె. వి. రామారావు

"శారీరక, మానసిక, ఆర్థిక, సాంఘిక, నైతికంగా నేను రెడీ. అడగందే భార్యయినా ముద్దివ్వదు. నాకు ఏదీ ఇవ్వక్కర్లేదుగాని, నా మెడకు నువ్వు నవ్వుతూ తగిలించిన సమస్యల తోరణాన్ని విప్పితే చాలు" అన్నాడు హేమంత్

"సరే, ఎ ఎ బి బి సి సి డి డి అసలు పేరు ఏమిటి??"

"ఈ ప్రశ్నకు సమాధానం నువ్వే చెప్పాలి"

"చెప్పేస్తున్నా, ఆచంట, అశోక బాల భారతీ చైతన్య చంద్రదుర్గా దీపక్ హేమంత్, అవునాసర్"

"చాలా కరెక్ట్, ఇంత పేరు ఎట్లా తెల్సుకున్నావు"

"సరయిన ఆలోచన ఉంటే, మనస్సే సమాధానం చెప్తుంది

రెండు ప్రశ్నలు మిగిలాయి వాటికి జవాబులు నాకు కాబోయే భర్తోచితంగా మీరు చెప్పాలి అనూరాధతో మీ అనుభవాలకు స్వస్తి చెప్పినట్లేనా?? ఇల్లాలితో బాటు ప్రియురాలూ ఉండాలా?

పాస్ పుస్తకాలలో అంత డబ్బు ఎందుకు వేశారు?

నా శరీరం మీద ఉన్న పుట్టు మచ్చలూ, పులిపిరికాయ ఎట్లా తెలిసినయ్యి?

మీరు, కోసలరామ్ ఎట్లా స్నేహితులు" అన్నది శ్రీవిద్య

అతను లేచి నిల్చున్నాడు కోపం వచ్చిందేమో అనుకున్నది తనూ లేచి ఎట్టగోడ వారన నిల్చున్నది అతను పచార్లు చేస్తున్నాడు.

"శ్రీవిద్య, నేను ఒక్క అనూరాధతో సంబంధం పెట్టుకున్నందుకు, ఆ అభాగ్యురాలు మరణించినా, నన్ను మహాపాతకుడుగా, రాక్షసుడుగా, పండ మానభంగాలు చేసిన అప్రాచ్యుడుగా చూస్తున్నావు, నీ దృష్టిలో నేను కాల్చిపారేసిన సిగరెట్‌పీక కావచ్చు. కాని నువ్వో అజరామరమయిన ఆవగింజంత కూడా అనుమానం లేని అనాఘ్రాత పుష్పానివనే అహంకారం నీలో ఉన్నది. నీ ఇగోయిజంతో నీ కన్యాత్వాన్ని నువ్వే బైటపడేలా చేసుకున్నావేమో ఒక్కసారి ఆలోచించు నీ శరీరం మీద పుట్టుమచ్చల సంగతి, పులిపిరికాయ సంగతీ, ఇంకా ఇంకా నీ బ్రెస్ట్ కొలత సంగతీ నాకు చెప్పింది మరొక మగవాడేనే పిచ్చి పిల్లా! ఆ మగాడు ఎవరుపిల్లా" అన్నాడు హేమంత్

కుప్పకూలింది శ్రీవిద్య.

(ఇంకా ఉంది)

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ళ నుడి కట్టు – 4

ఆధారాలు

నిలువు

1 ఇంద్రుడు
2 పైకమడిగితే పడిపోతాడు తల క్రిందుగా
3 ప్రేమకు వ్యతిరేకం
4 మొదలు ముద్దుతో స్త్రీ
6 కొండ మీదుంటుంది
8 వారకు విభక్తి కలిపితే అవతలి గట్టు
9 నిండినది
12 మన ప్రాచీన నాగరికత ముందుగా వుంచి వ్రాస్తే ఏనుగు
13 ప్రభువన్నా చంద్రుడన్నా అదే మాట
15 చినిగిన వస్త్రాలవాడు కృష్ణుని చెలికాడు
16 పాపము
17 క్రింద నుండి సూర్యుడు

అడ్డం

1 మంచి కంఠం గలవాడే కాని తో కుంది
3 మనస్సుకు ఇది కలిగితే గొప్పవాడవుతాడు
5 లోకం మాట సామెత
7 బ్రాహ్మణుడు తిరగబడ్డాడు
9 ఈరెమ్మ ఆడవాళ్ళ కొప్పుకు అందం
10 లక్ష్మి
11 గురువుగారి భార్య ఆకాశమంతా ఆమే
12 12, నిలువుకు శత్రువు
14 అటు నుండి వ్రాస్తే దర్ప
16 సూర్యవంశపు రాజుకు బ్రహ్మకు ఒకటే పేరు
18 మొదలు చివర ముతో అద్దం తిరగబడింది
19 పరశురాముడు

ఆధారాలున్నాయి. నుడి కట్టు గళ్ళు నింపండి! కూపన్ కత్తిరించిమీ చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్టు సొల్యూషన్ పంపిన వారికి రు. 200/-లు బహుమతి లభిస్తుంది–ఒకరి కన్నాఎక్కువమంది కరెక్టు ఆన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే !

–సం

గడువు : 24–2–1989

1			2	■	3			4
	■	■		■		■	■	
	■	■	5	6		■	■	
7		8	■		■	9		
■	■	10		■	11		■	■
12			■	13	■	14		15
	■	■	16		17	■	■	
	■	■		■		■	■	
18				■	19			

ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన వారిపేరు : ....

పూర్తి చిరునామా : ....

....

.... పిన్‌కోడ్ .

సాహితీ పజిల్

గళ్ళ నుడి కట్టు –2

బహుమతులు

■	1 ప్ర	తి	2 న	■	3 తా	ట	4 క	■
■	త్య	■	లు	■	ప	■	న	■
5 వృ	క్షం	■	6 వ	7 న	ము	■	8 లి	9 క
కో	■	■	■	న	■	■	■	ర
10 ద	క్షి	ణ	ము	■	11 య	కా	పా	ట
రు	■	■	■	12 క	■	■	■	కు
13 డు	14 వీ	■	15 జ	ల	16 గ	■	17 క	డు
■	ణి	■	ల	■	రి	■	న	■
■	18 య	మ	ము	■	19 గ	యు	డు	■

వందలాది మంది అమితోత్సాహంతో పాల్గొన్నారు అంతేగాదు ఆల్ కరెక్ట్ జవాబులు అయిదుగురు పంపారు. బహుమతి మొత్తం రు 200/లను ఐదుగురికి- సమానంగా పంచగా ఒక్కొక్కరికి రు 40/– లు వస్తాయి ఈ దిగువ ఐదుగురికి నగదు బహుమతి పంపే ఏర్పాట్లు చేస్తున్నాము

–సం

సరియైన జవాబు పంపిన వారి పేర్లు

ఆర్. సర్వేశ్వరరెడ్డి (కొప్పలకొండ), అలపర్తి వెంకటేశ్వరరావు (నందివెలుగు), మచ్చా సత్యనారాయణ (ఖమ్మం), ఐ అచ్చమాంబ (ముట్లూరు), డి శారద (జాలూరుపాడు)

★ ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు–

★ మళ్ళీ ప్రయత్నించండి ఒక్కరు ఎన్ని కూపన్‌లను అయినా పంపవచ్చు

జవాబులు

అడ్డం		నిలువు	
1.	ప్రతిన	1.	ప్రత్యక్షం
6.	వనము	3.	తాపము
11	యకాపాట	5.	వృకోదరుడు
17.	కడు	9	కరటకుడు
3.	తాటక	12.	కల
8.	లిక	15.	జలము
13.	డువీ	2.	నలువ
18.	యమము	4	కనలి
5.	వృక్షం	7.	నన
10.	దక్షిణము	14.	వీణియ
15.	జలగ	16.	గరిగ
19.	గయుడు	17.	కనడు

వారఫలం

17-2-1989 శుక్రవారం నుండి 23-2-1989 గురువారం వరకు

మేషం: సభా గౌరవమున్నది శుభ కార్య సంభాషణలుంటాయి ఆదాయమున్నది కళా రంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది సుఖ శాంతులున్నాయి రాజకీయాలందు అనుకూలత చెప్పదగి యున్నది స్త్రీలకు ఆదరాభిమానాలు, ఆనందం, సభా మర్యాద యున్నది

వృషభం: సభారంగాన ప్రసిద్ధి యున్నది అభిమానించే వారున్నారు. కొందరకు శుభ ప్రస్తావనలుంటాయి కళా సాహిత్య రంగాలలో కొందరకు సర్వానుకూలత యున్నది రాజకీయాలందు మేలున్నది స్త్రీలకు ధనవసతి, ఆదాయం, ఉద్యోగరీత్యా కొంత అనుకూలత చేకూరగలదు.

మిధునం: నూతన మిత్రులు దాపునకు రాగలరు. ఇంట శుభకార్య సంబంధమైన చర్చలుంటాయి ఆరోగ్యరీత్యా కూడా కొంత లోపం కనిపించి, ఔషద సేవకు దారి తీయగలదు కొందరకు ఉద్యోగమందు చక్కని అవకాశాలుంటాయి స్త్రీలకు రాజకీయంగా చక్కని అవకాశాలు

కర్కాటకం: అనుకొనని విధంగా ధన విషయంలో, ఆస్తి వ్యవహారమందు అనుకూలత చేకూరగలదు దెబ్బతిన్న ఆస్తి వ్యవహారాలు క్రమంగా పుంజుకునే వీలున్నది మాటకు అధిక విలువ. ఇష్ట బంధు సమాగమం. స్త్రీలకు వృత్తి యందుగాని, ఉద్యోగమందు గాని సర్వానుకూలత యున్నది

సింహం: సులభంగా ఒకానొక వ్యవహారాన ఈ వారంలో మేలు జరుగనున్నది. సభా గౌరవమున్నది వృత్తి యందు అనుకూలత యున్నది రాజకీయంగా మేలున్నది వాహన సేకరణకు అవకాశమున్నది స్త్రీలకు . సభా గౌరవమే కాక, ఉద్యోగమందు అనుకూలత గలదు

కన్య: సభారంగాన అనుకూలత, వృత్తి యందు అనుకూలత, రాజకీయంగా మేలు, నూతన మిత్ర సమాగమం అయినవారి సంబంధం నిశ్చయం కావటం, అతి ముఖ్య విషయాలుగా గ్రహింపనయిన వారం స్త్రీలకు సభా గౌరవం, కళారంగాన ప్రసిద్ధి ఏర్పడుట చెప్పదగిన అంశాలు

తుల: రాజకీయరంగాన మీకు అనుకూలత చేకూరుతుంది. సభా మర్యాద యున్నది పత్రికా రంగానుకూలత యున్నది గనులందు, కార్ఖానాలందు పని చేయువారికి అనుకూలం స్త్రీలకు దూర ప్రాంతాల నుండి బంధుమిత్ర సమాగమం ధన లోపం లేని దినాలే

వృశ్చికం: అయినవారి సంబంధం నిశ్చయం కావచ్చు నూతన మిత్ర సమాగమం రాజకీయ వాదులకు అభీష్టసిద్ధి సుఖ శాంతులున్నాయి రాజకీయవాదులకు అనుకూలం విద్యావేత్తల పరిచయం లాభదాయకమని గ్రహించాలి బంధు మిత్ర సమాగమమున్నది. స్త్రీలకు . అప్రయత్న ధనలబ్ధి శుభయోగం

ధనుస్సు : పరిస్థితులు లాబదాయకమే స్థిరచరాస్తులందు పెంపు చేకూరుతుంది రాజకీయాలందు మేలైన దినాలు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అగత్యం ఉంటుంది. ప్రసిద్ధులతో స్నేహం లభ్యమవుతుంది ఇరుగు పొరుగువారితో తగాదాలుంటాయి స్త్రీలకు సుఖానందం, ధనలబ్ధి

మకరం: సకల విధాలా మేలు చేకూరుతుంది 'శని' వ్యయరాశి స్థితుడైనందున కొంత బాధాకరమైనా, వ్యాపార లాభం శుభ వ్యయం కూడ చేయవలసి రావచ్చు దూర ప్రాంతాలకు ప్రయాణం సాగించవలసిన అగత్యం ఏర్పడుతుంది వెళ్ళంది మేలే జరుగుతుంది స్త్రీలకు ఉద్యోగ లాభం, అనుకూల సమయం


కుంభం: శుభదాయక దినాలు వ్యాపార వ్యవహారాలందు అనుకూలత యున్నది విద్యా విషయంగా పెంపు చెప్పదగిన సమయం వృత్తి యందు అనుకూలం ఇరుగు పొరుగు జగడాలు ఉండవచ్చు జాగ్రత్త స్త్రీలకు ఆరోగ్య భంగం ఏర్పడవచ్చు ఔషధ సేవ తప్పదనిపిస్తుంది

మీనం: రాజకీయ వాదులకు మేలైన సమయం ప్రభుత్వపరంగా రావలసిన డబ్బు ఉంటే అందగల అవకాశాలున్నాయి నూతన మిత్ర సమాగమ మున్నది వృత్తియందు అనుకూలత చెప్పదగిన సమయం కళారంగాన ప్రసిద్ధి ఏర్పడగలదని భావించాలి. స్త్రీలకు గాయక వర్గానికి, నటీమణులకు చక్కని అవకాశాలుంటాయి

-విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి

గడుసులోకం

—బాబు



Printed and Published for Nageswararao Estates Private Ltd;.by S. Nageswararao at the Andhra Patrika Press, Gandhinagar, vijayawada-3, Chief Editor : S. Radhakrishna, Advisory Editor : Veeraji,
Editor M Madhavarao, Phones Bussiness 61247, 61248, 75569 and Editorial 75667

దూరదర్శనం లేఖ

బామ్మగారి మనవడు

ఈ నాటకం ఏమీ బాగా లేదు ఇలాటివి టి వి ల్లో ఇకముందు ప్రసారం చేయకుండా ఉంటే బాగుంటుంది

రామాయణం

ఆ దీపిక సీతాదేవిగా- భారతీయులకు ఆదర్శనారిగా బాగా లేదు పైగా రామాయణానికి ముందు నేషనల్ సర్టిఫికెట్సు కొని మెకానిక్ షాపు పెట్టుకున్న వాడిని పెళ్ళి చేసుకున్నట్లు చిన్ని పబ్లిసిటీ ఒకటి రామానందసాగర్ ఈ యాడ్ ఫిలింని కత్తిరించమని చెప్పలేదా? ఘోరంగా ఉంది ఈ కాంబినేషన్ సీతను అనుమానించటం రైటే- అనేట్లు కాని సీతను రాముడు అనుమానించలేదు

పాపం! రామానందుడికి అంత నాలెడ్జి లేదు

మహాభారతం

చోప్రా వ్యాసకృత జయ కావ్యాన్ని అక్షరాలా అనుసరిస్తున్నాడని ఈ వారం బుజువయింది మనకు తెలిసిన కవిత్రయం వారు సత్యవతికి పెద్ద ప్రాధాన్యత ఇవ్వలేదు. వ్యాసుడు తన తల్లి సత్యవతి యొక్క హృదయ వ్యధని అర్థం చేసుకొని ఆమెను తనతో తపోవనానికి తీసుకు వెళ్ళాడు ఆ సందర్భంలో సంభాషణలు వ్యాస విరచితం- అనంతరం కూడా ప్రతి సంభాషణా హృద్యంగా మనోహరంగా ఉన్నాయి. భారతం ఇక ఇంకా రక్తి కడుతుంది మునుముందు భీష్ముడు నిచ్చెన. సాగరమథనంలో వచ్చిన ప్రథమ విషపాయి. ఇది గంగాదేవి మాట.

భారత్ ఏక్ ఖోజ్

ఆదివారం వస్తున్న ఒక చరిత్రకాంశం. అది ఇస్తున్న శ్యాం బెనగల్ కూడా చరిత్ర తెలిసిన వ్యక్తి. అందుకని ఇది మేధావుల చరిత్ర దాహాన్ని కొంత వరకు తీరుస్తున్నది. క్రిష్ణ వసంతదేవ్. గొప్ప సంస్కృత విద్వాంసుడు- ఈ వారం అశోకుడి కథ- అశోకుడు చంద్రగుప్తుడి మనవడు.

అశోకుడి రాజ్యాధికారాన్ని అందరూ ప్రశ్నిస్తున్నారు- కుట్ర చేస్తున్నారు తండ్రి కూడా వ్యతిరేకంతో నే మరణించాడు అలాటి కాలంలో తన పత్నికి విరుద్ధంగా కొన్ని **హత్యలు తప్పక చేయిస్తాడు- ఈ వారం అంతవరకూ చూశాం.** అశోకుడు **శక్తిహీనుడైనాక బౌద్ధ ధర్మాన్ని ఆశ్రయిస్తాడు. అతడే ధర్మాన్ని ఆశ్రయించినా రాజ్యాధికారం కోసమే గాని ధర్మం కోసం కాదు- సంఘ మిత్ర పరిచయమైనా. అనంతర కాలంలో విశ్వరక్షిత అయినా అతని స్వార్థమే గాని అన్యం కాదు. అతని రక్తపాతం. అతని వేదమతం- చివర్లో బౌద్ధమతం అన్నీ అతని కోసమే. ఓంపురి అశోకుడిగా బాగా నటించాడు. గొప్పది ఆహార్యం.**

●

వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

సంపాదకీయం

20-1-89 సంచిక "ఆంధ్ర సచిత్ర వార పత్రిక' లోని సంపాదకీయం (మనలో మాట)- వెండితెర మీద ఘోరహింసలు' అత్యంతాసక్తి దాయకం గాను, అవశ్యంగా మన మందరమూ ఆలోచించ వలసిన విషయమేనని హెచ్చరించింది! రోజు రోజుకీ మన దేశంలో పెచ్చు పెరిగి పోతున్న టెర్రరిజం, హింసాత్మక దౌర్జన్య ఘటనల్ని రూపుమాపడానికి కృషి చేయాల్సింది పోయి, అవే కథాంశములతో, ప్రేక్షకుల్ని రెచ్చగొట్టి, సొమ్ము చేసుకునేలా శాడిస్టిక్ సినిమాలు నేడు సినీ ఫ్యాక్టరీ నుండి పుంఖాను పుంఖాలుగా దూసుకొస్తున్నాయి!

– ఉజ్వల ప్రసాద్, రామవరం

మార్పు

ఆంధ్ర సచిత్ర వార పత్రిక ధోరణి ఒక్కసారి అకస్మాత్తుగా కొంగ్రొత్త మార్పులతో పాఠకులను అలరిస్తూ విజృంభిస్తోంటే చూడ ముచ్చటగా ఉంది టిట్ పర్ టాట్, ఫోటో వ్యాఖ్య పోటీ, సాహితీ పజిల్ మొదలైన శీర్షికలతో పాఠకులను రంజింప జేస్తూ, మూస ఉత్తరాలకీ పొగడ్తలకీ ఉద్వాసన పలుకుతూ చక్కటి విశ్లేషణాత్మక మైన ఉత్తరాలు వ్రాయడానికి పాఠకులకు ప్రోత్సాహాన్నిస్తున్న మీకు కృతజ్ఞతాభినందనలు. మినీ కథల పోటీలు లాంటి కాంపిటీషన్సేవయినా పెడితే బాగుంటుందేమో!

– ఎస్. వి మహేష్‌బాబు (ప్రొద్దుటూరు)

కొత్త యవ్వనం

ఒక పత్రిక 81 సంవత్సరాలుగా వెలువడుతున్నదంటే ఆ పత్రికను నిర్వహించే సబ్బంది సంపాదక వర్గమూ ఎంతో ప్రశంసార్హులు అన్నమాట

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ఇటీవల చేస్తున్న మార్పులు ఆసక్తికరంగా ఉన్నాయి ఈ కొత్త సంవత్సరంలో పత్రికకి మళ్లీ (ఈ ఎనభైయ్యో పడిలో) కొత్త యౌవనం వచ్చింది

–కె గోదావరిశర్మ, (కాకినాడ)

ఇట్లా మినీ డ్రెస్ వేసుకుని నటించాలి అంటే చలికాలం కదా, అని ఆలోచిస్తున్నానంతే!



మొత్తం మీద

పత్రిక ముఖ చిత్రం దగ్గర నుండి చివరి పేజి వరకు పాఠకుని దృష్టిని దృష్టిలో పెట్టుకుని మలుస్తున్నారు పత్రికలో ఈ అపూర్వమైన మార్పు అభిరుచి గల సాహితీ ప్రియులకు హర్షణీయం కథల ఎంపిక అభినందనీయం ఆణి ముత్యం కథ నేడు సమాజంలో స్త్రీ స్థానాన్ని చాటి చెప్పింది ఈ సంపుంలో పంతులు జానకీ లాంటి తల్లిదండ్రు లెందరో, ఆడపిల్ల ఎప్పటి కైనా 'అత పిల్లే ఉద్ధరించేది వంశోద్ధారకుడే అని తేడాగా చూడటం ఆడపిల్ల ఏది అడిగినా నీ కెందుకు ఆడదానివి వాడు మగ మహారాజు ఏది అయినా వాడికే చేయాలి అని మగవాడికే కట్ట బెట్టడం ఈ భావనలు తల్లిదండ్రుల మూర్ఖత్వాలకు ప్రతిబింబాలు ప్రేమకు ఆడపిల్లకు మించింది వుండదు ఎవరి స్థానం వారికి ఇవ్వాలి కాని తల్లితండ్రులే ఇలా భేదంగా చూస్తే ఇక స్త్రీ జీవన సరళి ఎంత చిన్న చూపుగా సాగుతుంది? ముగింపు' పంతులు జానకి లాంటి వారికి చక్కటి కన్నువిప్పు. సినిమా- సినిమా సినీ ప్రేక్షకులకు మంచి మేత టిట్ పర్ టాట్ లాజిక్ లాప్ పీచర్ జి వి జి పాఠకుల బుర్రలతో చక్కటి జిమ్నాస్టిక్స్ చేయిస్తున్నారు మా మహిళలకు ప్రత్యేక శీర్షికను ఆశిస్తున్నాము

– కె హసిత, ఏలూరు

●

కొత్త శీర్షిక



నా గర్ల్ ఫ్రెండ్‌తో నేను

న్యూయార్క్‌కి చెందిన 'పియరీ కోర్బాల్' జీవితమంతా బ్రహ్మచారిగా ఉండిపోవడానికి కారణం అతడు ప్రేమతో పెంచుకుంటున్న 'వెల్లీ'. వెల్లీ అనే మొసలి చిన్న పిల్లగా ఉన్నపుడు పియరీకి దొరికింది. అపుడు కేవలం మూడు అంగుళాల పొడవున్న 'వెల్లీ' ఇపుడు ఒకటిన్నర మీటర్ల పొడవు పెరిగింది. పెళ్ళి చేసుకుంటే 'వెల్లీ'ని నిర్లక్ష్యం చేస్తాననే భయంతో పియరీ కోర్బాల్ ఆ జన్మ బ్రహ్మచారిగా ఉండిపోదల్చుకున్నాడట. ఇతడు ఎక్కడికి వెళ్ళినా తనయ మహా మోటార్ సైకిల్‌మీద 'వెల్లీ'ని కూడా తీసుకుపోతాడు. 'వెల్లీ'నా గర్ల్ ఫ్రెండ్. నాకు వేరే గర్ల్ ఫ్రెండ్స్ అక్కర్లేదు. నా సర్వస్వము వెల్లీయే. వెల్లీలేందే నేను క్షణం కూడా బ్రతకలేను అంటాడు పియరీ. (పి. ఐ. యల్.)



భళారే చిత్రం!

ప్రారంభం!

కొత్త శీర్షిక



నా గర్ల్ ఫ్రెండ్‌తో నేను

న్యూయార్క్‌కి చెందిన 'పియరీ కోర్బాల్' జీవితమంతా బ్రహ్మచారిగా ఉండిపోవడానికి కారణం అతడు ప్రేమతో పెంచుకుంటున్న 'వెల్లీ'. వెల్లీ అనే మొసలి చిన్న పిల్లగా ఉన్నపుడు పియరీకి దొరికింది. అపుడు కేవలం మూడు అంగుళాల పొడవున్న 'వెల్లీ' ఇపుడు ఒకటిన్నర మీటర్ల పొడవు పెరిగింది. పెళ్ళి చేసుకుంటే 'వెల్లీ'ని నిర్లక్ష్యం చేస్తాననే భయంతో పియరీ కోర్బాల్ ఆ జన్మ బ్రహ్మచారిగా ఉండిపోదల్చుకున్నాడట. ఇతడు ఎక్కడికి వెళ్ళినా తనయ మహా మోటార్ సైకిల్‌మీద 'వెల్లీ'ని కూడా తీసుకుపోతాడు. 'వెల్లీ'నా గర్ల్ ఫ్రెండ్. నాకు వేరే గర్ల్ ఫ్రెండ్స్ అక్కర్లేదు. నా సర్వస్వము వెల్లీయే. వెల్లీలేందే నేను క్షణం కూడా బ్రతకలేను అంటాడు పియరీ. (పి. వి. యల్.)



భళారే చిత్రం!

ప్రారంభం!